ఓం శ్రీ సాయిరామ్

# శ్రీ
# సాయి సుధా మాధురి

పదమూడవ భాగము

రచన
**ఎ.వి.యస్. రాజు**
ఛైర్మన్
**N.C.C.** గ్రూప్
నాగార్జున హిల్స్, హైదరాబాద్

*SRI SAI SUDHA MADHURI*
**13TH PART**

An anthology of devotional poems in Telugu
by

**A.V. S. Raju,** Chairman, NCC Group
Nagarjuna Hills, Hyderabad - 500 082
Andhra Pradesh, India.
(O): 91 - 040 - 23351753 (R): 23548055

Dedicated at the lotus feet of
**BHAGAWAN SRI SRI SRI SATHYA SAI BABA VARU**
on the occasion of his 78th Birthday Celebrations - November 23rd, 2003.

© Author
First Edition : 23rd November, 2003.

**కాపీలు** : 1500

**కాపీలు లభించు స్థలము :**
శ్రీ సత్యసాయి బుక్స్ అండ్ పబ్లికేషన్స్ ట్రస్ట్
ప్రశాంతినిలయం - 515134.

**ఎ.వి.యస్. రాజు, ఛైర్మన్**
నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్.
నాగార్జున హిల్స్, హైదరాబాద్ - 500 082
ఆంధ్రప్రదేశ్.
(O): 91 - 040 - 23350340 (R): 23548055

**భగవాన్**

**శ్రీశ్రీశ్రీ సత్యసాయిబాబావారి**

**దివ్య చరణారవిందాలకు**

**భక్తితో**

**అర్పితం**



## అంకితం...

భక్తపరమాణువు

**అల్లూరి వెంకట సత్యనారాయణ రాజు**
స్వర్గీయ అల్లూరి నారాయణ రాజు గారి
కుమారుడు, వశిష్ఠ గోత్రం
అంతర్వేదిపాలెం, తూర్పుగోదావరి జిల్లా
వశిష్ఠా నదీ తీరం (గోదావరి పాయ).

**కార్యాలయం**
**ఎ.వి.యస్. రాజు**
చైర్మన్
N.C.C. గ్రూప్, నాగార్జున హిల్స్,
పంజగుట్ట, హైదరాబాద్ - 500 082.
Ph: Direct: 040-23350340, Office: 23351753

**ప్రస్తుత నివాసం**
168 - A , రోడ్డు నెం. 10
జూబ్లీహిల్స్,
హైదరాబాద్ - 500 034.
Ph: 040-23548463, 23548055

# శ్రీ సాయి సుధా మాధురి

## పదమూడవ భాగము

### రచయిత నుంచి నాలుగు మాటలు

నేను అంతగా సాహిత్య పరిచయం ఉన్నవాణ్ణికాను, పాండిత్యం అసలే తెలియని వాణ్ణి. స్వామికి నాపై అపారమైన ప్రేమతో నాచే వ్రాయించిన అర్ధవేయిన్నూట పదహార్లు (558) కవితలతో ఒక కవితా సంపుటిని "శ్రీ సాయి సుధా మాధురి" పేర ప్రథమ భాగాన్ని భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయిబాబా వారి 72వ జన్మదినోత్సవ సందర్భంలో స్వామి పాదాలచెంత భక్తి పూజాపుష్పంగా సమర్పించుకొన్నాను. తరువాత స్వామివారి 75వ జన్మదినాన స్వామి స్వహస్తాలతో ద్వితీయ, తృతీయ, చతుర్థ మరియు పంచమ భాగాలను ఆవిష్కరించి నన్ను దీవించి ధన్యుణ్ణి చేశారు. స్వామి 76వ పుట్టినరోజు పండుగనాడు నచే వ్రాయించుకుకొన్న "శ్రీ సాయి సుధా మాధురి" ఆరవభాగాన్ని కూడా తమ పసిడి హస్తములతో ఆవిష్కరించి మరోసారి నన్ను ఆశీర్వదించారు. సుమారు అయిదు సంవత్సరాల కాలంలో వ్రాయబడిన ఈ గేయాల్లో ఆరు సంపుటాలను స్వామి చేతులమీదుగ విడుదల చేయబడ్డాయి. మరో ఆరు సంపుటాలు అనగా ఏడవ, ఎనిమిదవ, తొమ్మిదవ, పదవ, పదకొండవ, పన్నెండవ భాగాలను భగవాన్ శ్రీ స్వామి 77వ జన్మదినోత్సవమైన నవంబరు 23, 2002 నాడు కరుణతో ఆవిష్కరించి నా జన్మకు ధన్యతను కలిగించారు. ఒక్కొక్క సంపుటిలో 558 కవితలు చొప్పన 6696 గేయాలు మస్తకం నుండి పుస్తకంలోకి మారిపోయాయి. స్వామి దివ్యానుగ్రహంతో అలా



కవితా స్రవంతి నిరంతరం, నిర్విరామంగా సాగి స్వామి నాచే సంకల్పింపచేసిన 18 భాగాలు పూర్తియై 19వ భాగం కూడా (అనగా 10602 గేయాలు) కూడ పూర్తిగావించటం జరిగింది. సాయి 78వ పుట్టుపండుగ రోజైన నవంబరు 23, 2003 రోజు ఈ పదమూడవ, పదునాల్గవ భాగములను కూడ విడుదల చేయుటకు అనుమతి నొసంగి నన్నానందింపచేశారు. సాయి సహస్ర చంద్రోదయ ఉత్సవం నాటికి (అనగా సుమారు స్వామి 81 సంవత్సరాల వయస్సు నాటికి) మిగిలిన పదిహేను నుండి ఇరువదినాలుగు భాగాలు కూడ పుస్తక ముద్రణకు ముస్తాబు కాగలవని నా ఆశ. నాచే వ్రాయించిన ఈ గేయాలలో చాలావరకు ఆది, మధ్య మరియు అంత్యప్రాసల ప్రాముఖ్యాన్ని గమనించ వలసినదిగా పాఠకులకు విజ్ఞప్తి. నక్షత్రపు గుర్తున్న గేయాలన్నీ ప్రాస ప్రాముఖ్యాన్ని సంతరించుకున్నాయి. అలాగే నేను వ్రాసిన 1800 పైచిలుకు సూక్తులు కూడ రెండవ భాగమునుండి ఎనిమిదవభాగం వరకు ప్రతిపుట అడుగుభాగమున ముద్రించటం జరిగినది.

ఈ రచన సంకల్పించినప్పటి నుండి అనుక్షణం నా హృదిపరివేష్టితులై నా చేత ధారావాహికంగా వ్రాయించుకొంటున్నారు భగవాన్ శ్రీ శ్రీ శ్రీ సత్యసాయిబాబా వారు. నేను రచయితను, కవిని, పండితుణ్ణి కాను కాని ఒక పారిశ్రామికవేత్తను. బాధ్యతల నిర్వహణలో నిమగ్నమై ఉన్నప్పటికీ శ్రీ స్వామి నన్నుపకరణంగా ఎంచుకోవటం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను. ఒకే

విషయం మీద ఏడేళ్లలో 10,602 పైచిలుకు గేయాలు లిఖించటం అనగా సంవత్సరానికి సుమారు 1500పైగా వ్రాయటం తలచుకుంటే ఆశ్చర్యం వేయగా అందున సాయిలీల గోచరించింది. మరొక్క విషయం ఏమిటంటే ఒక్క సంవత్సరంలో ఆరుభాగాలకు సరిపడ అనగా సుమారు 3400 పై చిలుకు గేయాలు వ్రాయడం జరిగినది. ఈ కవితలన్నింటిని భగవాన్ శ్రీ సత్యసాయి పాదపద్మాలపై సాష్టాంగంతో సమర్పిస్తూ అన్యథా శరణం నాస్తి అని భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయి బాబా వారి దివ్యపాదపద్మాలకుశరణు వేడుకొంటూ ఈ పుస్తకపుష్పాలు పరిపూర్ణంగా వికసింప చేయటంలో నాకు అనుక్షణం తన ఆప్యాయత అనురాగాలను అందించి సహకరించిన నా సహధర్మచారిణి చిరంజీవి లక్ష్మీసౌభాగ్యవతి వేంకట సత్యనారాయణమ్మకు, చిరంజీవులు నా పది మంది సంతానానికి మరియు నా ప్రియహితులు డా. దత్తాత్రేయ ఉమాశంకర్‌గారికి అభినందనలు తెలుపుకుంటున్నాను.

23.11. 2003 ఎ.వి.యస్. రాజు

(నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ సౌజన్యంతో)

NCC



# కావ్యశిల్పి వంశక్రమం

1

నా రాశి వృషభరాశి, నక్షత్రం మృగశిర. పేరు వేంకటసత్యనారాయణ
రాజు, మమ నామమే మహాఇల్లాలు మత్ ధర్మపత్ని
నామధేయం కూడ
కాకతాళీయం కావచ్చు కనకపుతాళీయం, కవనపుతాళీయం,
కుంతలతాళీయం ఏదేని కావచ్చు అది బలీయం
సాయి నామమున్నూ సత్యనారాయణరాజు, వంశం రత్నాకరం, అది
కాకపోవచ్చు అంశం అయినా ఆయన ఆధ్యాత్మిక అంకుశం
నాది సూర్యవంశం, కులం క్షత్రియం, కలం సాయిశ్రోత్రియం, హలం,
పొలం, నారికేళం అదే నా బలం.
నా గోత్రం వశిష్ఠగోత్రం, నా గృహనామం అల్లూరి, నా తల్లిదండ్రులు
వెంకమ్మ, నారాయణరాజులు
శ్రీ సుబ్బరాజు, అక్కిరాజులు నా తాతముత్తాతలు, నా గ్రామం
అంతర్వేదిపాలెంలోని ఉపపాలెం పెదపాలెం
మాది జంబూద్వీపం భరతఖండం ఉభయ కృష్ణాగోదావరీ మధ్యప్రాంతం
మూడుదిశలు గోదావరి, నాలుగవ దెస జలనిధి అంబోధి
ఇదో ద్వీపంలాంటిది
గోదావరి సప్త ఉపనదుల్లో సుషుప్తంగా, గుప్తంగా సప్తఋషులపేర
పారుచున్నవాటిలో విశిష్టమైన
వశిష్ఠునిపేరపారేపాయ సముద్రంలో కలసే పవిత్రస్థలం అంతర్వేది
పుణ్యస్థలం, తూర్పుగోదావరిజిల్లా, ఆంధ్రదేశం
సఖినేటిపల్లి మండలం, అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి
దేవాలయమునకు సుమారు రెండు ఆమడలదూరం

కోనసీమగా ప్రసిద్ధిపొందిన పసిడి పవిత్రభూభాగం భౌగోళికంగా ఇదీ
నా జన్మస్థల విహార విరిహార వివరం
ఈ వసుధైకకుటుంబంలో మాది వ్యావసాయిక కుటుంబం; తండ్రిగారు
మాత్రం గృహ, రహదారులు నీటికాలువలు అదిగాగల
నిర్మాణంలో ఉత్తమ గుత్తవ్యాపారం కూడా చేసేవారు వ్యవసాయంతో
పాటు నేనున్నూ అదే సాగించి చేస్తున్నా
నా సంతానం కూడ అదే సాగిస్తున్నది, వారి సంతానం కూడా అదే
బాటకావచ్చు; నాకు పదిమంది పిల్లలు ఏడుగురు
కుమారులు, ముప్పురు కుమార్తెలు.
ప్రస్తుతం ఆంధ్రలరాజధాని నగరం హైదరాబాదు అని పిలువబడే
భాగ్యనగరం నివాసం, అది నా ఆవాసం, ఇదీ ఈ
జన్మవృత్తాంతం
మరి గతజన్మసంబంధం అనగా ఏజన్మసంబంధమో తెలీదు భగవాన్
సత్యసాయితో అనుబంధం
ఆ భవబంధం బధిరబంధం కాదు తెగనిబంధం, తగినబంధం మా
సంబంధం అది తరుగని బంధం
తరులతలబంధం ఈ బంధమే నాచే శ్రీసత్యసాయి ఇప్పటికి పదివేల
ఆరువందలరెండు పాటలు లిఖింపచేశారు (నేటికి ఏడు
సంవత్సరాలలో)
పందొమ్మిదిభాగములు పూర్తియై ఒక్కొక్కభాగములో ఐదువందల ఏబది
ఎనిమిది గేయములతో అలరారుతూ
పరిపూర్తి ఆర్తితో ఇరువదవభాగాన అడుగిడగ అదియు అడ్డులేక
సాగుతోంది.



ఇరువదినాలుగుభాగాలు భగవాన్ శ్రీ సత్యసాయి సహస్రచంద్రోదయ
ఉత్సవంనాటికి పూర్తిచేయ సంకల్పంతో ఉన్నాను.
మరిన్ని భాగములు వ్రాయగలనో లేదో నాకే తేలని తెలీని తెలివైన విలువైన
నిలువైన ప్రశ్న ఇది, కాదిదిద చిక్కుప్రశ్న
అయినా అందుకు సమాధానం అక్కరలేదు; అది సందార్భానుసారం
సాగే శ్రీ సాయిసుధామాధురి మధురిమతో
పాటలకు మాటలకు పల్లవులు అనుపల్లవులు సాయియే సమకూర్చుతారు,
సరిదిద్దుతారు ముద్దు ముద్దుగా ముద్దమందారంగా
తక్కిన నాలుగు భాగములు అనగా వెరశి ఇరువదినాలుగు భాగములు
మొత్తం గేయముల సంఖ్య పదమూడువేలు పై చిలుకు
నే కూర్చి, పేర్చి పేలవంకాని పేశల, ఆశల అవధూతకావ్యం గోప్యంగా
గాక దేదీప్యంగా లిఖించి
సత్యసాయి పాదాలచెంతనుంచి నా శక్తివంచనలేకుండా కృషిచేస్తానని
కృషితో నాస్తి దుర్భిక్షం సాక్షిగా శపధంచేస్తున్నా.....

2

సప్త ఋషుల్లాంటి సప్తపుత్రులు నాకు, సప్తాశ్వారూఢునిలా వెలుగులు
విరజిమ్ముతూ వెలలేనివారిగా ఉంటున్నారు
సప్తవర్ణముల ఇంద్రధనుస్సులా మెరిసిపోతూ మంచిని పెంచి
పోషిస్తున్నారు; దాన్నే ఎంచి ఎంతో ఎదుగుతున్నారు
సప్తసముద్రముల ఆవలికి సైతం వెళ్లి వ్యాపారం అపారంగా చేయగల
ధీమంతులు, నీతిమంతులు, నీతి కోవిదులు
సప్తకొండల దైవం వేంకటేశుని దయకు, అఖండమైన సత్యసాయి
దయకు పాత్రులైనవారు నా పుత్రులు, పౌత్రులు, దౌహిత్రులు.

3

మరినాకు ఉన్నారు ముచ్చటగా ముప్పురు పుత్రికలు, రామాయణ భారత
భాగవత పత్రికల్లా శ్రీదేవి, కౌశల్య, వాణి
శ్రీదేవి సిరులదేవీ నామధేయం నా అభిమాన రామునికి భార్యభావంగా,
కౌశల్య కౌశలంగా, కుశలంగా ఉన్నయామె రాముని తల్లియై
రవికి కిరణం ఆయనకు ఆశాకిరణంగా
ఇక వాణి నేను నమ్మిన సరస్వతి, శారద వీణాపాణి వాణి అలివేణి,
గీర్వాణికి పారాణిగా కనకపు రంగనికి రాణి అక్షరవాణి,
అక్షయవాణి, అంతర్వాణి, ఆధ్యాత్మికశ్రేణి
మరి నాకు అష్టాదశ మనువులు అలరారుతున్నారు అద్వితీయంగా
అభ్యుదయంగా ఆ సభ్యచిన్నారులు శుభప్రదంగా
ఇక వెరశి మా కుటుంబం నాలుగుపదుల సంఖ్యాబలంతో
పుంజుకొంటోంది దినదినం ధనధనంతో దగదగద్ధాయ★మానం
ఇక పున్నామనరకంనుండి తరింపజేసే పుత్రుల పేర్లు, వారు నాకు
మిత్రులు, సౌమిత్రులై సాహసపుత్రులుగా
అందు జ్యేష్ఠునిది జ్యేష్ఠానక్షత్రంతో ఇంద్ర, ఇందిర ఆవాహంగా ప్రతిష్ఠగల
అనంతమైన ఆరాధానాభావంతో
శ్రీ వేంకటేశుని, రంగనాధుని మేళవింపులతో అనంత వేంకటరంగరాజు
నామధేయం అదే ధ్యేయంగా దివ్యంగా
ద్వితీయపుత్రుడేగాని అద్వితీయపుత్రునిగా, అమృతయశస్సుగా శ్రీమాన్
శ్రీమన్నారాయణరాజు రాజుగా రారాజుగా
తృతీయపుత్రుడు గోపాలకృష్ణుడు గొప్పకృష్ణుడుకాని, గోపబాల
కృష్ణుడుకాడు, గోవులా సాధు, గోమేధికంసాటి
చతుర్ధపుత్రుడు వేంకటనరసింహరాజు, సంకటములు సహించనిరాజు
సంచలనాల సముంచితంగా సంతసింపజేసే రాజు



పంచమపుత్రుడు నారాయణరాజు తాతగారి నామధేయం
నమోనారాయణఃగా అదే పారాయణగా సాగుతున్నవాడు
షష్టమపుత్రుడు శ్రీరామనవమి పవిత్రదినాన జన్మించిన శ్రీనివాసరామరాజు
సిరుల శ్రీ విరులరాజుగా సరాజుగా మారాజుగా, మా మంచి
మహరాజుగా
కనిష్ఠపుత్రుడు కోదండ హరినాధ శ్రీరామరాజు కోటివిధాల ఉత్కృష్టునిగా,
లబ్ధప్రతిష్ఠునిగా, శిష్టునిగా, శ్రేష్ఠునిగా
శ్రీరాముడు జన్మించిన పునర్వసు నక్షత్రములో తత్‌నామమే తనదిగా
జేసుకొని జన్మించినవాడు తన జన్మకు చరితార్ధంగా
ఇక కోడళ్లు, అల్లుళ్లు, మనుమల పేర్లు వ్రాసి విసిగి★ంచదలచనూలేదు,
ఇది పొడిగించదలచనూలేదు పొడిపొడిగా, వడివడిగా
నడయాడే కావ్యంగా......

మనువులు అనగా మనువులు మరియు మనుమరాండ్రు అని అర్ధం.

4

నాకు ఐదుగురు సోదరీమణులు అందరూ అక్కలే; అన్న అగ్రజులు
ఒక్కరు, మరొక్కరు పసితనంలోనే గతించారు నేను మా
తలిదండ్రులకు అష్టమ మరియు కనిష్ఠ సంతానం
నా బాల్యమున పసిబాలునిగ నుండగ పాము పడగనీడ నాపై పడి
సాయికి జరిగిన చందముగా అందుకు సాపత్యంగా జరిగెనని వినికిడి
మరి మేనల్లుళ్లు, మేనకోడళ్లు వారి వారి సంతానం మరియు అన్నగారి
సంతు అందరం కలిస్తే శతాధికంగా ఉన్నాం
పెత్తండ్రులు, పినతండ్రులు, మేనత్తలు, మేనమామలు, వారి వారి పుత్రులు,
పౌత్రులు, ధౌహిత్రులు కలిస్తే చతుశ్శతాధికంగా ఉంటాం.

శుభం

క్రమ సంఖ్య: 01 ధారావాహిక సంఖ్య: 6697

నేను సాగిస్తున్న సాయి సాహిత్యం కాదు ఆ కావ్యం గరళం
అది అవధులమేర ఆధ్యాత్మికంలో జొప్పించి ఒప్పించి చేస్తున్న సరళం
అది సాయికి నే అందించే సానబట్టిన వజ్ర అక్షర సాహిత్య విరాళం
అది ఆ అవధూత అందిస్తున్న అంతరంగపు రంగుల నృత్య భంగిమల మరాళం
అది మీనమేషాలు ఏ నిమేషాలు లెక్కించక సాగిస్తున్న పదమేళం
అది అన్ని రోజులూ అందిస్తున్న స్రవంతీ నురగల దవళం
అదో ఆధ్యాత్మికం శిల్పిగా శిల్పించిన అక్షర విగ్రహాల దేవళం
అది తర్కాలకు అతీతంగా అందిస్తున్న వేస్తున్న వైదిక తాళం
అది అందిస్తున్న సత్యసాయియే దాన్ని చేస్తున్నారు అనర్గళం
అది ఆ విధిని, నిధిని నిర్నిమిత్తంగా సాగిస్తున్న అవిరళం
అది పచ్చని పదాలతో పొలాలలో సాగే శంకరాచార్య జన్మదినం సాగిస్తున్న కేరళం
అది ఆ అక్షరాలు అంతర్గతంగా నారికేళంలో నారిలేనట్టు వారిగా వున్న నారికేళం
అది సాయి సాహిత్యానికి సాటి రానిది లేదు ఈ భూగోళం
అది అందుకు ఉండవచ్చునేమో కాని, కానీ అది కావచ్చు ఖగోళం.

క్రమ సంఖ్య: 02 ధారావాహిక సంఖ్య: 6698

ఆర్యావర్తంలో ఆధ్యాత్మికాన్ని ఆరాధనాభావంతో బాబా
ఆ ఆధ్యాత్మికాన్ని గుత్తకు తీసుకొన్నదత్తపుత్రుడై దేవునికి
ఆప్యాయంగా దగ్గరై తానే దేవుడై సాయిరాముడై సాగుతున్నాడీ ఇలలో
ఆర్యులకు ప్రత్యక్ష దైవమైన సూర్యనారాయణునిగా నిత్యం వెలుగులనిస్తూ
వెలిగిపోతున్నాడు సాయి.

క్రమ సంఖ్య: 03 ధారావాహిక సంఖ్య: 6699

“శ్రీ సాయి సుధామాధురి”ద్వాదశ భాగం చిత్రభాను సంవత్సర ఉగాదికి
పూర్తి కావించాలన్నది సత్యసాయి సంకల్పం కాని అది
నాలుగు దినాలు ముందే పూర్తియై ఒక కోయిల ముందే కూసింది
అన్న కవిలా
సాయి పూవు ముందే పూచింది మందహాసంగా, ముద్దమందారంగా.



క్రమ సంఖ్య: 04 ధారావాహిక సంఖ్య: 6700

చిత్రసీమ చిత్రమైన సీమ, రాయలసీమ నాడు రతనాల సీమ, నేడు ★
రాళ్లసీమగా మారిన ఈ తరుణంలో
రాయలసీమలోని అనంతపురజిల్లా పుట్టపర్తిసీమ పవిత్రసీమయేగాక
విచిత్రసీమగా వినుతికెక్కింది పర్తినాధుని పరంగా ఆ వరంగా
చిత్రసీమ చిత్రమైనసీమగానే గాని పవిత్రసిమయని ఖ్యాతి లేదు దానికది
రాదు
పర్తిసీమకు పవిత్రత పరమపద కార్తీక సోమవారం రత్నాకరవంశంలో
జన్మించిన సాయిలో ఆ అన్ని ఖ్యాతులు వచ్చాయి అవి నచ్చాయి, మెచ్చాయి.

క్రమ సంఖ్య: 05 ధారావాహిక సంఖ్య: 6701

బృందావనంలో పురాతన వైద్యాలయంలో ప్రథమ అంతస్తు ఆరంభ
ప్రారంభ పాదుర్భావ సందర్భంగా
సాయిని గూర్చి అగంతకుల అపరాధ విఫలయత్నం గూర్చి
నే లిఖించిన పంచరత్నాలలాటి పంచపద్యములు పఠించువేళ సాయి
ముఖము ఆ ముఖ కవళికలు వెలిగిపోయిన తీరు
ముఖం నుండి ముముక్షపు కాంతి కాంతివంతంగా వెలువడ్డం అదో
విడ్డూరంగా విరిసినవెన్నెలగా
విరిమల్లెల గుబాళింపులుగా ఆ సంబాళింపులతో సాయి సరసంగా ★
సవినయంగా
సంతసంగా నన్నభినందించిన విధం అది నే మరువలేని మరుమల్లెల
ముఖంగా అగుపించిందని ఆ దినం అది చూచినవారు
నన్నెంతో అభినందించారు.

క్రమ సంఖ్య: 06 ధారావాహిక సంఖ్య: 6702

నిరీక్షణ అది పర్తిలో నాకబ్బిన శిక్షణ, అదే నాకు రక్షణ
అయినది ప్రక్షాళన పరీక్ష నాళికలోని పరీక్షల పదార్థంగా
నా తక్షణ కర్తవ్యంకు సాక్ష్యంగా సాయి పిలుపుకు నిరీక్షణ
అదే విచక్షణతో నేను వీక్షిస్తూ ఆ పరీక్షలో ఉత్తీర్ణుడను కాగోరుతున్నా!

క్రమ సంఖ్య: 07 ధారావాహిక సంఖ్య: 6703

సాయిది ఆధ్యాత్మికంలో ఏకచత్రాధిపత్యం
సాయిది ఆధ్యాత్మికంలో ప్రథమపంథాయేగాని ద్వితీయం కాదు
సాయిది ఆధ్యాత్మికంలో త్రివిధమతాభిలాష మిళితం
సాయిది ఆధ్యాత్మికంలో చతుర్విధచాతుర్మాస దీక్షాసమ సుమం
సాయిది ఆధ్యాత్మికంలో పంచాక్షరీ మంత్రం కాదిదేది తంత్రం, కుతంత్రం
సాయిది ఆధ్యాత్మికంలో షట్చక్రవర్తులబాట అది పూబాట
సాయిది ఆధ్యాత్మికంలో సప్తాశ్వారూఢ భానునిలా వెలుగుల పర్వం సర్వం
సాయిది ఆధ్యాత్మికంలో అష్టదిక్కుల దిగ్బంధనం అందుకు ఇందనం సాయి చరితం
సాయిది ఆధ్యాత్మికంలో నవగ్రహాలకు నవనీత పాత్ర ఆపాత్ర పాత్రోచితం
సాయిది ఆధ్యాత్మికంలో దశావతార తారల్లో ఓ అవతారం.
సాయిది ఆధ్యాత్మికంలో ఏకాదశ రుద్రుల నిర్నిద్ర నిర్మమతల మతం
సాయిది ఆధ్యాత్మికంలో ద్వాదశ దశలు దాటిన దశ దశలకే అది దశ, దిశ.

క్రమ సంఖ్య: 08 ధారావాహిక సంఖ్య: 6704

వారసత్వం వయస్తత్వంలోగాక వయోనిమిత్తముగాక సాయి నిమిత్తంగా సాయికి అబ్బె
అబ్బో అది అందలం అంది పుచ్చుకొన్న అవకాశపు ఆకాశపు అపురూపం
సాయికి వంశ పారంపర్యంగా వచ్చిన సపర్యలు కావు అవి విపర్యాయాలే
ప్రతి పర్యాయం మహాత్ముల జన్మల మహితాత్మికాలు కాని అన్యం కాదు సాయి విషయం అంతే అంటున్నా!

క్రమ సంఖ్య: 09 ధారావాహిక సంఖ్య: 6705

సాయికి నాపై ఉన్న నమ్మకం అమ్మకంకు పెట్టలేను అమృతమే అది చేయదలచాను
సాయిపై నాకున్న అచంచల విశ్వాసం అవిశ్వాసం చేయలేను అనృతం చెప్పను
సాయిపై నాకు, నాపై సాయికి ఉన్న నమ్మకాలు వమ్ముకావు అవి అమ్మకానికి కావు
సాయి నాపై తమ్ము తాము నమ్మకంగా నమ్మశక్యం కానిరీతిలో నమ్ముతున్నారు నేనున్నూ అదే రీతిలో వారి కొమ్ముకాస్తున్నా!



క్రమ సంఖ్య: 10 ధారావాహిక సంఖ్య: 6706

పందిరి మందిరమగునా? పంది నంది యగునా? కందిరీగ కట్లపాము కాగలదా? ✶
వానపాము త్రాచుపాము కానటుల గ్రామసింహం అసలు సింహం అన్న సహించగలవా?
సత్యసాయిని వేషంలో వ్యాపకంలో కడకు పేరులో అనుకరించినా
అనుకరణలుఅనుసరణీయాలు కావుచ్చు ధ్వన్యనుకరణలు ధన్యములు కావు
మరొకరు కావచ్చు మరెన్నో పేరులు వేషాలు ఉండగ వారు ఈ వేషాలు మోసాలు ఎందుకు దండగ!
కావచ్చు వారికది పండగ ఎంత పండగైనా వారు పండిపోయి ఎండిపోవటం ఖాయం
ఎందుకీ అనుకరణలు ఎవరినుద్దరించటానికి కనీసం వారికి వారై ఉద్దరించుకొంటారా! అన్నది నాకైతే పూర్తిగా నమ్మకం లేదు మరి మీరేమంటారు?

క్రమ సంఖ్య: 11 ధారావాహిక సంఖ్య: 6707

భూత భవిష్యత్ వర్తమానాల్లోను వార్తాహరుడను సాయికి నేను
సాయి గూర్చి నిజవార్తలు సాయి నైజపువార్తలు వక్రీకరించే వారికి
హర్తాళ్ చేసియైనా అసలు విషయాలు వారి సేవా కార్యక్రమాలు
వివరంగా విశదపరచే వార్తాహరుడను కాగోరుతున్నా!

క్రమ సంఖ్య: 12 ధారావాహిక సంఖ్య: 6708

✶ వృద్ధాప్యానికి ఆప్యాయతలు అవసరం ఆ అవసరాలు అందిస్తున్నారు సాయి
వృద్ధి ఆప్యాయతల్లోనేగాక ఆధ్యాత్మికంలో కూడ సాగిస్తున్న సాయి అభినందనీయులు
వృద్ధి సమృద్ధిగా సంధానం చేసే సంధానకర్త సత్యసాయి
వృక్షంలా సాయి అడక్కుండానే కాయలు, నీడ పిల్లకాయలకు, వృద్ధులకు అందరికి అందించే సాయికి సాష్టాంగం.

క్రమ సంఖ్య : 13 ధారావాహిక సంఖ్య : 6709

మనస్సు, వయస్సు, యశస్సు అవి అలలు లేని నిశ్చల నిర్వికారాలైన సరస్సులై *
వలలు, కలలు లేని కాసారాల సాకారాలుగా సాయి ఒక్కరే ఈ అవనిలో
ఆ అవనికను ఎవనికి లేని, రాని సర్వసంఘ పరిత్యాగిలా త్యాగాలకు
ఆలవాలంగా
అరిష్టాలకు అనిలంగా కష్టాలకు, నష్టాలకు, కనిష్టంగా కారణాలౌతున్న వాటి
కారణాలను కనుగొని కాంచనంగా, లాంచనంగా, ఆ కష్టాలకు
చేలాంచనాలు చుడుతూ
అట్టి వారిని ఆదుకొంటూ పాదుకొంటూ సాధులా సాధు, యోధులా
సాగిస్తున్న సాయికి సాష్టాంగం.

క్రమ సంఖ్య: 14 ధారావాహిక సంఖ్య: 6710

రాత్రి, పగలు అని లేదు పదాలతో పరుగులు పదాల పరదాలు తొలగించి
పగలు పదాలకు పతిగ, రేయిగీతాలకు గురుతుగ పదాలకు సతిగా గతిగా
రేయి రాయిగా పరాయిగా కిరాయిగా గాక పావురాయిగా పదాలు
రెక్కలు విప్పుకొని
వచ్చి నాప్రోల వ్రాలగా వలతో వలపుతో బంధించి కలంతో కొట్టి
కాగితంలో చుట్టి
కావ్యానికి ఆ హవ్యానికి, భవ్యానికి బావ్యానికి బాహ్యరూపంగా రూపం కల్పించి
పదబంధనంలో చిక్కుకున్న ఆ పదపావురాలను ఆపదల నుండి రక్షించి
భక్షించే వారి నుండి కాపాడి పాడియైన పాడి ఆవుగా ఎంచి
ఆ పదగోవుల నుండి క్షీరములను పిండి పిండివంటలుగా తయారు
చేసి ఆహుతులకు అందిస్తుంటాను.

క్రమ సంఖ్య: 15 ధారావాహిక సంఖ్య: 6711

ద్వారపాలకుడను, ద్వాపరాన ద్వారకా నాధునకు
కలియుగాన పర్తినాధునికి నా నాధునికి ద్వారపాలకునిగ
ఆ ఆర్యుని, వాక్‌పాలకునిగ ఆజ్ఞాపాలకునిగ
పాలింపబడే నేను పర్తికి ద్వారపాలకుడనై ఆ నాధునిచే పాలింపబడుతున్నా!



క్రమ సంఖ్య: 16 ధారావాహిక సంఖ్య: 6712

నక్క నక్కినా, కుక్క కక్కినా, చిలుక చిక్కినా వార్త కాదు
నక్క వినయాలు పోయేవాడు ధూర్తుడు, ధార్తరాష్ట్రుడు
నక్క అనువుగానిచోట కుక్కినపేను, అవసరమైన వేళ అపరసింహం
నక్క నక్కినా నక్కకున్నా చిక్కునా ఈ చిక్కు విడదీయ, వడబోయ తరమా?
నక్కకు, నాగలోకంకు ఉన్న వ్యత్యాసం ఇతర సాయిలకి సత్యసాయికిలదు
నక్క నక్కగాను, కుక్క కుక్కగాను ఉండాలేగాని, నక్క కుక్కగా
కుక్క నక్క కాదెన్నటికి
నక్కినా నప్పునా బొప్పాయి పండులోని గింజలకు మిరియాల ఘాటు
వచ్చునా! చచ్చినా!
నక్కకున్న తెలివి కుక్కకు రాదు, కుక్క విశ్వాసం నక్కకు రాదు రాజు
రాజే, బంటుబంటే ఆ అంటు అంతే అది వింతే.

క్రమ సంఖ్య: 17 ధారావాహిక సంఖ్య: 6713

వారం వారం సోమవారం, గారం గారం గారెల గారం, అది అయ్యల ఆయవారం
గారం గారం సింగారం, బంగారం, శృంగారం, నయాగారం
పారావారం, ప్రణవవారం, పరిణయవారం, పరిచయవారం
సత్యసాయివారం, సత్యమైనవారం సత్తాగల వారం సందర్భానుసారం
ఆ వారాలు మారుతుంటాయి మాన్యవారాలుగా దీనారాలుగా!

క్రమ సంఖ్య: 18 ధారావాహిక సంఖ్య: 6714

ధ్యానం ధన్యం, ధాన్యం చేయవలసినది వదాన్యం అదే పుణ్యం
ప్రావీణ్యం కాదు కావలసినది, నాణ్యం కాదు, నవనీతపు మనసు
కావలసినది
అవి పుష్కలంగా పండిస్తున్నవారు పరమేశులైన పర్తీశులు
ధ్యానం, ధాన్యం పదాన్యం విద్యావైద్యజల గృహాలతోపాటు సాపాటు
విస్తృత వస్త్ర వస్తుదానాలు చేసే దానకర్ణుడు సాయి.

క్రమ సంఖ్య: 19 ధారావాహిక సంఖ్య: 6715

ప్రాత:కాలం పదాల కూర్పుకు, పద్యాల అల్లికకు అనువైన కాలం, అది విలువైన కాలం
బ్రహ్మముహూర్తం, బ్రహ్మాండమైన ముహూర్తం, బహుదొడ్డ ముహూర్తం
ఉదయకాలం ఉదయించే సూర్యునిలా వెలుగులు వెలగల పదాల పందేరంగా
మధ్యాహ్నం మిధ్యగా మద్యమద్య ఒకటి, అరా వచ్చినా రావచ్చు రాకపోనూవచ్చు
ఇక సాయంకాలం భారతస్త్రీ లలాటంలో మెరిసే కుంకుమలా
సాంధ్యశ్రీ అరుణారుణకాంతుల్లో భాసించే భానుని వలయాకారంగా
కొంత కాంతి తక్కువైనా చల్లని పదాలతో మెలమెల్లగా తెల్లగా
ఇక రాత్రి అనిమిషనై మేల్కొని మేలిమి, మాలిమి పదాలతో పరువంగా ప్రవహిస్తాయి పర్తి ప్రభు పదాలు.

క్రమ సంఖ్య: 20 ధారావాహిక సంఖ్య: 6716

నాది వ్యాపార వ్యాపకము, వలపువ్యాపకము
సాయిది వైదిక వ్యాపకము, వితరణా వ్యాపకము
నాది అచ్ఛాదనలేని ఆధ్యాత్మిక వ్యాపకము
సాయిది అచ్ఛమైన అమృత ఆధ్యాత్మిక వ్యాపకము.

క్రమ సంఖ్య: 21 ధారావాహిక సంఖ్య: 6717

వంశం రత్నాకరం వశమైనది రత్నంలాటి వైదికం, ఏ యత్నం ప్రయత్నం లేకుండా
సత్యం నామధేయం సత్యంకు నప్పిన నామధేయం
సత్యనారాయణ రాజు సత్యానికి నారాయణుడు సూర్యనారాయణుడు
సత్యసాయిబాబా సత్యం నిండిన నిండుగ పండిన బాబా సత్యసాయిబాబా!

క్రమ సంఖ్య: 22 ధారావాహిక సంఖ్య: 6718

జయ, మృత్యుంజయ, మతమౌఢ్యజయ, మమతలజయ, మహిమలజయ సాయి
జయము జయము నీకు జయము నీ విజయ రహస్యం వివరణాత్మకంగా
జయజయ ధ్వానాలతో చెప్పగోరుతున్నా, అది విప్పగోరుతున్నా వివరంగా వినిమయంగా, విశ్వసనీయంగా
జయాపజయాలు దైవాదీనాలంటారు కాని ఇక్కడ సాయియే దైవం కదా!



క్రమ సంఖ్య : 23 ధారావాహిక సంఖ్య : 6719

★ సాయి సామర్థ్యానికి గీటురాయి చేటులేని
సామర్థ్యంతో జనవాహినికి ఖచ్చితంగా సేవలందిస్తున్న విధం
సాయి చేసే సర్వసాధారణంకాని సేవలు సాయికి సేవకులై
సాయము చేయటం అదిన్నీ పేదప్రజకు విద్యా, వైద్య, జలదానాలు దానంతటవి
సాక్ష్యాలు అక్కరలేకనే జరిగిపోవటం నిత్యం మనం చూస్తున్న విధంకు
సానుకూల అనుకూలాలేగాని ప్రతికూలాలులేక ప్రతికులం ఆనందంగా అనుభవిస్తున్నారు.

క్రమ సంఖ్య: 24 ధారావాహిక సంఖ్య: 6720

★ సాయికి ఎందరెందరో ఏఏదేశాలవారో అందిస్తుంటారు ద్రవ్యం
సాయికి నేనందించేది ఆయన ఆనందించేది, అభిమానించేది నా కావ్యం
సాయికి సేవా కార్యకర్తలు అందించేది వారి శారీరక సేవల సేవ్యం
సాయికి భక్తులు భయ భక్తులతో అందించేది వారి భక్తి, శక్తి అది భావ్యం.

క్రమ సంఖ్య: 25 ధారావాహిక సంఖ్య: 6721

★ సాయికి ధన్యవాదములే కాని ద్రవ్యవాదములు లేవు మా పరిచయంలో
సాయిది వదాన్యవాదములు వేదవేదాంగ వాదములు వేసారని వాదములు
సాయిది ధనధాన్యవాదములు కాదు దానవాదములే కాని ధ్వన్యనుకరణ వాదములు కాదు
సాయిది సాధుసాంగత్యమనీషావాదములు కాని మహిషావాదములు కావు.

క్రమ సంఖ్య: 26 ధారావాహిక సంఖ్య: 6722

★ ధారావాహికం నా రచన సాయిగూర్చి సాగవలసినదే కాని అది ఆగవలసినది కాదు
ధరల వాహికం కాదిది ఇది ధారావాహిక, ఇది సుందరచైతన్యం కాని అంధ చైతన్యం కాదు
ధరవరుల బేరం కాదు దగాకోరుతనం కాదు, దొరతనమే కాని
ధ్యానం, ధాన్యం, ద్రవ్యం హవ్యం ఈ కావ్యంకు అడ్డురావు, ఇవన్నీ అడ్డుతొలగి దొడ్డగా సహకరించేవే కాని సంహరించేవి కాదు.

క్రమ సంఖ్య: 27 ధారావాహిక సంఖ్య: 6723

భగవాన్ సత్యసాయి పందొమ్మిదివందల అరవై దశకంలో
బొంబాయిలో శివరాత్రినాడు ఆత్మలింగాన్ని తను తన తనువు నుండి
ఉద్భవింపచేసి తదుపరి ఉపన్యాసంలో ఒక నగ్న సత్యాన్ని సత్యంగా
తెలిపెనీవిధంగా
ఆ విధంబెట్టిదనిన అలనాడు రాముని కాలంలో అయోధ్యలో రామలక్ష్మణ
భరతశత్రుఘ్నలకు
నల్వురకు నాలుగు పడకగదులు వరుసగా యున్నవని వాటి
ద్వారములకు తలుపులు లేక
వ్రేలాడే వస్త్ర ఆచ్ఛాదనలు మాత్రం కలవని రాముడు ఒకింత అలసటతో
విశ్రమింప
సాయంకాలం రెండవ జాము ప్రారంభంలో శయనింపగోరి
పొరపాటున భరతుని పడకగదికి పోయి
పవళించెనని దానితో నిద్రకుపక్రమించి నిదపోగా అది ఆ రాముడు
ఒక ప్రక్కకు ఒదిగి పరుండగా
భరతుని భార్య మరో పావు గడియకు వచ్చి తను రాముడు పవళించిన
మంచపు పర్యంకముపై
రెండవ దెస ముఖముంచుకొని పరుండెనని ఇక్కడ ఒక్క విషయం
చెప్పవలసియున్నది
రాముని, భరతుని పోలికలు ఇంచుమించు ఒకే రకంగా ఉండునట
మరికొంతసేపటికి భరతుడు తన గదికి వచ్చి పవళించుటకు రాగా
ఆ గదిలోని ఒకే పర్యంకంపై రాముడు తన భార్య వేర్వేరు దెసల
ముఖములతో నిద్రించు సన్నివేశాన్ని గాంచి
జరిగిన పొరపాటు పొరపొచ్ఛంగాను, పారదర్శకం లేక పొరపాటుగా
జరిగెనని గ్రహించి
తను ఇపుడు వారి నిద్ర భంగం చేస్తే ఇద్దరు జరిగిన పొరపాటు
గ్రహించి సిగ్గుపడగలరని
తాను అటనే వేకువ వరకు వేచియుండి తన ఆరాధ్యుడు అన్నయైన
రామునికి నిద్రాభంగంచేయ నిచ్ఛగించక
ఆపై వారు మేల్కొని జరిగిన విషమ విషయం గ్రహించి రాముడు
తన గదికి పోయెనని
ఇది తన రామజన్మలో జరిగిన సంఘటనయని సాయి నేటి వరకు
ఎవరికి తెలీని ఈ సంఘటన ఆ రోజు ఉపన్యాసంలో చెప్పటం
చెప్పకనే చెప్పెను తాను రాముని అవతారమని సాయిరాముడు.



క్రమ సంఖ్య: 28 ధారావాహిక సంఖ్య: 6724

కిరాణా సరుకులను రవాణ చేయవచ్చు రుణంగా పొందనూ వచ్చు
కాని రవాణాను కిరాణాగా మార్చలేవు అవి కిరణాలు కావు లేవు కారణాలు
ఆలానే సాయి చేయు కార్యాలు ఎవరూ చేయలేరు
చేయాలన్నా చేయూత ఎంత ఇచ్చినా చేయలేక కింకర్తవ్యం అనుకోవలసినదే
ఆయన సంతలో సరుకు కాదు ముంతలో పెరుగూ కాదు పుంతలోని
ప్రాంతము కాదు
ఆ శ్రీవారు వారివారి వారింపనలవికాని వారువంలా దూసుకుపోయి
దానంలో నిధానంగాగాక దానమే ప్రధానంగా పరుగుపెట్టే
అశ్వవేగ విశ్వాసంగల విశ్వాసం వారిది.

క్రమ సంఖ్య: 29 ధారావాహిక సంఖ్య: 6725

★ శయనం శయనం అనంతశయనం సాయిది అనంతశయనం
శయనం నయనంకు అందని అగాధశయనం, అద్వితీయ శయనం
శయనం సాయి శయనించువేళ అది శేషపాన్పు శయనం
శయనం శయనం ఆ శయనం రాగద్వేషాలకతీత శయనం
రామశయనం, సాయిరామ శయనం
శయనం ఆ శయనం నయనం చిన్దంతి శస్త్రాణి, శిరస్త్రాణంగా ప్రాణంగా
శయన శయనాలు వినయాలుగా వినిమయ నమ్రనాలుగా సాగాలి
సాయి శయనం.

క్రమ సంఖ్య: 30 ధారావాహిక సంఖ్య: 6726

★ అభ్యాసం కూసువిద్య అది అభ్యంతరం కాదు అది అభ్యంగనంగా
సాయి సాగిస్తున్న విధం అబ్బురం
అభ్యాసం అది ఎంత మర్మమైన విద్యయైనా ముమ్మరంగా, ముముక్షంగా
అక్షయంగా అద్భుతంగా చేస్తున్నారు సాయి
అభ్యసించటమూ అభ్యాసంగా చేస్తే అద్వితీయంగా అవనికి అక్కరకు
వస్తాయి ఏవైనా ఎన్నడైనా
అభ్యాసాలుగా గాక అవి సాయికి పుట్టుకతో వచ్చిన కర్ణుని కవచకుండలాల్లా
స్వయంభవాలు, ఆ సంభవాలు.

క్రమ సంఖ్య: 31 ధారావాహిక సంఖ్య: 6727

సుందరులు కొందరు, యుగంధరులు కొందరు
ఆధ్యాత్మిక సుందరులు, ఆధ్యాత్మిక యుగంధరులు
రెంటికి వర్తిస్తారు సత్యసాయి అందుతోనే నర్తిస్తున్నారు
ఆధ్యాత్మికంతో చేయుట లేదు వర్తకం వర్తనం అది ఋజువర్తనం
సాయి పుస్తకం రచిస్తున్నాను, గాని నేను ఆయన మస్తకంతో
దోబూచులాడుటలేదు, ఇది యధార్థం, ఇది ఆధ్యాత్మిక పదార్థం.

క్రమ సంఖ్య: 32 ధారావాహిక సంఖ్య: 6728

★ సాయి తులసి, సాయికున్నది ఆధ్యాత్మిక పరపతి కాదాయన పరులకు నృపతిపతి
సాయి సాగించేది సాయముల సంసారం, ఆధ్యాత్మిక సంగతులకు సాయం
సాయి సాధించేది, శోధించేది ప్రసాదించేది ఆధ్యాత్మిక ఆహారం విహారం
సాయి సంగ్రహంగా గాక సందేశాత్మకంగా సర్వసందోహాలకు ఆధ్యాత్మిక సాగును సాగిస్తున్నారు సాయి.

క్రమ సంఖ్య: 33 ధారావాహిక సంఖ్య: 6729

★ ధ్యానము పరధ్యానముగా ఉండరాదు అది పరిణతి ధ్యానము కాదు పరిమిత ధ్యానమే ఔతుంది
ధ్యానము ద్వారా సాయి ద్వారము చేరవచ్చు భౌతికంగా కాకున్నా మానసికంగా
ధ్యానముద్ర మంద్రము కావచ్చు అది సంద్రమూ కావచ్చు ఆ లోతులు తెలియనివి
ధ్యానమే యాగము యోగము కాని అది ప్రయోగమైనా ప్రయోజనం శూన్యం.

క్రమ సంఖ్య: 34 ధారావాహిక సంఖ్య: 6730

★ సాయిని చూడని తలవని క్షణాలు అనుకొంటా అవి చేజారే క్షణాలని
సాయి పాదాలు తాకనిదే నాకనిపిస్తుంది గుండె చేజారినటుల
సాయి తీక్షణ చూపులు అవిగ్రుచ్చును నాలో కైజారులా
సాయిని గూర్చి లిఖించని దినం అది నాకు కైలాసం వీడి కైవల్యం వదలి పాతాళానికి పోయినట్టుంటుంది.



క్రమ సంఖ్య: 35 ధారావాహిక సంఖ్య: 6731

★ బాబా భయరహితుడు అభయ సహితుడు
బాబా బాబాయి బాలబాలికలందరికి భక్తులకున్న బాబాయి
బాబా బాలరసాల సాల నవపల్లవి కావ్య నాయకుడు
బాబా భాగ్యం ఆధ్యాత్మికం, బాబా సౌభాగ్యం సౌశీల్యం.

క్రమ సంఖ్య: 36 ధారావాహిక సంఖ్య: 6732

భగవాన్ బాబాది ప్రేమ మంత్రం, ప్రేమే ఆయనకు తారక మంత్రం
అది తరించే మంత్రం తరుణపు మంత్రం, వితరణ మంత్రం
ప్రేమయన్న కామం కాదు, కారుణ్యమేగాని కారణాలేవైనా ప్రేమప్రేమే ప్రేమ ప్రేరణే
పర్తినాధుని పఠనం పర్తినాధుని ప్రణవం పరిచయం పరిణయం పరవశం అదే అందరికి ఆయన వశం.

క్రమ సంఖ్య: 37 ధారావాహిక సంఖ్య: 6733

★ సాయిది ఎట్టి దృష్టి? అది దివ్యదృష్టియా? నవ్యదృష్టియా?
సాయిది భవ్య దృష్టియా? భావ్య దృష్టియా? భాగ్యదృష్టియా?
సాయిది కాసుల దృష్టియా? కావ్య దృష్టియా? కాంచన దృష్టియా?
సాయిది ఆధ్యాత్మిక దృష్టియా? ఆప్యాయతల దృష్టియా? ఆలోచనల దృష్టియా? ఆలోచించి తెలుపరయా!

క్రమ సంఖ్య: 38 ధారావాహిక సంఖ్య: 6734

సాయి సాగించే ఆధ్యాత్మిక అంతస్తు చేరాలంటే అంత:కరణ ముఖ్యం గాని
వ్యాకరణం కాదు అదో ఉపకరణం మాత్రమే ఆ సమీకరణల సమీరంకు బహుదూరం
బాబా భాషకు నా భాష ఘోషకు గోషాలేదు దానికి అచ్ఛాదన లేదు ఏ అవరోదము లేదు
అది కాదు ఎవరికి విరోధం అది ఇద్దరికి వారధిగా ఆ ఆధ్యాత్మిక నీరధికి నిర్మించబడుతోంది.

క్రమ సంఖ్య: 39 ధారావాహిక సంఖ్య: 6735

సాయి దర్శనం కోసం ఎదురుచూడ్డంతోనే ఎద ఎదుగుతుంది
ఆపై పొదుగుతుంది స్వామిరాగానే ఆ గుండె అండము ఆ పిండము పిల్లగా మారుతుంది
సాయి వచ్చి పలకరించగానే ఆ పిన్న పిల్ల పల్లవంగా పలుకుతుంది పర్తినాధునితో ప్రాపకంగా ప్రాపంచకంగా గాక వైదికంగా
మరునాడు మరలా అదే స్థితి, ఈ స్థితి నిస్థిత ప్రజ్ఞస్థితి యనవలెనా! స్థిమిత ప్రజ్ఞస్థితి యనవలెనా?

క్రమ సంఖ్య: 40 ధారావాహిక సంఖ్య: 6736

ఓ ఓం ఓ రాం ఓ సాయిరాం ఓ ఓంకారం ఝుంకారంగా నాలో మ్రోగుతోంది
మరియు మారుమ్రోగిపోతోంది మరీ మరీ మరియాదకు కాదు మానసిక ఉల్లాసానికి కాదు
అది అవధులు లేని ఆప్యాయతల సాయికి సాయముగాను గాక
సంశయ రహితంగా సంచలనాత్మకంగా ఆత్మ ఆధ్యాత్మికాల మేళవింపుగా ఆ సొంపు సతతం
నాలో సాగుతూ సాగిలపడి సాయి సాక్షాత్కారం కోసం సౌష్టవంగా, సౌగంధికంగా సాష్టాంగం
సౌశీలంగా, సౌలభ్యంగా నన్ను చేస్తుంటుంది పునీతం కమనీయంగా!

క్రమ సంఖ్య: 41 ధారావాహిక సంఖ్య: 6737

ద్వాదశ స్కంధములు స్కంధపురాణం రీతి స్కంధావారంగా రచించి వచించాను సత్యసాయిని గూరిచి
ద్వాపరమైనా ఏ పురమైనా పరోపకారం పనిచేసే పర్తినాధునికి ప్రపంచం అంతా ఒక్కటే
ద్వారకానాధుడైనా, ద్వాపరయుగమైనా ఏ యుగమైనా ఈ యుగమైనా ఏ యాగమైనా ఏ యోగమైనా
ద్వారబంధం బంధిస్తే దొడ్డిదారి యున్నట్టుగా గాక రాజబాటగా
రాజర్షియైన సాయి సాగిస్తున్నాడు ఆధ్యాత్మికాన్ని అవలీలగా నవలీలగా!



క్రమ సంఖ్య: 42 ధారావాహిక సంఖ్య: 6738

★ అటపర్తిలో ఆధ్యాత్మికం పిలకలు వేసి పలకరిస్తుంటుంది
దానితో నీ మదిలో, హృదిలో అది తొలకరిస్తున్నట్టుంది
పర్తిలో ఆధ్యాత్మికం ఊడలువేసి నవనాడుల్లోను అది బలపడుతుంది
ఆధ్యాత్మికం అమ్మలాటిది సాయిమాయే ఆ ఆధ్యాత్మికానికి అమ్మ అమ్మకానికి కానిది లేనిది అది.

క్రమ సంఖ్య: 43 ధారావాహిక సంఖ్య: 6739

★ సాయి ఆధ్యాత్మిక వాయిద్యం వ్యాద్యంగా గాక మనిషికి వైద్యంగా వైవిధ్యంగా విరాజిల్లుతోంది విశ్వంలో వినూత్నంగా
సాయి సాగించే ఆ ఆధ్యాత్మిక యజ్ఞం ఆ యజ్ఞగుండం అఖండంగా ఆధ్యాత్మిక జ్వాలలు ఎగసిపడుతున్నాయ్ నింగి వరకు
సాయి సాధువుగా సాగించే సాధనలు అవి ఎనలేని ఎన్నడు వినని వివేక వర్ధనంగా వర్థిల్లుతున్నాయి
సాయి ఆ ఆధ్యాత్మిక సామ్రాజ్యానికి సార్వభౌముడు ఆర్యసమాజానికి ఆర్యుడు, ఆరాధ్యుడు భగవాన్ సత్యసాయి.

క్రమ సంఖ్య: 44 ధారావాహిక సంఖ్య: 6740

★ సాయి స్వయంభవం గాకున్నా సాయిశక్తులు, ఉక్తులు స్వయంభవం
సాయికి స్వాగతం స్వాభిమాన స్వాగతం స్వాస్థ్యపు స్వాగతం
సాయికి సాష్టాంగం అష్టాంగాలు వంచి మంచిగా విపంచిగా
సాయికి విరివిగా విరుల పూజతోగాక హృదయ పుష్పం పుష్పకంగా ఎంచి సాయి పాదాల ముందుంచుతా!

క్రమ సంఖ్య: 45 ధారావాహిక సంఖ్య: 6741

★ సాయి కొరకు వేచి యుండటం కాదు వేసారటం
సాయి కొరకు నిలచియుండటం, వలచి యుండటంలాటిది
సాయి కొరకు తలచియుండటం తలబడటం సాయితో ముఖాముఖిగా భావించటం
సాయి కొరకు పిలచి పిలిపించుకోవటం అది నాకై నే బలపడటం లాటిది ఆ లాటిది ఎక్కడా జరుగదు.

క్రమ సంఖ్య: 46 ధారావాహిక సంఖ్య: 6742

* సాయిపై భక్తికి భావం భాష్యం, భావుకత్వంలుండవు
సాయిపై భక్తికి తార్కాణం భక్తిశ్రద్ధలే కాని భజనలు, సృజనలు కావు
సాయిపై నా సాహిత్యం దాంపత్యంగా, క్షీర నీరముల కలయికగా
కరిగిపోతుంది
సాయిపై సామరస్యభావమే కాని సాగరమంత లోతుగా వెడితేనే కాని
అందనివి ఆయనపై భక్తి విశ్వాసాలు.

క్రమ సంఖ్య: 47 ధారావాహిక సంఖ్య: 6743

సాయిపై నా భక్తి అది అచంచల విశ్వాసంతో ఆరంభమై, ప్రారంభమై
ఆ ప్రాభవం ప్రణవంగా, పరిచయంగా ఆ ప్రాంగణంలో పరిచయ వాక్యమై
అది నిర్జనంగా నిరంజనంగా నిర్జీవంకాని నైసర్గికంగా నిర్జింప
వీలులేని వేడుకకాదు
వాడుకేగాని వేడుకకాదు వేడి వేడి వేగిరపాటులేని వెరవని ఆధ్యాత్మిక
అర్థింపుగా సాగుతున్న సారస్వత సాహిత్యానికి పునాది పుట్టపర్తి.

క్రమ సంఖ్య: 48 ధారావాహిక సంఖ్య: 6744

*సడి చేస్తుంటాయి సతతం సత్యసాయి సాహిత్య పదాలు మదిలో హృదిలో
మడికట్టుకొని కూర్చోవు ఏ ఒక్కరి కోసమో అవి ఎవరుపయోగించు
కొంటే వారికుపయోగపడిపోతుంటాయి
వడి వడిగా ఒడిలో వచ్చి వాలిపోయి వాటమైన కావ్యంగా
రూపాంతరం చెందిపోతుంటాయి
నడిరేయి యని సడిచేయుట మానవు సరిగమలు అవి పలుకుతూ
పలకరిస్తూనే ఉంటాయి.

క్రమ సంఖ్య: 49 ధారావాహిక సంఖ్య: 6745

సాయి హరి మరి మరి ఆధ్యాత్మిక కరి వైదికవిరి
సాయి శ్రీహరి ఆ శ్రీహరికి సిరి సిరిసిరిమువ్వ ముముక్షంతో సరి సాయి
సరి సరి ఆ శ్రీహరి అవతరించె పర్తిలో ఈపరి
సాయి అసలైన ఆర్యుల ఆధ్యాత్మికగిరి వైదికానికి ఆహారం అందించిన
వరి ఎన్నటికి అది ఆవిరి కాని వరి.



క్రమ సంఖ్య: 50 ధారావాహిక సంఖ్య: 6746

*ప్రేమ ప్రేమ ప్రేమ ప్రేమ ప్రేమకు ప్రేమే పేశల ప్రేరణ
ప్రేమ పర్తినాథుని వశమై మనకు పరవశమైప్రియకాన్కగా పంచే పెంచే
ప్రేమ ప్రేమకు పాశమై ప్రాణప్రదమై ప్రణవపదమై పర్తికే పట్టమై
ప్రేమ పట్టపురాణియై పట్టరాని సంతోషమై పట్టుదలకు గీటురాయియై
ప్రేమకు ప్రామాణికం ప్రేమగా పారమార్థిక ప్రేమగా పర్తిపరిసరాల్లో
ప్రేమకు ప్రేమకు పారాయణగా ప్రేమే పర్తినాథుని ఆయుధమై
అలరారుతోంది.

క్రమ సంఖ్య: 51 ధారావాహిక సంఖ్య: 6747

* ఆదర్శం ప్రదర్శన కానక్కర లేదు పర్తినాథునిలా ప్రవర్తించాలి
అది దర్శనం వద్దన్నా ఒకనాటికి కావడం ఖాయం
అందుకే నీకై నీవు ప్రదర్శనకు పాటుపడితే అది చేటుగా మారే
ప్రమాదం పొంచియుంటుంది
అలాగాక నీకై నీవు నీ కార్యాలను చక్కబెట్టుకొంటూ పోతే ఆ
చక్కదనం దానికై అదే నెలకొంటుంది ఏ నైలవునైనా!

క్రమ సంఖ్య: 52 ధారావాహిక సంఖ్య: 6748

అంభోధి జలనిధిలోని అలలు అలా అలా అవని అంచుకు చేరి అదరిపడి
ఆపై చితికి పోతుంటాయి
సాయి సంద్రంలోని ఆధ్యాత్మిక అలలు అలవోకగా ఎగసిపడటమేకాని
అవి విరివిగా వివిధ విధాల ఏ విధాన కూడ ఎగిరిపడవు కరిగిపోవు
సాయి ఆధ్యాత్మిక అలలు కలలు కావు కల్లలు కావు అవి ఎల్లలు లేక
ఎల్లకాలం కాపురముండే అలలు.

క్రమ సంఖ్య: 53 ధారావాహిక సంఖ్య: 6749

*ద్రవ్యము దెయ్యమై కయ్యమై కబళిస్తుంది గాని
ద్రవ్యము నెయ్యమై న్యాయమై వియ్యమై విహరించక
ద్రవ్యము ఆప్యాయతలను అపహరించి అపహాస్యం చేస్తుంది
ద్రవ్యము పుట్టపర్తిలో పవళించి ఆధ్యాత్మికమనే అమ్మ ఒడిలో హాయిగా నిద్రిస్తోంది.

క్రమ సంఖ్య: 54 ధారావాహిక సంఖ్య: 6750

*అభయమిచ్చి శుభములు చేకూర్చుటే సాయి నిత్య కార్యక్రమం
ఆ అభయములు శుభములు చేజారనీక కదలు పర్తికి
అభయములు ప్రసాదించే పర్తినాధుని వరప్రసాదం భక్తులందరికి మహాప్రసాదం
అభయములు ఉభయకుశలోపరి కాకున్నా తప్పక నీకు అది అగు దైవప్రసాదం.

క్రమ సంఖ్య: 55 ధారావాహిక సంఖ్య: 6751

*మనం భారతదేశ పౌరులం, భావి భారతదేశానికి వారసులం
మంచిచెడులకు వారధులం వంచనకు మంచితనానికి ఏక మొత్తంగా బలైపోతున్నవారలం
మనదేశానికి అవనికి అధికార ప్రతినిధులం, అందుకే మన మన మతాతీతానికి నిలచిన ప్రతీకలం
మనకు ఆధ్యాత్మిక గురువు, రాజు దిక్కు అయిన సాయికి మ్రొక్కుదాం మొక్కవోని ధైర్యంగా జాతి జనులం.

క్రమ సంఖ్య: 56 ధారావాహిక సంఖ్య: 6752

* తరువు కాస్తుంది కాయలు, తల్లికంటుంది పిల్లకాయలు
తరుణంలో ఈ తరుణంలో మన ఈ భూ ఆవరణలో పర్తి పర్యావరణంలో
తమరు సత్యసాయిగా అవతరించి ఆధ్యాత్మికాన్ని కాయలుకాపిస్తున్నందుకు
తపిస్తూ ఇంకను ఆ ఆధ్యాత్మికాన్ని పెంచిపోషించాలని పడే తాపత్రయం వర్ణనాతీతం అది అతీతం.

క్రమ సంఖ్య: 57 ధారావాహిక సంఖ్య: 6753

*సాయి సుధామాదురి సాహిత్యంలో చక్కని ఒరవడిగాని, చిక్కుముడి కాదు, లేదు అది రాదు
సాయి సుధామాధురి సాహిత్యంలో సాపత్యం లేని విదంగా సాగుతున్న సుజలపాతం
సాయి సుధామాధురి సాహిత్యంలో సానబెట్టిన వజ్రంగా వర్షం, వారం లేకుండా సాగుతున్న స్రవంతీ సాహితికి
సాయి సుధామాధురి సాహిత్యంలో సుధలు నింపి సాయిపరంగా భక్తుల వ్యధలు బాపే బాబా భాష్యం.



క్రమ సంఖ్య: 58 ధారావాహిక సంఖ్య: 6754

నా ఊపిరి నాకు అలిపిరి ఏడుకొండలు కావు ఏక కొండ పర్తికొండ
నా భక్తి బాబాపై భక్తి అది ఏకలవ్యం ఏకోన్ముఖం సవ్యం, నవ్యం
అలనాడు ఏకలవ్యునిలా ద్రోణాచార్యరూపం మృత్తికతో చేసికొనిపూజించిన ఆరాధించిన విధంగా
నేడు నవనాడులు ఏకం చేసుకొని ఆ రూపం మనసున ముద్రించుకొని నిద్రలో సైతం
అది నిర్నిద్రంగా సముద్రంగా సమున్నతంగా నాలో అంతర్ధానంగా అంతర్లీనంగా
అహర్నిశలు నా ఊపిరితో పెనవేసుకొని పెను భావాలతో భాసించి బాబా బాబాయి భావాలతో ఐక్యమైపోయింది సఖ్యంగా.

క్రమ సంఖ్య: 59 ధారావాహిక సంఖ్య: 6755

ఆపదలు లేని పదాలు పొదలో పొరపొచ్చాలులేని పాటల పారవంగా
పర్తిపీఠంకు పీఠికగా నా సాయి సుధామాధురి మధురంగా
మానస సరోవర వరంగా పవిత్రంగా సాగిన సాహిత్యం ఆణిముత్యంగా ముముక్షంగా
అది అక్షయంగా అవధులు లేని ఆధ్యాత్మికానికి ఆలంబనగా సాగుతోంది.

క్రమ సంఖ్య: 60 ధారావాహిక సంఖ్య: 6756

పర్తినాధునిపై ప్రతి రాత్రి సాగే సాహిత్యం అది కథల రాత్రి కాదు కలల రాత్రి కాదు
అది ఆయనపై అల్లుతున్న ఆధ్యాత్మిక అలలరాత్రి, వలపుల రాత్రి, వైదికరాత్రి
అది చరిత్రలో చరితార్థకంగా చరిత్రకెక్కనున్న రాత్రి
ప్రతి రాత్రి పవిత్రరాత్రి ప్రణవం పయనింప చేసే రాత్రిగా రాజిల్లుతున్న రాత్రి.

క్రమ సంఖ్య: 61 ధారావాహిక సంఖ్య: 6757

*నాకు తల్లి, తండ్రి, గురువు, దైవం దైవసాక్షిగా సాయి
నాకు మిత్రుడు, సచివుడు ఆపదల్లో ఆదుకొనే ఆధ్యుడు సాయి
నాకు సలహాలు, సహాయాలు సమయానికి చేసేవాడు సాయి
నా తప్పులు మన్నించి నా పన్నులు తాను చెల్లించే చెలికాడు సాయి.

క్రమ సంఖ్య: 62 ధారావాహిక సంఖ్య: 6758

సాయి సాహిత్య పౌరోహిత్యంలో పారదర్శక లోపం లేకుండా
పాదచారినై పదములు పరమపదములుగా పల్లెల నుండి పట్టణాల నుండి పరిగ్రహించాను
మధ్య మధ్య ఊహలు మెరుపులై మైమరపులై నన్ను ఊహాతీతంగా ఊగించి ఊగించి
ఊరించి ఊరించి నోరూరించేలా గాక పదాల ఊరింపుగా సాగిపోతుంటాయి.

క్రమ సంఖ్య: 63 ధారావాహిక సంఖ్య: 6759

* సాయి మనసు మానస సరోవరంలా పవిత్రము, చల్లన, మెల్లన
సాయి వయసు వేగుచుక్కలా కాంతినిచ్చే నిచ్చలంగా ఇచ్ఛగించే ఇనుని సాక్షి
సాయి సాయములు సాయంకాల సూర్యబింబములా వేడి వాడి లేనివి నడయాడే నవగిరికి ప్రతీకలు
సాయి సంగీత సాహిత్యాల సారము బేరములు చేయని బేహారపు పూలహార పరిమళాలు.

క్రమ సంఖ్య: 64 ధారావాహిక సంఖ్య: 6760

ఆధ్యాత్మికాన్ని అత్తెసరశాత విజయంగా గాక అత్యుత్తమశాత నిజ విజయంగా అమలు చేస్తున్నారు సాయి
అద్భుతాలు చేసి అందరిని ఆకట్టుకొని ఆ కట్టులోనికి వారిని చేర్చి
ఆ పడికట్టు పసిడికట్టుగా తీర్చిదిద్ది ప్రజను ఆధ్యాత్మికావలంబుల చేయ సమకట్టిన సాయి
అవధులు పరిధులు మించి మంచిగా ఆధ్యాత్మికానికి వెన్నంటే తానుండి
పరుల చేతను ఆ ప్రయోగాన్ని ప్రయోజకంగా తీర్చిదిద్దుతున్న తీర్వరి సాయి.

క్రమ సంఖ్య: 65 ధారావాహిక సంఖ్య: 6761

* సాయి నువ్వులేక నాకు నవ్వురాదు లేదు అది దవ్వులనే ఉంటుంది
సాయి నా జీవితంలో నువ్వు లేక పువ్వు లేదు పవళింపు లేదు
సాయి నాకు నువ్వులేక కవనపు కవ్వము లేదు ఉన్నా అది సవ్యము కాదు
సాయి నువ్వు నాకు సర్వము సర్వపర్వములు నీవులేక నాకు లేవు అవి రావు.



క్రమ సంఖ్య: 66 ధారావాహిక సంఖ్య: 6762

* ఉర్వినాధుడు సాయినాధునికి ఉగ్రతలేదు ఉష్ణోగ్రత
ఉర్విలో ఉండవలసిన ఉష్ణోగ్రతకన్నా ఎక్కువ లేదు తక్కువ లేదు
ఉర్వికి గర్విగాగాక నిగర్విగా నిజాయితిగా విజాతీయునిగా గాక స్వజాతీయునిగా సాగే సాయి
ఉర్వికి ఉర్వి శార్వరిగా పర్వతమంత పర్వదినంగా సర్వకిరణంగా కార్యకారణంగా గర్వకారణం సత్యసాయి.

క్రమ సంఖ్య: 67 ధారావాహిక సంఖ్య: 6963

* సాయికి విత్తము లేదు అక్కరలేదు వ్యక్తిగతంగా, వ్యవస్థాపకంగా కావలసియున్నది
సాయికి ఆధ్యాత్మిక విత్తము విత్తనము వియత్తలం నుండి గుప్పిస్తున్నారు రప్పిస్తున్నారు
సాయికి వస్తుత: మితభాషి మితాహారం అమితప్రేమల ప్రేమమయుడు
సాయికి సాహిత్య సంగీతాలు ఉపమాన ఉక్తులు ఉపమేయ శక్తులన్న అత్యంత ఇష్టం.

క్రమ సంఖ్య: 68 ధారావాహిక సంఖ్య: 6764

* సత్యసాయి మౌని సాయి సాయములు మౌనము
సత్యసాయి నిశ్శబ్ధము, సాయి ప్రాంగణము నిశ్శబ్ధము
సత్యసాయి తద్వారా ఆధ్యాత్మికలబ్ధిని అందిస్తున్నారు తన భక్తులకు
సత్యసాయి సాంగత్యం వినా నేడు ఎవరికీ లేదు గత్యంతరం ఇది నాలో పెనవేసుకొన్న ఆంతర్యం.

క్రమ సంఖ్య: 69 ధారావాహిక సంఖ్య: 6765

* సాయికి సృజనలు, భజనలు కావలసినది కాని కాదు కావలసినది మరేది
సాయికి జనులు, సుజనులు, భక్తులు, భక్తుల భక్తి, వారికి ముక్తి ప్రసాదించుటే ప్రధానాంశాలు
సాయికి మమతలు, మహిమలు, ప్రేమలు, ఆదరణలు, ఆధ్యాత్మికాలు అవసరం
సాయికి తక్కినవన్నీ తుక్కుగా ఎంచి విసర్జిస్తారు, విస్మరిస్తారు.

క్రమ సంఖ్య: 70 ధారావాహిక సంఖ్య: 6766

*ద్వంద్వనీతి లేదు నిర్ద్వంద్వ నీతియే నెలకొనియున్నది
దమననీతి లేదు వామనావతార నీతి లేదు వర్షవాయువుల నీతే యున్నది
దగాలు లేవు దార్శకనిత్వమే కలదు, ధర్మం కలదు, సత్యం కలదు
దయ కలదు ఉదయసంధ్యల భజనలు కలవు సంజనలు కలవు
దర్శనంకు కరువు లేదు అది అరువుకాదు పరువుతో కూడుకొన్నది
దర్పం లేదు మమతలు మహిమలు మహిలో మరెవ్వరికి లేని రానివి కలవు సాయికి.

క్రమ సంఖ్య: 71 ధారావాహిక సంఖ్య: 6767

*భృతి, కృతి, ఆకృతి, ప్రకృతి, పరమకృతి ప్రతి మృతి
ఇవి సాధారణాలు సర్వ సాధారణాలు కాని సాయి కారణాలు అవి ప్రత్యేకం
సాయి సాగించే సాయములు మహిమలు, మమతలు మరెవ్వరికి రానివి
అవి ప్రత్యేక ప్రతిపత్తితో పావనంగా పారే ఆధ్యాత్మిక ప్రతిపత్తికలవి.

క్రమ సంఖ్య: 72 ధారావాహిక సంఖ్య: 6768

నేల విడచి సాము చేయరు సాయి నెలవు లేని కొలువు చేయరు
నెల నెలా కొన్ని కోట్ల రూప్యములు ఖర్చు చేస్తూ వర్చస్సు పెంచుకొంటున్నారు సాయి
నెలకొన్న పర్తిరాయుడు విలువలకే పిలుపులు, వలపులు వర్షింప చేస్తారు
నెలవంకగా వంకలేని, మచ్చలేని మచ్చికయైన ఆధ్యాత్మికానికి ఆలంబన సత్యసాయి.

క్రమ సంఖ్య: 73 ధారావాహిక సంఖ్య: 6769

*దిక్కులకు దిక్కైన సాయి నాకు దిక్కు నాకు మ్రొక్కు మీదుమిక్కిలి మక్కువ నాకు
దిక్కుమాలిన దిక్కులను సాయి సామరస్య దృక్కులతో తిలకిస్తే అవి పులకించిపోతాయి
దిక్కు దిక్కుకు దక్కునా సాయి దృగ్గోచరం అది కాదు అగోచరం ఈ చరాచరంలో
దిక్కులకే దిక్కు కాదు నాకున్నూ సాయియే దిక్కు అది నాకు దక్కు దవళంగా ఉన్నపళంగా.



క్రమ సంఖ్య: 74 ధారావాహిక సంఖ్య: 6770

*సాయితో సత్‌సంగం సత్యమైన సత్‌సంగం అది సంగీత సాహిత్యాల సంగమంలా
సాయి కామధేనువు సాయి అక్షయపాత్ర సాయి కల్పవృక్షం
సాయిరామ, శ్రీరామ, సత్యసాయిరామ, భగవాన్ సత్యసాయిరామ సంప్రదాయరామ, సద్గుణరామ సాయిరామ
సాయిరామ, గుణాభిరామ, సుగుణాభిరామ, సుందరరామ అవనిలో అందరి రామ, సాయిరామ.

క్రమ సంఖ్య: 75 ధారావాహిక సంఖ్య: 6771

*మంత్రముగ్ధమందమైన మందాకిని సాయి
అచ్ఛమైన అమృతంలాటి అందమైన ఆధ్యాత్మికం సాయి
అద్భుతాలకు ఆలవాలం బద్భుదాలకు అనిలం సత్యసాయి
అవసరమైన వేళ అన్నివేళల అపారమై ప్రేమాభిమానాలు పంచేవాడు సాయి.

క్రమ సంఖ్య: 76 ధారావాహిక సంఖ్య: 6772

శ్రీరామ, శ్రీకృష్ణ, శ్రీసాయి, సత్యసాయి శ్రీశ్రీశ్రీ
భగవాన్ స్వయంభవగా, సంభవంగా, శంభునిగా
ఆరంభునిగా, ప్రారంభునిగా ప్రభవ ప్రాభవపర్తి పరిరంభునిగా
ధ్యానంలోను ధాన్యంలోను వదాన్యంలో వంతులు లేని వర్ణ, మత వివక్ష లేని మతాతీతుడు సాయి.

క్రమ సంఖ్య: 77 ధారావాహిక సంఖ్య: 6773

వర్జాలను నిర్జించి దుర్ముహోర్తాలను దునమాడి దాన్నే ధర్మముహూర్తాలు చేయగలవారు సాయి
వారాలను వారు వీరను బేదాలు లేకుండా నివారించగల సమర్థులు సత్యసాయి
శకునములు లేవు, రావు సర్వం సత్ శకునములు చేయగల సర్వేశ్వరులు సాయి
మార్గం సన్మార్గంగా సర్వజనీనమార్గంగా సర్వే సర్వత్రా చేసి చూపగల దూరదృష్టిగల ద్రష్ట.

క్రమ సంఖ్య: 78 ధారావాహిక సంఖ్య: 6774

* అనఘుడు సాయి అసత్యము తెలియని, చెప్పనివాడు
అధికుడు పథికుడు సాయి అవరోధములను ఆవలకు నెట్టువాడు సాయి
అధిపతి ఆధ్యాత్మికపతి అతిరధుడు అన్నిట ఆయనే ఆయనే సాయి
అమృతతత్వం ఆధిపత్యం అతిగా అందిస్తున్నవాడు అందరినిఆదరిస్తున్నవాడు
సాయి.

క్రమ సంఖ్య: 79 ధారావాహిక సంఖ్య: 6775

సాయి క్రియలు ఆలోచనలు ఆధ్యాత్మికాలు రత్న ఖచితం యత్న సహితం
అవి ఖచ్ఛితం గిట్టనివారికి కొందరికి కావచ్చు కుచ్ఛితం ఖచ్ఛితంగా
మచ్చికం అయినవారికి నిశ్చయంగా సచ్ఛీలంగా సద్భావంగా
సదుద్దేశంవారికివి నిశ్చయం
పాక్‌పశ్చిమాలవారెందరికో అవి స్వదేశీయులతో సహా సాయి
సాంగత్యం వినా లేదు గత్యంతరం ఇది అత్యంత అవసరం.

క్రమ సంఖ్య: 80 ధారావాహిక సంఖ్య: 6776

*ఆధ్యాత్మిక ధనుస్సును ధైర్యంగా ఎక్కుబెట్టి ఆ వింటి నారిని
వెంటనే సారించి సాధిస్తున్నారు సాయి ఫలితం ఫలవంతంగా
ఆర్యునిగా కార్యసూర్యునిగా కార్యస్థానం పుట్టపర్తిగా ఎంచుకొని
మించి మంచినే ఆదరిస్తూ
ఆప్యాయతలే ఆదర్శంగా ప్రదర్శనగా గాకుండా పండిస్తున్నారు సాయి.

క్రమ సంఖ్య: 81 ధారావాహిక సంఖ్య: 6777

భూరి విరాళాలు విరివిగా వైదిక వితరణ చేసే సాయి కూడ భూరిలాటి వారు
భూరిలోనికి పూర్ణిమ పోయినవిధంగా అది ఎట్లు పోయినదో
తెలిసినవారికే తెలుస్తుంది, తెలియనివారికి తెలీని విధంగా
సాయి విషయం పరిపూర్ణంగా తెలిసిన వారికి ఆ నమ్మకమున్న వారికి
సాయి విషయం తెలుస్తుంది గాని అది అన్యులకు అవగతం కాదు
కనిపించునది లేదనటం తప్పు, కనిపించేదంతా ఒప్పుకాదు ఒప్పుతావా!
లేదా! ఇది చెప్పుచిన్నవాడా!



క్రమ సంఖ్య: 82 ధారావాహిక సంఖ్య: 6778

* సాయి గంగలా పవిత్రం అందుకే సత్యసాయి చరణములకు శరణు
సాయి వితరణలకు శరణు, సాయి వివరణలకు శరణు శరణు
సాయి కరుణలకు శరణు, శరణు సాయివైదిక కారణాలకు శరణు శరణు
సాయి మమతలకు శరణు శరణు సాయి మహిమలకు శరణు శరణు శరణు.

క్రమ సంఖ్య: 83 ధారావాహిక సంఖ్య: 6779

వైదిక కల్యాణ వేదికకు పసుపుకుంకుమ అక్షతలు మంత్రాలు
మంగళప్రదాలు
నాదస్వరానికి నాదమే వేదము, నాదమే ప్రాణప్రదము సర్వమే సర్వమై
సర్వమంగళ శుభప్రదం కాగా
సత్యసాయి సాగించే సాయములతో సత్యమే సత్యమైనది సాయియే
సర్వముగ ప్రాణప్రదమైనది ప్రణవప్రదమైనది
మరి సాయి విధానాలే సర్వసంగపరిత్యాగంగా పరిచయంపరిణయంగా
పర్తినాధులు సాగించే క్రియలకు చేయూతనిద్దాం.

క్రమ సంఖ్య: 84 ధారావాహిక సంఖ్య: 6780

* సాయి నాకు ప్రియనేస్తం, క్రియనేస్తం, ఆయనే నాకు సమస్తం
సాయికి అందుకే నే చేరువైతి ఆయనే నాకు ఆధ్యాత్మిక చెరువై ఆ
జలం అందిస్తున్న వరుణుడు
సాయి నాకు మరువని పుస్తకం, మమతల మస్తకమైన మాన్యుడు
సాయి నాకు సర్వం పవిత్ర ప్రణవం, మహిమల మహాపర్వం పర్వతం కూడా!

క్రమ సంఖ్య: 85 ధారావాహిక సంఖ్య: 6781

* నే కాగోరుతున్నా సాయి ముఖముపై పుట్టుమచ్చగా కాని కాదు పెట్టుమచ్చగా
నే కాగోరుతున్నా సాయి ముఖత: ముచ్చటగా వెలువడే ముచ్చటగా
నే కాగోరుతున్నా సాయి ముఖమునకు అభిముఖముగా సతతం
చరించే చర్చించే విషయంగా!
నే కాగోరుతున్నా సాయి ముఖం పరంగా ముద్దుగా భుజించే సంగడి
ముద్దగా ఆయన సంగతులు శ్రద్ధగా వినగోరుతున్నా!

క్రమ సంఖ్య: 86 ధారావాహిక సంఖ్య: 6782

* సాయి పుట్టపర్తి ఆలయానికి ఆధ్యాత్మిక స్తంభము, ముముక్ష స్తంభము
జనించినది స్తంభము మధ్యనుండి గాకున్నా ఆయనే అసలు మూల స్తంభము
ఆయన ఆధ్యాత్మికానికి ఆయువు, వెలుగులు విరజిమ్మే దీపస్తంభము
ఆ ఆలయానికి నిలువైన, విలువైన, నెలవైన, నిజమైన ధ్వజస్తంభము.

క్రమ సంఖ్య: 87 ధారావాహిక సంఖ్య: 6783

* సాయిరాముడు ఆధ్యాత్మికంలో అయోధ్యారాముడు అస్తికత్వానికి ఆరాధ్యరాముడు
సాయి రాముడు నాస్తికత్వానికి పరశురాముడు దాన్ని పరశురామ ప్రీతి చేయగల రాముడు
సాయి రాముడు ఆస్తికత్వానికి అమరత్వం కలిగిస్తున్నరాముడు
సాయి రాముడు నాస్తికత్వాన్ని నాశనం చేయగల నారాయణాంశరాముడు.

క్రమ సంఖ్య: 88 ధారావాహిక సంఖ్య: 6784

సాయి సాగించే వార్షిక వైదిక సంప్రదాయాన్ని విమర్శించే వారివి మాయనిమచ్చలు
అట్టివారివి కురుచబోయిన కరువబోయిన కారణం లేని పుచ్చులు మచ్చలు
మరికొందరు వారు తెలిసికూడ అపవాదులు వేస్తే వారికి దక్కేది కుష్టుమచ్చలు
ఇంకొందరు దేశీయులు కావచ్చు, విదేశీయులు కావచ్చు కొంటెతనం కావచ్చు కుంటితనం కావచ్చు, అట్టివారు ఔతారు పైపెచ్చు కొండొకచో కొండముచ్చులౌతారు.

క్రమ సంఖ్య: 89 ధారావాహిక సంఖ్య: 6785

* సాయి సాంకేతికంగా కూడ సాధించినది, శోధించినది శూన్యం కాదు అది అనన్య అన్యోన్యం
సాయి ఆధ్యాత్మికంలో సాధించినది అవనిలో అవధులు లేనిది ఎవరికీరానిది
సాయి చేస్తున్న సర్వులకు సర్వ విద్యా వైద్య జల గృహదానాలు వైవిధ్యం వైచిత్రం
సాయితో నా సంబంధం ఆ అనుబంధం అది అమిత అనురాగ సరాగ శ్రీరాగసిరుల కావ్యబంధం.



క్రమ సంఖ్య: 90 ధారావాహిక సంఖ్య: 6786

* కలడు కలండనెడి వాడుకలడో లేడో తెలీదు
కమనీయ దయనీయ దయామయుడు సాయీశుడు కలడుకల్లకాదు కలకాదిది
కథకాదు వ్యధకాదు వ్యవస్థాపక అవ్యయుడు సత్యసాయి
కనకము కవనము కవ్వముతో చిలికి, చిలికి చిలికి గాలివాన చేసి చిగురింపచేస్తున్నవాడు సాయి.

క్రమ సంఖ్య: 91 ధారావాహిక సంఖ్య: 6787

* సాయి ఒక ఆధ్యాత్మిక చెరువు మరియు తరువు అది గాంచిఅచ్చెరువు పొందుతాం అవి అందుతాం మనం
సాయి అందున ఎంతో పనితనం కనబరుస్తారు దానితో మనల లోబరచుకొంటారు
సాయి ఆపై అత్యవసరంగా అత్యుత్సాహంగా ఆ ఆధ్యాత్మిక అత్తరువుతో గుబాళింప చేస్తారు
సాయిని సామాన్యంగా అన్యులుసైతం ఆరాధనాభావంతో కొలుస్తారు పిలుస్తారు వలుస్తారు వలపించుకొంటారు.

క్రమ సంఖ్య: 92 ధారావాహిక సంఖ్య: 6788

* సాయి నీరజాక్షుడు నిరవధికంగా భక్తులందరి రక్షకుడు
సాయి ఫాలాక్షుడు భక్తుల పాపములు ధురితములు దహించగల చక్షుడు
సాయి ఆధ్యాత్మిక అంతర్‌చక్షువు అద్భుత చక్షువు అవధూత చక్షువు
సాయికి కలదు ఆప్యాయతల చక్షువు, అద్భుతాల చక్షువు ఆయనిది అమృత చక్షువు.

క్రమ సంఖ్య: 93 ధారావాహిక సంఖ్య: 6789

సూర్యోదయం, పూర్వోదయంనే పూర్తి చేస్తాను
నే లిఖించేవి వచనంగా ఉన్నవన్నవారికి అవి పచనం చేస్తే
ఔతాయి పాటలు, పద్యాలు, శ్లోకాలు, పిండి ఒక్కటే అవి చేసే విధానం వ్యత్యాసం
గారెలు, కుడుములు, రొట్టె, జంతికలు, పకోడీలు ఇలా ఎన్ని చేసినా కాదు రుచి బేదం తప్ప తక్కిన సరుకొక్కటే, ఇరుకు మనసున్నవారువినా!

క్రమ సంఖ్య: 94 ధారావాహిక సంఖ్య: 6790

మరణానికి కరుణ ఉండదు, కనికరం ఉండదు, వేళ ఉండదు
అది తన విధిని విధిగా నెరవేర్చే విధికృత కార్యకర్త
అది అందరిని సమంగా చూస్తుంది పక్షపాతం ఉండదు లక్ష్యం నెరవేర్చటంలో
కులమతాలకతీతం దాని మతం సాయి మతంలా మతాతీతం దాని జన్మహక్కు
ఏ మతాలవారినైనా సాయి ఏకరీతిగా సాకినటుల
మరణం మార్గం సుగమం చేస్తుంది సుందరం చేస్తుంది
మరలా పరువంగా పసిబాలునిగా జన్మించమని మనని మన్నించగ
సాయి సాంగత్యం ఉన్నవేళ చావు తప్పదు కాని అది దూరం అవటం ఖాయమని నా నమ్మకం.

క్రమ సంఖ్య: 95 ధారావాహిక సంఖ్య: 6791

*సాయిపై సాగించే నా రచనా గీతాలు గతాలు కావు నాకవి స్వగతాలు, స్వామికి స్వాగతాలు
సాయికి సాగిస్తున్న ఈ గీతాలు ఆ అనుబంధాలు అవి సాయికి, నాకున్న బంధాలకవి ప్రతీకలు
సాయికి సందర్భానుసారమేగాక సాయి అవతారసారమును సంతరించ తలపెట్టననుకొంటున్నా
సాయి సమస్యల తోరణంతో రణం చేస్తున్నా అవి తొలగిపోవాలని ఆ రుణంకు నా సాహిత్యంలో కనీసం ఒక్కశాతం తీరినా నే ఆనందిస్తా!

క్రమ సంఖ్య: 96 ధారావాహిక సంఖ్య: 6792

*ప్రాత:కాలం కాదు పాత కాలం, కాదు పాతకాల కాలం అది పవిత్ర కాలం
ప్రాత:కాలం ప్రతి ప్రాత:కాలం అది ఉదయించే సూర్యునికి ప్రథమకాలం
ప్రాత:కాలం కాదు అందుకే పాతకాలం అది క్రొత్త కొంగ్రొత్త కాలం దినదినం
ప్రాత:కాలం నే సాయి గూర్చి చేసే రచనలు రుచిగా, శుచిగా ఉండుటకు కారణం కావచ్చు
ప్రాతఃకాలం ప్రాప్తకాల జ్ఞానానికి ప్రతీకగా ప్రతిసారి నిలుస్తోంది నా విషయంలో
ప్రాత:కాలం పరిణితికి పవిత్రతకు పర్తినాధుని గాధలు తెలుపుటకు తగిన కాలం ప్రాత:కాలం.



క్రమ సంఖ్య: 97 ధారావాహిక సంఖ్య: 6793

*సాయిపై నా రచనలు పవిత్రంలో నారచీరలు, ప్రత్యేకంలో పట్టుచీరలు
సాయికవి చీనీ చీనాంబరాలుగా అంబరం అందుకొంటున్న సంబరాలు కావాలని ఆశిస్తున్నా!
సాయి చరిత్రకు చరితం చరితార్థం సమకూర్చాలని సమకట్టాను
సాయి సాహిత్యం గుడ్డపీలికలు కావు, అవి పిపీలికాది పర్వంతం పర్వతమంత గట్టిగా గుట్టుగా ఉండాలి
సాయి కవిత్వం కనకపు కావ్యంగా కారణంగా సాగే సారస్వతం
సాయిపై కవనం నిత్య యవ్వనంకు నవ్య నాయకత్వం గుబాళించే పేలవం కాని గువ్వల జంట నాకు సాయికి పంట.

క్రమ సంఖ్య: 98 ధారావాహిక సంఖ్య: 6794

*సాయితో నా అనుబంధం అది అఆల అనుబంధం అక్షరాల అక్షరాలబంధం
లక్షవిధాల ఆ సరిబంధం అధికార సంబంధమే కాని అది కాదు అనధికార బంధం
అదో విలక్షణ బంధం విచక్షణల విరాజమాన బంధం
సాయితో సాగిస్తున్న ఈ సాహిత్యబంధం ఆణిముత్యబంధం అగణిత బంధం.

క్రమ సంఖ్య: 99 ధారావాహిక సంఖ్య: 6795

*నాకు భవనాలు కాదు ముఖ్యం, నాకు సాయి భావనలు, భజనలు ముఖ్యం
నాకు సాయి సృజనలు యోచనలు యోజనాలు అవే నాకు ప్రయోజనాలు
సాయి భవబంధాలే నాకు బంధాలు బృందావనాలు సుందర ఆనంద నిలయాలు
సాయి సాహిత్యమే నాకు నచ్చిన పాండిత్యం మెచ్చిన ముత్యపు ఆభరణాలు.

క్రమ సంఖ్య: 100 ధారావాహిక సంఖ్య: 6796

తల్లిగర్భమున తల్లడిల్లినవాణ్ణి కాను తరించినవాణ్ణే కాని
హిరణ్యగర్భం కాని అది అరణ్య గర్భం కాదు
అది ఆరడుల గర్భం కాదు ఆధ్యాత్మికానికి అరడుగు దూరంలోనున్న గర్భం
ఇది కాదు మర్మగర్భం ఇది సందర్భ గర్భం సాయి సుధామాధురికి శుభసందర్భ గర్భం.

క్రమ సంఖ్య: 108 ధారావాహిక సంఖ్య: 6804

★ మృత్యువు మానవులకు, జీవులకు మిత్రుడే కాని శత్రువు కాదు
మృత్యువు ముత్యమై, నిత్యమై సత్యమై సాగే స్రవంతి
మృత్యువు వృద్ధాప్యంను గతింపచేసి మరలా బాల్యం ప్రసాదించే వరం
మృత్యువుకు మృత్యువే మిత్రుడు శత్రువు కూడ దాన్ని నీవు ఎలా భావిస్తే ఆ భావంతోనే బదులిస్తుంది
మృత్యువుకు అవతారాలవారు కారు దూరం దూరం అని ఎవరైనా భావిస్తే బాబాసైతం అని మనంభావిస్తే అది సత్యదూరం
మృత్యువు రామునికి కృష్ణునకు నేటి సాయిరామునికి ఎవరికీ తప్పదు
మృత్యువు మరోజన్మ బాటను సుగమం చేసే పూలబాట కాని కాదు ముళ్లబాట
మృత్యువు విషయం రాజీ లేదు సత్యసాయి విషయమే తీసుకోండి గతజన్మ కన్నా ఈ జన్మ, ఈ జన్మ కన్నా వచ్చే జన్మ మరెన్నో మంచి కార్యాలు చేయబోతున్నారిది సత్యం.

క్రమ సంఖ్య: 109 ధారావాహిక సంఖ్య: 6805

★ సాయి ఆధ్యాత్మికానికి అర అడుగు దూరం, అహంకారానికి ఆమడదూరంగా
సాయి ఆర్యకార్యంగా అవనికి అనవసరం కాని రీతిలో ఆధ్యాత్మికాన్ని
సాయి ఆదరిస్తున్న తీరు అది కాదు ఎన్నటికి తారుమారు ఈ మారైనా, ఏమారైనా! మరోమారైనా!
సాయి ఆప్యాయతలు రూప్యములు కావు, గోప్యములు కావు అవి సారూప్యములు లేనట్టివి.

క్రమ సంఖ్య: 110 ధారావాహిక సంఖ్య: 6806

దశావతారములు దశగల అవతారములే
దిశలు ఆయా కాలాలకు నిర్దేశించినవే అవి
మరి భగవాన్ సత్యసాయి అవతారం ఏమాసించి ఉద్భవించినది?
అది సత్యం, ధర్మం, ప్రేమ, ప్రేమ, ప్రేమప్రేరణగా
ప్రేరేపింపబడిన పరమపవిత్ర అవతారంగా ఆవిర్భవించిన అవతారం
మమతలు, మహిమలు, మహికి మహత్కార్యాలు, సత్కార్యాలుచేసి సత్కీర్తిని పొంద అవతరించిన అవతారం సాయిది.



క్రమ సంఖ్య: 111 ధారావాహిక సంఖ్య: 6807

నది జన్మించినచోటు చిన్నగ, సన్నగ ఉంటుంది
అదే నదికి మరణం సంద్రంలో లీనమై పోవటం అది గాయమైన సృష్టిక్రియ
అది అందు ఆ జలనిధియందు కలసి అంతర్భాగంగా అవడం అనగ
అది మరలా ఆవిరి రూపంగా మేఘమై వర్షించిన ఆ జలం నది రూపమై
పునరపి జననం, పునరపి మరణంకు మార్గంగా సుగమంచేస్తుంది
మనిషి జన్మించినది ఆ ముహూర్తం మృతికి చితి అంతిమ ముహూర్తం
మరుజన్మకు అది ప్రారంభ ఘడియ, ఆరంభ ఆవిర్భావం
మరి సాయికి జనన మరణాలు రెండూ జవసత్వాలుగల ఆహార విహారాలు
కాని చావు మనలాటి సామాన్యులకు తెలీదు సాయిలాటి వారికది దృగ్గోచరం
భూత భవిష్యత్ వర్తమానాల్లా సత్యసాయికి గత, ప్రస్తుత, రాబోవు జన్మలు కరతలామలకం
అది ఈ చరాచర సృష్టిలో చలించని నిర్దిష్టంగా నిర్ణయింపబడిన
జన్మల నిర్మితసౌధం, ఆ సౌధం అంతస్థులు అవి అంతర్గతం అంతిమంగా అది అంతుచిక్కని ఓ వింత తంతు.

క్రమ సంఖ్య: 112 ధారావాహిక సంఖ్య: 6808

సతులు సుతులు పతులు స్థితిపతులు మతులు హితులు స్నేహితులు స్థపతులు శ్రీమతులు శ్రీయుతులు
సతులు, సుతులు, పతులు వీరిముువ్వురిది మూన్నాళ్ల బంధం
మతులు, హితులు, స్నేహితులు, సపతులు వీరి బంధం మరింత కాలం సాగే సత్ సంబంధం
ఇక సాయి పతులు వారి బంధం కలకాలం కలం కాలంగా కాంచన కాలంగా
కూలంకషంగా కల్మషరహితంగా ఆజన్మాంతం సాగే సాక్షీభూత సంబంధం
అది అవధులు లేని అత్మీయత పెనవేసుకొన్న అదిపైన వేసుకొన్న పెనుబంధం ఆ సంబంధం.

క్రమ సంఖ్య: 113 ధారావాహిక సంఖ్య: 6809

అతిశయం మితిమీరుతున్న అతివల గతుకుల బ్రతుకులు
అవి బ్రతుకు బాటకు భారమేకాని ఆ బాట కాదెన్నటికి పూబాట
అవి కడకు అవిటి బ్రతుకై బ్రతుకుతెరువుకే గుండె చెరువై
అది అపుడు అందుచేరువై నీరుగారి పోతుంది నీరజాక్షులెంతటి వారులైనా
అట్టి సమయంలో సత్యసాయిని ఆశ్రయిస్తే ఆయన అభయం లభిస్తుంది లాభిస్తుంది
అది మరువరాని మరువలేని సంఘటనయై ఆ ఘటన ఆ ఘటనా ఘటునునికి అదో లెక్కకాదు అదోచిక్కు కాదు.

క్రమ సంఖ్య: 114 ధారావాహిక సంఖ్య: 6810

★ ప్రాత:కాలం నుండి సాయంకాలం వరకు మాత్రం అగుపిస్తాడు సూర్య భగవానుడు
ప్రాప్తమున్న వారికి ఉదయ, మధ్యాహ్న, సాయం, రాత్రి అన్ని కాలల్లో అగుపించేవాడు సాయి భగవానుడు
ప్రాదుర్భావం సద్భావంగా మారితే మార్పు లేక మనసిచ్చేవాడు మతులిచ్చేవాడు శ్రీమాన్ మన పర్తి భగవానుడు
ప్రాణమీయుటకు నీవు సత్యసాయికి వెనుకాడనివేళ ఆయన అంతకుమించి నిను కాపాడే వానిగా ఔతాడు భగవానుడు.

క్రమ సంఖ్య: 115 ధారావాహిక సంఖ్య: 6811

తరుణంలో తరముతూంటుంది మది ఎడ తుమ్మెదకరనాదం నా నాధుడైన సాయి నాధుని నినాదం నిదానంగా గాక
తత్ తుమ్మెద నెమ్మది నెమ్మదిగాగాక ఘుమ్మనే నాదం విరివి విరి వీచికల వేగంగా
నా గుండెలో అదో భాగంగా విడదీయని విభాగంగా విశ్వరూపంగా నాలోని నిశ్వాసంగా
విశ్వాసంగా విశ్వమంతా వినిపించకున్నా విశ్వనాధుడైన సాయికి మాత్రం అది వినిపిస్తే చాలు అనుకొంటా మరి ఉంటా సాయినాధా!



క్రమ సంఖ్య: 116 ధారావాహిక సంఖ్య: 6812

గీసిన బొమ్మ, వేసిన బొమ్మ, వ్రాసిన బొమ్మగా కొందరి ముఖం ముత్యంగా మెరుస్తుంది అది సత్యం
అది అతివ కావచ్చు అతడు కావచ్చు అద్భుత ముఖారవిందం ఆ అరవింద అందం
ఆధ్యాత్మికం అచ్చుగుద్దినటుల ఆత్మీయత అలరారుతున్నట్టుంటుంది
మరి ఈ విషయంలో మన సాయి మనసైన సాయిగా భక్తులందరికి ప్రధములుగా ప్రదర్శితమై అగుపిస్తారు
ఆ ముఖము సముఖమున చూస్తే సుముఖము దవ్వుల నుండి చూచి నా సమదర్శనం ఏకోణమైనా అది విరిసిన విరిరూపం
అది ఆప్యాయం, ఆధ్యాత్మికం అమృతం కలగలిపిన పవిత్ర కలశరూపం కుశలరూపం, కౌశలరూపం కౌశల్యా తనయ రాముని రూపంలా అపురూప రూపం సాయిరూపం.

క్రమ సంఖ్య: 117 ధారావాహిక సంఖ్య: 6813

మిశ్రచాపతాళం మిశ్రమంగా ఆధ్యాత్మికం ఆప్యాయతల మేళవింపుగా
ఇంపుగా సొంపుగా వినసొంపుగా వీనులకు కనసొంపుగా
కనులకు భావన భాష్పంగా బాబా శిష్యప్రశిష్యంగా శివమెత్తిన వేళ
శివ, విష్ణు, బ్రహ్మలకు బాహ్యంగా భావ సారూప్యంగా
భాషల కందని గోషగా గోషాగా శోషలేని విధంగా
విరుద్ధంకాని విధం శుద్ధంగా శబ్దరహితంగా "సాయి సుధామాధురి" వ్రాయు ప్రతిని
వాయుసుతుని వాలములా పెరుగుతూ అంతములేని అనంత ఆధ్యాత్మికానికి
ప్రతిరూపంగా రూపాంతరం చెంది రూపుదిద్దుకొంటున్న అది ఆరని ఆర్యమణిదీపం ఈ "సాయిసుధామాధురి".

క్రమ సంఖ్య: 118 ధారావాహిక సంఖ్య: 6814

★ సాయి సుధామాధురి భగవద్గీత కాదు, ఇది బాబా గీత
భాగ్యమైన గీత, బాదరబందీలు లేని గీత
భాషకు భాష్యం సాయికి శిష్యంల గీత ఈ గీత
ఇది హద్దులు మీరని సాయికి ముద్దుల మురిపాల లక్షణ గీత.

క్రమ సంఖ్య: 119 ధారావాహిక సంఖ్య: 6815

★ ఆర్యపుత్ర మా ఆధ్యాత్మిక మిత్రమా! ఆరూఢపు ఆత్రమా!
ఆ మందానంద సూత్రమా! ఆంక్షలు లేని గాత్రమా! నీడనిచ్చే ఛత్రమా!
ఆగమనాగమనా ప్రేతమా! కళలలో కలకల కళత్రమా! చరిత్రలేని చిత్రమా!
ఆర్ధపు అర్కనేత్రమా! అది ఆరోగ్యక్షేత్రమా! పవిత్ర పత్రమా! పరిశీలించండి పర్తి ప్రభు భక్తులారా!

క్రమ సంఖ్య: 120 ధారావాహిక సంఖ్య: 6816

★ వరుసైన వనరైన వనరుహలోచనుడు సాయి
వరసక్రమంగా క్రమక్రమంగా ఎన్నో అపురూప కార్యాలు
వరదలా విద్య, వైద్య, జల, గృహదానాలు సాగించే సాయి
వటవృక్షంలా ఇంతై ఇంతింతై తన భక్తులకు నీడ, గూడులు సమకూర్చే సాయికి సాష్టాంగం.

క్రమ సంఖ్య: 121 ధారావాహిక సంఖ్య: 6817

ఒకరిది జుట్టుగల శిరము, మరొకరికిది జుట్టు లేని శిరము అదే నాకు వరము
ఇదేమి జుట్టు ఏమాగుట్టు నే బట్టబయలు చేస్తానాగుట్టు
ఆ గుట్టుకు గుట్టులేదు అది రట్టు కాదు సాయిదా జుట్టు
నాది గుండు కానిండది కలంగుండు సాయి కనకపు కుంతలాలు
కలం, కుంతలాలు మంతనాలు జరిపి ఓ వింత అనను వినూత్న కావ్యంకు
శ్రీకారం, ఓంకారం, ఘీంకారంగా అందించి ఆరంభించిన కావ్యంకు
మమకారమే ముఖ్యం సఖ్యంగాని మరో ఆకారం అందున లేదు, రాదు
శిరముపై కేశరహితం సహితం ఈ జుట్టుకు గుట్టు మట్టులేల ఒట్టి ఓంకార ఆకారమే తప్ప అన్యం కాదు.



క్రమ సంఖ్య: 122 ధారావాహిక సంఖ్య: 6818

త్రాచుపగ, రాచపగ అన్నది నానుడి కాదు అది అసలుగ అమలు జరిగే నుడే అన్నది నా నానుడి
ఎందుకనగ నా తండ్రిగారు పందొమ్మిది వందల నలుబది సంవత్సరం ప్రాంతంలో వ్యాపారనిమిత్తం
భద్రాచల అడవులకు పోగా అచట ఓ నాగు పాము పగబట్టెనని తిరిగి ఇంటికి వచ్చి యధాలాపంగా మ తల్లిగారు తక్కిన బంధువులలోను వారు చెప్పటం జరిగింది
దాన్ని అందరూ కొద్ది రోజుల్లోనే మరిచిపోవటం మామూలుగానే జరిగిపోయింది
మామూలుగ ఏ పాము పగ పట్టినా అది ఆరుమాసాల్లోపుననే
పగబట్టిన వ్యక్తిని వచ్చి కాటు వేస్తుందని లేని ఎడ తన శిరస్సును నేలకు వేసి కొట్టుకొని తన నెలవుకు దూరమై మరణిస్తుందని ఇది జనస్మృతిగా వస్తున్న వివాదం కాని వివరణ
ఆ మరణానికి ఆమరణ నిరాహారమను ఏ సవరణలు, కారణాలు ఏవైనా అది ఓ నిజనిర్దుష్ట సర్ప సంచలనానికి నిదర్శనం
భద్రాచలం సుమారుగా మా గ్రామానికి, మా ఇంటికి అరువది ఆమడల దూరం
ఆపై ఆ సర్పం ఆ కందర్పం సుమారు నాలుగైదు నెలలకు మా గ్రామంలోని మా గృహంలోనికి వచ్చి
తన ఆగ్రహం తీర్చుకొన ఆ రోజుల్లో ఇండ్లల్లో విద్యుద్దీపాలు ఉండేవి కావు
రాత్రి చిమ్మ చీకటి అర్ధరాత్రి వేళ నాటి దినాల్లో పందిరిపట్టెమంచములని నాలుగైదు అడుగుల ఎత్తులో ఉండేవి
నేను మూడు మాసముల పసికందును, మా తల్లిగారు మొదట అనగ ముందు భాగాన ఆ తదుపరి నేను
ఆ తదుపరి మా తండ్రిగారు నిద్రిస్తున్నామని ఆ సర్పం ఎటుల అది అధిరోహించెనో తెలియదు గోడనానుకొని ప్రాకి మంచము చేరెనో తెలీదు

తల్లిగారిపై నుండి నాపై నుండి ప్రాకి మా జనకులను మాటువేసి
కాటువేసి చేటుచేయు తలంపుతో నుండగా
మా జననికి ఆ క్షణం మెలుకువ వచ్చి మేల్కొనగ పాము ఆమె
కంటబడగ పాము పామని అరువగ
ఆ పాము క్రిందకురికి తప్పించుకు పోయత్నంలో అరుపులు విని
మిగిలిన ఇంటనున్న మా పినతండ్రి బడిసెలతో వచ్చి
దీపము వెలుగులో ఓ మూలనక్కి యున్న
ఆ సర్పమును వధించిరని నాకు పదిపన్నెండు వత్సరముల వయస్సు
నుండి ఇరువది వత్సరముల వయస్సు వరకు
చెప్పటం నాకు ఇంకనూ పూర్తిగా గురుతు ఇది మరువరాని
సంఘటనగా ఆ ఘటన జరిగెనని చెప్పగా
నేటికిని అది అపుడపుడు నా స్మృతిపథంలో మెరుస్తూండటం వినా
నేనేమో ఈ ఘటనను మరచిపోవటం జరిగింది
కాని ఈ మధ్య శ్రీమతి అంజలీదేవిగారు "షిర్డిసాయి - పర్తిసాయి"
పేరన సాయి బాల్యంను చిత్రించిన భాగం తిలకించటం తటస్థించగ
తటిల్లతలా ఆ క్షణం అందున భగవాన్ పసిపాపగ ఉండగ పాము
పడగతో వచ్చి పడగనీడ బాలుని శిరముపై నీడగ గొడుగుగా
ఉంచిన విధం
నన్నీ సంఘటన నాచే సాయియే వ్రాయించారని భావిస్తూ బాబా
గారికి చేయెత్తి మ్రొక్కుతున్నా!

క్రమ సంఖ్య: 123 ధారావాహిక సంఖ్య: 6819

విడ్డూరం కాదు సాయిని వైఢూర్యం అనటం వైవిధ్యం వైద్యంలో విద్యల్లో
వివేకంగా వేగంగా గంగాజలాలలాటి జలాలను అందించటం
వినూత్నంగా మారి ఇపుడు గృహాలు, వస్త్రాలు కూడా పంచుతున్న
పర్తి సాయిని
విశ్వజనీనంగా విశ్వవ్యాప్తంగా విశ్వాసంగా విశ్వప్రజలకు విశ్వాసంగా
మారిన సాయి ధన్యులు.



క్రమ సంఖ్య: 124 ధారావాహిక సంఖ్య: 6820

చేతికి వ్రేళ్లు ఐదు చేటికి వేవిళ్ళు ఐదు
చేతికున్న బొటన వ్రేలు, చూపుడు వ్రేలు కొనలు కలిస్తే
ఒక గుండ్రని సున్న అనగ శూన్యం ఆవిర్భవిస్తుంది
ఆపై తక్కిన మూడు వ్రేళ్లు భూత, భవిష్యత్ వర్తమానాల సూచికల్లా
అవి త్రి మతాలకు ప్రతీకలుగా ప్రతి చేతికి అవి ప్రతినిధుల్లా
సాయి స్థాయికి తగ్గ తరుణంలో వివరణలు, వితరణలు విరివిగా విదిల్చే
విష్ణువు సాయి.

క్రమ సంఖ్య: 125 ధారావాహిక సంఖ్య: 6821

★ మేలైన మేలిమి మేఘములు మాలిమితో మాతో మాతగా
మేరువులై వర్షించే వార్షిక వర్షంగా గాక ఓ ప్రత్యేక వర్షం వర్షించింది
మేనమామలు, మేనత్తలు గుత్తకు తీసుకొన్న విధంగా ఆ వత్సరం
తస్కారం చేయక
మేఘములు ఆగమేఘాలుగా వచ్చి ఆధ్యాత్మిక వర్షం పర్తిలో కురవంగ
మేనుమ్రానుగా పర్తినాథునికి ప్రాణపదం అయిన భజనకు ఆలంబనం
అది కావించి
మేమున్నాం అంటూ సర్వదేవతా స్వరూపులైన సత్యసాయి సాగిస్తున్న
ఆ ఆధ్యాత్మికయజ్ఞాన్ని పవిత్రం చేయ ఆ వర్షం వర్షించింది ఆ దినం.

క్రమ సంఖ్య: 126 ధారావాహిక సంఖ్య: 6822

★ మృగశిరలో వర్షం నాట్లకు అనుకూలం ఓట్లకు ప్రతికూలం
మృగయాయనం రాజులకు అనుకూలం బంటులకు అననుకూలం
మృదంగ ధ్వని మృధుమధుర వీనుల చదరంగం కాదది వీరంగం
మృత్యువుకు సైతం సాయి అనుమతిలేనిదే ప్రవేశం లేదు పర్తిలో
మృష్టాన్నాలకు కాదు మనం అనగ భక్తులు వెళ్లేది పుట్టపర్తికి
మృణాళిని ప్రణాళికలు పర్తిలో చెల్లుబాటుకావు అవి చిల్లుపడిన
కలశమేఔతుంది.

క్రమ సంఖ్య: 127 ధారావాహిక సంఖ్య: 6823

మంచి ఎప్పుడు చేసిన ఎంత చిన్నగా సన్నగా చేసినా వెన్నలాటి
మనసుతో
అది ఫలితం రావటానికి ఎంతో సమయం పట్టినా పట్టుదలతో నీవు
మంచినే చేస్తూ ఉంటే
అంతకాలం ఓపిక పట్టి పట్టి ఎంత సజ్జనుడైనా తనకు ఇది కష్టకాలం
అనే అనుకొంటాడు
కాని ఆ మంచే తనదాకారాదని అనుకోకూడదు ఆ ఆదర్శం వీడకూడదు
గౌతమ బుద్దుడు చెప్పినట్టు చుక్కలు చుక్కలుగా పడినా కుండ
నీళ్లతో నిండినట్టు
నిండు మనసుతో మనిషి మంచిని కొద్దికొద్దిగా చేసినా అది
అంతా కలసి
అతణ్ణి పూర్తి సజ్జనునిగా చేసిన రీతి నేను సాయి సాహిత్యంతో
కొద్దికొద్ధిగా చేసినా
అది కడకు అఖండ కావ్యమై ఖండాంతరాల్లో కీర్తి గడించిన రోజు
కోసం ఎదతో ఎదరు చూస్తుంటాను అపుడు ఆనందం
ఆత్మపరంగా అనుభవిస్తాను.

క్రమ సంఖ్య: 128 ధారావాహిక సంఖ్య: 6824

సకలదేవతా స్వరూపులు అకలంక శ్రీలంక, చైనా, జపనీయ బౌద్దులు
తూర్పు, పశ్చిమదేశ క్రైస్తవులు, మద్య పాశ్చ్య మహమ్మదీయులు
ఇక భారతీయులు చెప్పనే అవసరం లేని విధంగా
ఆరాధ్యులు అందుకు ఆద్యులుయైన భగవాన్ శ్రీ సత్యసాయి సమక్షంకు
తమ శిష్యుడు బాబా బాష్యానికి భాషకు రూపం కూరుస్తున్న
ఈ మీ రాజుకు రారాజులైన ఆధ్యాత్మిక చక్రవర్తులుయైన సాయి
భగవానునికి
నా హృదయ పూర్వక విన్నపములతో వ్రాసుకొంటున్న వినమ్ర వినూత్న
విన్నపములు
అన్నన్ని అనన్య అన్యోన్య అనుభవ భవభయాలను అందించిన శ్రీవారికి
అది అలా సతతం సాగించవేడుకొంటున్న.



క్రమ సంఖ్య: 129 ధారావాహిక సంఖ్య: 6825

ఏ సూత్రముతో భార్యాభర్తల సంబంధం అధ్వితీయంగా నడుస్తున్నది?
అది మంగళసూత్ర బంధంతో బంధింపబడి నడుస్తున్నది
మరి సాయిబంధం, భక్తుల బంధం ఏ సూత్రంతో నడుస్తున్నది?
అది మమతలు, మహిమల సూత్రంతో నడుస్తున్నబంధం
మరి నా బంధం సాయిబంధం ఏ సంబంధంతో నడుస్తున్నది?
అది ఆధ్యాత్మికం ఆప్యాయతలతో సహా కావ్యకారణ సంబంధంతో
నడుస్తున్న బంధం మాది.

క్రమ సంఖ్య: 130 ధారావాహిక సంఖ్య: 6826

★ అడగాలి ఆడ ఉన్న గాలి వేడిగాలిగా సోకినా! వడగాలికొట్టినా! సుడిగాలి వీచినా!
అడగాలి సాయిని అడ్డులెన్ని ఉన్నా అడగాలి విడిగాలి వీడినగాలి
కారాదది ఓడినగాలి నాకు
అడగాలి సాయిని ఆధ్యాత్మికగాలి మరింత వీచింప చేయాలని
అడగాలి ఆప్యాయతలగాలి అనూహ్యంగా పెంచి అసహ్యంగా సాగుతున్న
నాస్తిక గాలిని ఆపేయాలని అడగాలి.

క్రమ సంఖ్య: 131 ధారావాహిక సంఖ్య: 6827

జెమిని, యామిని, కామిని, సౌధామిని, భూమిని, భామినిని అందరిని
ఆదుకొంటారు సాయి సాయములు చేస్తుంటారు మన సత్యసాయి
అందుకే సాయిని సాయముల సాయియని మారుపేరుతో పిలవవచ్చా?
ఆలాయని కొలవవచ్చా! తలవవచ్చా! తపించ వచ్చా! చెప్పు నా మనసా!
సాయినడిగి చెప్పు.

క్రమ సంఖ్య: 132 ధారావాహిక సంఖ్య: 6828

★ మహీపతి, మహాపతి అయిన సాయిపతికి సాష్టాంగం
మహేశ్వర అంశ మహావిష్ణు అంశ బ్రహ్మాండం అయిన బ్రహ్మాంశలు
కలిగిన సాయికి సాష్టాంగం
మమతలేగాని మంటలురేపని మహామహుడు మాన్యశ్రీ సాయికి సాష్టాంగం
మహిమలు సహజ కవచకుండలాల్లా కరుణతో అందిపుచ్చుకొన్న
నారాయణాంశ సాయికి సాష్టాంగం.

క్రమ సంఖ్య: 133 ధారావాహిక సంఖ్య: 6829

★సత్యసాయిది ఆధ్యాత్మిక ప్రతిష్ఠ
సత్యసాయిది ఆప్యాయతల ప్రతిష్ఠ
సత్యసాయిది అద్భుతాల ప్రతిష్ఠ
సత్యసాయిది కాదు బుద్బుదాల ప్రతిష్ఠ
సత్యసాయిది కాదు లేదు అప్రతిష్ఠ
సత్యసాయిది ప్రతిపనీ ఓ ప్రతిష్ఠ
సత్యసాయిది లబ్ధ నిశ్శబ్ధ ప్రతిష్ఠ
సత్యసాయిది సాధుయోధు ప్రతిష్ఠ
సత్యసాయిది కాదు సామాన్య ప్రతిష్ఠ
సత్యసాయిది మాన్య అసమాన్య ప్రతిష్ఠ
సత్యసాయిది సాగరమంత అగాధ ప్రతిష్ఠ
సత్యసాయిది సువిశాల సుప్రతిష్ఠ
సత్యసాయిది అంతర్గత ప్రతిష్ఠ
సత్యసాయిది అంతిమంగాని ప్రతిష్ఠ
సత్యసాయికి సాష్టాంగం చేస్తుంది ప్రతిష్ఠ
సత్యసాయిది నిశ్చల నిర్మమతల ప్రతిష్ఠ
సత్యసాయిది సాంగోృపనిష్టల ప్రతిష్ఠ
సత్యసాయిది ప్రతిష్ఠలకే ప్రతిష్ఠ.

క్రమ సంఖ్య: 134 ధారావాహిక సంఖ్య: 6830

★సాయిశారీరక ఆకార దృశ్యం దృగ్గోచరం నిత్యం మత్ మనసుకు కనులకు
సాయి ఆ ఆకారం కావాలన్నా కాదు ఆ దృశ్యం అదృశ్యం అదో అదృశ్యశక్తుల సమూహ సమాహారం
సాయిలో సాగే ఆ ఆకారం ఓ ఓంకార ఆకారంగా శ్రీకారంగా నా మదిలో మెదలాడుతోంది
సాయి ఆ ఆ శారీరక ఆధ్యాత్మిక ఆకారం శారికల్లా పలుకుతోంది పలుకులు పాక్షికంగా గాక పరువంగా పక్షపాత రహితంగా.



క్రమ సంఖ్య: 135 ధారావాహిక సంఖ్య: 6831

★ సాయి దక్షిణహస్తం పవనంలో ముమ్మారులు ప్రదక్షిణం చేయించి
సాయి సృష్టిస్తారు సృష్టికి ప్రతిసృష్టిగా ప్రతిష్టగా
సాయి దాన్ని విశ్వామిత్ర సృష్టియనరు విశ్వానికి మిత్రపు సృష్టిగా సృష్టిస్తారు
సాయి సృష్టి దృష్టి అవి సువృష్టిగా శాశ్వత సృష్టిగా సృష్టిస్తారు అది అద్భుతాలకెల్ల అత్యద్భుతం.

క్రమ సంఖ్య: 136 ధారావాహిక సంఖ్య: 6832

★ సాయి క్షేమం, సాయి క్షేమమే నా క్షేమం
సాయి క్షేమం కాకపోతే నా క్షేమంకు వస్తుంది క్షామం
సాయి సమక్షమే నాకు క్షేమం, సాయి వక్షమే నా పక్షం
సాయి క్షేమ సమాచారాలే నాకు ఆహార, విహార పానీయాలు.

క్రమ సంఖ్య: 137 ధారావాహిక సంఖ్య: 6833

ఆధ్యాత్మికానికి అప్పునిల్వయుండదు అది అప్పటికప్పుడు పుట్టుకొచ్చేదే గాని పట్టుకొచ్చేది కాదు
అది నెట్టుకొచ్చేది కాదు పట్టుకొంటే వచ్చేది కాదు, తిట్టుకొంటే అసలే వచ్చేది కాదు
ఆధ్యాత్మికం ఆవృతంగా ఆత్మపరంగా, వరంగా వచ్చేది విచ్చేదేకాని
అట్టి దాన్ని ఎవరు పరిచ్ఛేదం చేయలేరు విఛ్చిన్నం చేయలేరు అదే సాయితో నాకున్న బంధం, అనుబంధం.

క్రమ సంఖ్య: 138 ధారావాహిక సంఖ్య: 6834

★ పుట్టపర్తి ప్రయాణం ప్రయాసతో కూడుకొన్నది కాదు, పరమ యాసతో నడిచేది కాదు
పుట్టపర్తి పయానం నయనంకు అలసట తెలియని పయనం
పుట్టపర్తిలో పరమహంస పారమార్థిక హంస సౌహార్థంగా సాగే శయనం
పుట్టపర్తి పరమ శ్రేష్టపయనం ప్రకృతికి ప్రతీక, మాతృక ఆ పర్తి పయనం.

క్రమ సంఖ్య: 139 ధారావాహిక సంఖ్య: 6835

సాయికి సాటి పోటీ ఏపాటి కూడ కారెవ్వరూ ఎందునా! ఎక్కడా!
అటు ఆధ్యాత్మికం ఇటు వైదికం అటు వితరణలు, ఇటు వివరణలు
ఎందునా వారి సాటిరారు వేల సాధువులైనా, వందల బాలబాబాలైనా
విను వినువీథిలో కోట్లాది నక్షత్రాల కాంతి కలిపినా అది తెలిపినా
చంద్రునిలోని కాంతిలో కనీసం పది, ఇరువది భాగం కూడ కాదు
సూర్యుని వెలుగుతో పోలిస్తే ఒకటి కనీసం అరశాతమైనా కాదు కదా!
మామూలు స్వాములు, బాబాలు, ఆచార్యులు, అతిరథులనబడే వారు వారెందరైనా
సన్నగా, చిన్నగా కావలసినవారే మిన్న కాలేరు సాయికన్నా మిన్ను కాలేరు మన్నుగా యుండవలసినదే వారు.

క్రమ సంఖ్య: 140 ధారావాహిక సంఖ్య: 6836

ఆయెను అరంభం మంగళప్రద మంగళవాయిధ్యం
ఈ దినం శివరాత్రి సాయి అడుగులో అడుగేసుకొంటూ
అవనికి అరుదెంచే భాస్కరుని భంగి నింగిని విడచి
ఆ అనుంగు ఆధ్యాత్మిక అధిపతి పర్తిపతి సత్యసాయిపతి.

క్రమ సంఖ్య: 141 ధారావాహిక సంఖ్య: 6837

మహిళామణులు మంత్రముగ్ధంగా మహికే మణులుగా మానవత్వానికి ప్రతీకలుగా
మహిమాన్వితంగా మాటలు మరచి ఆ గానాంబుధిలో మునుగుతూ తేలుతూ తేలిపోవటం
అందున నాకు పరిచయస్తులైన అతిరధ అతివలు శ్రీమతి గీతారెడ్డి,
శ్రీమతి సరళ, శ్రీమతి జానకి అదిగాగల ఆడపడుచులు ఆదినుండి
ఆ ఆదిదేవుని శివునిరాత్రి ఈ దినం దినదిన ప్రవర్థమానంగా ఆ ప్రమదలు
అప్రమత్తంగా ఆ రసాస్వాదాన్ని ఆస్వాదించటం ఎంతో అద్భుతం.



క్రమ సంఖ్య: 142 ధారావాహిక సంఖ్య: 6838

ఆపై ఆ శివరాత్రి ఉదయం స్వామి మూల మూలకు వెళ్లి మూలవిరాట్ అయిన సత్యసాయి
తన ప్రేమాభిమానాలు తనివితీర భక్తులకు పంచుతూ వారిలో అవి పెంచుతూ
తిరిగి స్వస్థానంలో ఆశీనుడైన వేళ విద్యార్థులు ఎంతో వైవిధ్యమధురంగా
భక్తితో పరవశమై భక్తికీర్తనలతో సాయిని శ్రీ శివసత్యసాయిని కీర్తిచే కీర్తనలు కీర్తికే గాక
ఆ దినం ఆ కార్తికి అవి తగిన విధంగా గానం చేసి భక్తులను సాయిని ఆనందిపచేయటం
అందరూ అందుతో శృతికలపగ ఆ దినం ఆ మండపం మంత్రోచ్చరణల సమూహ సందోహంగా
మదికి, హృదికి సాగిపోయింది, మృధుమధురంగా, ముదావహంగా మాధవ మానవ సమ్మేళనంగా
ఆధ్యాత్మికానికి ఆవాహంగా ఆప్యాయతలకు అభిమానాలకుఅభ్యుదయంగా ఆ సభ్య సంకీర్తనలు, భక్తులకు అదో సందేశంగా.

క్రమ సంఖ్య: 143 ధారావాహిక సంఖ్య: 6839

సాయి ప్రభువులు గత మూడు వత్సరముల నుండి మరలా ఉదరము నుండి ఉదకంతో సహా
శివలింగాన్ని ఉద్భవింప చేయటం గతంలో ఎన్నో మారులు చేయటం జరిగినా
గత సుమారు పద్దెనిమిది వత్సరముల తరువాత మరలా ముచ్చటగా ఈ మూడు వత్సరముల నుండి
ఆ లింగోద్భవాన్ని గావించటం నేనది అతి సమీప్యం నుండి తిలకించి పులకించే
మహాద్భాగ్యం లభించటం అది నా పూర్వజన్మ సుకృతంగా ఆ కృతం ప్రాకృతంగానే గాని
ప్రకృతిపరంగా పరమేశ్వరులైన పర్తిప్రభువులు అనుగ్రహించటం అది నా అదృష్టంగా భావిస్తున్నా బాబా!

క్రమ సంఖ్య: 144 ధారావాహిక సంఖ్య: 6840

దైవాధీనం జగత్ సర్వం అని శంకరాపదం అర్థం అద్వితీయంగా అభివర్ణించారు సాయి
"శం" అనగా ఆనందం ఆధ్యాత్మికం అని, "కరా" అనగా ఇచ్చేవాడని విశదీకరించారు సాయి
దైవం మానుష రూపేణా అని కదా అన్నారు అందుకే మానవుని ప్రేమించమని బోధించారు బాబా
సత్యం, ధర్మం, ప్రేమ అనేవి లేకపోతే మనమే మనగుణాల ద్వారా మనం చంపుకొన్నట్టని స్వామి చెప్పారు.

క్రమ సంఖ్య: 145 ధారావాహిక సంఖ్య: 6841

ఆధ్యాత్మికం అనగ తనలోని పశుత్వాన్ని హరింపచేసుకొని
దైవత్వాన్ని పెంపొందించుకోవటమే ఆధ్యాత్మికానికి అర్థమని
సాయి శివరాత్రి రోజు ఉపన్యాసంలో విశధీకరించి ఆధ్యాత్మిక అంతరార్థం అర్థమగురీతిలో
సాయి విశ్వవ్యాప్తంగా విశధీకరించి ఆలాచేయమని అర్థించారు మనలనందరిని.

క్రమ సంఖ్య: 146 ధారావాహిక సంఖ్య: 6842

★ నవరస భరితం శ్రీ సత్యసాయి చరితం అది ఆనందం అందరికి అనవరతం
నవవిధంగా శివరాత్రిని జరుపుకొనే ఆచారం ఒక పర్తిలోనే పరిభ్రమిస్తుంటుంది
నవవిధ నృత్య భంగిమలతో నృత్యం చేసే శివదేవుని నృత్యం నేడు తారాస్థాయికి చేరుతుందంటారు
నవగ్రహాలు వరుసక్రమంలో వనరైన క్రమంలో వరుసగా విహారం చేసి శివ అవతారమైన సాయిని
నవనవోన్మేషంగా అంతర్గతంగా దర్శించుకొని ఆశీర్వాదాలు పొందుతాయంటారు
నవ రుచులుగా ఆ రుచిని ఆస్వాదించి ఆనందించి వెడలుతారన్నది జనశృతి.



క్రమ సంఖ్య: 147 ధారావాహిక సంఖ్య: 6843

★ సాయి సభాప్రాంగణమంతా తిరిగి తిరిగి, తిరిగి ఆసనమున ఆశీనుడైన వేళ
ఆ సమయమును భక్తులు బాబావారు ఉపన్యాసమునకు ఉపక్రమిస్తున్నారనటానికి సాక్ష్యంగా
అది వారి ఆమోదముద్ర కాకున్నా ఆహ్లాద ప్రహ్లాద ప్రక్రియకు ఉపక్రియగా
ప్రమోదం కరతాళ ధ్వనుల ద్వారా తెలియచేస్తున్నారనటానికి సాంకేతిక సంకేతం వారికది సతతం సంతసం.

క్రమ సంఖ్య: 148 ధారావాహిక సంఖ్య: 6844

★ సాయియే ప్రేమ, ప్రేమయే సాయి
సాయియే సాయము, సాయమే సాయి
సాయియే మమత, మమతయే సాయి
సాయియే మహిమ, మహిమయే సాయి
సాయియే ఆప్యాయత, ఆప్యాయతే సాయి
సాయియే ఆదరణ, ఆదరణల అవతరణమే సాయి.

క్రమ సంఖ్య: 149 ధారావాహిక సంఖ్య: 6845

పర్తి నాయకా! అందరికి అనువర్తియైన వినాయకా!
వినువిను వినువీధి నుండి వలసవచ్చినా ఈ భూ వీధిలో
విధులు నిర్వర్తించుటలో నీకు సాటి ఎవరుందురు?
అందుకే అది ఇంకనూ మరో రెండు మూడు దశాబ్దాలు కనీసం సాగించమని అర్థిస్తున్నా!

క్రమ సంఖ్య: 150 ధారావాహిక సంఖ్య: 6846

అవనియంతా అమోఘ అయస్కాంత మయమని
ఆ ఆకర్షణే మనల నడిపిస్తున్న శక్తి ఆ శక్తే భగవంతుడనుకో
ఇది సాయి చెప్పిన సత్యం ఆ సత్యం అసత్యం అనగలరా ఎవరైనా?
ఈ చరాచర సృష్టికి మూలాధారం అయస్కాంతం
ఉట్టి విషయం కాదిది ఇది అయ అయస్కాంతం, ఆ అయస్కాంతం ఆసాంతం
ఊరూరా నోరారా రారా రామా యని సాయిరాముని సంభోదించు ఆయనే నిన్నన్ని విధాల ఆదుకొంటారు.

క్రమ సంఖ్య: 151 ధారావాహిక సంఖ్య: 6847

గంగాధారి, త్రిశూలధారి, డమురుకధారి అనే బిరుదులు గల శంకరా
నీవు ఫాలాక్షుడవు, ఫలాపేక్ష లేకుండా భక్తుల కాపాడు రీతి
నేడు మా సాయీశుడున్నూ ధరిస్తున్నాడు భక్తుల భారాలను
వారి వారి ధురితాలను దూర భారాల నుండి వచ్చేవారి బాధలను గాధలను వింటూ
వింటి నారితో ఆ కష్టనష్టాలను భేదించి, శోధించి అవి అవధరించి
వాటి వాటిని కూకటి వ్రేళ్లతో పెకళించి, ఆ పెను విపత్తుల నుండి కాపాడే శంకరుడవు నీవు సాయీ!

క్రమ సంఖ్య: 152 ధారావాహిక సంఖ్య: 6848

ఈ చరాచర సృష్టిలో భూమి ఒక అయస్కాంతం
ఆ భూమిపై ప్రవహించే నది అయస్కాంతం వల్లనే అది ప్రవహిస్తున్నది
పవనం సైతం అయస్కాంతశక్తి వల్ల వీస్తోందని సాయి చెప్పారు
నేనంటా అన్నిటి కన్నా పెద్ద అయస్కాంతం నీవే స్వామీ అంటాను
లేకున్న ఇంతమందిని నీవు ఆకర్షించగలవా?
అందుకే భూమికన్న, ప్రవాహం కన్నా, పవనం కన్నా మిన్న అయస్కాంతం తమరే అంటున్నా!

క్రమ సంఖ్య: 153 ధారావాహిక సంఖ్య: 6849

హవ్య వాహనుడొకరైతే, గరుడవాహనుడు ఇంకొకరు
మహిష, మూషిక, మయూర వాహనులు మరో వేలుపులు
మరి మన సత్యసాయి భగవానుడు వాత్సల్యవాహనుడు
ఆయా వేలుపుల పిలుపులు, వలపులు, తలపులు తగిలినా లేకున్నా
సాయి దేవుని పిలుపు తలపు వద్దన్నా వచ్చి చేరి చేరువౌతున్నాయి
అది భారము కాదు మీదుమిక్కిలి మక్కువ ఎక్కువ ఆ అక్కున అతుక్కునే ఆలోచనలే అమితానందం నాకు
మరి నాకు వాహనమేది? నేనేమైనా దేవుణ్ణా! వాహనము ఉండటానికి?
కాని నేను సాయి సుధామాధురి కావ్యానికి వాహనుడను.



క్రమ సంఖ్య: 154 ధారావాహిక సంఖ్య: 6850

అడుగులో అడుగేసుకొంటూ అవని పృథ్విపై అడుగిడే సాయి
ఓ క్షణం ఆగి పాదమునుపైకి లేపలేక పోవటం
దగ్గరున్న మేమందరం వీక్షించటం జరిగింది
అది ఆ పాదమును ఆపాదించలేము రుగ్మత వచ్చెనని
రుక్మవు ఆ పాదము పాదుకు పోయెనా! పాతుకు పోయెనా అన్నట్టు
ఓ నిముషం ఆ పాదం అట అంటుకు పోయిన ఆ విధం
ఆ నిముషం ఎవరికి అర్థంకాకపోయినా మరునాడు
సాయి ఆత్మ లింగోద్భవం జరిపిన తదుపరి నిన్నటి తన పాదము యొక్క విషయాన్ని
అది ఎందుకు ఎట్లు జరిగెనని విపులంగా విశధీకరించిన విధం
అది ప్రతి శివరాత్రికి రెండు మూడురోజులు ముందు అది లింగరూపంగా రూపుదిద్దుకొంటుంది
ఉదరంలో ఇదోలింగచదరంగం సాయి సాధు జీవిత చదరంగంలో
అది అందుకే ఈ శివ లింగోద్భవ భరిత భారతంగా చరిత్రకెక్కింది.

క్రమ సంఖ్య: 155 ధారావాహిక సంఖ్య: 6851

పర్తిప్రభు పద్దులకు, సుద్దులకు హద్దులు లేవు
అవి ముముక్షపు ముద్దులు ప్రతి పొద్దు వారికవి ప్రొద్దుపొడుపులే
ఆర్యులందరి అవసరాలు పెద్దలకు, పిన్నలకు చిన్నగాగాక
పెద్దగా అందించే పెద్దాయన భగవాన్ శ్రీ సత్యసాయిబాబా!

క్రమ సంఖ్య: 156 ధారావాహిక సంఖ్య: 6852

చావు పుట్టుకలు పాలు నీళ్లలా కలిసిపోవాలి
కట్టె, పొయ్యిలో కాలిపోవలసిన సంబంధం
కాని నాది, సత్యసాయి సంబంధం నీట తడువదు అది అగ్ని కాల్చనిది, లఘ్నాలు లేనిది, అక్కరలేనిది
ఎందుతోను పోల్చనిది అది పలచనిది కాదు, ధృఢమైనది దవ్వులకు పోనిది, దివ్యమైనది.

క్రమ సంఖ్య: 157 ధారావాహిక సంఖ్య: 6853

లహరి లహరి లాహిరి లాహిరి హరి హరి శ్రీహరి శ్రీహరి
ఆ హరి మనపర్తి హరి ఆయనే మన శ్రీహరి మనసున్న హరి మనిషైన హరి
ఒకపరి ఆ శ్రీహరిని పరికిస్తే పరిపరి విధాల నీవు పైకి వస్తావు
ఆ హరి లహరియై లాహిరియై తన భక్తులకు నిజ శ్రీహరియై అలరారుతున్నారు

క్రమ సంఖ్య: 158 ధారావాహిక సంఖ్య: 6854

సూర్యుడైనా! చంద్రుడైనా వినువీధిలో ఉంటే విధి నెరవేర్చిన వారౌతారు
అదే వారికి అందం ఆనందం కుసుమం కొమ్మనున్న వేళనే దాని అందం
పిల్లలను కనేది అమ్మయే కాని అయ్యకాడు, అయ్యకొయ్యగా మిగిపోవలసినదే
అలానే సాయి పర్తిలో ఉంటేనే ఆయనకు వారి భక్తులకు అందం ఆనందం
పర్తి విడిచినా అది తాత్కాలికం గ్రహణం పట్టిన రోజున సూర్యచంద్రులు కాన్పించనంత మాత్రాన
వారు వినువీధిలో లేరన్నంత అసత్యం ఆలానే సాయి వృక్షం వ్రేళ్లు అవి పర్తికే పరిమితం.

క్రమ సంఖ్య: 159 ధారావాహిక సంఖ్య: 6855

వరుస మేఘాలు వనరైన మేఘాలు చల్లని గాలి వీచగానే వర్షిస్తాయి
సాయి మేఘాలు ఆగమేఘాలుగా వచ్చి వాటికి సాయి చల్లని ఆలోచనలు తాకగానే
పదాల వర్షాలు వర్షిస్తాయి అవి ఆపై హర్షిస్తాయి హార్థికంగా సౌహార్థికంగా
అపుడవి మస్తుగా మస్తకం నుండి పుస్తకంలోనికి చేరి పుస్తె కట్టేస్తాయి
నాకు అవి తంతునామే చెప్పేస్తాయి, వింతగాగాక కవ్వింతగాగాక కవనపు కౌగిలింతగా మారిపోతాయి
సాయి సుధామాధురిలో చేరి సాయికి చేరువైపోతాయి చెలిమి, కలిమి, బలిమి కలిగి కరిగిపోతాయి బాబా బాహువుల్లో, భావాల్లో.



క్రమ సంఖ్య: 160 ధారావాహిక సంఖ్య: 6856

నాకు సచివుడు, మిత్రుడు నా విశ్వాసపాత్రుడు నా శ్వాసలకు ఆధారభూతుడు ఎవరు?
ఎవరు ఎవరువారు? వారు పర్తినేలే పరమ పావన శ్రీ సత్యసాయి బాబా
బాబా బాబాయి బాల్యము నుండి ఆ భావాలు అవి ముముక్ష భావాలు ముత్యాల మాలలు పాలకోవాలు
అందుకే ఆయన సాయి నాయన భావన అదే నాకు వారొసగిన సంశయరహిత సంభావన.

క్రమ సంఖ్య: 161 ధారావాహిక సంఖ్య: 6857

సాయి ఎడ భక్తి, భయం, ప్రేమ, ఆరాధన, ఆధ్యాత్మిక అవగాహనం సహనమై
సాహసోపేతమై ఆపై అది బలోపేతమై ఏతమై పదజలములు తోడి
సాయికి తోడుగా, తాడుగా, నీడగా నడయాడే వాడినై
నయనములుమూసినాతెరిచినాసాయిరూపమేప్రత్యక్షంగాప్రత్యక్షమవటం
అది ప్రత్యేక ప్రతిపత్తిగా ప్రతీ పదము ముదముగా, మోదముగా ఆమోదముగా
ఆ అక్షరాలు అక్షయమై అక్షర అక్షరం ఓ చక్షువువై సాయిని తిలకించే గవాక్షమై గయోపాఖ్యానానికి ఉపాఖ్యానంగా మారిపోతుంటాయి.

క్రమ సంఖ్య: 162 ధారావాహిక సంఖ్య: 6858

ఎదురుగాలి వీచి ఎదపేలినా! కూలినా వాలినా!
వాలునా! నా ఎదలోని పదాలు కూలునా! పేలునా! పేరు పేరునా!
ఆ పదాలు పరువంగ పలువిధాల అవి ఊగునా! సాగునా!
సాగి సాగి సాయి సుధామాధురిగా మారునా! అయినా ఆ తీరు మారదెన్నటికి.

క్రమ సంఖ్య: 163 ధారావాహిక సంఖ్య: 6859

సాయి సాహిత్యమైన సాయి సుధామాధురి
సామ వేదసారమై అధర్వణ వేదానికి
యజుర్వేదానికి ప్రతిరూపంగా అందుకు నిర్వేదంగా
ఆయుర్వేదానికి ఆలంబనగా విలంబనగా విలసిల్లే జాబిల్లి సాయి సాహిత్యం.

క్రమ సంఖ్య: 164 ధారావాహిక సంఖ్య: 6860

సౌశీల్యం, సౌమనస్తత్వం, సౌభ్రాతృత్వం, సౌగంధం, సౌందర్యం
ఇవన్నీ కోకొల్లలుగా ఎల్లలులేని విధంగా ఉన్నాయి బాబాలో
ఈ పంచగుణాలు ఏకంగా పంచగలవా! ఏ ఒక్కరిలోను అది సాధ్యమా?
ఉన్న ఒకటి రెండు గుణాలుండవచ్చు అయిదు గుణాలు అసంభవం
అవి ఒక్క సాయి సొంతం ఆ అన్నీ ఆసాంతాం.

క్రమ సంఖ్య: 165 ధారావాహిక సంఖ్య: 6861

సత్యసాయి నిత్యసాయి, నైమిత్తిక సాయి, నైవేద్యమిడే సాయి
సాయి గోవిందుని రూపం నిత్యం వెలిగే గోరంత దీపం గోరింత పేదవులకు గోరోజనం శూన్యం
సాయి గోమేధికం కన్నా అధికం, గోవులా సాధు, సాయి గోసాయి
సాయి స్థాయి ప్రశస్థ స్థాయి, పవిత్ర స్థాయి, పావన స్థాయి, దీవనల స్థాయి.

క్రమ సంఖ్య: 166 ధారావాహిక సంఖ్య: 6862

ఉదయ ఉదయం ఉదయిస్తూంటుంది సాయి సదయం అది సహృదయం
ఉదరములోనున్న పదార్థాలు పద అర్థాలుగా మారి మారి పోతుంటాయి
సాయి పదాలుగా ఇది యదార్థం
ఉదయ వేళతో సహో వేళకాని వేళ సైతం అవి ఆ పదార్థాలురూపాంతరంచెంది
ఉదరం పద చదరంగంగా మారి పదపదమంటూ పరుగులు తీస్తాయి.

క్రమ సంఖ్య: 167 ధారావాహిక సంఖ్య: 6863

సాయి పలుకులను పలుగాకులు లోకులు లోకువ చేయటం
అది వారి అవివేకానికి అమాయకత్వానికి మచ్చుతునక
ఆకాశం గొడుగుకన్నా చిన్నదని అంబోది బావికన్నా పిన్నయని భావించేవారి లాటివారు
మరి వారి మాటలు తులసిమాలకన్నా తుమ్మపూలమాల మిన్న అన్నవారి చందంగా లేదా?



క్రమ సంఖ్య: 168 ధారావాహిక సంఖ్య: 6864

★సాయి సాహిత్యానికి సాక్ష్యమా ముఖ్యం, లక్ష్యమా?
సాయి సాహిత్యానికి లక్ష్యం సాక్ష్యం కాదు ముఖ్యం
సాయి సాహిత్యానికి ముఖ్యం ప్రాముఖ్యం
సాయిని నీవేవిధంగా అర్థం చేసుకొన్నావన్నది ఇట సఖ్యం, ముఖ్యం.

క్రమ సంఖ్య: 169 ధారావాహిక సంఖ్య: 6865

★సత్యసాయి సత్యం మరియు నిజం
సత్యసాయి మహో మర్రి వృక్షం
సత్యసాయి సత్యమైన ఆధ్యాత్మిక సింహం
సత్యసాయి సామరస్యానికి ప్రతీక.

క్రమ సంఖ్య: 170 ధారావాహిక సంఖ్య: 6866

శ్రీకరా! శుభకరా! అభయంకరా! అభ్యుదయకరా! అభిమానకరా!
ఓ సాయిశా! నీవు శుభములొనగుము అభయము లీయరా! అభయంకరా!
శ్రీకరా! నవకరా! అవకర రహితా అభ్యుదయ ఆధ్యాత్మిక సహితా!
మానవాకార మాధవా! మమతలు మహిమలు అఖండంగాగల అధ్వితీయ ఆకారా నీకు నందనం.

క్రమ సంఖ్య: 171 ధారావాహిక సంఖ్య: 6867

మనిషికి మానసికోల్లాసం ఎందువలన ఎక్కడి నుండి లభిస్తుంది?
కొందరికి మగువతో ఇంకొందరికి మదిరతో మరికొందరికి మకుటంతో అంటారు
కాని నాకు అంటవు ఇవేవి నాకు అంటునది భగవాన్ సత్యసాయి సమక్షం
ఆయన నడక నడవడిక ఆయన చల్లని చూపులు
అల్లంత దూరం నుండి అందించే ఆత్మీయత, ఆప్యాయత ఆధ్యాత్మికత
ఆయన మమతలు మహిమలు ఇవే నాకు మానసికోల్లాసం లభించే లాభించే తావులు, పూవులు.

క్రమ సంఖ్య: 172 ధారావాహిక సంఖ్య: 6868

బాబా భవిష్యత్ భావితరాలను భద్రంగా బాగు చేయగలవారు
బాబా భాష్యానికి నాది శిష్యరికంకాని, కాదు మేనరికం
అది కాదు ఇరుకునపడే ఇల్లరికం, అది పల్లవింపుల ఉల్లపు ఉల్లాసం
సాయికి స్థాయి మించి సాహిత్యాన్ని అందిస్తున్నందుకు అది వారు స్వీకరిస్తున్నందకు వారికి నా అభివందనం.

క్రమ సంఖ్య: 173 ధారావాహిక సంఖ్య: 6869

సాయి సుధామాధురి సుమవింటితో సాయికి సమఉజ్జీకాని నేను
సాయిపైకి సంధించి బంధించా నా భాషాబాణంతో కొట్టి కట్టేశాను
శివుడు గంగాధరుడైతే నేను సాయిదరుడను, సాయి సాయముల ధరుడు
సాయి సంప్రదాయములకు బద్దుడు అందున బుద్దుడు, శుద్దుడు శుద్దోధనుడు.

★ క్రమ సంఖ్య: 174 ధారావాహిక సంఖ్య: 6870

ఆధ్యాత్మికాన్ని అవనతం కాకుండా అనవరతం కాపాడ ఆరాటపడే ఆర్యుడు సాయి
ఆగ్రహమెరుగని నిగ్రహమే ఆయన విగ్రహమా అన్నట్టుంటుంది ఆయన రూపం
ఆలస్యాలు రహస్యాలు హాస్యాలు ఆయనకు ఆమడదూరం
ఆయనకాయనే సాటి సాటివారిలో వారికి లేదు పోటీ, పోటీ పడిన ఓడటం ఖాయం.

క్రమ సంఖ్య: 175 ధారావాహిక సంఖ్య: 6871

భావ్యమా! బాబా భాష, భావములు బాగుగా నాకర్థమయ్యే రీతిలో
భానూదయాత్పూర్వమే ననుమేల్కొలిపి నా సాహిత్యాన్ని సాగించుకోవటం
బాధ నా బాధ నాకు నిద్రలేమిని కలిగించి బాధించటం భావ్యమా? అని నేననటం లేదు
భామకు పుత్రజననం శారీరకంగా బాధకలిగించినా ఆ దినం అది ఆత్మానందాన్నిచ్చిన చందం నాకున్నూ నీ ఈ క్రియ ఆనందమే కదా!



క్రమ సంఖ్య: 176 ధారావాహిక సంఖ్య: 6872

ఇంజనీర్రైనా గంజినీరు కోసమే కాదనగలడా! ఏ ఇంజనీర్రైనా
డాక్టరైనా, యాక్టరైనా, కాంట్రాక్టరైనా, కలక్టరైనా కాసులకోసమే
కాని కాసుల కోసం కాకుండా, తనకోసం కాకుండా, భుక్తికోసం కాకుండా
భక్తుల కోసమే, పరులకోసమే, పరువంకోసమే, పరమార్థంకోసమే పరులకు పదార్థం కోసమే
ఇది యదార్థం సత్యసాయి గత అరువదేడుల నుండి నేటి వరకు
రేయంబవళ్లు శ్రమిస్తూ ఒక్కదినమైనా విశ్రమించక శ్రమించటం
సత్యసాయివారు చేసిన పాపమా? నేరమా? దోషమా?
అది ఆయన కీర్తి కోసమా? అనాధులకు ఆశ్రయం ఆశించి ఆ ఆర్తి కోసము కాదా!
వారీ కార్యాలు చేస్తున్నది ఎందుకోసరం? వారి బ్రతుకునుగడుపుకోవటం కోసమా?

అయితే పదివేల మందికి విద్య లక్షల మందికి వైద్యం
పది లక్షల మందికి జలం, మరింత మందికి గృహం, వస్త్రం
ఇంక ఎన్ని కోట్లమందికో, ఎన్ని దేశాలవారికో అన్ని మతాల వారికి
మమతలు, మహిమలు మహికి మహాకార్యాలుగా మంత్రించినటుల ఆధ్యాత్మికంతో సహా
యంత్రంలా విశ్రాంతిలేక సాగించిన సాగిస్తున్న అట్టి దేవుని
తిట్టేవారిని ఏమనాలో మీరే నిర్ణయించండి ఆ నిర్ణయం మీకే వదలి
నే నీగేయాన్ని అట్టివారి కొరకు హృదయావేదనతో లిఖించిన
నా కలం కన్నీరు కార్చి కార్చిచ్చులా నా గుండెను గుచ్చి గుచ్చి అటు అంటించి అందించిన
యదార్థ హృదయ విదారక సాయికి సానుభూతిగాగాక నాకై నే సానుభూతితో లిఖించుకొన్న గేయం.

క్రమ సంఖ్య: 177 ధారావాహిక సంఖ్య: 6873

★ అవి అదిరిపోయే ఆధ్యాత్మిక అందాలుగల అధరాలు సత్యసాయివి
అవి అదిరదిరి ముదిరిముముక్షపు ముద్దులకు ముదావహంగా
అవి ఆవాహంగాగానే కాని ఆవేశంగాగాక అలరారుతుంటాయి అనవరతం
అవి అత్యుత్తమ మమతల మహిమలకు మహికి అవి మహాద్వారానికి కవాటాలై తెరుచుకొంటాయి.

క్రమ సంఖ్య: 178 ధారావాహిక సంఖ్య: 6874

★ ఆధ్యాత్మికానికి అద్వితీయంగా సాయపడుతున్నారు సాయి బాబాగారు
ఆయన అందరిని ఆప్యాయంగా సంభోదించేవిధం ఆ పదం అది బంగారు
ఆతృతతో మిత్రతగా సౌమిత్రంగా సాయి పడరు ఎన్నడూ కంగారు
ఆలస్యం అంటే అసహ్యం అది హాస్యం కాదు ఆవస్యం అందరినీ ఆలా చేయమని అడిగారు.

క్రమ సంఖ్య: 179 ధారావాహిక సంఖ్య: 6875

సత్యసాయి సాహిత్యం సాయిసుధామాధురి సరిగమపదని సప్తస్వరాలుగా
సుషిప్తపు వరాలుగా నరాలు పిండి పండించిన గమకాలుగా
యమకాలుగా వాటిని తీర్చిదిద్ది ఆ దిద్దుబాటుకు సర్దుబాటులు బాబాయే చేసి
నా సరిగమ పదనిసలను సాయి సరిగ సరిగమ పదనిసలుగా సాగించాలని ఆకాంక్షిస్తున్నా.

క్రమ సంఖ్య: 180 ధారావాహిక సంఖ్య: 6876

★ పంగలకర్ర పంగనామం ఇవి అంగలువేసి కొంగలు కొట్టే పరికరం పంగల కర్రకాగా
పంగనామం కొంగజపం చేసే వారికి కొందరికి వాయువై, ప్రాణవాయువైనా ప్రాణాలు తీయని వాయువుగా
పండగదినమైనా దండగదినమనుకోక, కోక-పంచెల సంగమానికి ఇంగువ వాసన వచ్చినా
పంచేంద్రియాలు పని చేసినా లేకున్నా పర్తినాదుని తలపులు తప్పవు నాకు నాలో ఎన్నడూ!



క్రమ సంఖ్య: 181 ధారావాహిక సంఖ్య: 6877

★ అయ్యో రామ! అయోధ్యారామ! అయ్యా! ఏమయ్యా! మరలా మాకు రామరాజ్యం ఎపుడయ్యా?
అయ్యో సాయిరామ సయోధ్యారామా! సయ్యాట లేల? సాయపు బాటలో పూబాట ముళ్లబాట నెదుర్కొంటున్నావు
అయ్యో అయ్యయ్యో అన్ని సాత్విక గుణాలతో అసాధారణ గుణాలు నీలో ఉండగ నీకూ తప్పట లేదా! తిప్పలు
అయ్యోరామ అయ్యో సాయిరామ మీరున్నూ అలనాడు ఈనాడు ఈ ఇలలో కలలోగాక, అవి నిజం చేయ అర్థిస్తున్నా రాముల్లారా!

క్రమ సంఖ్య: 182 ధారావాహిక సంఖ్య: 6878

నేనే నేనే నే నేమైపోయినా నా ధ్యేయమైన సాయిసుధామాధురిని
పద్దెనిమిది భాగాలుగా అనగ అవి పది సహస్రములపై చిలుకుగా
చిల్లర మల్లరగాగాక చిల్లులేని చల్లని కమనీయ కవితలు
ఏ కలతలు, కష్టాలు నష్టాలు అరిష్టాలు లేకుండా అవి పూర్తి కావించ స్థిరచిత్తముతో ఈ పాత్తములను పూర్తిగావించగోరుచున్నా!

క్రమ సంఖ్య: 183 ధారావాహిక సంఖ్య: 6879

సాయి అధరాల్లా తన అధరాలు ఎరుపు కావాలని బొటనవ్రేలు కోసుకొని
ఆ రుధిరం పెదాలకు, పాదాలకు పారాణి పెట్టుకొన్నట్టు పెట్టినా
లాలాజలం తగలగానే ఎరుపు పోయి అసలు రంగు బయటపడుతుంది
అందుకే పెట్టుకొన్నవన్నీ వట్టిపోయాక అగుట్టు బట్టబయలై పోవటం ఖాయం
సత్యసాయి బాబాలా బాలసాయిలు, గోలసాయిలు గోలలెన్ని పెట్టినా తిట్టినా
కాషాయం కట్టినా జుట్టు ఎంతో ఎక్కువగా పెట్టుకొన్న
కాగలరా! ఎవరైనా రెండు కళ్లు, రెండు కాళ్లు, రెండు చెవులు, రెండు చేతులున్నంత మాత్రాన
అవన్నీ కోతికి, దున్నపోతుకి కూడ ఉంటాయి అంత మాత్రాన కోతి, దున్నపోతు ఔతాయా! సమానం సాయితో?

క్రమ సంఖ్య: 184 ధారావాహిక సంఖ్య: 6880

★ కొందరు కొంటెవారు, కుంటివారు, చంటివారు
కొండ శిఖరమెక్కి ఇదే నింగియని అరిస్తే తానున్నూ అది మరిస్తే
కొండొకచో నైనా ఔతుందా అది ఆకాశం ఆ అవకాశం వారికున్నాదా!
కొంచెపు బుద్ధి బట్టబయలౌతుందే తప్ప
కొంటె సాయిలు బాలసాయిలు వారికి ఒకటీ అరా అబ్బియుండవచ్చు మహిమల్లాటివి
కొంటే వచ్చేవి కావు మహిమలు, మమతలు అవి స్వయంభవాలు
సత్యసాయికే అవి దత్తములు అన్యులవి అన్యాయాలే.

క్రమ సంఖ్య: 185 ధారావాహిక సంఖ్య: 6881

ఇది సాయి సుధామాధురి కాదు సాయి దృశ్యమాలిక కూడ
ఇది దృశ్యంగాగాక అదృశ్యంగా ఆ దృశ్యం అక్షర అక్షయ దృశ్యంగా
అది అందిస్తూ అందలాన్ని మోస్తున్న బోయిని నేను
ఇది ప్రతి పల్లకికి కావలసిన నలుగురు బోయీలను ప్రత్యామ్నాయంగా
ఇది నా నాలుగు కాళ్లు చేతులు చేతలుగా బోయీలుగా మారి
ఇది నా దృష్టి హృదయం పల్లవించి ఆ పల్లకికి బోయలై బాబా బాబాయిని
బాబాయి అనగ మోస్తున్నది నా శరీరం ఏకలవ్యంగా!

క్రమ సంఖ్య: 186 ధారావాహిక సంఖ్య: 6882

కొందరు పొట్లకాయలు తింటే ఆరోగ్యాన్నిస్తారు
ఇంకొందరు కట్లపాములా కట్టేస్తారు, మాటేస్తారు, మాట మారుస్తారు
మరికొందరు అట్లకాడలా అట్టును అటూ ఇటూ త్రిప్పటానికే పనికివస్తారు
మరి సాయి కట్లపాము కాదు అట్లకాడ కాదు, ఆయన కాయం ఆధ్యాత్మిక పొట్లకాయ.

క్రమ సంఖ్య: 187 ధారావాహిక సంఖ్య: 6883

★ సాయి గూర్చి నాకున్నది స్పృహేగాని నిస్పృహ కాదు
సాయిది స్వరద్రూపం కాని సర్వరూపం కాదు
సాయికి ఉన్నది తేజము కాని నిస్తేజము కాదు
సాయికున్నది మహిమ, మమతేగాని, మతము కాదు.



క్రమ సంఖ్య: 188 ధారావాహిక సంఖ్య: 6884

★ సాయి జాబిల్లిలా చల్లని కాంతిని క్రాంతిని ఇచ్చే విక్రాంతి
సాయి అందని అందమైన జాబిల్లియైనా ఆయన ఆధ్యాత్మిక ఆప్యాయతలని, కాంతినిచ్చే శ్రీకాంతుడు
సాయి సూర్యుడు ఆధ్యాత్మిక అర్యుడు వెలుగులీయటమే ఆయన ఆకాంక్ష
సాయి సాయముల కేతన తనువును, మనువును, మేధస్సును, మహిమలను, మమతలను దారవోస్తున్న ధరణీనాథుడు సాయి.

క్రమ సంఖ్య: 189 ధారావాహిక సంఖ్య: 6885

★ పర్తి అది ఒక వనమా? ఉద్యానవనమా? అది ధనమా? ధాన్యమా? ధ్యానమా?
పర్తిలో జరిగేది యాగమా? యోగమా? అదో ప్రయోగమా?
పర్తికి ప్రాప్తం సంప్రాప్తం సంక్లిష్టం కాదు అది సంక్షిప్తము కాదు అది సంక్షేమంకు పునాది
పర్తిలో జరుగుతున్నది, జరగబోయేది, జరిగినది బేరీజు వేసుకొంటే ఎవరికైనా అవగతం ఔతుంది పర్తి, పర్తి నాథులంటే ఏమిటో.

క్రమ సంఖ్య: 190 ధారావాహిక సంఖ్య: 6886

అంతిమంగా అంత:పురమైనా, అతిలోక సుందరియైనా అంత:కరణ ముఖ్యంగాని
వ్యాకులపాటు లేని వ్యాకరణం అనుకరణంగాగాక అంతర్లోచనం అవసరం
త్రికరణశుద్ధి అవతరణే ఉపకరణంగా సాగుతోంది నా సాయి సాహిత్యం అది అనుసరణీయంగా సతతం
అది ఆత్మీయతాకరణంగా ఆధ్యాత్మీకరణంగా అవతరించి తరిస్తోంది అది అన్యం కదా!

క్రమ సంఖ్య: 191 ధారావాహిక సంఖ్య: 6887

★ విచ్చుకొన్నది కుసుమం గ్రుచ్చుకొన్నది ఆ కుసుమానికున్న ముల్లు
విచ్చలవిడి వ్యవహారం కాదు సచ్చీల సత్యసాయిది
విచ్చుకత్తులతో కుత్తుకలు కత్తిరించే కసాయి కాడు సాయి
విచ్చిన హృదయ కుసుమం సాయిది ఆ కుసుమానికి ఉండవేముళ్లు.

క్రమ సంఖ్య: 192 ధారావాహిక సంఖ్య: 6888

★ జన జాగరణ శివరాత్రి జాగరణగాగాక పురాణ జాగరణతో
జన పురాణం, ధనపురాణం, పురాణాల పురాణం, పూల పురాణం, పురుష పురాణం
జన, ధన, మన, మాన్యాలుగా మాన్యశ్రీ సత్యసాయి సాగించే సాయముల సాక్షిగా
జనములకు దానములు నిదానములుగాగాక అవే ప్రధానములుగా సాగించే సాయికి అంటున్నా, చేస్తున్నా, సాష్టాంగం.

క్రమ సంఖ్య: 193 ధారావాహిక సంఖ్య: 6889

ఈ సృష్టి క్రమంలో నా వంశక్రమం అది అత్యంత అల్పం
అది అణువిచ్ఛేదం చేసిన అనంతరం ఆవిర్భవించిన కోటానుకోట్ల భాగంలో
అది కంటికి కాన్పించని అరశాతంకన్నా తక్కువ, పావుశాతంకన్నా కొంచెం ఎక్కువ
సాయి వంశక్రమం క్రమక్రమంగా ఆ వంశక్రమంలో నా వంశక్రమం మిళితమై
సాగుతూ సమ్మిళితమై సందర్శనకు నోచుకోని వంశక్రమంగా
సాయి సాహిత్యం ద్వారా ఆ సత్యం సత్యం గూర్చి ఏదోనాటికి కలగాగాక కలసి రావాలని ఆకాంక్షిస్తున్నా!

క్రమ సంఖ్య: 194 ధారావాహిక సంఖ్య: 6890

గుగ్గిళ్లు పశువులకు మేత, చీటికి మాటికి గగ్గోలు పెట్టేవాళ్లు రోత
గుగ్గిళ్లు కారాదు మనుష్యులకు మేత, గగ్గోలు పశువులు పెట్టరాదు
సత్యసాయిని అనుకరించే వారు కాగలరా! నిజ సత్యసాయి
సత్యసాయిని అనుసరించేవారే సాయికి ఔతారు నిజ వారసులు.

క్రమ సంఖ్య: 195 ధారావాహిక సంఖ్య: 6891

సాయి సర్వ చేష్టలు శ్రేష్టితాలు అవి అగణితాలు, అత్యుత్తమాలు
అవి అతులితాలు ఆప్యాయితాలు, ఆధ్యాత్మికాలు, ఆణిముత్యాలు
ఆయనివి సర్వసంగపరిత్యాగాలు సర్వశుభాల ఆభరణాలు ఆయనివి
సాయివి సాయముల సాపేక్షలు ఆపేక్షలు ఉపేక్షలుండవు అందున ఎన్నడూ!



క్రమ సంఖ్య: 196 ధారావాహిక సంఖ్య: 6892

సాయి ఎవరిని చూచినా పలకరించినా పవిత్రతే ప్రత్యక్షమౌతుంటుంది
ప్రత్యేకంగా ఎవరిపైనా ఆయన ప్రత్యేక శ్రద్ధాసక్తులు కనబరచనక్కర లేదు
అది ఆయనకు పుట్టుకతో వచ్చిన వరం, అబ్బిన అబ్బురపు అపురూప అమృత శక్తులు
తొండకు తల ఊపడం సహజంలా సాయికి సాయములు చేయటం అంతే సహజం
కర్ణునికి కవచకుండలాల్లా అవి ఆయనకు సహజం త్రాచుకు పడగపై కృష్ణపాదాల్లా సహజం
అవి ఎవరూ దిద్దిన పాదాలు కావు తొండను తలాడించమని ఎవరూ చెప్పక్కరలేదు అవి వాటి వాటి సహజాలు.

క్రమ సంఖ్య: 197 ధారావాహిక సంఖ్య: 6893

★ వాస్తవం వాస్తవంగా వాస్తవానికే ఎరుక
వాస్తవం వాస్తవానికి తెలిసినంత వాస్తవంగా ఎవరికి తెలుస్తుంది?
వాస్తవానికి అవాస్తవానికి వ్యత్యాసం కొలవడం అత్యాసే ఔతుంది
వాస్తవానికి సత్యసాయి విషయం సత్యసాయికే ఎరుక ఇతరులకు తెలిసినది స్వల్పం అది అల్పం లేక శూన్యం.

క్రమ సంఖ్య: 198 ధారావాహిక సంఖ్య: 6894

★ సాయిది నగుమోము కాని నాగుబాముమోము కాదు ఆయనది ఆధ్యాత్మిక నోము
సాయిది నగుబాటులులేని కాని, రాని అవి మచ్చుకైనా వినరాని విషయాలు సాయి విషయంలో
సాయి సందర్శనమే సర్వపాపపరిహారాలు, పూలహారాలు ధరించిన అనుభవమది
సాయి పలుకులు వినగానే సూర్యచంద్రులు, చుక్కలు, ఆకాశం మబ్బులు మబ్బు విడిపోయినటుల మన కష్టాలు నష్టాలు పారిపోతాయి.

క్రమ సంఖ్య: 199 ధారావాహిక సంఖ్య: 6895

★ సాయిది సంధ్యాకాలమా? సంధికాలమా? సంపద కాలమా?
సాయిది సంస్కృత కాలమా? సంస్కృతి కాలమా? సమాహార కాలమా?
సాయిది సంధ్యా కాలమైనా రాత్రికాలం ఇంకా ఎంతో ఉండనే ఉన్నది
సాయికి సమయం అది ఉదయం, మద్యాహ్నంసాయంకాలాల
పునఃఆగమనాలు అల్లంత దూరంలో అందుబాటులోనే ఉన్నాయి.

క్రమ సంఖ్య: 200 ధారావాహిక సంఖ్య: 6896

★ ధర్మధార్మికం ఆధ్యాత్మిక కార్మికం ధరించినవారు సాయి
ధర్మం, దయ, సత్యం, న్యాయం, ప్రేమ, ప్రేమ ప్రేమలే ప్రేరణగా
ధర్మబుద్ధి, ఖర్మబుద్ధి, మర్మరహిత పద్దతులు సాయిసాగిస్తూ
ధర్మమే వితరణే విరివిగా విహరింప చేస్తున్నవారు మన సత్యసాయి.

క్రమ సంఖ్య: 201 ధారావాహిక సంఖ్య: 6897

మౌనం మనిషికి మానసికోల్లాసంతో పాటు మహాశక్తులు సంక్రమిస్తాయి
మైనంలా మౌనంగా మునిగా ధ్వనిగా ప్రతిధ్వనిగా ప్రతీధ్వనిని ప్రణవంగా
భావించే బాబాగారికి మౌనం మణిమయ మకుటంగా మారి క్రొత్త
శక్తులకు ప్రోది చేస్తుంది
అందుకే బాబాది పైకి పైపైకి మౌనరహితంగా అనిపించినా అది
అంతర్గతంగా మౌనమే మరేమీ కాదు.

క్రమ సంఖ్య: 202 ధారావాహిక సంఖ్య: 6898

★ పక్షివాహనుడు ఒకరు
కక్షిదారుడు ఇంకొకరు
సాక్షిగా అందుకు ఉన్నారు మరొకరు
రక్షిత జలం అందిస్తున్నారు సాయి
అక్షితలు అందిస్తూ ఉచిత వైద్యం ఇస్తున్నారు సాయి
శిక్షిత విద్యను నైవేద్యంగా అందించే సాయి ధన్యుడు
పాక్షికం కాదు సాయి సర్వ సాయములు అవి అనంతం
నిక్షిప్తం సాయి మహిమలు, మమతలు మహికి మహాభాగ్యాలు.



క్రమ సంఖ్య: 203 ధారావాహిక సంఖ్య: 6899

★ ఉప ఊహలకు అపోహలే ఉపమానాలు
అపోహలకు ఉప ఊహలే ఉపమేయాలు అవి అమేయాలు
ఊహల నుండి ఊబి నుండి పైకి వచ్చేవే అపోహలు
ఊహాతీత సాయి గూర్చి అభాండాలు అపోహలు అవిన్నీ ఊహాతీతాలు
కావవి అతీతాలు.

క్రమ సంఖ్య: 204 ధారావాహిక సంఖ్య: 6900

సాయి పాటలు, పద్యములు, శ్లోకములు, గేయములు, ఏదేని కానిండది
ఈ ఉత్పత్తి వాటి వ్యుత్పత్తి ఆ ప్రపత్తి ఆ సంపత్తి
అవి ఉత్తుత్తివి కావు నెత్తిన వేసుకొన్న బాధ్యత నుండి
బాబా భాషకు ఆ భాష్యానికి ఆయన శిష్యరికానికి చెల్లించే
ఆ ఆధ్యాత్మిక ఆస్తికి శిస్తు ఇది శుభమస్తుగా మభ్యపెట్టలేనిదీ విషయం
సభ్యసభాప్రాంగణపు సౌలభ్య సౌశీల్య ఆ సాహిత్య నిష్పత్తికి నా ఆత్మ సాక్ష్యం.

క్రమ సంఖ్య: 205 ధారావాహిక సంఖ్య: 6901

ఆ పర్తిలోని సాయి ఆశ్రయాన్ని ఆశ్రయించిన వాణ్ణి
ఆ సమాశ్రయం సమీక్షించుకొన్నవాణ్ణి అక్షయంగా
అది ఆది మద్యాంతములు లేని ఆ ఆధ్యాత్మిక అధ్యాపకునికి
ఆ విద్య అవిద్యలోనున్న నన్ను, నిన్న నేడు ఆకాంక్షించుకొన్నవాణ్ణి.

క్రమ సంఖ్య: 206 ధారావాహిక సంఖ్య: 6902

★ మందాకిని ఎందాక సాగుతున్నావు? పవిత్ర పరమేశ్వర ఈశ్వర
పర్వతాలు విడచి
మందగమనగా గాక మందముగా, అందముగా సాగిసాగి సాగరం
చేరుతున్నావా! తల్లీ
మందస్వరంతో ముందుగా ప్రారంభించి ఆపై హోరెత్తించి జారుతూ
సాగే సాధ్విగా
మంద ఆలమందల ఆవుపాలగా సాయి స్వచ్ఛమైన నిచ్ఛలమైన
నిగర్విగా సత్యసాయి అభినందనీయులు.

క్రమ సంఖ్య: 207 ధారావాహిక సంఖ్య: 6903

★ సాయి మునీంద్రులు, యతీంద్రులు, జితేంద్రియులు, అతీంద్రియులు
సాయి మౌనీంద్రులు, జ్ఞానేంద్రియులు, ఆధ్యాత్మిక కేంద్రులు
మౌనవేంద్రులు, మహేంద్రులు
సాయి అద్భుత శక్తుల సాధకులు ఆ శక్తుల పరిశోధకులు పరమ పోషకులు
సాయి ఆత్మ, పరమాత్మ పరిశీలకులకు బోధకులు అట్టి వారికి
మార్గదర్శకులు.

క్రమ సంఖ్య: 208 ధారావాహిక సంఖ్య: 6904

★ రాం రాం సాయిరాం అయోధ్యారాం పరశురాం బలరాం అభిరాం
రాం రాం సాయిరాం సాయములరాం సాగరమంత సాయములు
చేసే సాయిరాం
రాం రాం సాయిరాం రాంరాం రాజ్యం నడిపించాలని తపించేరాం సాయిరాం
రాం రాం సాయిరాం రాంరాం సాయిరాం సాయిరాం రాంరాం సాయిరాం.

క్రమ సంఖ్య: 209 ధారావాహిక సంఖ్య: 6905

★ సాయి సాగుటకు సాయపడే ఆయన అధిరోహించుటకు రథమునై
సాయి శరీరంలోప్రవహించేరుధిరమునైఆమధురిమకుమందహాసమునై
సాయి నేత్రములలోని చూపునై, చేపునై, కాపునై ఆయన
వైదికానికి వాపునై
సాయి పలుకుకు పలకమారిన పలుకునై ఆ పలుకులోని చిలకనై
చరించాలనుకొంటున్నా!

క్రమ సంఖ్య: 210 ధారావాహిక సంఖ్య: 6906

విద్య వేరు, సాహిత్యం వేరు, పాండిత్యం వేరు, కవిత్వం వేరు
ఇవి వేరు వేరు వారువాలు, పరువాలు, పరుగులు తీస్తాయి గాని
పరువాలు ఎంత వరకు నిలబడతాయన్నది ప్రశ్న
సత్యసాయి బాబా వేరు, తక్కిన బాబాలు, బాలబాబాలు వేరు
పండితుడైనవాడల్లా కవిత్వం వ్రాయలేడు
చేతులున్నవాడల్లా కవితలు వ్రాయలేనట్లు
జుట్టు, కట్టు, బొట్టు, పెట్టుకొన్నా, కట్టుకున్నా అవి కట్టుకథలే కాని
అసలు సత్యసాయిలా బాబా తక్కిన బాబాలు కాలేరు అయితిమన్న
అది మరీచికే ఔతారు వారు మారీచులు.



క్రమ సంఖ్య: 211 ధారావాహిక సంఖ్య: 6907

★ కుక్షినిండా సాయికి ప్రేమ ప్రేమ ప్రేమ మరేమి ఉండదు
అక్షి ఆయన అక్షిఅంతా శాంతపు ప్రశాంతపు చూపులే మాపులు రేపులు
నా క్షిపణి సాయికి సాహిత్యంగా సాగు బాబా భావన బాణం
దక్షిణ నా గురుదక్షిణ సాయికి ప్రతీక్షణం సాయి ఆలోచనలతో
సాగించే సాహిత్యమే.

క్రమ సంఖ్య: 212 ధారావాహిక సంఖ్య: 6908

★ నమ్మకంకు నమ్మకమే వమ్ముకాకపోవటమే నమ్మకం
నమ్మకంకు నమ్మకం లేకపోతే నమ్మకానికే నమ్మకం ఉండదు
నమ్మకం అంటే అర్థం పరమార్థం స్వామి సత్యసాయి పదం
నమ్మకమే నమ్మకానికి ప్రాణాధారం పర్తినాథులే అందుకు తార్కాణం.

క్రమ సంఖ్య: 213 ధారావాహిక సంఖ్య: 6909

★ కాడు సాయి వార్తాహరుడు, ఆయన వర్తమానానికి మనోహరుడు
కాడు సాయి సాక్ష్యాధారాల సాకారుడు ఆయన ఆత్మీయతాకారుడు
కాడు సాయి సంచలనాల చపలుడు ఆయన సంశయాల రహితుడు
కాడు సాయి కసాయి కిరాయి పరాయి ఆయన ఓ గోసాయి.

క్రమ సంఖ్య: 214 ధారావాహిక సంఖ్య: 6910

సత్యసాయి సాయిరాముడే కాని కాదు సాయికృష్ణుడు
సాయి విష్ణువు, సాయి బ్రహ్మ, సాయి శివుడు
ఆయన సాయిమా ఆ మా సాయము పొందని భక్తులు లేరు
ఆ అమ్మ ఆధ్యాత్మిక బొమ్మ కాదు, ఫలపుష్పాదులు పుష్పించే కొమ్మ, రెమ్మ.

క్రమ సంఖ్య: 215 ధారావాహిక సంఖ్య: 6911

★ సాయి చేతనుడు, నేను అచేతనుడను
సాయి చేతలవాడు, నేను మాటలవాడను
సాయి చేయూతను ఇస్తాడు తన భక్తులందరకు, నేను ఏ
ఊతమీయలేనివాడను
సాయి చేతకానివాడు కాడు ఏ క్రియల్లోను నేను ఎందున
చేతనైనవాణ్ణి కాను.

క్రమ సంఖ్య: 216 ధారావాహిక సంఖ్య: 6912

నా ఈ సాయి సుధామాధురి సాహిత్యానికి
సమాప్తి లేదు నే జీవించియున్నంత కాలం
అది సశేషమే, ఇదే ఇక్కడ విశేషము
దాని అవశేషం నా నుండి నా రక్తం నుండి రిక్తం కాదు
ఎందుకంటే సాయి, నేను సంయుక్తం
అది అవిభాజ్య భోజ్యం అందుకే అది అయ్యింది పూజ్యం.

క్రమ సంఖ్య: 217 ధారావాహిక సంఖ్య: 6913

ఏ శక్తి నాచే ఇన్నివేల గీతాలను లిఖింప చేస్తోంది?
అది ఇంకేశక్తి? సాయి శక్తి, ఆ సాధనల శక్తి, అదే నాకు ముక్తి
సాయి సాహిత్యానికి సానబట్టి తేనె సొనలు ఉట్టి పడేట్టు
వ్రాయటమే వాయనంగా అదే నాకు నయనంగా అని వినయంగా వాక్రుచ్చదలిచాను.

క్రమ సంఖ్య: 218 ధారావాహిక సంఖ్య: 6914

★నాకున్నది ఓ నిధి అది నిదురపోనిది, తరుగనిది ఆ నిధి
అది అక్షర నిధి అక్షయ నిధి అక్షోహిణీల బలనిధి
లక్షల లక్ష్యంగా ఆ పదనిధి ఆపదలు లేని ఆ నిధి నాకు పెన్నిది
అది సాయి సన్నిధిలో సాక్షాత్కారం అయిన నిధి ఆ అక్షర ప్రవాహం ఓ స్రవంతీ నది.

క్రమ సంఖ్య: 219 ధారావాహిక సంఖ్య: 6915

నా సాయి సాహిత్యం శిలా శాసనంలా ధృఢమైనది
అది అలలలా అలా అలా చెదరిపోనిది కరిగిపోనిది
కదలని కవనం సాయి పవనం అది పవిత్రం నాకది విచిత్రం
అది సాయి చత్రం క్రింద సురక్షితం ఆ చట్రం ఎవరూ ఛేదించలేనిది విభేదించలేనిది.



క్రమ సంఖ్య: 220 ధారావాహిక సంఖ్య: 6916

దైవం మానుషరూపేణా, మానిషి దైవం రూపేణా
ఈ సిద్ధాంతంలో రాద్ధాంతమేమి లేదు
అది అక్షరాల అతికినట్టుంది సత్యసాయి విషయంలో
సాయికి దైవశక్తులు ధారాదత్తం అయినవి ఎందునిమిత్తం?
అది కిమ్మత్తుగల ప్రశ్న జవాబు కిమ్మన్నాస్థి
అది లోతుకు వెడితే ప్రశ్న జవాబులు వైకుంఠపాళికాక తప్పదు.

క్రమ సంఖ్య: 221 ధారావాహిక సంఖ్య: 6917

★దివ్యమైనది, నవ్యమైనది, కావ్యమైనది, ఆపై కావ్యసేవ్యమైనది నా సాయి సాహిత్యం
దినదినాభివృద్ధిగా పుత్ర పౌత్రాభివృద్ధిగా ఆ కావ్యం ఆయురారోగ్యం ఐశ్వర్యాభివృద్ధిగా సాగుతున్న సాయిసాహిత్యం
దిశానిర్ధేశికంగా దశతో సర్వదిశలు దశలు కలగలుపుగా సాగే సాయి సాహిత్యం
దినకరుని వెలుగులుగా వెలలేని ఆణిముత్యంగా సాగుతోంది సాయిసాహిత్యం.

క్రమ సంఖ్య: 222 ధారావాహిక సంఖ్య: 6918

★ఆధ్యాత్మికాన్ని అత్యద్భుతం అత్యాధునికంగా, ఏకంగా ఏకలవ్యంగా
ఆ ఆధ్యాత్మికాన్ని ఏలుతున్నా నిలువైన విలువైన విలుకానిగా, చెలికానిగా
ఆధ్యాత్మికమే అంతర్గతంగా అంతర్లీనంగా అంతర్వాహినిగా ఆయురారోగ్యాలతో సాగించే సాయిని
ఆధ్యాత్మిక ఆరాధ్యునిగా అందుకు ఆద్యునిగా సాధ్యునిగా సాధుగా, సాధు యోధుగా సాగించే సాయి అభినందనీయులు.

క్రమ సంఖ్య: 223 ధారావాహిక సంఖ్య: 6919

రాత్రికి రాత్రి ధరిత్రి కదలి పగుళ్లు తీసినవేళ
అది ఔతుంది భూకంపం, ఆ ప్రకంపం అప్రకటిత ప్రకంపనమై
పదుగురిని నష్టకష్టాల పాల్జేయువేళ పావన పర్తి ప్రభు
చలించి అట్టివేళ ఆ దీనులపై దయచూపటం ఆయన దీనజనరక్షణకు తార్కాణం.

క్రమ సంఖ్య: 224 ధారావాహిక సంఖ్య: 6920

సత్యసాయి ముఖము కోలముఖము కొలవబుద్ధి అయ్యే భగవాన్ ముఖము
ఆ ముఖము సముఖమునన్న వారికి సర్వసుఖములు సమకూరుతాయి
ఆ ముఖము ముఖము ముఖాముఖి ఎదురు పడ్డవేళ
ముముక్షం ముద్దెట్టుకున్నట్టు ముముక్ష ముచ్చట్లు ముప్పిరిగొన్నట్టు ఔతుంది.

క్రమ సంఖ్య: 225 ధారావాహిక సంఖ్య: 6921

★సాయిది రాజబాట ఆయనబాట పూలబాట అదో పూదోట
సాయిది రోజువారి రాజబాట రాజాబాట రాగద్వేషాలులేని బాట
సాయిది సగర్వబాట సాగరమంత సాఫీగా సాగే బాట
సాయిది సర్వోత్తమబాట సర్వేంద్రియాలుగా సాగుతున్నబాట ఆయనిది ఆధ్యాత్మిక బాట.

క్రమ సంఖ్య: 226 ధారావాహిక సంఖ్య: 6922

★వాదనా పరిమగల వారికి ఏ వేదన ఆవేదనా భరితం కాదు
వాదనలు వేదనలనే మిగులుస్తాయి ఆ సంవాదనలు సంహరిస్తాయి కాని సరికావు
వాదోపవాదనలు వినాలి కాని వివేకం కోల్పోయి ఏకపక్షం కారాదు
వాగ్యుద్ధం అసలు యుద్ధానికి అర్ధశరీరం అర్ధనారీశ్వరం అందుకే సాయి ఎవరితోను వాగ్వాదానికి దిగరు.

క్రమ సంఖ్య: 227 ధారావాహిక సంఖ్య: 6923

★కొందరికి మాటలు మధురం, మరికొందరికి మానవరుధిరం మధురం
కొందరికి మధిర మధురం, మరికొందరికి మగువ మధురం
కొందరికి మకుటం మధురం, మరికొందరికి మాననీయత మధురం
కొందరికి సంగీత సాహిత్యాలు మధురం మరికొందరికి సాయిలాంటి వారికి సాయములు చేయుటే మధురం.



క్రమ సంఖ్య: 228 ధారావాహిక సంఖ్య: 6924

★శ్రీమాన్ శ్రేయోభిలాషి సత్యసాయి మితభాషి అమృత అభిలాషి
శ్రీమాన్ శ్రీశ్రీశ్రీ భగవాన్ సత్యసాయి బాబా వారికి పాదాభివందనం ఆచరించి
శ్రీమాన్ శ్రీ మీ "సాయి సుధామాధురి" రూపశిల్పి వంశక్రమం
శ్రీమాన్ శ్రీ సాయికి సమర్పింప సన్నద్ధుడనై మీ చెంతకు అరుదెంచ ఆయత్తమై ఏగుదెంచితిన్.

క్రమ సంఖ్య: 229 ధారావాహిక సంఖ్య: 6925

★ఐశ్వర్యం ఐదు విధాలు, ఆధ్యాత్మికపు ఆవరణల ఐశ్వర్యం
ఆప్యాయత ఆత్మీయతాల ఐశ్వర్యం, ఆర్థికసౌహార్ధిక ఐశ్వర్యం
ఆరోగ్యపు సౌభాగ్యపు ఐశ్వర్యం, ఆయువు ఆమనిల ఐశ్వర్యం
ఐదు ఐశ్వర్యాలు భైదై సత్యసాయిలో పెంచాయి ఐశ్వర్యం.

క్రమ సంఖ్య: 230 ధారావాహిక సంఖ్య: 6926

★శ్రీ సత్యసాయిది కులీన కృషి
ఆ కృషిలో ఆయన ఋషి
శ్రీ సత్యసాయి ఓ ఓంకారాల శేముషి
ఆధ్యాత్మికానికి ఆయన పట్టమహిషి.

క్రమ సంఖ్య: 231 ధారావాహిక సంఖ్య: 6927

రాజశేఖరా, చంద్రశేఖరా, శిఖిపించశేఖరా, గంగాధరా, మురళీధరా
ఈలా ఈలా పలువురు దేవుళ్లకు పలురకాల నామములున్నాయి
కాని సాయి ఏ శేఖరుడు? సాయి భక్త శేఖరుడు, ముక్తిశేఖరుడు
అన్నిటికి మించి సాయముల శేఖరుడు, విస్మయముల మహిమల శేఖరుడు సత్యసాయి.

క్రమ సంఖ్య: 232 ధారావాహిక సంఖ్య: 6928

నేను ఆర్యుడను కాని కాదు ఆచార్యుడను
సాయి ఆర్యుడు ఆచార్యుడే కాదు ఆరాధ్యుడు కూడ
సత్యసాయి ఆధ్యాత్మిక ఆరాధ్యమునకు ఆద్యుడు
సాయి వైదిక వేదికకు నైవేద్యుడు, నవ్య ఆచార్యుడు ఆరాధ్యుడు.

క్రమ సంఖ్య: 233 ధారావాహిక సంఖ్య: 6929

★ సాయిపై ధ్వజమెత్తటం కాదు గొప్పతనం
సాయిలా చక్కని చిక్కని ఎవరికి అంతుచిక్కని కార్యాలు సాధించాలి కాని
సాయిని సాధించి నీవేమి సాధిస్తావు ఆ శోధన అవసరమా?
సాయిలా విద్య, వైద్య జలాలయాలు నిర్మింప లేకున్నా
సాయిపై ధ్వజమెత్తటంమాని ఆ ఆలయాలకు ధ్వజస్థంభమైనా ఎత్తు కనీసం
సాయిలో ఒకశాతము పుణ్యమైనా నీకు లభిస్తుంది అదే లాభిస్తుంది
నిను రక్షిస్తుంది.

క్రమ సంఖ్య: 234 ధారావాహిక సంఖ్య: 6930

చిత్రభానువత్సరం చైత్రమాసారంభ ఆగమనంగా పదిహేను దినాల్లో
రాబోతోంది
ఈ క్రొత్త వత్సరం నా సాయి సాహిత్యానికి కొత్త వరవడులు కొంగ్రొత్త భావాలతో
బాబా భావాలు భాష్యానికి బాటలుగా పూబాటలుగా సాగించాలని
ఆ అనుగ్రహం తమరు నాకు అనుదినం అనుగ్రహించాలని ఆకాంక్షిస్తున్నా!

క్రమ సంఖ్య: 235 ధారావాహిక సంఖ్య: 6931

సాయి సర్పమూ కాదు, కందర్పమూ కాదు, కందుకమూ కాదు
సాయి ఆధ్యాత్మిక అర్పణము సమర్పణము తనకై తాను కావించుకొన్నవాడు
సాయి మహిమలకు తిరుగులేదు, తరుగులేదు, మమతలూ అంతే
★ సాయి సాధారణ, అసాధారణల అల్లిక, మల్లిక కాదన్న చెల్లదిక.

క్రమ సంఖ్య: 236 ధారావాహిక సంఖ్య: 6932

చేపకు ఈత, పక్షికి ఎగరటం, పాముకు కాటు వేయటం ఎవరు నేర్పాలి?
ఎవరూ నేర్పక్కరలేని జన్మ సహజ సహజీవనానికి అది ఆలంబనం
మరి సాయికిన్నీ సాయములు చేయమనటం మహిమలు, మమతలు
చూపమనటం
మరియాద కాదు మరి వద్దు ఆ యత్నాలు ప్రయత్నాలు అవి ప్రయాసలే
ఔతాయి.



క్రమ సంఖ్య: 237 ధారావాహిక సంఖ్య: 6933

నిర్మిత నిర్దుష్టం సాయి ఆధ్యాత్మిక అభీష్టం అదే ఆయనకు ప్రతిష్టం,
ప్రతీ ఇష్టం
ప్రగతిశీల ప్రతీశీలానికి పరమోత్కృష్టంగా పర్తి ప్రభువులు
ప్రమోదంగా ప్రమాదాలన్నిటిని అధిగమిస్తూ సమధికోత్సాహంతో
సాయి సాగించే సాధనలు, ఆరాధనలు ఆధ్యాత్మికాన్ని ఆవలి అంచునుంచి
ఈవలి అంచుకు
ఈశ్వరాజ్ఞ, సర్వజ్ఞునిగా సర్వేశ్వరునిగా సామరస్య పూర్వకంగా
సత్యసాయి సమరోత్సాహంతో సంఘర్షణారహితంగా, ప్రేమపరంగా
పర్వదినంగా పండిస్తున్న సాయి అభినందనీయులు.

క్రమ సంఖ్య: 238 ధారావాహిక సంఖ్య: 6934

★ ఆడది, అడవి అవి విషాదాలకు, విశేషాలకు నిలయాలు
ఆ అనిలము అది అడవిని, ఆడదానిని కాల్చకముందే
ఆధ్యాత్మిక జలం చల్లి ఆ మంటలను ఆర్పేయంత్రమై
విలసిల్లుతున్నారు సాయి
ఆడవారిని మన్నించి వారిని అడవిగాసిన వెన్నెలలా గాకుండా
ఆయన వెన్న మనసుతో ఆశీర్వదించి వెన్నుదట్టి దీవిస్తూ వారికి
సహకరిస్తూ
ఆ ఆడవారికి వెన్నెముకగా ఎంతో బలాన్ని, వినీల శీలాన్ని సౌశీల్యాన్ని
ఆధ్యాత్మికంతో సహా అందిస్తున్నారు.

క్రమ సంఖ్య: 239 ధారావాహిక సంఖ్య: 6935

నారి యాగం చేస్తే నారి యోగం కలుగుతుంది
పిసినారి కావద్దు అందున ఎందున లేని విధంగా
ముందుగా మనసున మగువను మననం చేసుకొని
ఆపై ఆ నారిని బ్రహ్మనారిగా ఆరాధించు
అపుడు కవితలు సాయి కవితలు కావచ్చు
అవి మరో కవితలు కావచ్చు కుప్పలు కుప్పలుగా తరలివచ్చి తరింప
చేస్తాయి నిను.

క్రమ సంఖ్య: 240 ధారావాహిక సంఖ్య: 6936

సత్యసాయి శిష్యులు పరమానంద శిష్యులు కాదు
పరమ ఆనందంగా పరిశీలనా పరంగా పర్తి ప్రభువరంగా
పరోపకారమే ఆకారంగా అదే అవకాశంగా నవశకాన్ని సృష్టిస్తున్న
ఆ సర్వేశ్వరునకు సర్వదా అండదండలందిస్తూ ఆనందిస్తున్నారు
సాయి శిష్య శతకోటి.

క్రమ సంఖ్య: 241 ధారావాహిక సంఖ్య: 6937

★ఇది శాంతినిలయం, ప్రశాంతినిలయం, పరమశాంతి నిలయం
పరులకది ప్రశాంతినిలయం, కాని నాకు అది పరమ పదానికి
ప్రవేశనిలయం
సత్యసాయి నివసించే, వసించే వచించే విశిష్ట ఆధ్యాత్మిక ఆలయం
ఆ ఆలయం అవనిలోని అన్ని దేవాలయాలకన్నా మిన్న మిన్నున
యుండవలసిన ఆలయం.

క్రమ సంఖ్య: 242 ధారావాహిక సంఖ్య: 6938

కుమారి వయ్యారి అయితే ఆమె బ్రతుకు ఎడారి అవుతుంది
సరివారిలో కూడ సవారి చేయాలనుకొంటే శబరి కూడా గోదావరి
ఔతుంది
మారిమారి ఇంకా మారిపొమ్మని నూరి పోయను, అది చేజారి
పోయేవారిని చేజారనీయను
అలానే సాయిని తెలియని వేళ విమర్శించినా తప్పు తెలుసుకో అటనుండి
తప్పుకొని పశ్చాత్తాపపడితే ఆ తప్పు మన్నించి సాయి అట్టివారిని
సాయపడ్డానికి వెనుదీయరు అందరిలానేవారి ఆశీర్వాద ఆదరాభిమానాలు
నీకు లభిస్తాయి.

క్రమ సంఖ్య: 243 ధారావాహిక సంఖ్య: 6939

కొందరికి కన్ను, ముక్కు తీరు బాగుంటుంది కాని పనితీరే బాగోదు
మరికొందరు అందములో, అధరములో అధములైనా
ఆధ్యాత్మికంలో అద్భుతం
కాని సాయి కన్ను, ముక్కు, అధరములు, అందములో అద్వితీయులు
ఆధ్యాత్మికంలో మరీ అందం, మకరంద అందం అది భక్తులకు
శోభాయమానం.



క్రమ సంఖ్య: 244 ధారావాహిక సంఖ్య: 6940

అవనిలో అనేకానేక రకాల రూపాల స్వరూపాల
శరీరాల ఆ ఆకారాల రంగుల హంగుల ఫిరంగుల సరంగులవారున్నారు
కొందరిది తెల్లతోలు, ఇంకొందరిది నల్లతోలు, మరికొందరిది
పచ్చతోలు, ఎర్రతోలు
ఈలా రకరకాల ముఖాలు, జుట్టులు, కొందరికి దీర్ఘనాశిక
మరికొందరిది కురుచముక్కు
కొందరు పొడవరులు, ఇంకొందరు పొట్టివారు, మరొకరు గట్టివారు
తెల్లజుట్టు, నల్లజుట్టు, ఎర్రజుట్టు, శిరజుట్టు, అతిశిరజుట్టు
ఈలా ఈలా ఎన్నో రకాల ఆకారాల ప్రకారాలు ప్రాకారాలు గల
వారిగా ఉన్నా
సత్యసాయి మాత్రం మరీ పొట్టిపొడవుగాకుండా నీగ్రో జుట్టు కాదు
ఆ రంగు కాదు
ఆయనిది ఓ ప్రత్యేక ఆకారం రంగు రూపు ఆత్మీయత ఆరాధన
ఆద్యాత్మిక అపురూప మమతలు, మహిమలు మహిలో
మరెవ్వరికి లేని రీతిలో నీతిలో ఖ్యాతిలో ఎవరు ఖాతరు చేసినా
చేయక పోయినా
ఓ విధ ప్రత్యేక ప్రతిపత్తిగలవానిగా ఎన్నికౌతారు శ్రీ సత్యసాయి.

క్రమ సంఖ్య: 245 ధారావాహిక సంఖ్య: 6941

“శ్రీ సాయి సుధామాధురి”సాయి సాహిత్యంలో ఏపూట ఏ పుట త్రిప్పినా
పిప్పికన్న రసమే అధికం అది నవరసాలుగా నవ్వరసాలుగా ఆ రసాస్వాదం
అందు ఆణిముత్యాలు అగణిత ముత్యాలుగా సత్యాలుగా సత్యం గూర్చి
లిఖించినవి
లెక్కలేనన్ని లెక్కకు మిక్కిలి మక్కువగా అగుపిస్తాయి అలరిస్తాయి
ఆరాదిస్తాయి వెతుక్కొన్నవారికి
ఇంత వరకు సప్తసహస్రాధికంగాసంప్రదాయంగారెండున్నరవేల పుటలతో
పుటం పెట్టిన పసిడిగా పరువంగా పదాలు పద అర్థాలు పదార్థాలుగా
యదార్థాలుగా రాణిస్తూనే ఉంటున్నాయ్.

క్రమ సంఖ్య: 246 ధారావాహిక సంఖ్య: 6942

శ్రీ సత్యసాయికి శ్రీనివాసులు, చిరంజీవులు, చక్రవర్తులు తోడు, నీడగా నడయాడుచుండగ
దిగులేల? దిగువకురానేల? దివికి ధీటుగా భువినేల వారిగా సాయి సాగించే
సర్వ సాహస సర్వశ్రీకార్యాలు కార్యక్రమాలు ఏ అక్రమాలు లేకుండా సక్రమంగా
సాయి స్థాయికి తగ్గట్టు ఎబ్బెట్టు లేకుండా ఏ బెట్టు చేయకుండా అందరు అందిస్తున్నారు సహకారం ఏ హాహాకారాలు లేకుండా
అది నిర్విఘ్నంగా నిర్వచారంగా ఏ ప్రచారము, అపచారము లేకుండా ప్రజోపకారమే అందుకు సూత్రంగా
సూత్ర యజ్ఞంగా దాన్ని సూత్రీకరించి విశదీకరించి విశ్వప్రయత్నంగా గాక విశ్వానికి విశదపరచి ఆనందింపచేస్తున్నారు.

కమ సంఖ్య: 247 ధారావాహిక సంఖ్య: 6943

ఆర్థిక వనరులు, హార్థిక వరసలు, సౌహార్థిక సామర్థ్యాలు ఎన్నో ఉన్న పుట్టపర్తి
పట్టుకోల్పోలేదు గత అరువదేడుల నుండి ఇరువదేడుల నుండిమరింతగా
పర్తి ప్రపంచంలోనే ఓ విశిష్ట, వినూత్న యత్నంగా విలసిల్లుతోంది
చిల్లులు లేక చిల్లరగాగాక చల్లగా, మెల్లగా, తెల్లగా సాగే స్రవంతిగా పర్తిపరిపుష్టంగా విలసిల్లుతోంది.

క్రమ సంఖ్య: 248 ధారావాహిక సంఖ్య: 6944

సాయి పవనం నాకది పావనం, నాకు వచ్చెను సాయి పూనకం అది ఆయెను నాకు విచ్చిన హృదయపుష్పం నచ్చిన మెచ్చిన పానకం
పౌరుష ప్రమేయ అప్రమేయ అమేయ ఈ మాయామేయ జగమున
ఈ గగనము గగనము కాదు నాకు అది గంగాప్రవాహ పవిత్రం
సాయి పూనకం పానకంలా రసాస్వాద మధురిమయై అలరారుతోంది నాలో చర్వితచరణంగా.



క్రమ సంఖ్య: 249 ధారావాహిక సంఖ్య: 6945

నే సాగించేది సాయి సాహిత్యపు మ్రోతా ? గుడిగంటల మ్రోతా? లేక నాగుండె గంటల మ్రోతా?
అది గుడి సాయి గుడిగంటలు నా గుండెగంటలు కలిసి చేస్తున్న సవ్వడి కాని అన్యం కాదు
అది అనన్య అన్యోన్య అవినాభావ భాషా బాబా సంబంధం ఆ బంధం
అది తిరుగులేని తరుగుకాని తప్తహృదయ ఘోషకు దాఖలాయైన బంధం మా సాహిత్య బంధం, దీవనల బంధం, దేవతలబంధం
అది బాహుబంధం కాదు భాషాబంధం, భావనలబంధం, దీవనలబంధం, దేవతలబంధం
ఇది సర్వ స్వరసరస్వతీ సర్వశ్రీ శ్రీకార ఓంకార బంధం బాహ్యానికి తెలీని బాషకందని భాషాబంధం.

క్రమ సంఖ్య: 250 ధారావాహిక సంఖ్య: 6946

నా అజ్ఞానం విజ్ఞానం కలగలిపితే అది సుజ్ఞానమై
సుధలూరించే సాయి సాహిత్యం మనోజ్ఞంగా, మహాయజ్ఞంగా
మనోయజ్ఞంగా మరీమరీ మరియాదలు పాటిస్తూనే
ఆ పాఠవం పరిపరి విధాల పరవశంతో నా వశమై నాకు కీర్తిని, ఆర్తిని స్ఫూర్తిని పరిపూర్తిగా అందిస్తూనే ఉన్నాయ్.

క్రమ సంఖ్య: 251 ధారావాహిక సంఖ్య: 6947

పర్తిప్రభువును గూర్చి లిఖించే పదాల పాఠవం
ఆ పదాల పదునుఅవి పెదాల నుండిగాక
ఆ పదపోలికలు పీలికలుగాగాక పిపీలికాది పర్యంతం సొంతం
సాగించే సాయి సాహిత్యంకు పీఠికలుగా, పద పీఠభూమిగా
తమ తమ భూమికకు ఏ భాషా భేషజం లేక సాగించే సాహిత్యంగా
సాధ్యమున్నంత వరకు సాధిస్తూ ఆ సాధనలోనే నే సేదదీరుతున్నా!

క్రమ సంఖ్య: 252 ధారావాహిక సంఖ్య: 6948

స్వామీ! నాలో వెలుగుతున్న మీ దివ్యదీపాన్ని ఆర్పకు, నా కోపాన్ని ఆర్పు
నాకు ఓర్పు, నేర్పు ఆ తీర్పు తూర్పు తెల్లారేసరికి నాలో ఆ మార్పు తీసుకురా
నన్ను నిన్న, మొన్న, నేడు నీవు మారుస్తున్నా అది చాలదు మరింత మార్పునాలో తీసుకొని వచ్చి
నీయంతవానిగా గాకున్నా అందులో శతాంశ అంశం నాలో జూపించి జోలపాడవయ్యా సాయీశా!

క్రమ సంఖ్య: 253 ధారావాహిక సంఖ్య: 6949

నా జాతి సరస్వతిజాతి, నా నీతి సరస్వతినీతి, నా రీతి సరస్వతిరీతి
నా ఖ్యాతి సరస్వతిఖ్యాతి, నా చాతి నిండా నిండుకొని ఉన్నది సరస్వతి
అందుకే నాకు పదాల భీతి లేదు ఆపై సత్యసాయి, సరస్వతి ఏకమై
సాహిత్య నాకము సృష్టిస్తున్నారు నా కోసం అది మీకోసం అందరికోసం.

క్రమ సంఖ్య: 254 ధారావాహిక సంఖ్య: 6950

★ గరుడవాహనుడు సత్యసాయి, గారడి వాహనులు ఇతర సాయిలు
గౌరవమే తన జీవన విధానం సత్యసాయిది, అగౌరవమే జీవితధ్యేయం ఇతర సాయిలది
గండర గండడు ఆధ్యాత్మికంలో సత్యసాయి, గరళ భావుకత్వం ఇతర సాయిలది
గగన సదృశ్యుడు సత్యసాయి, గసగస గుసగుసలవారు ఇతర సాయిలు.

క్రమ సంఖ్య: 255 ధారావాహిక సంఖ్య: 6951

★ ఆధ్యాత్మికం అధ్యయనం చేసి ఆ స్వరూప స్వభావాలు ఆకళింపు చేసుకొన్నవాడు సత్యసాయి
ఆధ్యాత్మికాన్ని అధ్వాన్నం చేసి ఆ స్వరూపం తెలియని వట్టి రూపము తెచ్చుకొన్నవారు నకలీ సాయిలు
ఆధ్యాత్మికాన్ని ఔపోసనపట్టి ఉపాసన చేసినవాడు సత్యసాయి
ఆధ్యాత్మికాన్ని ఔనంటూనే దాన్ని అవహేళనగా ఆరాధించేవారు నకిలీ సాయిలు.



క్రమ సంఖ్య: 256 ధారావాహిక సంఖ్య: 6952

కనులు మూస్తే పదాలు, కనులు తెరిస్తే ఆ పదాలు వచ్చి వ్రాలతాయి కాగితాలపై
కలం హలమై దున్నుతుంది, ఆ పదపాలం ఆపదలు లేకుండా రాకుండా
కమనీయ కవితలుగా అవి అపుడు రూపాంతరం చెంది సాయిరూపం
ఆ అక్షరాల్లో ద్యోతకమై ఆ జాతకం ఏ ఘాతుకం లేకుండా కావ్యమై వెలుస్తుంది.

క్రమ సంఖ్య: 257 ధారావాహిక సంఖ్య: 6953

★ సత్యసాయి పూలహారమైతే, ఇతరసాయిలు ఫలహారం
సత్యసాయిది విరివిహారం, ఇతరసాయిలు కరివిహారం
సత్యసాయి కనకము, కవనము ఇతరసాయిలు శునకాలు, వానరులు
సత్యసాయిది సామరస్యం అది సాదృశ్యం లేనిది, ఇతరసాయిలది హాస్యం అపహాస్యం.

క్రమ సంఖ్య: 258 ధారావాహిక సంఖ్య: 6954

★ నకిలీ సాయిలు అభినవసాయిలు కానీ అనుభవసాయిలు కారు, అధమసాయిలు కానీ కారు ప్రథమ సాయిలు
నకిలీ సాయిలు అబలసాయిలు కానీ ఆబాల గోపాల సాయిలుకారు సత్యసాయిలా
నకిలీ సాయిలు బధిర సాయిలు గ్రుడ్డిగా అనుకరించే తత్వం అది చపలత్వం
నకిలీ సాయిలు బేల సాయిలు బేజారెత్తిన సాయిలు, బజారు సాయి కాదు సత్యసాయిలా సవ్యసాచులు
నకిలీ సాయిలు బాకీల సాయిలు బాకాల సాయిలు బకాయిల సాయిలు
నకిలీ సాయిలు బకాసుర సాయిలు భలే సాయిలు భావనలు పావనలు దీవనలు లేని సాయిలు
నకిలీ సాయిలు దివ్యత్వం, నవ్యత్వం లేని సాయిలు కసాయిలు, సిపాయిలు
నకిలీ సాయిలు ఆధ్యాత్మిక బలిమి, కలిమి లేని సాయిలు కొలిమిలోని కిరాయిలు, పరాయిలు.

క్రమ సంఖ్య: 259 ధారావాహిక సంఖ్య: 6955

★ సాయి ఆధ్యాత్మికానికి నవ నాయకుడు
సాయి ఆధ్యాత్మిక నావకు నావికుడు
సాయి ఆధ్యాత్మిక అతిరథుడు, ఆ అన్నిట మహారథుడు
సాయి ఆధ్యాత్మిక అవధూత అందుకు నవదూత సాయి దేవమాత.

క్రమ సంఖ్య: 260 ధారావాహిక సంఖ్య: 6956

సత్యసాయి సాధుత్వ సామర్థ్యం సంగీత సాహిత్యాల మాధుర్యం
అవి చల్లని పన్నీరు చిలకరింపుల గుబాళింపుగా ఉంటుంది
ఇతర సాయిల సాధుత్వ సంగీత సాహిత్యాలు పల్లేరు పులవరింపులు గుచ్చినంత కరువుగా ఉంటుంది
కన్నీరు చెరువుకు చేరువుగా నేరుగా దారిద్ర్యానికి దారిగాను ఉంటుంది వింటున్నారా! వివేక భక్తులారా!

క్రమ సంఖ్య: 261 ధారావాహిక సంఖ్య: 6957

సాయి స్వర్ణము, సాయి స్వర్గము, సాయి స్వచ్ఛము
బాలసాయి మృత్తిక, బాలసాయి మృతికి ప్రతీక, బాలసాయి పుచ్చిన వంకాయ
సాయికి సాదర ఆహ్వానం సాయికి సోదర ఆహ్వానం సాయి స్థాయికి మించిన ఆహ్వానం
బాల సాయికి ఉదర ఆహ్వానం, ఊదరగొట్టే ఆహ్వానం ఉత్తుత్తి ఆహ్వానం.

క్రమ సంఖ్య: 262 ధారావాహిక సంఖ్య: 6958

వేరే సాయిలు బల్లిలా తలక్రిందులుగా వ్రేలాడినా, పోరాడినా, పారాడినా
వేషాలు ఎన్ని వేసినా, మోసాలు చేసినా మీసాలు తీసి తల్లడిల్లినా
శిరముపై జుట్టు జట్టుగా గుట్టుగా పెట్టుకొన్నా ఒట్టు ఆయనకాలేరు సాయి
నిజంగా భగవాన్ సత్యసాయిబాబా కాగలరా? మరీచికగా మారినా మారీచులైనా మారలేరు నైజంలో నిజసాయిలా!



క్రమ సంఖ్య: 263 ధారావాహిక సంఖ్య: 6959

★ సాయి సరైన ఆధ్యాత్మిక, అపురూప అసలైన వంగడం
సాయికి లేదు అందున ఎందున ఏ విధమైన జగడం
సాయికి లేదు, చేయరు ఎవరితోను ఏ అపవాదుల ఆగడం
సాయి స్వచ్ఛమైన పచ్చగోమేధికం, వజ్రం, రత్నం, పగడం.

క్రమ సంఖ్య: 264 ధారావాహిక సంఖ్య: 6960

★ సాయి ఆధ్యాత్మిక అధ్యాపక అధ్యయనం అద్భుతం
సాయి సాగించే సారించే పూరించే పద్య గద్య పాదాలు
సాయి గద్య పద్యములు మిధ్యకావు అవి మాధ్యమికాలు
సాయి ఉపన్యాస ఉక్తులు ఉపమాన శక్తులు అవి స్వామి స్వయం శక్తులు.

క్రమ సంఖ్య: 265 ధారావాహిక సంఖ్య: 6961

కైలాసానికి, వైకుంఠానికి దూరమెంత? వైకుంఠానికి బ్రహ్మలోకానికి ఆ దవ్వు ఎంత?
బ్రహ్మలోకానికి, వైకుంఠానికి, వైకుంఠానికి కైలాసానికి కోటి క్రోసుల దూరం
అవి త్రికోణాకృతిలో సమదూరంగా సుధీర్ఘ తీరాల్లో
తారలకు ఆవల వైతరణి దాటిన తదుపరి ఒకేపరి వెళ్లలేనంత దూరం
ఇక కైలాసం విలాసం ఏమిటి? వైకుంఠం వివరం ఎక్కడ? బ్రహ్మలోక బహులోకాలా అవి?
మరి పర్తికి ఆ లోకాలను ఆ లోక నాయకులకు ఉన్న వ్యత్యాసం ఎంత? ఉంటే అది ఏమిటి?
ఇది భగవాన్ సత్యసాయి ఉవాచగా, ఉపవాచకంగా ఏకలోక నాయకంగా
సాయి సాగించే సాధారణ క్రియలకు ఆ అసాధారణ కార్యాలకు బ్రహ్మ విష్ణు మహేశ్వరుల అండ ఎంత? అదో వింత అనుబంధం కాదా?

క్రమ సంఖ్య: 266 ధారావాహిక సంఖ్య: 6962

సాయి సొదలు నాకు సుధలు అవి నెమ్మదిలో ఓంకారము పలికించే తుమ్మెదలు
సాయి పలుకులు, పసిడిపలుకులు అవి ఆధ్యాత్మిక కులుకులు
సాయి సాయముల స్థాపకుడు ఆ వ్యవసాయముల వ్యవస్థాపకుడు
సాయి కరుణలో నిజ నిర్ధారణదారుడు, దానంలో దానకర్ణుడు ఐశ్వర్యంలో కుబేరుడు.

క్రమ సంఖ్య: 267 ధారావాహిక సంఖ్య: 6963

గోవింద గోవింద గురుగోవింద ఆ గురుగోవిందకైనా
గురువిందలా నల్లమచ్చ కలదేమోకాని
చంద్రునికి సైతం మచ్చ ఉన్నది వెచ్చదనం లేకున్నా
మనసాయి చంద్రునికి మచ్చలు లేవు, పొరపొచ్చాలు లేవు, పచ్చని పొలములాటివాడు సాయి.

క్రమ సంఖ్య: 268 ధారావాహిక సంఖ్య: 6964

ఎంత చెట్టుకు అంత గాలి, పిండికొద్ది రొట్టె
పిట్ట కొంచెం, కూత ఘనంలా సాయి పొట్టివాడైనా
గట్టివాడు గుట్టుగలవాడు, రొట్టె విరిగి నేతిలో పడ్డవాడు
పడ్డవాడెపుడు చెడ్డవాడు కాదన్నట్టు సాయి కీర్తికి లేదెట్టి భంగం.

క్రమ సంఖ్య: 269 ధారావాహిక సంఖ్య: 6965

దేహియనను, వైదేహిని తప్ప
ద్రోహిని కాను, రామా నన్నేలు కోవయా
పాహిమాం పాహిమాం పర్తిరామా పరువం నిలుప నిలునిలు
మహిలో మమతలు నీకన్నా కలవా! ఎక్కువ ఎవరికైనా
మహిమలు ఎన్నో చూపి ఎదరినో ఆకట్టుకొంటున్న సాయి రామా!
సహిస్తున్నావు నన్ను నేనెన్ని నిన్న నేడు చేస్తున్నా సాయీ నీవే నా శరణు
మహిషాసురుణ్ణి కాను మనిషినే నన్ను మన్నించు సాయీ!
వహిస్తున్నావు వరుణుడవై కురిపిస్తున్నావు జలాలను జలాశయీశా! సాయీశా!



క్రమ సంఖ్య: 270 ధారావాహిక సంఖ్య: 6966

కోపము రాదు, ప్రకోపము అది లేదు సాయికి
తాపము లేదు, పశ్చాతమే కాని
దీపము ప్రదీపము పర్వతమంత కలదు
పాపములు చేయరు, పాములు పెంచరు సాయి.

★ క్రమ సంఖ్య: 271 ధారావాహిక సంఖ్య: 6967

సత్యసాయిబాబాను అనుసరిస్తే తప్పు లేదు అనుకరిస్తేనే నేరం అది ఘోరం
నకిలీ సాయి ఆమూలాగ్రం సాయిలా వేషం, సాయిలా బాషాభావాలు, మతాలు, అభిమతాలు
అవన్నీ ఊహాతీతాలుగా అనుకరించడం, అనుసరణీయం కాదు
అలనాడు కృష్ణునిలా మరో నికృష్టుడు పరాక్రం లేని చక్రం ధరించి
తానే వాసుదేవుణ్ణి, నన్నే పూజించమని మృగాల మనస్తత్వపు పౌండ్రక వాసుదేవుడు విర్రవీగ లేదా?
ఆపై ఆ పౌండ్రక వాసుదేవుడు శృంగభంగం పొంది పరాజయం పాలవటం పౌరాణిక పాఠం
మన నకిలీసాయిన్నీ అదేరీతి ఓ దినం ఆలా ఆలా అవమానం పొంది ఆ దినం తనకు తద్దినంగా
వచ్చే రోజు అనతి కాలంలోనే ఆసన్నమై ఆ నకిలీసాయి బావురుమనటం తధ్యం తధాస్తు.

క్రమ సంఖ్య: 272 ధారావాహిక సంఖ్య: 6968

★ చిత్రభాను సంవత్సరం చిత్రమైనది నాకు నా సాయి సాహిత్యానికి చిత్రితభాను కారాదు
చిత్ర విచిత్ర పోకడలతో చిత్రమైన సరస, నవరస సంభాషణలతో
చిత్రంగా సాగే "సాయి సుధామాధురి" మధురిమను సుమధురంగా సుందరంగా
చిత్రపు శోభలో సత్రపు, మిత్రపు, గాత్రపు గాయత్రీ పవిత్రతతో సాగే సాందీప్యం సౌందర్యం ఈ సాయీ సాహిత్యం.

క్రమ సంఖ్య: 273 ధారావాహిక సంఖ్య: 6969

అవనిలో ఏ ఆరళ్లు లేకుండా నిండు నూరేళ్లు జీవించటం
నిజమైనదైవం ఒసగిన అందుతో పొసగిన పొత్తిళ్ల నుండి
సంప్రదాయంగా నూరేళ్లు బ్రతకటం బ్రతుక్కు ఒరవళ్లుగా
దయామయుడైన దేవదేవుని దివ్యవరంగా భావించాలి
నేడు అట్టి మా బంధువుల్లో ఒకరైన అమ్మగారికి సూరమ్మగారికి జరగటం
అందున నేను పాల్గొనటం ఆ యోగినియైన వారి పాదాలంటి ఆశీర్వాదం పొందటం
అది నా అదృష్టంగా ఆనందంగా భావిస్తూ బాబాగారున్నూ వారి శతమానం భవతు కార్యక్రమాన్ని
నేను తిలకించాలని ఆ ఆశను ఆ అవకాశాన్ని సాయి నాకు కలిగించాలని ఆకాంక్షిస్తున్నా
శ్రీమాన్ కృష్ణమూర్తి దంపతులు ఆ శతాధిక వృద్ధమహిళకు
పూజలు గావించటం అందున మదీయ బంధువు ఆధ్యాత్మిక సింధువు శ్రీ గంగరాజుగారు ధర్మపత్నితో సహా
మంత్రివర్యులు శ్రీ బాపిరాజుగారు దంపతులు తక్కిన బంధుమిత్ర సపరివారంగా
ఆ ఉత్తమ సంప్రదాయాలతో జరిగిన వేడుక వాడుకగాగాక
ఓ ప్రత్యేక ప్రతిపత్తి సంపత్తి ప్రపత్తులతో జరగడం
శ్రీ శారదా పీఠాధిపతుల ఆధ్వర్యంలో అధ్వితీయంగా అభ్యుదయ భావంగా
ఉన్నతాలెన్నో జీవితంలో ఎరిగిన, తిలకించిన ఆ ఉత్తమ ఉవిద ఆరని ప్రమిదగా
వారి బందుమిత్ర శ్రేయోభిలాషులకు అభిమానులకు
దేవుడు, దయామయుడు, యముడు అంతకన్నా దయామయుడు
అందుకే ఆమె అన్నాళ్లు జీవించినందుకు భగవంతుని వంతుతో సహా
ఆ యమపరంగా ఆ యమధర్మరాజును సహితం నేను అభినందిస్తూ ఆరాధిస్తున్నా!



క్రమ సంఖ్య: 274 ధారావాహిక సంఖ్య: 6970

మౌనంగా ఉండాలన్నా ఉండలేకపోతున్నా సాయిని మననం చేయటం మానాలన్న మానలేకున్నా
ఇది ఒక అలవాటుగా మారెనా? ఆ తీరు తారుమారుకాదెన్నటికి ఇది ఇక పోదెన్నటికి
అన్నది అయినది ఖాయం ఈ కాయం ఉన్నంత వరకు ఇది జరగటం తప్పదన్నది తేలిపోయింది నాకు
తెలివి పోయిందా అనుకొన్నా ఎవరైనా, నే ఖాతరు చేయను సాయి చేయి విడువను ఈ జన్మకు.

క్రమ సంఖ్య: 275 ధారావాహిక సంఖ్య: 6971

“శ్రీ సాయి సుధామాధురి” నాలుగు స్తంభాల ఆట కాదు అది నవరసాల పాట
అది నాణ్యమైన స్తంభాల ఆట అందున అందుకు మూలస్తంభం, ధ్వజస్తంభం దివ్య స్తంభం సత్యసాయి
ఒక్కొక్క స్తంభానికి నాలుగు భాగాలు నాలుగు నాలుగులు పదహారుభాగాలుగా
అది మరి నాలుగేళ్లకు రూపుదిద్దుకోబోతోంది అప్పటికి నాకు డెబ్బది సాయికి ఎనుబది ఏండ్లు వస్తాయి
మరి రెండు ఏండ్లకు మరో రెండు భాగాలు రూపుదిద్దుకొన్నా ఆశ్చర్యపోనక్కరలేదు
అనగా వెరశి పద్దెనిమిది అష్టాదశభాగాలుగా అష్టాదశ పురాణాలుగా వెలయించాలని
వెలలేని వేడుకగా దాన్ని సాయి సహస్ర చంద్రోదయ ఉత్సవంగా ఉత్సాహంగా మలచాలని
మనసా! వాచా! తూచా తప్పకుండా అది సాగించాలని ఆరాటపడుతున్న నా ఆ పోరాటం జయప్రదం చేయమని సాయిని వేడుకొంటున్నా.

క్రమ సంఖ్య: 276 ధారావాహిక సంఖ్య: 6972

సాయీ! నీవెవ్వరి వాడవు? నేనెవ్వరివాడను? మరి మన మధ్యనున్న ఆ సంబంధం ఏమిటి?
అన్నదానికి సమాధానం ఆ సంధానం ఎవరు చేయాలి? ఎక్కడ చేయాలి?
వేచి చూచిన ఆ సంబంధం అవగతం ఔతుంది అది అతుకుల సంబంధం కాదు
అది అతలాకుతల వెతలు లేని వెలితులు లేని వెలుగుల సంబంధం మా సంబంధం.

క్రమ సంఖ్య: 277 ధారావాహిక సంఖ్య: 6973

ఏ దీపమైనా దేదీప్యము కాదు సాయిలా మణిదీపము మహిమల దీపము కావలె
ఉద్దీపము వృద్ధాప్యముననైనా పెద్ద వెలుగు వెలిగి నలిగిపోనక్కర లేకుండానే
నరుడైనా, వానరుడైనా ఏనరుడైనా ఏడాదికేడాది ఈడువచ్చిన తదుపరి ఈదగవలె సంసారాన్ని
అట్టి వేళ ఓ వేళ అది సాధ్యంకాకపోతే సాయిని ఆశ్రయించు ఆయనే ఔతారు అందరికి ఆశాదీపము.

క్రమ సంఖ్య: 278 ధారావాహిక సంఖ్య: 6974

"శ్రీ సాయి సుధామాధురి" సాహిత్య కావ్య కన్యవు నీవు అందరికి సుందరివి నాకు చల్లని నీడనిచ్చే పందిరివి
నీ రూపం నయనానందకరం కన్యవైనా అన్యవు కావలసినదేఏనాటికైనా
అందుకే నీకు స్వయంవరం స్వయంగా చాటించి అది పాటించగ
ఆ స్వయంవరంలో స్వయంగా సాయి పాల్గొని ఆ పరీక్షలో నెగ్గి
ఆమెను దక్కించుకొని చిక్కించుకొని తన భక్తులకు ఆమెను ఆమెలోని సాహిత్యాన్ని
దానం చేయ సమాయత్తమై ఆ కన్యారత్నాన్ని తక్కిన రత్నాలతో కానుకగా భక్త పాఠకలోకానికి అర్పించిన వితరణశీలుడు సాయి.



క్రమ సంఖ్య: 279 ధారావాహిక సంఖ్య: 6975

సాయి మానవుడా? మాధవుడా? మహానుభావుడా? మార్తాండుడా?
లేక మూర్తీ భవించిన మంచి మంచి కార్య సహకారాలు చేసే సాయి
మానవుడైన నేమి మాధవుడైన నేమి? మార్తాండుడైనా ఒక్కటే
ఇందున్నది ఆయన మనకు చిక్కుటే చక్కదనం కాని తక్కినవి మనకేల?

క్రమ సంఖ్య: 280 ధారావాహిక సంఖ్య: 6976

★ ఉగాది వస్తోంది అది యుగాది నుండి వస్తూనే ఉంది
ఉగాది ఉగాది ఏడాది ఏడాదికి ఉగాది వస్తూనే ఉంది మరి ఈ ఉగాది ఎందుకు ప్రత్యేకత?
ఉగాది గత ఉగాది నుండి ఈ ఉగాదికి సత్యసాయిని గూర్చి నిలువెల్ల శోధించి సాధించాను
ఉగాది కానుకగా ఆరున్నర భాగాలు మూడున్నరవేల సంఖ్య అను వెరశి త్రయోదశిగా తరింప లిఖించాను
ఉగాది ఈ ఉగాదిలా ఏ ఉగాది ఇన్నిన్ని పాటలు వ్రాయలేదు తీయగా పాడలేదు
ఉగాది ఉదయానికి ఉదయించే భానునిలా బాబా భానుడు ఉర్విని ఉదయించుగాక.

క్రమ సంఖ్య: 281 ధారావాహిక సంఖ్య: 6977

★ భావ్యం అయిన వారు బాబా భాషలకందని లోతైన కందకం ఎవరికి అందని కందుకం సాయి
భావాలు ఆయన భావాలు కావు ముభావాలు అవి సంభవాలుగా సాగుతున్న సంచలనాలు
భావోద్రేకం లేదు భక్తుల ఉద్రేకమే గాని సాయికి భుక్తి ఉద్రేకం లేదు
భాషల గోష్ఠ గోషాల్లో లేరు, తన భావాలు గుండెలో నుండి భక్తుల గుండెల్లో జొప్పిస్తారు బాబా!

క్రమ సంఖ్య: 282 ధారావాహిక సంఖ్య: 6978

★ ఉగ్రత లేదు, అగ్రత, సమగ్రత, ఏకాగ్రత కలదు
ఉచిత విద్య, ఉచిత వైద్య, ఉచిత జలం, ఉచిత గృహం, వస్త్రం
ఉచితమైన నిర్ణయాలు సాయిచేసి సానబట్టి నవ వజ్రంలామెరుస్తున్నారు
ఉపకారిగా అపకారం చేయువారున్నూ ఉపమేయంగా అమేయంగా
ఆప్యాయంగా అందరిని ఆదుకొనే సాయి ధన్యులు.

క్రమ సంఖ్య: 283 ధారావాహిక సంఖ్య: 6979

★ నేను సత్యసాయికి కింకరుడను 'కిం' అనని కింకర్తవ్యం అని
అడుగంగా నేనే సంసిద్ధం
బాబాకు బానిసను పదనిసను పదమన్న పరలోకం వెళ్లుటకైనా
నే సంసిద్ధం
నేనెందుకైనా సిద్ధం సాయి చేయమన్న ఏ కార్యమైనా నాకు
కాదు నిషిద్ధం
పర్తి ప్రభువు నా సర్వసేవలు అందుకొని నను చేయగవలె ప్రసిద్ధం.

క్రమ సంఖ్య: 284 ధారావాహిక సంఖ్య: 6980

ఆకాశానికి కోట్లాది రంధ్రములు తూట్లుపడ్డట్టు ఆ రంధ్రముల నుండి
వెలుగులు విరజిమ్ముతున్నట్లు
ఆ ఆ వెలుగులే భువికి కాంతినిస్తున్నట్టు ఆ కాంతి, ఆ క్రాంతి
ఆశావాదంగా ఆ శని రాశులు ఫలధీకరణంగా అదే ఆశకు ప్రేరణగా
ఆ ఆకాశం అవకాశం కోసం అర్రులు చాచి నెర్రెలు తీసిన భూమికి
జలమందించుటకు
ఆధ్యాత్మికమే ఆలంబనగా సాగే సత్యసాయికి విలంబనగా ఆప్యాయతల
వర్షం వర్షింపచేసే సాయికి
తార్కాణంగా తర్కంలేని వేదాంతాన్ని అందిస్తున్నందుకుఅభినందనీయులు
మన సత్యసాయి.

క్రమ సంఖ్య: 285 ధారావాహిక సంఖ్య: 6981

★ సత్యసాయి సాహిత్యానికి సాక్ష్యం నేను
సత్యసాయి మనస్తత్వానికి మౌనసాక్ష్యం నేను
సత్యసాయి ఆశీర్వాదాలు అందుకొన్న నాకు నేనే సాక్ష్యం
సత్యసాయి సామర్థ్యానికి, మమతలకు, మహిమలకు నేనే అసలు సాక్ష్యం.



క్రమ సంఖ్య: 286 ధారావాహిక సంఖ్య: 6982

సాయిలా వేషం కట్టి వేషాలు వేసే వారిని మనం ఏం చేయగలం?
చెప్పు పాదాన్ని కరచిందని మనం చెప్పును కరవలేం కదా! చెప్పు
చెప్పులా చుప్పనాతులం కాలేం కదా!
అందుకే ఆలాటి చెప్పులు కరచి కరచి ఆపై అరగి కరిగిపోయి
వాటంతటవే చిరిగిపోతాయి
మనకుండవలసిందల్లా ఒకింత ఓర్పు నేర్పు కూర్పు ఆలాటి మార్పు
రావాలి అంతే.

క్రమ సంఖ్య: 287 ధారావాహిక సంఖ్య: 6983

తెలియవచ్చు నకిలీ సాయికి కొన్ని ట్రిక్కులు
కాని తెలియవలసినవి కాదు ట్రిక్కులు ట్రక్కులు ట్రక్కులు తెలిసినా
మెట్రిక్కు టన్నులు టన్నులు తెలిసినా అది నిరుపయోగం
కాని అది తాత్కాలిక భోగం ఆ భోగంలో అదోభాగం
ఆ భాగం సత్యసాయిబాబాలా అసలు ఆధ్యాత్మికానికి
అవధూతల ఆర్యకార్యానికి కాదు ఉపయోగం
నకిలీసాయి అది అసలు గంధపు చెట్టు కాదు చేరువనున్న చెట్టు
ఆ చెట్టులు చెట్టాపట్టాలెన్ని పోయినా కాలేదు నిజగంధపు వృక్షం
అది ఔతుంది కారణం లేకుండా కుట్టే వృశ్చికం.

క్రమ సంఖ్య: 288 ధారావాహిక సంఖ్య: 6984

★ నా అభీష్టం సిద్ధిరస్తు చేయవలసినది ఆ సిద్ధిపొందిన సత్యసాయి
నాకున్నదానమ్మకం అది వమ్ముకాదని నెమ్మది నెమ్మదిగాయైనా అది
జరుగుతుందన్నది నా నమ్మకం
నా ఆ అభీష్టం అభివృద్ధి పథంలో పయనిస్తోందని నాకనిపిస్తోంది
ఉదహరణ పూర్వకంగా
నా విషయమైనా, ఎవరి విషయమైనా అందుకే సాయిని నమ్మిన
వారికి ఉండదు ఏ లోటు చేటు అది కాదు చాటు.

క్రమ సంఖ్య: 289 ధారావాహిక సంఖ్య: 6985

వేసవిలో వేసారినా వేకువలో వేగుచుక్క దర్శనమైన వేళ
యజుర్వేదం, సామవేదం, అధర్వ వేదాల్లోలాగాక ఆయుర్వేదంలా
మనసుకు మంచిమాట మంచిమందులా ముందుమాటగా
సాయి సుధామాధురి పీఠిక పాఠవం సాయియే అది పరిపాటి ఏపాటి
పాటించాలి సాయి?

క్రమ సంఖ్య: 290 ధారావాహిక సంఖ్య: 6986

★ ఈ ఏడు ఏ ఏడు ప్రతి ఏడు ఏడేడు లోకాలనేలే రేడుసాయిరేడు
ఆ రేడు ఆరేడులోకాలకు అధిపతిగా ఈరేడే నీరేడు మనసాయిరేడు
మారేడు మారేడుదళము రేడు మానవరూప మాధవరేడు సాయిరేడు
నా రేడుగా నాకు నేరేడుగా నేరుగా తీరుగా తీరైన రేడు మహిమలరేడు
సాయి రేడు.

క్రమ సంఖ్య: 291 ధారావాహిక సంఖ్య: 6987

కుబుసం విడిచిన సర్వంలా మెరుస్తారు కాని కాదు కాటు వేసే
సర్వం సాయి
కందర్పం కందుకంకాని కాందిశీకుడు కాదు సాయి సందార్భానుసారం
సామరస్యంగా సాగించేవాడు భగవాన్ సత్యసాయి ఆయనకు లేదు
తెలియని సందర్భం
ఆయనివి ఏమి చేసినా ఎన్నిచేసినా ఎక్కడ చేసినా కాదేది అసందర్భం
సాయిది కాదు ఏది మర్మగర్భం అది మమతల గర్భం మహిమల గర్భం.

క్రమ సంఖ్య: 292 ధారావాహిక సంఖ్య: 6988

★ పోరాటం అది ఆరాటంగా ఆ పోరాటం ఆద్యాత్మికం గూర్చి చేస్తున్నా
పోరాటం
పోరాటం ప్రధమ పోరాటం ఆస్తికాన్ని అందించాలని నాస్తికాన్ని
నాశనం చేయాలని పోరాటం
పోరాటం పోరు బాటలోగాక ప్రేమబాటలో సాగిస్తున్నారు సత్యసాయి
పోరాటం
పోరాటంతో పోరాటంగాగాక ఆధ్యాత్మిక ఆరాటంగాగాక అది
ఆరంభంగానుగాక సాగించే సాయిది ధన్య పోరాటం.



క్రమ సంఖ్య: 293 ధారావాహిక సంఖ్య: 6989

శశిరంలో శిఖరాల నకశిఖ సందర్శనం సందర్భానుసారంగాగాక
సంఘర్షణల ఆధారంగాగాక సందర్శనలే అవకాశంగా
శిఖరాలు తిలకించవచ్చు తినుబండారాలు తీసుకొని తినవచ్చు
కాని సత్యసాయిని తిలకించాలన్నా, పలకరించాలన్నా ముందు నీవు,
నీ మనసు పలకమారాలి.

క్రమ సంఖ్య: 294 ధారావాహిక సంఖ్య: 6990

★ సాయి సుమం ఆయన ఆధ్యాత్మికం కుసుమించే కుసుమం
సాయి ఆధ్యాత్మికానికి నెలలు నిండి ప్రసవించిన పుత్రుడు
సాయికి సాయి కాడు సిపాయి, కాడు పరాయి, పాము పాత చర్మం
కుంబుసం విడచి వెలిగిపోతున్న గోసాయి.
సాయి సామరస్యానికి సాక్ష్యంగా నిలచిన నిలువెత్తు సాక్ష్యం.

క్రమ సంఖ్య: 295 ధారావాహిక సంఖ్య: 6991

ఏ వ్యక్తి, సంస్థ, దేశము ప్రపంచము ఎవరైనా
ఆర్థికంగా ఆధ్యాత్మికంగా సమపాళ్లలో అభివృద్ధి పొందాలిగాని
ఒక్క ఆర్థికం, ఒక్క ఆధ్యాత్మికం ఒక్క పారిశ్రామికం, ఒక్క
వ్యావసాయికంగాగాక
సరిసమంగా అభివృద్ధి సాధిస్తున్న సత్యసాయి ఎంతో అభినందనీయులు.

క్రమ సంఖ్య: 296 ధారావాహిక సంఖ్య: 6992

మనిషి తనకున్న అవయవాలతో ఎన్నో వరుసగా వనరులు
కలిగించుకోవచ్చు
కనులు, కాళ్లు, చేతులు, చర్మం, ముక్కు, నోరు, నాలుక, గుండె
హృదయం, మేధస్సు
ఈలా ఈలా ఏ అవయవం అది అవ్యయంగా సవ్యంగా నవ్యంగా
మలచుకోవచ్చు
అలా చేస్తున్నవారిలో ప్రధములు ప్రప్రధములు పర్తి ప్రభువొక్కరే ఈ
పృథ్విపై చేస్తున్నది.

క్రమ సంఖ్య: 297 ధారావాహిక సంఖ్య: 6993

★ అద్భుతంగా ఆధ్యాత్మిక అమ్ములు రొమ్ముల్లో గుచ్చగల దమ్మున్న మొనగాడు సాయి
అపురూపంగా ఆత్మీయతలు అమ్మగల అమ్మ సాయిమా మా సాయిమా
అవసరానికి మించి మహిమలు, మమతలు సమతలంగా తూచి ఆచి తూచి చేస్తున్నవాడు సాయి
అన్నివేళల ప్రేమ ప్రేమ ప్రేమ ప్రేరణలేగాని పేరాశలు లేనివాడు మనసాయి.

క్రమ సంఖ్య: 298 ధారావాహిక సంఖ్య: 6994

ఆంధ్రుల ఆరాధ్య దైవాలు ఇద్దరు వారు తిరుమల వేంకటేశ్వరుడు
రెండవ వారు తిరుగులేని ఆధ్యాత్మిక అధిపతి పర్తిపతి భగవాన్ శ్రీ సత్యసాయి బాబా
వీరిద్దరు ఒకరు శిలగా, మరొకరు శరీర శీలముగా, దైవ లీలగా
దైనందిన దినదిన దినపు ఆధ్యాత్మిక ఆప్యాయతల వారసులుగా వారు వెలుగొందుతున్నారు.

క్రమ సంఖ్య: 299 ధారావాహిక సంఖ్య: 6995

పర్తిప్రాకారంలో సాయి సాకారం చేస్తున్నారు ప్రణవాకారంగా ఆధ్యాత్మికం
పరిపరివిధాల వివేకంగా వివరణాత్మకంగా విధులు నెరవేర్చుతున్నారు సాయి
విశ్వజనీనంగా విశ్వసనీయంగా విశ్వమే ఓ గ్రామంగా భావించే బాబా
సర్వమతాల దేశాలవారిని స్వాగతించి స్వయంగా తాను వారికి ఆధిపత్యం వహిస్తున్న సాయిని స్వాగతిద్దాం మనం.

క్రమ సంఖ్య: 300 ధారావాహిక సంఖ్య: 6996

★ విధి వీధి వీధికి రోజు రోజుకి నిముష నిముషానికి మారదు
విధి వక్రించినా సక్రమంగా నడచినా అది ఒకేపరి లిఖించపడ్డ ఏకచత్ర పత్రము
విధి లిఖితం ఎవరూ తప్పించలేని తప్పొప్పులెన్నరాని వ్రాత ఆ బ్రహ్మవ్రాత
విధివ్రాతను ఆ విధాత పుట్టిననాడే వ్రాసే నామకరణ ప్రకరణం
విధివ్రాతను భువిలో మార్చగల వారున్నారన్నది ఒక్క సత్యసాయికే సాధ్యం
విధి, విధాతనిధి ఆయనే గనుక విధి నయనం, విధి శయనం, విధి విషయం, విధియైన సాయికే కరతలామలకం.



క్రమ సంఖ్య: 301 ధారావాహిక సంఖ్య: 6997

★ నకిలీసాయి బినామి సాయి, బర్రెసాయి, గొర్రెదాటుసాయి నకిలీసాయి
నకిలీసాయి బలహీనసాయి ఆధ్యాత్మికంగా శారీరకంగా నకిలీసాయి
నకిలీసాయి భలేసాయి, సత్యసాయిలా బహుముఖ ప్రజ్ఞలేనిసాయి నకిలీసాయి
నకిలీసాయి నాగు పాము, నక్కవినయాల నక్కిన నకిలీసాయి.

క్రమ సంఖ్య: 302 ధారావాహిక సంఖ్య: 6998

★ పరిణామాలు ప్రామాణికాలుగా ప్రాలుమాలు వేళ
పరిస్థితులు ప్రాభవాలుగా ప్రభవింపబడుతూ
పరిపాలనకు ప్రాదేశిక ఉద్దేశాలు ప్రారబ్ధాలుగా మారువేళ
పరికించాలి పర్తిప్రభువుని పరీక్షిస్తే పరిరక్షించేవాడు కడకు ఆయనే ఔతాడు.

క్రమ సంఖ్య: 303 ధారావాహిక సంఖ్య: 6999

★ వయస్సుడిగిన వేళ వల్లకాడన్న వల్లమాలిన ప్రేమ కనబరచుకోవాలెవరైనా
వల్లెయని ఆ తల్లి భూమిలో కలిసిపోవటానికి ఆయత్తం సమాయత్తం సమాధికి సమధికోత్సాహంలో
వయస్సు పైబడ్డవారికి దొడ్డబహుమతి శ్రీమతి సతి పతి పుత్రులెవరూ రాని ఆ చోటు
వయస్సుతో పాటు నీవు ఎంచుకో కాదన్న కనీసం కాడు పిలుస్తోందన్న వేళనైనా సాయిని తలచుకో తరిస్తావు.

క్రమ సంఖ్య: 304 ధారావాహిక సంఖ్య: 7000

రాం రాం సాయిరాం రాంరాం సాయిరాం రాం రాం సాయిరాం
అన్న పర్తిప్రభు ప్రణవనాద ప్రవాహం ఆవాహమై
అది నామదిలో హృదిలో నివాసమై, శ్రీనివాసమై
సతతం ఆ పలింపు పాఠవ ప్రాభవం పరిభ్రమిస్తూ
అదో ఓంకారశబ్ధంగా ఝుంకారనాదంతో మది నెమ్మదిలో తుమ్మెదయై
ఈ తొలిజాము వేళ అది ఆగని వాదమై వేదమై నాతో ఏకీభవిస్తూ నాలో ప్రభంజనమై మారుమ్రోగి పోతుంది.

కమ సంఖ్య: 305 ధారావాహిక సంఖ్య: 7001

పౌరుష ప్రమేయ పౌండ్రకవాసుదేవునిగా గాక పౌరుష హీన పౌండ్రకవాసుదేవుడు

పుండాకోరుగ కండలు పెంచినా దండులు వేసుకొని దండాలు పెట్టించుకొన్న దండీలు ఎన్ని తీసినా గుండెలు తీసిన బంటుగా అనిపించినా

అసలు కృష్ణునిగా సూదంటుగా ఆకర్షింపగలడా? ఔనన్న అది కల్ల గుల్ల

మెల్లగా ముల్లుగా మారవలసినవాడుగాని చెల్లుబాటు కాలేడు

దేవకీనందన కృష్ణునిగా నకిలీ సాయి ఎన్ని జన్మలెత్తినా పర్తిసాయి కాగలడా?

క్రమ సంఖ్య: 306 ధారావాహిక సంఖ్య: 7002

★ ముచ్చటగా ముచ్చటలు ముచ్చటించరు సాయి

ముముక్షంగానే ప్రతి ముచ్చటను ముచ్చటించ

ముద్దు ముద్దుగా ముందుకొచ్చి ముచ్చటించుటే

ముప్పొద్దుల అవి అవినాభావసంబంధంగా సాగిస్తారు సత్యసాయి.

క్రమ సంఖ్య: 307 ధారావాహిక సంఖ్య: 7003

ఆధ్యాత్మికం అద్భుత శక్తులతో అబ్బినది కాదు సాయికి

అది స్వతఃగా స్వతంత్రంగా స్వాగతించిన

అశేష విశేష వినిమయ రూపపు అపురూప క్రియత్వంగా

అది అవధులమేర కొండొకచో అవధులకు మించి సల్పుతున్న క్రియ.

క్రమ సంఖ్య: 308 ధారావాహిక సంఖ్య: 7004

శేషుడు కాటేసే శేషజీవితం ఉండదు

ఉందంటే అది విశేష జీవితమే విషాన్ని విరుగుడు చేసిన సశేష జీవితమే

ఉన్నట్టుండి అది ఔతుంది సంచలన జీవితం

అందుకే అందున సైతం సాయి సాయము కోరి చిరంజీవివి కమ్ము, లెమ్ము త్వరితంగా.



క్రమ సంఖ్య: 309 ధారావాహిక సంఖ్య: 7005

సత్యసాయి రాయలసీమలో ఇప్పటికే జలం అందించి అనంతపురం వినా

తక్కిన బళ్లారి, కర్నూలు, కడప, చిత్తూరు జిల్లాలకు

జలం సుజలంగా సుప్రజోపయోగ కార్యంగా

మరియు చెన్నైకి సహితం నీరు ఇయ్యచూపిన సాయి ఎంతో అభినందనీయులు

ఇది ఈ కార్యక్రమం క్రమక్రమంగా రూపుదిద్దుకొంటోంది

అది ఆ ఫలితం ప్రజకు నేరుగా అందటానికి మరి రెండు మూడు వత్సరాలు పట్టవచ్చు అయినా మంచిదే.

క్రమ సంఖ్య: 310 ధారావాహిక సంఖ్య: 7006

★ విగ్రహారాధన లేదు వివేక ఆరాధనే గాని

విశ్లేషణ వివరణ, వితరణల అవతరణలే

విశ్వవ్యాప్తంగా క్లుప్తంగా, నిర్లిప్తంగా గాక

విశ్వశ్రేయస్సు కోరి తన యశస్సు సైతం ధారవోయ సమాయత్తమైన సాయి ధన్యులు.

క్రమ సంఖ్య: 311 ధారావాహిక సంఖ్య: 7007

★ పుణ్యతీర్థం, పుణ్యప్రదేశం, పుణ్యపురుషుడు, పుణ్యస్త్రీ, పుణ్యభూమి

పుణ్యాహ వాచనము పూర్వపుణ్యం అది అపూర్వపుణ్యం

పుణ్యం చేయాలంటే నైపుణ్యం అక్కర లేదు

పుణ్యం నైమిశారణ్య దీక్షగా సాయి దక్షతగా సాగాలి పుణ్యం అపుడే పుణ్యం నిను వరిస్తుంది

పుణ్యానికి పోతే పాపం ఎదురైనట్లంటారు కొందరు అని పాపానికిపోతే పుణ్యం ఎదురవ్వదు

పుణ్యం పుణ్యమే, పాపము పాపమే, పాపపుణ్యాల కలయిక అది విడ్డూరం

పుణ్యస్థలం పర్తిస్థలం పుణ్య వక్షస్థలం, సాయివక్షస్థలం

పుణ్యముల పుట్ట పుట్టపర్తి ప్రసాంతి నిలయం ఆ నిలయ నాథునికి మారుపేరే పుణ్యం.

క్రమ సంఖ్య: 312 ధారావాహిక సంఖ్య: 7008

సాయి మేలిమి భక్తులు మేదినిపై ఎటనున్నా బాధల్లో చిక్కినప్పుడుబాబా
వారి నాదుకోవటం సిరికించెప్పడు శంకుచక్ర గదాయుద్ధమున సంధింపడన్నట్టు
నారాయణుడు వైకుంఠం విడచి వేంచేసినట్టు సాయిన్ని పర్తి విడిచి నడచియైనా వెళ్లి
కాపాడుతారన్నది భక్తులకే అవగతం ఆ సందర్భాలు కోకొల్లలు
అందుకే అంటున్నా వాటికి ఎల్లలు లేవు ఎల్లవేళలా అవి జరుగుతూనే ఉన్నవి
ఆపై భక్తులు ఆలాటి సందర్భాలు సందర్భానుసారం చెప్పటం వింటూనే ఉన్నాం.

క్రమ సంఖ్య: 313 ధారావాహిక సంఖ్య: 7009

★ సాయి స్వాతిముత్యం
సాయి సాత్వికముత్యం
సాయి స్వాభిమానముత్యం
సాయి స్వాస్థ్యపుముత్యం
సాయి సాహిత్యముత్యం
సాయి స్వాగతముత్యం
సాయి సాదరముత్యం
సాయి సాధనాముత్యం
సాయి స్వాప్నక ముత్యం
సాయి సాగరముత్యం
సాయి సాదృశ్యముత్యం
సాయి సామవేదముత్యం
సాయి సారూప్యముత్యం
సాయి సాంగోపనిషత్‌ముత్యం
సాయి సాధుయోధుముత్యం
సాయి సాహసముత్యం
సాయి సామ్రాజ్యముత్యం
సాయి సాయుజ్యముత్యం.



క్రమ సంఖ్య: 314 ధారావాహిక సంఖ్య: 7010

*విలువైన నిలువెత్తు నిజం సత్యసాయి నెలవైన సత్యం, ధర్మం, ప్రేమ
వితరణలు ఆ అవతరణలు ఆ అవతరణలో కోకొల్లలు
విలువల ప్రాతిపదికగా పదికాలాలు కలసివచ్చే విధంగా
వినూత్న కార్యాలు సలిపే సత్యసాయి సత్యమైన సాయి.

క్రమ సంఖ్య: 315 ధారావాహిక సంఖ్య: 7011

సత్యసాయి కురుల కుదుళ్లు, వేరుల వెదుళ్లు కుదుళ్లులా
కళ్లులేక కళ్లుగల కవలలై కువలయాలై కలువలై కలిసిమెలిసి
కలియ తిరుగుతూ కలికాలంగాగాక కల్లకాలంగాగాక ఎల్లకాలం
సాయి కలకాలం కమల నయనకాలంగా కాలం నెట్టుకొస్తున్నారు సత్యసాయి.

క్రమ సంఖ్య: 316 ధారావాహిక సంఖ్య: 7012

ఎదనిండా కారుణ్యం, మదినిండా మమత
సేదదీరే చూపులు కనులు అభయములిచ్చే కరము
ఇక పాదనమస్కారానికి ఆస్కారపు పాదములు
మహిమలు ఆ మహిమల్లో భాగంగా విబూదులు, ఉంగరాలు ఉన్న ఉంగరాలజుట్టు సాయిచోటు చేటు లేనిది.

క్రమ సంఖ్య: 317 ధారావాహిక సంఖ్య: 7013

సత్యసాయిని నకిలీసాయి మక్కికి మక్కీ అనుకరించటం అర్థం లేని విషయం
గోవు తనబిడ్డ చనిపోయినపుడు ఆ రైతు దూడ రూపంలో
చాటపెయ్యను చేసి ఆవును మభ్యపెట్టి పాలుపిండుకొంటాడు
కాని ఆ ఆవు అది తెలిసిన మరుక్షణం క్షీరములు స్రవింపచేయదు
ఆలానే నకిలీసాయి విషయం సత్యసాయికి తెలిసిన
ఆయన ఏ వివిధ అడ్డంకులు నకిలీసాయికి సృష్టించరు
ఎందుకంటే నిప్పును నిప్పుతో చల్లార్చలేము అది ఒప్పుకాదని సాయి మతం
కాని సాయి నిప్పును నీరమనే ప్రేమతోనే ఆర్పాలని ఆకాంక్షిస్తారు.

క్రమ సంఖ్య: 318 ధారావాహిక సంఖ్య: 7014

ఆంధ్రదేశంతో ఆరంభించి సాయి చర్విత చరిత్ర
శ్రీకాకుళం జిల్లాతో శ్రీకారం చుట్టి
నల్లేరుపై బండిలా నెల్లూరు జిల్లాతో అది పూర్తి చేసి తీరప్రాంత జిల్లాల తీరు మార్చి
ఆపై రాయలసీమ, తెలంగాణాలకు విస్తరించి విస్తృత ప్రచారం చేయసంకల్పించా నా సాహిత్యాన్ని.

క్రమ సంఖ్య: 319 ధారావాహిక సంఖ్య: 7015

గాలానికి చేప చిక్కాలిగాని చేపకు గాలం చిక్కదు
చిక్కిందన్న అది చక్కదనం కాదు అది ఎకసక్కమే ఔతుంది
ఆలానే చేపలాటి నకిలీసాయి గాలంలాటి సత్యసాయిని ఏంచేయగలడు
తను తవ్వుకొన్న గోతిలో తామే పడతారు కొందరు అందులో నకిలీసాయి ఒక్కరా?

క్రమ సంఖ్య: 320 ధారావాహిక సంఖ్య: 7016

మతముల మంటలు మమతల జలాలతోనే ఆరగలవు
అవి మహికి మహమ్మారిగా మారిన ఈ తరుణంలో
మనుజులు మతమౌఢ్యంతో కొట్టుమిట్టాడుతున్న ఈ సమయంలో
ఒక సత్యసాయియే ఆ మారణకాండ నుండి మానవుల కాపాడే దేవుడు.

క్రమ సంఖ్య: 321 ధారావాహిక సంఖ్య: 7017

★ విరుద్ధం విడ్డూరం, విశుద్ధ వినాశం, విస్ఫోటనం
విశ్వనాశనం, వినలేనివి వినరానివి వివేకహీనం
విరూపాక్షం విశ్వక్షేణం వినూత్నంగా వినాయకంగా
విశ్వాచార్యుడు విపక్షాలకు విరోధియైన
విశ్వవిఖ్యాత సర్వోన్నతం సత్యసాయి ఒక్కరే
విశ్వరింపచేయగల ఆ క్షణాలను హరించగలవాడు, భరించగలవాడు భగవాన్ బాబా మాత్రమే.



క్రమ సంఖ్య: 322 ధారావాహిక సంఖ్య: 7018

★ ఉదయించెను నాలో ఈ ఉదయం ఉదయభానుని ఉద్విగ్న సమగ్రరూపం
ఉదయించెను సాయి రూపం ఆ రూపం సింధూరం విరిసిన మందారంగా
ఉదయించెను ఉర్విపై తూరుపు దిక్కున దిక్కుగా నాకు దక్కునా అది!
ఉదయభానుని రూపంగా ఈ ఉదయమంతా సదయంగా ప్రతి ఉదయం.

క్రమ సంఖ్య: 323 ధారావాహిక సంఖ్య: 7019

★ నా పాటల పల్లవులు అల్లుకుపోతున్నాయి ఆరాధనాభావంతో సాయిని గూర్చి
నా పాటలకున్న సొగసు నాసొగసుకాదు అది సాయి సొగసు, సోయగం
నాకున్న కొద్దిపాటి కవితా శక్తి అది సాయి నాకొసగిన శక్తి
నాకు నా అవసరాలు అన్నీ తీర్చేవాడు భగవాన్ సత్యసాయి.

క్రమ సంఖ్య: 324 ధారావాహిక సంఖ్య: 7020

మలినాన్ని మలినంతో శుద్ధిచేయలేం, నిప్పును నిప్పుతో ఆర్పలేం
కాని తప్పును ఒప్పుతో సరిచేయవచ్చు, తప్పును క్షమతోను ఒప్పు చేయవచ్చు
ఒప్పినా ఒప్పకున్నా ఎవరూ అందుకే భగవాన్ సత్యసాయి
తనపై అభాండాలు వేసే వారిని సైతం క్షమించి వేస్తారు అది ఆయననైజం.

క్రమ సంఖ్య: 325 ధారావాహిక సంఖ్య: 7021

సంధ్యకు సంధ్యారాగం కొత్తకాదు సాయికి సాయములు కొత్తకాదు
వింధ్యకు వింధ్య పర్వతాల ఎత్తు కొత్తకాదు సాయికి మహిమలు కొత్తకాదు
చేపకు ఈత రోతకాదు సాయికి మమతలు కోతకాదు
ఆలయంలోని పూజారికి ధ్వజస్థంభం ఎక్కడుందో చెప్పాలా? సాయికి తనభక్తుల విషయం విశదపరచక్కర లేదు.

క్రమ సంఖ్య: 326 ధారావాహిక సంఖ్య: 7022

నాలో ఏ అలజడి లేదు నాకు సేద దీర్చే ఒడి ఉన్నది
అది ఉన్నది ఎక్కడ ఇంకెక్కడ పర్తిలో తీరుబడిగా ఆ ఒడి వేసారిన నా కోసం వేచియున్నది
నేనెన్నడు వచ్చినా ఆదరించుటకు ఆదమరచేలా నిదురింపచేయుటకు
అందుకే నేనందరికన్నా అదృష్టవంతుడను నిర్ధష్టప్రేమ నాకై వేచియున్నది.

క్రమ సంఖ్య: 327 ధారావాహిక సంఖ్య: 7023

శ్రీమాన్ మాన్యశ్రీ శ్రీశ్రీశ్రీ భగవాన్ సత్యసాయి బాబావారి
దివ్య పాదారవిందాలకు పావన ప్రణవ ప్రణామం ఆచరించి
నే చేస్తున్న విన్నప్పం విన్నవెంటనే స్వామి సాయి స్పందించి
నన్నానందింప చేసినందుకు నా హృదయ పూర్వక ఆత్మాభివందనం.

క్రమ సంఖ్య: 328 ధారావాహిక సంఖ్య: 7024

★ సాయిని నే కోరను నిధులు సాయిని నే కోరేది సాహిత్య విధులు
సాయిని నే అర్థించను ఆర్థికం సౌహార్థికమే గాని
సాయికి సాష్టాంగమే నే అభిలషించేది నా సౌష్టవం కాదు
సాయిని నే కోరేది మహిమలు కాదు మమతలే మతరహిత మతములే.

క్రమ సంఖ్య: 329 ధారావాహిక సంఖ్య: 7025

వ్యవసాయము అనగ వ్యయానికి సాయమని, సాయియనగ సాయము అని అర్థమని
నేను చెప్పిన అర్థం ఇది శాస్త్రీయం కాకపోవచ్చు ఆ అర్థంమటుకు ఆ పదాలకున్న పరమార్థం నిజం
అందుకే సాయి సాయములకు ప్రతినిధిగా ప్రతీ సాయమే ఆయనకు నిధిగా భావిస్తారు బాబా
గాన నా అర్థంలోని పరమార్థం అందలి ఆ పదాలలోని పదార్థం అది యదార్థమా! కాదా! యన్నది మీరే నిర్ణయించగోరుతా!

క్రమ సంఖ్య: 330 ధారావాహిక సంఖ్య: 7026

★ దరహాసానికి కూడ దరిద్రం ఉంటుందా? అది సాదరహాసంగా సాగించుటే సాయి అభిమతం
దరహాసం ధరల హాసం కాదు కారాదు అది అధరాల ఆ దరహాసం అదే సాయి సోహం
ధరణిలో దారుణాలు అక్కరకురావు ధరణాలు కలసి రావు
దరఖాస్తు సాయికి పెట్టుకున్నా నన్ను తన నమ్మినబంటుగా ఎంచుకొని ఆధ్యాత్మిక కార్యాలకు నన్నుపయోగించుకోమని.



క్రమ సంఖ్య: 331 ధారావాహిక సంఖ్య: 7027

సృష్టి చిత్ర విచిత్ర గాత్ర సౌమిత్ర చరిత్ర పాత్రలలో
పౌరాణికం ఆధునికం ఏదైనాకాని ఏవిధ విబేధాలు లేక
ఒక చోట గోధుమ, మరోచోట వరి, ఒక చోట కొబ్బరి, మరోచోట ద్రాక్ష, మామిడి, కమలా, ఆపిల్
ఈలా వేరు వేరు పంటలు వేరు వేరు జాగాల్లో పండటం
వేరు విధాల నదులు విధులు, నల్ల, ఎర్ర, తెల్ల భూములు
ఈ విధంగా ఎన్నో చిత్రాలు, విచిత్రాలుగా సృష్టి సృష్టించబడ్డ నేపధ్యంలో
ఒక్క సాయిలాటి వారు మరి లేక ఆలా ఎవరూ చేయని, చేయలేని విధంగా
ఆయనీ సృష్టిలో ప్రత్యేక పాత్ర పోషిస్తూ ఘోషిస్తూ ఉన్నవారెవరూ లేరు.

క్రమ సంఖ్య: 332 ధారావాహిక సంఖ్య: 7028

చక్కనివాడు, చిక్కనివాడు ఎవనికి చిక్కనివాడు
ఏ ఒక్కనికి హాని చేయని వాడు, చిక్కుముడులేవీ వేయనివాడు
చూడచక్కనివాడు, నీడనిచ్చేవాడే ఏడను ఇట్టివాడు లేడన్నది నిజం
తాను తలచినది కార్యరూపం చేసి అది సఫలం చేయగల చేవ, యావ ఉన్నవాడు అడ్డంకులెన్ని వచ్చినా జావకారి పోనివాడు సాయి.

క్రమ సంఖ్య: 333 ధారావాహిక సంఖ్య: 7029

పర్తిలో ఉక్కబెట్టినా ఉక్కుసంకెళ్లు వేసి బంధించినా
ప్రజలు చలించరు ప్రజ్వలిస్తారు పర్తిలో పర్తినాధుని భక్తగణం
పర్తికి వెళ్లడం అన్న పర్తిలో ప్రవేశించాలన్న సాయి అనుగ్రహంతోకాని ఈడేరదు
పర్తిదాహం తీరాలంటే సాయికి దాసోహం సోహంలతో కాని సాధ్యపడదు.

క్రమ సంఖ్య: 334 ధారావాహిక సంఖ్య: 7030

సాయిది నాది ఎగతాళి బంధం కాదు అది నవతాళి బంధం
అది కాదు కాకతాళీయబంధం మాది గతజన్మలబంధం కాని
గతించిన బంధం కాదు అది నిత్యం పూలు పూచి చిగురించే బంధం
పాల పొంగులా పెంపొందే బంధం అది అమృతబంధం కాదిది అన్యత బంధం.

క్రమ సంఖ్య: 335 ధారావాహిక సంఖ్య: 7331

సత్యసాయి సత్తముడు, ఉత్తముడు ఉత్తరోత్తరా
ఉత్తానపాదుడే కాని, ఉత్తర కుమారుడు కాడు, కాబోడు ఏ ఏడు
ఉత్తమత్వం అది ఉత్తతత్వం కాదు ఊరించే తత్వమూ కాదు
ఉత్తమకార్యాలు చేసి ఊరేగేవాడే కాని ఊగిసలాడేవాడు కాడు సత్యసాయి
ఉత్తుత్తి ఉరకలు చురకలవాడు కాడు ఉత్పత్తులవాడు సాయి
ఉత్తరేణి కాని, ఉత్తరేడు కాడు, ఉన్మాదికాడు ఉన్నతోన్నతుడు సాయి.

క్రమ సంఖ్య: 336 ధారావాహిక సంఖ్య: 7032

★ అవి సాయివి చిలక పలుకులు కావు, అవి చిక్కని పలుకులు
అవి అక్కున అదిమి ఉంచుకోవలసిన పలుకులు అమృత పలుకులు
అవి వాణిజ్య వాక్కులు కావు వాత్సల్యం ముప్పిరిగొన్న వాక్కులు
ఆ వాక్కులు విన్న మనం అందరి ఆప్యాయతలు చూచి అవాక్కైతాము.

క్రమ సంఖ్య: 337 ధారావాహిక సంఖ్య: 7033

★ అయితిని సాయికి నేను వశం అదే నాకు పరవశం పరువం
అయిదు ఏళ్ల నుండి పర్తిలో నా ఆధ్యాత్మిక వేళ్లు పాతుకుపోయాయి
అయిదుగురు కాదు పాండవులు కర్ణునితో ఆరుగురు ఆ కర్ణుని దానగుణం కన్నా
అరుదైన అరువదివత్సరాల నుండి సాయి సాగిస్తున్న వితరణలు మిన్న.

కమ సంఖ్య: 338 ధారావాహిక సంఖ్య: 7034

★ సాయి దేహంతో, తోయంతో దాహంతీరుట తీరు తారుమారు కానీయను
సాయి దేవాలయంలోనే లయం కావాలని అందున తాదాప్యంపొంది దేదీప్యంగా వెలగాలని
సాయి సారధ్యంలోనే సాయి సాహిత్యం తరింప వరింపబడాలని
సాయితోనే నా జీవితం నా భావం భాష ఉషోదయంగా ఉరకలు
వేస్తూ సాగించే సాధనలోనే సాయిలో ఐక్యం కాగోరుతున్నా!



క్రమ సంఖ్య: 339 ధారావాహిక సంఖ్య: 7035

★ ప్రతిభకు పట్టం కట్టటమే పర్తి ప్రభువుల ప్రతిభ ప్రతిన
ప్రతివారిలో ప్రతిభ పెంచాలన్నదే దేవరి వారి దివ్య ఆలోచన
ప్రతి పర్యాయం తమ విద్యాసంస్థల్లో ప్రతిభను కనబరచే వారికి
ప్రతిపరి చేయూతనందీయటమే సాయి సాధిస్తున్న ప్రగతి ప్రతిభ.

క్రమ సంఖ్య: 340 ధారావాహిక సంఖ్య: 7036

లాహిరి లాహిరి లహరి లహరి సాయికి లహరియై
సత్యసాయి శ్రీహరిగా మురహరిగా ముప్పిరిగొన్న ఆధ్యాత్మిక గిరిగా
అదే గిరి పర్తినగరిలో నర్తనంగా సాహిత్యం కీర్తనం నే లిఖించి
ఆ కీర్తనలు లహరి లహరియై ఆ శ్రీహరికి శ్రీకారాల లహరియై వెలుగుగాక!

క్రమ సంఖ్య: 341 ధారావాహిక సంఖ్య: 7037

★ సాయి సామజవరగమన కాని, సాయిమా మందగమన కాదు
సాయి సాయముల స్వామి కాని, ఆపాయముల స్వామి ఆసామికాడు
సాయికి సేవలు చేసే కార్యకర్తలే అసలు ఆధ్యాత్మికానికి కర్తలు, భర్తలు
సాయి ఆత్మీయత ఆప్యాయత, మమత, మహిమ, ప్రేమలు అవి అవనికి అవసరం.

క్రమ సంఖ్య: 342 ధారావాహిక సంఖ్య: 7038

విశ్వాంతరాళంలో భూగోళం ఈ భోగళంలో జంబూద్వీపం, జంబూద్వీపంలో భరతఖండం
భరత ఖండంలో ఆంధ్రదేశం, ఆంధ్రదేశంలో అనంతపురం
అనంతపురంలో పుట్టపర్తి, ఆ పుట్టపర్తిలో ప్రశాంతినిలయం
ప్రశాంతినిలయంలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా
సత్యసాయిబాబాలోని సత్యం, ధర్మం, ప్రేమ, సందోహాలకు సందేహం లేని
అవి అవనికి ప్రేమ సందేశాన్నందించి సన్నిహితం అయిన
మహిమలు, మమతలు, మతరహితాలతో జనహితంగా సాగే సత్యసాయి
దివ్యకథను పాటల ద్వారా అందిస్తూ తరిస్తున్న తరువాయి భాగాలకోసం
తడుముకొంటూ ఉడుంపట్టు పట్టినడవగోరుతున్నా!

క్రమ సంఖ్య: 343 ధారావాహిక సంఖ్య: 7039

★ సాయి ముఖము విరిసిన మందారం, సాయి సముఖము కురిసిన సింధూరం
సాయి మోము ముముక్షనోముకు సంకేతం సంతసం సాంకేతికంగాను
సాయికి అది ఔతుంది సొంతం సొంతం ఆ ఆసొంతం ప్రశాంతంగా
సాయి చేయి సాయములకు అలవాటుగా అలవాటు పడ్డ చేయి ఆ చేయితో నా చేయి కలిపినడుస్తాము.

క్రమ సంఖ్య: 344 ధారావాహిక సంఖ్య: 7040

★ నిజం చేదుగా, వగరుగా వదరుబోతు తనంగా ఉంటుందన్నది నిష్టూర సత్యం
నిజంగా నిజం నైజం తెలిసినవారికి సత్యసాయి చెప్పే నిజం
నిజం నిష్టూరమే అయినా అది నిలకడ మీదగాని తెలీదు
నిజంకు నిజమే శత్రువు అందుకే నిజం నిజంగా ఉండలేకపోతోంది.

క్రమ సంఖ్య: 345 ధారావాహిక సంఖ్య: 7041

సాయిని గూర్చి స్పందించే సందు నాకు పసందు
అది పరమ విందు ఆత్మకు ఆనందం మనసుకు మహోదానందం
మరి నాకు అనగా ఈ శరీరానికి, గుండెకు గుండె కాయలాటిది
కనులకు కనువిందు, వీనులకు వీనులవిందు అది నాకు నచ్చిన పవిత్ర పొందు.

క్రమ సంఖ్య: 346 ధారావాహిక సంఖ్య: 7042

★ బద్రము సత్యసాయి బద్రము, నకిలీసాయి క్షుద్రం
బద్రము సత్యసాయి సాహిత్యం అందించే ఈ కలం బద్రము అది నిర్నిద్రం
బద్రము భద్రాచలరాముడు, బద్రము గోదావరి శబరి బద్రము
బద్రము గోదావరి తీరం రామాయణంలోని అరణ్యకాండ కేంద్రం
బద్రము సాయి రాముని సాకేతరాముని కథనాలు లిఖించిన నా కలం బద్రము
బద్రము సత్యసాయి ప్రశాంతినిలయంలోని ప్రశాంతత జర బద్రము.



క్రమ సంఖ్య: 347 ధారావాహిక సంఖ్య: 7043

★ సాయిరాముడు సాకేతరాముడనుటకు సంకేతం
సాంకేతికంగా తిలకించినా అదే నిజమైన సంకేతం
సాధిస్తున్నా సాయి సాహిత్యం సాకేతరాముని సాహిత్యం
సామరస్యాలకు ప్రతీకం పవిత్రతలకు పత్రం
సాయి సుధామాధురి రామరసామృతాల గాత్రం
సాయి, సాకేత రాములు అవి రెండూ నాకు రెండు నేత్రాలు సర్వశ్రీ శ్రీక్షేత్రాలు.

క్రమ సంఖ్య: 348 ధారావాహిక సంఖ్య: 7044

సాయి విషయంలో దువ్వులాట, నవ్వులాట లేదు
అది నవ్వపుబాట అదోపూబాట, పూదోట ఆ సాయి సాహిత్య సయ్యాట
ఆవుపాలలా సాయి చరిత్ర స్వచ్ఛం స్వేచ్ఛం
సాయి సాగించే సర్వక్రియలు సాహసానికి మారుపేరులే మరియాదపరులే.

క్రమ సంఖ్య: 349 ధారావాహిక సంఖ్య: 7045

★ శంకరునిది భిక్షం, సాయి శంకరునిది సుభిక్షం
శంకరుడు ఆదిశంకరుడు సాయి ఆర్యశంకరుడు
శంకరా! అరిభయంకరా! అభయంకరా! సాయి శ్రీకరా!
శంకరుడు శంకలు లేని నిశ్శంకర విలుకాడు సాయికి శంకరానికి శంకలు వీలు కాదు.

క్రమ సంఖ్య: 350 ధారావాహిక సంఖ్య: 7046

సంప్రదాయాలకు సంపెంగ సుమ పరిమళం సంతరింప చేస్తారు సాయి
ఆధ్యాత్మికం అంతరంగాన అంతర్గతంగా అది ముద్దుగా మురిపెంగ, ముముక్షంగా ముట్టచెపుతారు సాయి
సందేహ నివృత్తినే వృత్తిగా స్వీకరించి భక్తులకు భక్తిపరంగ పంచుతారు సాయి
మరి మహిమ, మమత, మతము ముప్పేటగా పేని ఆ తాడును తాడోపేడోగాగాక తరింపచేసే విధంగా వివరిస్తారు సాయి.

క్రమ సంఖ్య: 351 ధారావాహిక సంఖ్య: 7047

కలలు కాలువలై ప్రవహిస్తూ, కవనాలు పవనాలై వీస్తూ
కల్లలు ఎడారులై ఎండిపోతూ, నిజాలు బేషజాలు లేకుండా భేషుగ్గా
బేజారులు లేకుండా బజారున పడకుండా బాబావారి
బాంధవ్య భావాలు మస్తకం నుండి జారి చేజారి పుస్తకాన్ని పావనం చేస్తాయి.

క్రమ సంఖ్య: 352 ధారావాహిక సంఖ్య: 7048

చోటు చోటు నాచోటు సాయి చోటు కలిగిస్తే చేటు పోయి
పాటు పడతాను పదాల పాటును నా సాపాటుగాగాక
ఆటుపోటులన్ని ఆవలకు నెట్టి పోవలసిన వాణ్ణే కాని
కోటులు లేకున్నా సాయిరామ కోటులుగా దీటుగా లిఖిస్తున్న వాణ్ణి.

క్రమ సంఖ్య: 353 ధారావాహిక సంఖ్య: 7049

సాయి పాటలు పాడలేను, సాయి ఆటలు ఆడలేను
కాని సాయి పాటలు లిఖించగలను అది లలాట లిఖితం
అయినా సాయి నాచే పాడిస్తానని మాటను మాటుగా, చాటుగాగాక
నాతోనే స్వయంగా గతవత్సరం వక్కాణించారు.

క్రమ సంఖ్య: 354 ధారావాహిక సంఖ్య: 7050

★ విధి విను అది వినువీధి నుండి వచ్చేది, కాని వినకు అదివీధి వీధి నుండి వచ్చేది కాదు
విధికి కన్ను కుట్టితే మన్ను కావలసినదే ఎవరైనా ఎంతటివారైనా
విధిని వెక్కిరించి విధి వెనక్కు తిరగేసి దాన్ని తనకనుకూలంగా
విధిని మలచగల మానవాకార మాధవుడు భగవాన్ సత్యసాయి ఒక్కరే
విధి వినువీధిలో జనించి, లిఖించి భూవీధిలో అమలు జరుగుతుంది
విధి వినువీధికి భూవీధికి వారధిలా ఉపయోగపడేదే విధి
విధి ప్రయోగం ఓ యోగంగా యాగంగా వినియోగంగా మారి విధి బలీయం అనటానికి
విధి కడకు కలసిరానిదై నా సాయి కలయికతో అదికలసి వచ్చే నిధిగా మారుతుంది విధి విధిగా.



క్రమ సంఖ్య: 355 ధారావాహిక సంఖ్య: 7051

★ విశ్వమానవ సౌభ్రాతృత్వం విశ్వజనీనంగా
విశ్వసనీయంగా విశ్వాసానికి మారుపేరుగా
విశ్వమే సాయికి సాష్టాంగపడి పడి
విశ్వసనీయత వినీలకుంతల వినాయకత్వంతో
విశ్వమే ఒక గ్రామంగా భావించే బాబాకు
విశ్వం ఓ బంతిగా పూబంతిగా పూజలందిస్తోంది.

క్రమ సంఖ్య: 356 ధారావాహిక సంఖ్య: 7052

వినాశకాలే విపరీత బుద్ధి యన్నారు
నాయకుడైనా, వినాయకుడైనా అది అదే సూత్రం
నకిలీ సాయికి తనకై తనకు ఆ బుద్ధి పుట్టెనో
లేక ఎవరి ప్రోద్బలమో తెలీదుగాని
ఏది ఏమైనా సూదితో చెట్టుకొమ్మనరకగలరా ఎవరైనా?
సూది సూదే, గొడ్డలి గొడ్డలే గొడ్రాలు పిల్లల తల్లి కాగలదా?
సముద్రం ముందు నది, నది ముందు పిల్లకాలువ, పిల్లకాలువ ముందు దోసెడు జలం
సమానం కాగలవా? సమానమన్న అంతకన్నా అవమానం అవహేళన మరుండునా?

క్రమ సంఖ్య: 357 ధారావాహిక సంఖ్య: 7053

★ సత్యసాయీ! నువ్వన్నా, నీనవ్వన్నా నాకెంతో ఇష్టం
నకిలీసాయి నీవు నవ్వులపాలవటం నాకిష్టం అదే నా అభీష్టం కూడ
సత్యసాయి సమీకరణలు, శమీకవృక్ష ఆయుధ సేకరణలు ఆపై
నకిలీ సాయిపై యుద్ధం అందుకు సన్నద్ధం నే సైతం సంసిద్ధం.

క్రమ సంఖ్య: 358 ధారావాహిక సంఖ్య: 7054

★ నేను సాయి సాహిత్య నిర్వాసితుణ్ణి
నేను సాయి నిర్మాణ కార్యకర్తల ఆశ్రితుణ్ణి
నేను సాయి సుధామాధురికి శ్రీకారం చుట్టిన పాండిత్యంలేని పండితుణ్ణి
నేను సాయి సాధనలను ఆరాధించే ఆయన ఆరాధకుణ్ణి.

క్రమ సంఖ్య: 359 ధారావాహిక సంఖ్య: 7055

వద్దన్నా ప్రొద్దున్నే పర్తినాధులు పదాలు బంపి
అవి నా మదిలో ఒంపి నింపి సొంపుగా ఇంపుగా
ఇలలో వినసొంపుగా వినీలాకాశం నుండి దిగుమతి అయిన విధంగా
వివిధ అర్థాలతో ఏ అనర్థాలు లేకుండా రాకుండా నన్నాదుకొంటుంటారు
సత్యసాయి నిత్యసాయిగా.

క్రమ సంఖ్య: 360 ధారావాహిక సంఖ్య: 7056

సాయిది ఏ పురం? అది పర్తి పురమా?
ప్రవర్తనా పురమా? ఆధ్యాత్మికాపురమా?
గుడి గోపురమా? నంది మూపురమా?
నవ ఆధ్యాత్మికానికి కానుకగా సమర్పించే శశిరపు శిఖరము సాయి
స్థావరము.

క్రమ సంఖ్య: 361 ధారావాహిక సంఖ్య: 7057

ఇందాక ఎందాకకో వెళ్లినట్టు పగలే కలకంటిని
ఎందాక అది ఓ అది ఇంకెందాకకు పర్తికి పుట్టపర్తికి
ఇందాక వచ్చిన కలకు అది కార్యస్థానంగా ఆ ఆర్య సాయి ప్రసారానికి
ఏ ప్రస్తావన లేకుండా
పెందలాడే మేను ఇంటనున్నా మనసు పర్తికి పరుగులు పెట్టి
వెళ్లివచ్చినట్టైంది.

క్రమ సంఖ్య: 362 ధారావాహిక సంఖ్య: 7058

మొలకలు వచ్చు వేళ మెలికలు తిరిగినా విత్తనములు అవి వాటి
గుత్తాధిపత్యం
మ్రాను పట్టువేళ నిదానముగానే ఎదుగుతాయి అది వాటి హక్కు
మానునా మాను మామిడి మామిడి కాయలు కాయుట వాటి సహజం
మ్రోగునా కంచు మ్రోగినటుల కనకంబు మ్రోగున అన్నాడు కదా! వేమన
మోస యోగి నకిలీసాయిలా సత్యసాయికి ఆర్భాటాలుండవు
మనసు మార్చుకొని శరణు జొచ్చితే నకిలీసాయిని సత్యసాయి క్షమిస్తారని
నా భావన.



క్రమ సంఖ్య: 363 ధారావాహిక సంఖ్య: 7059

రంజని, నిరంజని ఆధ్యాత్మిక మనోరంజని సాయి
మానవ మహోరంజనిగా దానవ దారుణ రంజనిగాగాక
శ్రీరంజనిగా, శివరంజనిగా సిరుల రంజనిగా
ఓ ఓంకార రంజనిగా మానవాకారపు మాధవరంజని సాయి
ప్రజారంజనిగా రంజిల్లుతున్నారు.

క్రమ సంఖ్య: 364 ధారావాహిక సంఖ్య: 7060

చండీయాగాలు ఆ రోగాలు లేవు సాయికి
దండీలు లేవు దండకాలు లేవు దండకారణ్యాలు లేవు
దండుకోవటాలు ఆయనకు లేవు, దండనార్హులు కారు సాయి
దండములు పెట్టవలసిన స్థాయి సాయిది, సత్యసాయిది.

క్రమ సంఖ్య: 365 ధారావాహిక సంఖ్య: 7061

★ సాయి మాత మమతలమాత నిర్మమతల నిర్మాత
సాయి నిర్మిత మహిమల మహోన్నత మతాబులు వెలుగుల స్వేత
సాయి మణిమయ హారములు పంచుటలోను మానవత్వాన్ని
పెంచుటలోను మాంధాత
సాయి సృష్టించుటలో స్రష్ట వితరణలు వివరణలు విధించుటలో విధాత.

క్రమ సంఖ్య: 366 ధారావాహిక సంఖ్య: 7062

★ అన్నవరపు సత్యనారాయణుడువా? అన్న సత్యన్నారాయణుడువా?
అన్న మాట నిలబెట్టుకొనే సత్యన్నారాయణుడవా?
అన్నవి విన్నవి విన్నపంగా భావించే సత్యన్నారాయణుడవా!
అన్నగా భక్తులందరికి ఆధ్యాత్మికాన్నిడే సత్యన్నారాయణుడవా?
అన్న అన్నన్న అన్యాయాలను అన్యులపై రుద్దని సత్యన్నారాయణుడవా?
అన్నమోరామచంద్రా అన్నవారికి అన్నపానీయాలు విద్యావైద్యాలు
పంచే సత్యన్నారాయణుడవా?

క్రమ సంఖ్య: 367 ధారావాహిక సంఖ్య: 7063

సాగరంలో కెరటములు లేని వేళ స్నానం చేస్తానన్నాట్ట వెనకడికొకడు
ఆలానే సాయి సాయములు మానని వేళ మానవత్వం ప్రదర్శించని వేళ
ఉండునాయని ఎవరైనా ప్రశ్నిస్తే అది జరుగని పనియని
ఆలానే సముద్రంలో స్నానం అలలు అలసిపోయి లేకపోవటం అనేది
ఆ అమాయకునికి స్నానంలా జరుగనిదే.

క్రమ సంఖ్య: 368 ధారావాహిక సంఖ్య: 7064

ఇప్పటికీ అఖండంగా ఉండవలసిన భరతఖండం మూడు భాగాలైనది
మరోభాగం అనగా నాల్గవ భాగం చేసి నవ్వుల పాలు కావద్దు
వైవిధ్యంగల వైష్ణవ దేవి ఆలయం ఆ భాగంలోనే ఉన్నది
అది మన ఆధీనం నుండి విడిపోకుండా సత్యసాయిదాన్ని కాపాడాలని
కాపాడగలరని ఆశిస్తున్నా.

క్రమ సంఖ్య: 369 ధారావాహిక సంఖ్య: 7065

పుష్కర భాగాలుగా పుష్పించిన పుస్తకం ఈ సాయి సుధామాధురీ
సంకలనం
పురస్కారం కోసం కాదు ఇది రచించినది ఆ ఆస్కారం ఉన్న నాకు
పునీతంగా పసిడి ఆలోచనల పుస్తకంగా మస్తకంలో ముద్రించుకొన్న
ఆ అముద్రిత భాగాలు
పురోహితంగా పావనంగా వీచిన పవనం ఈ కవనం ఇది పుత్తడి
ఆభరణంకాని చిత్తడి ఆభరణం కాదు.

క్రమ సంఖ్య: 370 ధారావాహిక సంఖ్య: 7066

★ బాబా భావ వ్యక్తీకరణలే సూత్రంగా సూత్రయజ్ఞంగా
బాబా భాషలే గోషగా గోషాగాగాక నగిషీ చెక్కిన అక్షర శిల్పాలుగా
బాబా భావోద్వేగంతో ఆవిర్భవించిన సందర్భాలే ఇందు అధికం
బాబా భావనల దీవనలే దేదీప్యంగా వెలిగిన పుస్తకం ఈ కావ్యం.



క్రమ సంఖ్య: 371 ధారావాహిక సంఖ్య: 7067

★ కోటి రూప్యములున్నా, కోమటిని కాను, మరి ఏమిటి? కోటి
ఆలోచనలున్న కోటీశ్వరుణ్ణి
కోటి రామకోటిగా సాయిరామకోటి రచిస్తున్న, వచిస్తున్న వ్యక్తిని
కోటి కోటికి, నూటికొక్కరైనా చేయనిది సాయి గూర్చి నే చేస్తున్నానన్న
తృప్తి ఉన్నది
కోటి బిల్వార్చనగాగాక కోటి అక్షర అర్చనయని ఆరాధనాభావంతో
చేస్తున్న సత్క్రియ ఇది.

క్రమ సంఖ్య: 372 ధారావాహిక సంఖ్య: 7068

★ ఈశ్వరునిది మహేశ్వరునిది భిక్షం
సాయీశ్వరునిది సాధనల సుభిక్షం
వేంకటేశ్వరుని శ్రీనివాసుని రక్షం
సాయిది భక్తులకు ఆశీర్వాద సమక్షం
నకిలీసాయిది బాధ్యతలెరుగని భక్షం
నకిలీసాయికి లేనిది ఆధ్యాత్మిక గవాక్షం
నకిలీసాయి కాయలు కాయని వృక్షం
నకిలీసాయిని నమ్మిన వారికి లేదు మోక్షం.

క్రమ సంఖ్య: 373 ధారావాహిక సంఖ్య: 7069

తొలకరి తుషారపు బిందువుల్లా అక్షరాలు అలరిస్తున్నాయి ఆధ్యాత్మికంగా
పులకరింపుగా పలకరింపుగా పలకమారినా ఇంపుగా పవనపు
సొంపుగా
వలచి వలపిస్తున్నాయి సాయి సాహిత్య అక్షరాలు అక్షయంగా
పిలచినా పలుకనివి ఎందరికో నాకు పిలువకనే పలుకుతున్నాయి.

క్రమ సంఖ్య: 374 ధారావాహిక సంఖ్య: 7070

శంకరాభరణం రాగమను, చిత్రమను అది
వంకర ఆబరణం కాదు, వంకలు లేని ఆభరణం
శంకలేల అందున సంకరం కాదది సంధ్యారాగంగా సందర్భానుసారం
సంకటములు లేని ఎరుగని సత్యసాయిలా నిత్యమైనది శంకరాభరణం.

క్రమ సంఖ్య: 375 ధారావాహిక సంఖ్య: 7071

★ భట్టి విక్రమార్కులున్నారు, భట్టి వికమూర్ఖులు ఉన్నారు
బట్టీ పడతారు విక్రమార్కంగా, అదే మార్గంగా
బట్రాజుల్లా పొగుడుతారు కొందరు అందులోను విక్రమార్కులే
భట్టాబాజీ పనులు చేసేవారున్నారు కాని సాయి మాత్రం
భట్టి విక్రమార్కునిలా విక్రమిస్తున్నారు మంచిపనులు దానాలు చేయుటలోను
భళిరా అనిపిస్తున్నారు విద్యా, వైద్య, జల, గృహ, వస్త్ర, వస్తు దానాల్లోను ఆయన విక్రమార్కులౌతున్నారు.

క్రమ సంఖ్య: 376 ధారావాహిక సంఖ్య: 7072

★ మురళీ మనోహరునకు మురళి మనోహరమా?
మురళికి మురళీమనోహరుడు మనోహరమా?
మురళికే మురళీ మనోహరుడు మనోహరం అన్నది అందరికి తెలిసినదే
ముముక్షానికి మోక్షానికి మమతల మహిమల మహారాజు సాయియే మనోహరం.

క్రమ సంఖ్య: 377 ధారావాహిక సంఖ్య: 7073

గుర్తురావాలంటే గుత్తివంకాయ కూర, కొత్తిమీర వేసి
కొత్తగా గుత్తకు తీసుకొన్నట్టు చక్కగా వండితే
గుత్తుల గుత్తులగా గమ్మత్తుల పువ్వత్తుల వెలుగుల్లా అగరొత్తుల వాసనలా కొవ్వత్తుల కాంతిగా
వత్తి వేసి మెత్తగా వండి వడ్డిస్తే ఆ సందడిలోను
సాయిని మరువను మది నిండా ఆయన రూపమే
నిలచి వలచి పిలచి పిలిపించుకొంటూ ఉంటుంది.

క్రమ సంఖ్య: 378 ధారావాహిక సంఖ్య: 7074

★ సాయి బృహస్పతి, వాచస్పతి, వరుణుడు, వస్త్రాధిపతి, వైద్యకిరణుడు
సాయి గృహాధిపతి, గ్రహాధిపతి, మమతల అధిపతి
సాయి మహిమల అధిపతి, మతరహితపతి అందుకుపిత
సాయి ఉపమానాలంకృత ఉపన్యాసపతి సన్యాసాశ్రమపతి జగపతి.



క్రమ సంఖ్య: 379 ధారావాహిక సంఖ్య: 7075

సాయి సాహిత్య సంచయనాలు సంచలనాలు సృష్టించకున్నా
సంశయ రహితాలుగా సాయిని గూర్చి ఎవరికైనా ఒకటి, అర అనుమానాలున్నా
అవి సున్న చేయగలవని అందుకే నా తాపత్రయం
అదే సూత్రీకరించి సూక్ష్మీకరించి, వెలయించిన వెలలేని పుస్తకం ఈ పుస్తకం.

క్రమ సంఖ్య: 380 ధారావాహిక సంఖ్య: 7076

ఎవరినైనా ఎవరికైనా ఖతం చేయాలన్నా, ఖతం కావాలన్నా
బంగాళాఖాతంలో దుమికితే దుమ్మురేగి దమ్ములేక వమ్ము కావలసినదే
కాని సత్యసాయిని చూడాలన్నా, వారితో మాటాడాలన్న మామూలు విషయం కాదు
కాని కలసివస్తే కలలోనైనా సాయి దర్శనమిచ్చిన వేళ అది ప్రదర్శనగాగాక పరికించవచ్చు అట్టి పరిస్థితుల్లో సైతం సాయిని నమ్మితే మనల్ని ఆయన కాపాడుతారు.

క్రమ సంఖ్య: 381 ధారావాహిక సంఖ్య: 7077

మహిళలకు మహిమలుండునా? మనసుండునా? మానవత్వం ఉండునా?
అన్నది మానవత్వం లేని ప్రశ్న మహిళ, మగవాడు అన్న వ్యత్యాసం ఉండదు
అందుకే సాయి కాని కసాయి గోసాయిగాని ఏ సాయియైనా మంచి చెడ్డలు బేరీజులో
మగువ, మగవాడు అన్న వ్యత్యాసంగాగాక మంచి చెడ్డలు వ్యక్తిత్వమే ఇట ప్రధానం లింగబేదం కాదు.

క్రమ సంఖ్య: 382 ధారావాహిక సంఖ్య: 7078

★ చట్టబద్ధతకన్నా ఆత్మనిబద్ధత మిన్న
చట్టము చేసినా మనసు చట్టము దాన్ని అంగీకరించకుండా
చట్టములేవీ నూరుశాతం చట్టమనిపించుకోవు
చట్టప్రకారం కన్నా సాయి చట్టప్రాకారం మిన్న.

క్రమ సంఖ్య: 383 ధారావాహిక సంఖ్య: 7079

రాజర్షి, బ్రహ్మర్షి, దేవర్షి సత్యసాయి ఏ ఋషి?
కృషి లేకుండా ఏ ఋషి ఎవరూ కాలేరు
సాయి స్వతహాగా రాజర్షి బహుకాలం క్రిందటే అయ్యారు బ్రహ్మర్షి
మరిపుడు దేవర్షి అయ్యారు నారదునిలా
విశ్వామిత్రునిలా పట్టుదలతో బ్రహ్మర్షి అయ్యారు
నేడు ఆయన రాజర్షి, బ్రహ్మర్షి, దేవర్షి, గుణాలతో గణుతికెక్కారు.

క్రమ సంఖ్య: 384 ధారావాహిక సంఖ్య: 7080

★సత్యసాయి పరమహంస, నకిలీసాయి పరమహింస, పరమ కంస
సత్యసాయిది పౌరాణికం, ఆయన పురాణ పురుషుడు, నకిలీసాయి పురుగుల పురుషుడు
సత్యసాయికి కలదెంతో ఆత్మాభిమానం, నకిలీసాయికి లేనిది ఆత్మాభిమానం
సత్యసాయికున్న మమత మహిమ మహిలో మరెవ్వరికి లేదు, నకిలీసాయి మహిలో మృగము.

క్రమ సంఖ్య: 385 ధారావాహిక సంఖ్య: 7081

శృగాలమైనా పోగాలము సంభవించు వేళ
తన నక్కపన్నాగములు బెడిసికొడితే, పున్నమిని చూచి అమావాస్య కూడ
నేను వెలుగులు విరజిమ్ముతున్నాననుకుంటే ఏం లాభం
అది కాదా ప్రలోభం పులిని చూచి నక్క వాతపెట్టుకొన్న చందం
అలానే సత్యసాయిలా వేషం కట్టినా ఇతర బాబాలు
దసరాబుల్లోళ్ల వేషాలే ఔతాయి కాని ఆవేషాలకు నిబద్ధత రాదు, లేదు.

క్రమ సంఖ్య: 386 ధారావాహిక సంఖ్య: 7082

★వందనములు, వంద వందనములు
వందనీయ వందనునకు వందనములు చందన నీరాజనములు
వందల వందనాలు ఆ గోవిందునకు ముకుందునకు
వందల వేల లక్షల కోట్ల వందనాలు సాయి చందురనకు వందనాలు.



క్రమ సంఖ్య: 387 ధారావాహిక సంఖ్య: 7083

★సత్యసాయికి ముముక్షాంశాలే ముఖ్యాంశాలు
సత్యసాయికి అక్షాంశాలే అక్షయ అంశాలు
సత్యసాయికి సఖ్యాంసాలే సంఖ్యాంశాలు
సత్యసాయికి వైదిక పాఠ్యాంశాలే పట్టుదలాంశాలు
సత్యసాయికి ప్రేమాంశాలే ప్రేరణాంశాలు
సత్యసాయికి ఆదరణాంశాలే ఆప్యాయతాంశాలు
సత్యసాయికి సేవాభావాంశాలే సేద్యాంశాలు.

క్రమ సంఖ్య: 388 ధారావాహిక సంఖ్య: 7084

★మన మనోగతం సాయికి మహోగతం
మనమనుకొన్నది సాయికి అవగతం
మన మనస్సున ఉన్నది కాదు, సాయికి కావలసినది ఇంగితం
మన మన మనువులు, తనువులుతో తనివితీర పలుకుదాం సాయికి స్వాగతం.

క్రమ సంఖ్య: 389 ధారావాహిక సంఖ్య: 7085

మిథిలాపతి జనకుడు, అయోధ్యాపతి దశరథుడు, వారి సుతి సుతులు సీతారాములు
వారి సీతారామకళ్యాణం మన ఆంధ్రలోని భద్రాద్రిలో జరుగనున్నది
మరి మన ఆంధ్రలోనే అనంతపుర పుట్టపర్తిలోనున్న
పర్తిపతి కావించే కళ్యాణం అది లోక కళ్యాణం ఆ అకలంక కళ్యాణం.

క్రమ సంఖ్య: 390 ధారావాహిక సంఖ్య: 7086

పులిని చూచి నక్కవాతలు పెట్టుకొన్న, ఆ వాతలు రోతలేగాని పులిగీతలు కావు
పొలిమేరదాటే నాటికే ఏమేర అవి నిలుచును? అన్నది ప్రశ్న ఈచురక నేరుగా ఇతర బాబాలకు సంధించిన
మరి జవాబు కితాబు కాదు మతాబు వెలుగు కాదు మతలబే అది
అందుకే పెట్టుకొన్నవి పట్టు వదలిన వేళ పట్టుకోల్పోక తప్పదుఎంతటి వారలైనా!

క్రమ సంఖ్య: 391 ధారావాహిక సంఖ్య: 7087

★ వేణువు స్థాణువైతే అది ఇసుకరేణువు కన్నా హీనం వరహీనం
వేణువు వేగం పుంజుకొని ఘీంకరిస్తే కరేణువై
వేణువు కాసారమంతా కాంతారమంతాద్రొక్కినా
వేణువు సాయికి ప్రాణవాయువై ప్రణవనాదం పలికిస్తుంది.

క్రమ సంఖ్య: 392 ధారావాహిక సంఖ్య: 7088

★ చిత్ర విచిత్ర చరిత్రగా వినుతికెక్కిన చరిత్ర ధరిత్రిలో సాయి చరిత్ర
చర్విత చర్వణం అక్కరలేని చరిత్ర ఆ చరిత్ర సాయి చరిత్ర
నదిలా ఎన్ని వంకలు, మలుపులు తిరిగి తిరిగినా చెరగని చరిత్ర
సాయి చరిత్ర
సాయి సాగరంలో మమేకమై సమైక్యమై పోయిన సారము గల చరిత్ర
సాయి చరిత్ర
ఇది నిస్సారము చేయ వీలులేని చరిత్ర సాహస చరిత్ర
సాదృశ్యం లేని చరిత్ర సమర అమర చరిత్ర ఈ సాయి చరిత్ర.

క్రమ సంఖ్య: 393 ధారావాహిక సంఖ్య: 7089

మీనమేషములు లెక్కించవద్దు ఒక్కించుక కూడని మేషములైనా
ఆలశ్యం ఆశాభంగం సాయీశుని పర్తీశుని పాశుపతాస్త్రీశుని దర్శించ
నిదర్శనం నేనే నేనే నేనీనాడు ఇంతగ ఇన్ని పాటలు లిఖించి
మీముందుంచుతున్నానంటే
అది పూర్తిగా పర్తినాథుని అనుగ్రహమే ఆయన విగ్రహాన్ని వీక్షిస్తేనే
సర్వ సంపదలు సమకూరుతాయి.

క్రమ సంఖ్య: 394 ధారావాహిక సంఖ్య: 7090

★ ఇతర బాబాలు మేలుకాదు, మామూలు, మామూళ్లు వసూలు చేసేవారు
ఇతర బాబాలు మేలిమికాదు, మలినముల వారు
ఇతర బాబాలను నమ్మినవారు గొల్లుమనే గుల్లవారు, డొల్లవారు
ఇతర బాబాలు బజారు వారు, బేజారువారు, జావకారిపోయినవారు.



క్రమ సంఖ్య: 395 ధారావాహిక సంఖ్య: 7091

ఇతర సాయిలు మరకలు చురకలు, గరిక పరకలు
సత్యసాయి మరకతం మకుటం మణిమాణిక్యం
ఇతర సాయిలది భస్మాసుర హస్తం, అవుతుందది వారికే ప్రమాద హస్తం
సత్యసాయిది భయములేని అభయ హస్తం ప్రశస్త హస్తం.

క్రమ సంఖ్య: 396 ధారావాహిక సంఖ్య: 7092

★ ఆలి అర్థశరీరమన్నది అర్థవంతమైన అర్థం
ఆలి అర్థభాగం కన్నా మిన్న ఎందుకంటే ఆలుమగల దాంపత్యంలు
ఆలిది అధికభాగం కారణమేమంటే ఆమే పిల్లలని కనేది కనుక
ఆలికి చూలి వచ్చిన లగాయతు మూడు భాగాల్లో రెండు భాగాలు ఆమెది
ఆలి అలిగిని వేళ గాలి గాధలుగాక చూలి సపర్యలు చేయాలి
ఆలి అవసరంలానే సాయి భక్తులకే అధికభాగం కేటాయిస్తారు.

క్రమ సంఖ్య: 397 ధారావాహిక సంఖ్య: 7093

★ వైరాగ్యం అది భాగ్యం సౌభాగ్యం అదే అసలు ఆరోగ్యం
వైమనస్కం ఆధ్యాత్మికంలో కాదు ఆరోగ్యం
వైకక్ష్యం అంతరిక్షంలో అంతిమంగా అవతరిస్తే అది సౌభాగ్యం
వైఘానసం వైష్ణవ సంప్రదాయంలో అంటారు అది భాగ్యం
వైవిద్యం విద్యల్లో వైద్యంలో జలాలు పంపిణీలో చూపే బాబాకు
లేదు వైరుద్యం
వైశాఖమాసం నుండి వైశాఖమాసం వరకు మూసపోసినట్టుగాక
సాధిస్తారు సాయి వైవిద్యంగా.

క్రమ సంఖ్య: 398 ధారావాహిక సంఖ్య: 7094

★ భక్తికి భక్తి ప్రపత్తులేమిటి? అది అసలే అప్రమత్తం
భక్తికి భుక్తిలోటులేదు అది సంపూర్ణ సంపత్తి
భక్తికి శక్తి, ముక్తి భక్తే అది కాదు ఎన్నటికి విముక్తి
భక్తితో బాబాను సతతం ఆత్మపరంగా ఆరాధించే నాకు ప్రపత్తులు
లోపమా?

క్రమ సంఖ్య: 399 ధారావాహిక సంఖ్య: 7095

★ లక్ష్యాలు సరైనవైతే సాక్ష్యాలు అక్కరలేదు అవి అక్కరకు రావు
అక్షాంశంకన్నా అక్షరాలుమిన్న అంకుశంకన్నా అంశం మిన్న
అక్షౌహిణీల కన్నా ఆక్షేపణలేని కార్యాలు మిన్న
లక్షణమైన వితరణలో సాయి సాగించే సర్వసర్వేశ్వర సాయములు
అధికం.

క్రమ సంఖ్య: 400 ధారావాహిక సంఖ్య: 7096

★ సాయి సాహిత్య అంతరంగ సారంగం నుండి వీరంగంగా పదాలు
పరుగులు పెడుతూ
సాయి సాహిత్యానికి పద ఊపిరులు పోస్తూ పరువంగా సవివరంగా
సాయి సాహిత్య సారంగనాదంగా గౌరవంగా గంగాఝరీ ప్రవాహంగా
సాయి సాహిత్యానికి సాయబడే సరస్వతీ సాయిలకు సాష్టాంగం.

క్రమ సంఖ్య: 401 ధారావాహిక సంఖ్య: 7097

సాక్షరతకు సాక్ష్యంగా భక్షకులను రక్షకభటులు తక్షణం శిక్షలు వేయకున్నా
దుండగులు పేట్రేగిపోవటం మనకు అనుభవమే కదా! అదే రీతిలో
ఇతర సాయిల లాటి వారిని శిక్షించకున్న నిజ వ్యక్తులు నీరుగారి
పోకుండా
భక్తులు, ప్రజలు ప్రభుత్వం అట్టివారిని శిక్షించకుంటే సత్యసాయి
లాటి వారికిన్నీ
నిస్పృహ రాకుండా కాపాడే బాధ్యత భక్తి మనం చూపకున్నా
మనం కూడ బాధ్యత విస్మరించిన వారమే ఔతాము తస్మాత్ జాగ్రత్త.

★ క్రమ సంఖ్య: 402 ధారావాహిక సంఖ్య: 7098

వాణిజ్యం వారసత్వంగా అని అన్యాయంగాగాక సత్యగుణంగా
సాగిస్తున్న విధం అది
వాస్తవంగా వాస్తవమే కాని అవాస్తవం కాదు అది అస్తవ్యస్తము కాదు
వ్యాజ్మయం వారసత్వంగా గాకున్నా నాకు వర్షాగమనంగా ఆ
ఆగమనంతో
వాత్సల్యంగా సాయి సరస్వతులు ఏకమై ఏకలవ్యంగా ప్రసాదిస్తున్న
పదపసాదం ఇది.



క్రమ సంఖ్య: 403 ధారావాహిక సంఖ్య: 7099

★ ఆర్థిక వ్యవస్థ అవస్థలపాలై నవ్వుల పాలైనది
ఆధ్యాత్మిక వ్యవస్థ కొడిగట్టి, అడుగంటి పోయింది
ఆప్యాయతల వ్యవస్థ అస్తవ్యస్తంగా ఆ సమస్తం ఆరిపోబోతుంది
ఆ అన్ని వ్యవస్థల్లో ఇక మిగిలినదే ప్రేమ అది పుష్కలంగా పర్తిప్రభు
వద్ద ఉంది.

క్రమ సంఖ్య: 404 ధారావాహిక సంఖ్య: 7100

ఇది ఆప్యాయత, ఆత్మీయత పలకరింప అరుదెంచినది ఈనాటి ఉగాది
చిత్రభాను ఉగాది, చైత్రం చైతన్యంతో తరలివచ్చిన ఉగాది
పర్వతమంత పవిత్రతల పర్తి ప్రభు ఆధ్యాత్మికతల అవధూతకు అవధూత,
ఈ భువనైక మన మహోదాత మాంధాత సాయిదేవ దూత
భగవాన్ సత్యసాయి భజనల భవంతికి జయంతి, వైజయంతి
నవజయంతి కనకపు కారణాల క్రాంతి, కవనపు కాంతియై శనిని
దూరం చేస్తూ
వేద వేదాంగాల ప్రసంగాల ప్రవాహపు పరీవాహక పారమార్థిక హార్థిక
సౌహార్థిక స్రవంతి
ఈ చిత్రభాను ఉగాది వేడుకలకు, వాడుకలకు వేదాంతి నిరుపమశీల
వినయశీల సాయిహేల ఆహ్లాద ప్రహ్లాదపు ప్రహేలయై
భువికి, దివికి దివ్యతేజమైన సాయికి నవ్య నీరాజనంగా నా
హృదయకుసుమాంజలి అర్పిస్తున్నా
ఈ తొలి జాము ప్రథమపార్థన ప్రణవనాదంగా ఈ సాయిగీతం
సత్యసంగీతంగా అందుకు సంకేతంగా సాగాలని ఆకాంక్షిస్తూ
సర్వ సర్వేశ్వర సాక్షియైన ఈ భువిని వెలసిన భగవాన్ సత్యసాయిబాబా
పాదారవిందాల ప్రణమిల్లుతున్నా!

క్రమ సంఖ్య: 405 ధారావాహిక సంఖ్య: 7101

చిత్రం విచిత్రం, పవిత్రం, సాయి గాత్రం సంచలనాల సూత్రంగా
యుగాది నుండి ఎన్ని చిత్రభాను ఉగాదులు దొరలెనో ఆ సంఖ్య ఆ
సంఖ్యాశాస్త్రం
అది భగవాన్ సత్యసాయికే కరతలామలకం ఈ సృష్టి కమలం రేకులు
ఎప్పుడు ఎన్ని విచ్చెనో ఎన్ని వాడెనో వీడెనో ఆ వేడుక చితం విచితం.

క్రమ సంఖ్య: 406 ధారావాహిక సంఖ్య: 7102

నాకు ఆవేశం ఎక్కువ అయినా అది రసావేశం, పదావేశం
సదా అది సాయి సాహిత్య ఆవేశంగా ఆక్షోసిస్తుందేగాని అన్యంకాదు
అది అనన్యం అన్యోన్యం అన్యధాశరణ నాస్తిగా సాగే సాదృశ్యం లేని
సాహిత్యం సౌరభం కాని ఆ ఆవేశం పరాదీనం కాని పదపారవశ్యం.

క్రమ సంఖ్య: 407 ధారావాహిక సంఖ్య: 7103

ఆధ్యాత్మికమనగా మనలోని పశుత్వాన్ని మంటగలిపి
దైవత్వాన్ని పెంచుకోవటమే అసలైన ఆధ్యాత్మికమని
చిత్రభాను ఉగాది రోజున సత్యసాయి విశదీకరించారు
అందుకే ఆధ్యాత్మికమంటే ఆత్మతో అంటుగా పంటగా పండాలన్నది సాయి భావం.

క్రమ సంఖ్య: 408 ధారావాహిక సంఖ్య: 7104

నా భూమి, నా నీరు, నా నది, నా ఇల్లు, నా పొలం, నా ఊరు, నా జిల్లా, నా రాష్ట్రం
నా దేశం ఈలా దేశాలు, దేహాలు అనగా భార్య పిల్లలు అన్నీ పంచుకొంటూ
పెంచేసుకొంటారు అభిమానాన్ని, అవి బెడిసికొడితే అవమానాన్ని
నా భాష, నా కులం, నా మతం ఇలా ఇలా తలా ఊరు, భూమి వగైరాలు పంచుకోగలరు కాని
ఆకాశాన్ని పంచుకోలేరు కదా అది అందరిది ఆ అవకాశం అందిపుచ్చుకొన్న వారందిరిది
ఆలానే సత్యసాయిన్నీ అందరివాడు, అందుకొన్న వారందరివాడు
అందుకోలేని వారికి అందనివాడు, ఎవరికీ చెందనివాడు, అని ఎవరినీ చందనాడుకోనివాడు
సాయికి ఒక దేశం ఒక ఊరు, ఒక మతం, ఓ కులం లేని వాడు అఖండ ఆకాశంలా.



క్రమ సంఖ్య: 409 ధారావాహిక సంఖ్య: 7105

★ఆధ్యాత్మికం ఆటపట్టుగాని ఆటవిడుపుకాదు సాయి
ఆధ్యాత్మికానికి ఆరోగ్యం అందించే ఆది వైద్యులు సాయి
ఆధ్యాత్మికంలో ఆగ్రహం లేదు అనుగ్రహమే కాని
ఆధ్యాత్మికంలో ఆలస్యం లేదు ఆవశ్యం అది అందిస్తున్న ఆర్యులు సాయి.

క్రమ సంఖ్య: 410 ధారావాహిక సంఖ్య: 7106

తలంచు అన్ని మంచి కార్యాలను తలవంచుకొనే ముంచే కార్యాలు తలంచకు
తలచినవన్నీ చేయలేకపోవచ్చు అది దోషం కాదు, అది తప్పు కాదు
తలచుటకు కరవు లేదు కదా! ఏ కరువు లేకున్న ఏకరవు పెట్టుటకు కరువేలా? పెట్టగా పెట్టగా ఆ పట్టులో
తలచినవాటిలో కనీసం కొన్ని కార్యాలైనా చేయుటకు భగవాన్ బాబా అనుగ్రహిస్తారు.

క్రమ సంఖ్య: 411 ధారావాహిక సంఖ్య: 7107

జనులకు జలమందించి గొంతులు తడపటం గొంతెమ్మ కోర్కెకాదు, అది కనీస జీవిత అవసరం
మరి విద్య వైద్యం, గృహం అవిన్ని అవసరమే
కాని గాలి తరువాత జీవికి జీవించటానికి నీరే ప్రాణాధారం
అట్టి స్వచ్ఛమైన నీటిని ఉచితంగా అందించి సత్యసాయి జలయజ్ఞం సాగించటం
అది మానవాళికి సాయి చేస్తున్న అన్ని సేవలకన్నా అధికమని భావన
రాజకీయ నాయకులు వట్టిమాటల యజ్ఞం ప్రజ్ఞంగా చేసి పబ్బం గడుపుకొంటుంటారు
మరి సాయి ఆపై మానవుడు ఉత్తమ విధంగా జీవించుటకు కావలసిన
ఆధ్యాత్మికం, విద్య, వైద్యం, గృహం, వస్త్రములు అందిస్తూ ఆ సేవల సేవనాన్ని వెలుకట్టలేని విధంగా చేయుటం ఎంతో ముదావహం.

క్రమ సంఖ్య: 412 ధారావాహిక సంఖ్య: 7108

సాయిని గూర్చి నా తలపులు అవి దైవికం, వైదికం వైవిధ్యం
అదే సాయి నాకిడుతున్న నైవేద్యం, నవ్యవైద్యం, భవ్యవైద్యం కావ్య సేవ్యం
సాయి ఎడ నాకున్న భావనలతోనే నాకందుతున్నాయి వారి దీవనలు
సాయి నను మనసా! వాచా! నమ్మిన వారు నేను సాయిని మనసా! వాచా! గాక ఆత్మార్పణ భావనతో భావ్యంగా నమ్ముకొన్న వాణ్ణి.

క్రమ సంఖ్య: 413 ధారావాహిక సంఖ్య: 7109

సౌభ్రాతృత్వం, సౌమనస్థత్వం, సౌశీల్యం, సౌహార్థం, సౌగంధం
సౌసేవ్యం, సౌసాంగత్యం, సౌజన్యంలు సైద్ధాంతికంగా అన్నిటి భావం ఇంచుమించు ఒక్కటే
ఎంచు అవి అవినాభావ సంబంధంగా సచ్ఛీలంగా నిచ్చలంగా నిలకడమీద
తలనిడి తడబడక అవి అర్థం చేసుకొంటే వ్యర్థం ఉండదు ఏణ్ణర్థం వెదికినా!

క్రమ సంఖ్య: 414 ధారావాహిక సంఖ్య: 7110

★ కీర్తనలా! సంకీర్తనలా! సంకీర్తనలన్నీ సందేశాత్మకాలేకాని సందేహాత్మకాలుకావు
కీర్తికోసం కావు ఆకీర్తనలు కీర్తింపబడేవి
కీర్తికి కీర్తి, కార్తి కార్తికి కానక్కర లేదు
కీర్తి కిరీటాలు కీర్తనలకు అక్కర లేదు అందుకు అవి అక్కరకూ రాదు.

క్రమ సంఖ్య: 415 ధారావాహిక సంఖ్య: 7111

సాయి స్వయంగా దఖలు పరిచిన అవనిలోని ఆంధ్రదేశంలోని
అనంతపుర పర్తిక్షేత్రంలోని ఓ ఆధ్యాత్మిక భౌగోళిక భూభాగానికి నన్ను సొంతదారుని చేయగా
అందు ఆప్యాయతల ఆ పొలమందు నా కలం అనే హలంతో
ఈ చిత్రభాను ఉగాదినాడు ఏకలవ్యంగా ఏకోన్ముఖంగా ఏరువాక సాగించాలని
అందుకు నా కలంలోని సిరానే జలంగా సుజలాం సుఫలాంగా నా శిరములోని ఆలోచనలే విత్తులుగా చేసి
పండించిన పంటను సాక్షాత్ సాయియే ఆరగించి అరగించుకొనటం నాకు కలిగించింది ఎనలేని ఆనందం.



క్రమ సంఖ్య: 416 ధారావాహిక సంఖ్య: 7112

★ సాయివి దవళ వస్త్రములా? దళిత వస్త్రములా?
సాయివి భక్తి శస్త్రములా? ముక్తికి మార్గములా?
సాయివి వైదిక విజయాలా? వైదిక నైజాలా?
సాయివి వివిధ విధ విధాల ఆధ్యాత్మిక అస్త్ర శస్త్ర వస్త్రములు.

క్రమ సంఖ్య: 417 ధారావాహిక సంఖ్య: 7113

గాలి, వానా కలిస్తేనే గాలివాన, సృష్టిని గేలిచేస్తే సృష్టికర్త సృష్టించేది గాలి, వాన
జాలిపడి కొద్ది జాముల్లోనే జారుకొనేలా చేస్తారు భగవానుడు
ఉరుములు, మెరుపులతో మిళితమై వేగపు గాలులు అధికవర్షం ఇది గాలివాన
అలానే సాయి మమతలు, మహిమలు, ప్రేమలు కలిస్తే ఔతారు సత్యసాయి
మహిమలేకుండా మమత, మమత లేకుండా మహిమ పూర్ణచంద్రోదయం కాదు
గాలి లేకుండా వర్షం, వర్షంలేకుండా గాలి, పూర్ణమైన తుపాను కానటుల
సాయికి మమతలు, మహిమలు కలిస్తేనే పూర్ణ పరిపూర్ణ సాయి
స్త్రీ పురుష సంగమం లేకున్న బిడ్డలు పుట్టనట్టు వివాహం కాగానే కాదు సంసారం ఔతుందది సారహీనం.

క్రమ సంఖ్య: 418 ధారావాహిక సంఖ్య: 7114

భగవాన్ సాయికి భాషలు, భావాలు అడ్డుగోడలు కావు
నిన్న తెలుగు, కర్ణాటక ఉగాదులను ఉజ్వలంగా జరిపించారు
నేడు తమిళ, మళయాళ ఉగాదులను జరిపించటమే అందుకు ఉదాహరణ
ఇన్ని సోదాహరణలు కనిపిస్తున్నా సోదరులు కొందరు ఏవో అనటం
అది మదికి హృదికి ముల్లుగా గ్రుచ్చుకొని బాధిస్తుంటుంది
అయినా వారున్నూ వారే వారి మనసులు మారాలని మరోసారి సాయిని వేడుకొందాం.

క్రమ సంఖ్య: 419 ధారావాహిక సంఖ్య: 7115

సాయికి సాయములు చేసే కార్యకర్తలు కర్తవ్యం నెరవేర్చుటలోఉద్దండులు
ఉత్తమసేవా కార్యక్రమాలను సవ్యంగా జరిపించే ఆ కార్యకర్తలు
అందుకు కర్తలు, భర్తలు
వారి సేవలు నిరుపమానాలు నిర్వేదాలు నిర్వివాదాలు
ప్రపంచాన ఏదైనా సంస్థగాని ఈలాటి వారికి బహుమతు
లీయదలచుకొంటే
అది తప్పక సాయి సేవాదళం వారికే ప్రథమ బహుమతి ఈయటం
అది ఉచితమైన ఉత్తమమైన దివ్య ఆలోచనగాను సవ్యంగాను
ఉంటుందన్నది నా అభిప్రాయం.

క్రమ సంఖ్య: 420 ధారావాహిక సంఖ్య: 7116

సాయి సత్యసాయి అరువదేడులనాడు నాటిన ఆధ్యాత్మిక చిరుమొక్క
మొక్కవోని చిక్కిపోని మహావృక్షమై నేడది ఫలవంతపు ఫలాలను పూలను
అవనికి అందిస్తున్నది దానికి జలం, ఎరువు రక్షణ అన్నీ సాయి సాగించి
ద్విసంధ్యలు చేసే భజనలే ఆహారమై ఆ ఆహార్యం ఆధ్యాత్మికానికి
విహారమై విరియబూస్తోంది.

క్రమ సంఖ్య: 421 ధారావాహిక సంఖ్య: 7117

★ నా అణువణువు సాయి ఊహలు సాయి సాహిత్య అక్షరాలు
అల్లుకొని ఉన్నవి
నా రోమ రోమం రామ రామ సాయిరామ రామమే ధ్వనిస్తుంటుంది
నా రొప్పెడి రొమ్ములోని రుధిరమ్ము రమ్ము రమ్ము సాయి భావనలతోనే
ఎవరొప్పినా! ఒప్పకున్నా
నా కనులు వీనులు మీది హృది కాల్జేతులు కదులుతున్నాయంటే రామ
సాయిరామస్మరణతోనే సతతం సాగించుటే అందుకు సాక్ష్యం.

క్రమ సంఖ్య: 422 ధారావాహిక సంఖ్య: 7118

★ సాయి రుచి కాదు అరుచి కాదు ఆమన అభిరుచి అద్భుత ఋషి
సాయి సాధించలేనిది లేదు శోధించని ఆధ్యాత్మిక అంశము లేదు
సాయి ఆధ్యాత్మిక అంకుశమేగాని, నిరంకుశం కాదు నిరంజనుడాయన
సాయి సోయగం ఆయన మమతలు, మహిమలో నిక్షిప్తం భక్తులు
అందరికది రక్షితం.



క్రమ సంఖ్య: 423 ధారావాహిక సంఖ్య: 7119

సాయిని గూర్చి ఎవరైనా ముందుగా చెప్పేది వినండి, అది
మంచిగాని, చెడుగాని
ఎందుకంటే మంచి చెప్పేవారితో పెద్ద తగాదా ఏమీ ఉండదు నీవు
విన్న తరువాత
మరిన్ని మంచిమాటలు వారికి మంచిమంచి మాటలు మంచి
మంచి కార్యాలు చెప్పి
అట్టి వారిని బలోపేతం చేయవచ్చు అది పెద్ద శ్రమకాదు
కాని సాయిని గూర్చి చెడు చెప్పే వారితోనే ఉన్నది చిక్కల్లా
అట్టివారిలోను ఏదో మంచి ఉంటుంది దాన్ని మనం అర్థంచేసుకొని
వారి భావాలకనుగుణంగా ఉపమానాలతో మనం చెప్పగలిగితే
అందుకే సాయి చేసే సర్వ ఉత్తమ కార్యాలు చెప్పి నిను సాయి
ఆర్థికంగాను మరోవిధంగాను సాయమడుగుట లేదే
మరి ఎందుకు నీవు అకారణంగా వారి గూర్చి లేని చెడును చెపుతున్నావు?
అవి నీవు స్వయంగా చూశావా? కాదు అన్న మరి తెలియనివి
ఎందుకు అంటావు అని నచ్చ చెప్పవచ్చు
ఎవరో చెప్పినవి తెలియక కొన్ని, తెలిసికొన్ని మరి ఎందుకు చెబుతారంటే
సాయి తనకు ఇతరులకిచ్చిన గౌరవం మరేదో ఇవ్వలేదనో
దురభిప్రాయం కొందరికి, మరికొందరు ఏవిధమైన విషయ పరిజ్ఞానం
లేక అట్టివారిని ఏమీ చేయలేం
కాని చాల మంది నిజం తెలుసుకొని పశ్చాత్తాపపడితే మార్చవచ్చు ఎవరినీ
ఏమార్చలేం అందుకే ఓపికతో వారిని మార్చమని వేడుకొంటున్నా!

క్రమ సంఖ్య: 424 ధారావాహిక సంఖ్య: 7120

సాయి తరమా? ఎవరికైనా తరమా?
నిను పొగడతరమా? ఏ తీరము వారికైనా తరమా?
బాబాను పొగడ భారమయా! ఎంతటి పొడగరులకైనా!
గడసరులకైనా సొగసరులకైనా, సాహిత్య చక్రవర్తులకైనా!

క్రమ సంఖ్య: 425 ధారావాహిక సంఖ్య: 7121

★ సాయి మితభాషి, హితభాషి, స్మితభాషి, స్వేతభాషి, సాయి భాషితములు శాశ్వతములు

సాయి ద్వైత, అద్వైత, విశిష్టాద్వైతాల్లోని విశిష్ట లక్షణాలను ఆచరిస్తారు
సాయి విశిష్టమైన వ్యక్తి వశిష్టునిలా విశ్వామిత్రునిలాను
సాయి వశిష్టునిలా మంచి గుణాలు, మంచి తెలివితేటలు, మంచి బుద్ధి, మంచి పరిపాలననుభవం, మంచిదీవనలు కలవాడు
సాయి విశ్వామిత్రునిలా సృష్టిచేయగల స్రష్ట, విశ్వామిత్రునిలా పట్టుదలగల గొప్పమనీషి
సాయి వశిష్టునిలా గొప్పతనం, మంచితనం విశ్వామిత్రునిలా పట్టుదల మిళితం భగవాన్ సత్యసాయి.

క్రమ సంఖ్య: 426 ధారావాహిక సంఖ్య: 7122

పుట్టపర్తిపేరులోని అర్థం, పరమార్థం పరమాత్ముడైన సాయి
చిత్రభాను ఈ తమిళ, కేరళల ఉగాది ఉత్సవం రోజున విశదీకరించారు అది ఏమన!

పర్తియనగా కాంతియని, పట్టయనగ పాములకు నివాసమని
పుట్టనుండే రామాయణం ఆవిర్భవించెనని
ఎందుకనగ, శ్రీమద్రామాయణ రూపశిల్పి వాల్మీకి
పుట్టనుండియే వచ్చినవాడని అందుకే
పుట్టపర్తి నుండియే సాయిరామాయణం కూడ వెలసెనని చెప్పకనే చెప్పి
ఆ పుట్టపర్తి చక్రవర్తి పట్టుగా గుట్టుగా చెట్టుగా కాని ఎబ్బెట్టుగా కాకుండా విపులీకరించి ఆహుతులను ఆహ్లాదపరిచె అమితంగా.

క్రమ సంఖ్య: 427 ధారావాహిక సంఖ్య: 7123

సాయి సారధ్యం అనితర సాధ్యం కాదు, అది అభిమాన సారధ్యం
అది అవధులు లేని అపురూప సారధ్యం, కాని కాదు అది శల్య సారధ్యం
అది ఆధ్యాత్మికానికి ఆయన చేస్తున్న ఎనలేని సేవకు
సేవకుడై, నావికుడై, నాయకుడై, సేనా నాయకుడై సాయి సాగిస్తున్నాడు సారధ్యం.



క్రమ సంఖ్య: 428 ధారావాహిక సంఖ్య: 7124

ఈ చిత్రభాను ఉగాది దినమున భగవాన్ సత్యసాయి
మనందరం రామాయణమంటే రాముడు, సీతయని వెంటనే చెబుతాము
కాని ఎంతో త్యాగం పరిత్యాగం చేసిన వ్యక్తులను అంతగా పట్టించుకోమని
అందుకు ఉదాహరణగా సుమిత్ర, ఊర్మిళ అదిగాగల ఆడువారు
భరత లక్ష్మణులు ఈలా ఎందరోవారు చేసిన సేవలు ఉదాహరణా పూర్వకంగా
పూర్వగాథలను అపూర్వంగా విడమరచి మరీ వివరించారు అందు ముఖ్యంగా సుమిత్ర తన పుత్రులను
రాముని సేవకోసమే తాము పెంచామని రాజ్యం కోసం కాదని, మరి ఊర్మిళ
రామలక్ష్మణులు అడవికి వెళ్లువేళ తాను చిత్ర లేఖనంలో మునిగి
ఏ గది నుంచి వారు (రామలక్ష్మణసీతలు) అరణ్యవాసంకు వెళ్లారో తిరిగి వచ్చేవరకు అదే గదిలో
రాముని గాథలను స్ఫురింపచేసే చిత్రాలను చిత్రించి తన జనకుడైన జనకునికి పంపగోరి
పదునాలుగు వత్సరాలు ఏకవస్త్రమే ధరించి సర్వసౌకర్యాలను, నిద్రను త్యజించిన
పుణ్యవతి, త్యాగవతి అనురాగవతియని ఊర్మిళ గూర్చి ఎంతగానో స్వామి చెప్పటం జరిగింది.

క్రమ సంఖ్య: 429 ధారావాహిక సంఖ్య: 7125

ఇందుగలడందులేడను సందేహము వలదన్న ప్రహ్లాదుని ప్రవచనం వమ్ముకాలేదు
పర్తినాథుని పద ప్రవాహం నాలో ఆవాహనమై అది ప్రహ్లాద ప్రక్రియగా
అది నాకున్నూ అనుభవమే భక్తులందరికిన్నీ అది ప్రత్యక్షానుభవం
సాయి ఎక్కడ ఉన్నా తలచగానే తరలివచ్చి మన ఆపదలు ఆ పదాలు ఇచ్చి తీర్చి తరలిపోతాడు సాయి.

క్రమ సంఖ్య: 430 ధారావాహిక సంఖ్య: 7126

★ ఆ పర్తి ప్రభు ప్రశాంతినిలయ ప్రాంగణంలో
ఆధ్యాత్మిక గంగ పరువంగ పొంగంగ
ఆ గంగ గంగోత్రి గంగకన్నా పవిత్రంగ
ఆ ఆకాశగంగకు ప్రతిగంగకు నిలువంగ గలదని ఘంటాపదంగ పలుకగోరుతున్నా.

క్రమ సంఖ్య: 431 ధారావాహిక సంఖ్య: 7127

సాయి ఓ అద్భుతం ఆయన అవనిలో అవతరించటమే అసలు అద్భుతం
సాయి మనమధ్య మధ్య మధ్యమనుట మధ్యగానే అగుపించినా అది యదార్థం కదా!
సాయి పదార్థం కాదు, సాయి పద అర్థం కన్నా పరమార్థంఆయనీభువిపైన వెలయుటం
సాయి నడయాడే దేవునిగా వారితో మనం నడుస్తున్నవారిగా ఉండటమూ అద్భుతమే.

క్రమ సంఖ్య: 432 ధారావాహిక సంఖ్య: 7128

శ్రీ రామకృష్ణ పరమహంస చెప్పిన విధంగా పేడ పురుగును పీడ నుండి తప్పించి
మరి ఎక్కడపెట్టినా అది పద్మం కావచ్చు మరో మకరందంగల సుమం కావచ్చు
ఆ పేడ పురుగును పెడితే అదిగిలగిలా కొట్టుకొంటుంది
పేడ పురుగుకు పేడే రుచి తాడోపేడో అది అక్కడే ఉంటుంది
అడిగినా! అడక్కపోయినా దాని నివాసం అదే అది భ్రమరం కాదు కదా!
సత్యసాయి సీతకోకచిలుకలా ఆధ్యాత్మిక మకరందం గ్రోలుటే ఆయన అలవాటు
మరి నకిలీసాయి పేడపురుగు పెడబొబ్బలెన్ని పెట్టినా, పెడదారి చెడుదారి పట్టుటే వారికిష్టం అనుకొంటా
మంచి మాట, మంచి పాట, మంచిబాట నకిలీసాయికి నచ్చదా?
అనుకరణలు అనుసరణీయం కాదు కదా! అవి అవమానాలమేగులుస్తాయి.



క్రమ సంఖ్య: 433 ధారావాహిక సంఖ్య: 7129

స్వామి ఈ ఉగాదినాడు ప్రకటించారు, చెన్నపట్టణ వాసుల గొంతు తడుపుటకు
వారికి వారినందీయ స్వచ్ఛజలం స్వఛ్ఛందంగా
సాయి సంకల్పించిన ఆ చందం ఆ అందం
ఆ జలాలు జలపాతవేగంగా వెళ్లుటకు సాయి ప్రణాళికలు ప్రవేశపెట్టారు.

క్రమ సంఖ్య: 434 ధారావాహిక సంఖ్య: 7130

సాయి సత్యసాయి సత్యంగా వాయువేగమనోవేగం మనసు మాన్యంగా మాననీయంగా
పని చేయించగల పరమేశుడు, పరమఈశుడు, మహేశుడు మానవాకార మాధవుడు
ఈ భువికి దివి నుండి ఆవిర్భవించిన దైవం మానుషరూపేణా అన్నదానికి ప్రతీక
అందుకే సాయి సమకాలీనులంగా ఉండటం మన అదృష్టం కూడ.

క్రమ సంఖ్య: 435 ధారావాహిక సంఖ్య: 7131

భగవాన్ సాయి భగ భగ మండే సాయి కాడు, ఆయనో మంచు గడ్డ, మంచి బిడ్డ
ఆ మంచుగడ్డపై నిప్పులు ఎన్ని వేసినా ఆ నిప్పులు చల్లారాల్సిందే కాని మంచుగడ్డ వేడెక్కని రీతి
సాయి సంస్థానంలో మంచి వారు, ముంచేవారు ఉన్నా సాయి అందరిని ఆదరిస్తారు
వారి మంచి చెడులు శ్రీవారికి అంటవు మంటల్లో మంచి గంధపు కట్టెలు వేసినా పనికిరాని తుమ్మకట్టెలు వేసినా
అగ్ని అన్నిటినీ సమంగా స్వీకరిస్తుంది ఆలానే మన సాయి నాధులున్నూ
ఆయా వ్యక్తుల మంచి చెడులుగాక అగ్నిలా స్వఛ్ఛం నిశ్చలమై వహిస్తారు ఆపై దయనూ చూపుతారు.

క్రమ సంఖ్య: 436 ధారావాహిక సంఖ్య: 7132

★ పుట్టపర్తి భక్తులకు ఆశ్రయమే కాదు ఆశ్రమం కూడ ఆ ఆశ్రయం
సమాశ్రయం సైతం
పుట్టపర్తి పట్టుమని పట్టపగలు అర్థరాత్రి కూడ ఆధ్యాత్మిక
అర్థాలకు ఆటపట్టు
పుట్టపర్తి పట్టు విడుపుల పట్టణము, పల్లెకూడ
పుట్టపర్తి నేడు ప్రపంచానికే పట్టుగల ఆధ్యాత్మిక కేంద్రం.

కమ సంఖ్య: 437 ధారావాహిక సంఖ్య: 7133

★ సాయిరామానుజుడు కాడు రాయంచ
సాయి ప్రయోజకుడు పరివ్రాజకుడు
సాయి అమాయకుడు కాడు అమరభావాల భావకుడు
సాయి యోగికాని, నియోగి కాదు పర్తిప్రభు ప్రయోగి.

క్రమ సంఖ్య: 438 ధారావాహిక సంఖ్య: 7134

మంచి తరుణం మించిన దొరకదు! ఏమాతరుణం? ఎక్కడా తరుణం?
ఎప్పుడా తరుణం?
ఎక్కడో ఎందుకు? ఎప్పుడో ఎందుకు? ఇప్పుడే వచ్చెను ఆ తరుణం
అదే ఆ తరుణం ఈ తరుణం అది ఒకే తరుణం
వితరణల విక్రముడు సత్యసాయిని దర్శించుకొని
ఆ తరుణాన్ని నేడే ఈనాడే ఈ క్షణమే సద్వినియోగం చేసుకో
ఆపై ఆయన అనుగ్రహం తక్షణం పొంది తరించమంటున్నా!

క్రమ సంఖ్య: 439 ధారావాహిక సంఖ్య: 7135

★ నాకు, న్యాయానికి కలదు అవినాభావ సంబంధం అదో అద్భుతబంధం
నా న్యాయం నాకు న్యాయం అది సత్యసాయికి సాష్టాంగపడుటే ఆ న్యాయం
నా న్యాయం న్యాయానికి న్యాయంగా నేస్తం ఆ నేస్తం ఎవరు?
ఇంకెవరు సత్యసాయియే ఆ నేస్తం
నాకు న్యాయం ముఖ్యంగాని అన్యం ముఖ్యం కాదు అన్యోన్యం ముఖ్యం
నాకు అన్యోన్య అనన్యం అందిస్తున్న సాయి నా న్యాయం.



క్రమ సంఖ్య: 440 ధారావాహిక సంఖ్య: 7136

వెలుగునీడలు, కలిమిలేములు కలకాలం కలిసుండవు
వెలుగు వెంటనీడ, నీడ వెంట వెలుగు వెన్నాడుతూనే ఉంటాయి
వెలుగు వేళ కలిమిలేమికి ఏమి మిగులును?
కలిమి కలవారి సొత్తని, లేమిలేనివారి సొత్తని భావించటం భావ్యం కాదు
వెలుగునీడలు, కలిమిలేములు ఏమీ చేయలేకుంటున్నాయి సాయిని
ఆయన అందించే మమతలు, మహిమలకు, వెలుగునీడలు,
కలిమిలేములు కలికానికి కూడ కానరావు వాటిది కల కల్లఔతుంది.

క్రమ సంఖ్య: 441 ధారావాహిక సంఖ్య: 7137

మమకారానికి, మమతల ఆకారానికి, మహిమల ప్రాకారానికి
శ్రీకారం చుట్టినవారు భగవాన్ శ్రీ సత్యసాయి నిత్యసాయియై
ఓంకారానికి ఓనమాలు ఆనవాలు పట్టలేని విధంగా దిద్ది
దిద్దుబాటు, నగుబాటు లేకుండా బాబా మనం చేసిఉన్న పొరపాటులు
సరిదిద్దుతున్నారు.

క్రమ సంఖ్య: 442 ధారావాహిక సంఖ్య: 7138

పుష్పగుచ్ఛంగా, పురుష సూక్తంగా పర్తినాధుల పరీవాహకగానంగా
నిత్యనైమిత్తిక ఆధ్యాత్మిక గాత్రగానం గోచరింప, వినిపింపపాటుబడే
పర్తినాధులు ధన్యులు
పర్తికి ఆ నాధునికి సామాన్యులు అసమాన్యులు అనే వ్యత్యాసం లేక
వ్యవహరించే ప్రస్థాయి సాయి
అందుకే ఆయన అకలంక అధ్వితీయ అపురూప అద్భుత వ్యక్తిగా
మనుచున్నారు.

క్రమ సంఖ్య: 443 ధారావాహిక సంఖ్య: 7139

★ ప్రసంగంకన్నా ప్రసవం పవిత్రం, ప్రసవం కన్నా ప్రణవం ప్రాణం
ప్రణవంకన్నా పర్తిప్రభు మరెంతో పవిత్రం, విచిత్రం
ప్రణవం కన్నా పర్తినాధుని పరిచయం ప్రపంచంలో మిన్న అన్నా అన్న
ప్రమేయం పర్తినాధునితో ప్రమోదం ప్రమాదరహితం అది ప్రణవ
ప్రణయ పరిణయ ప్రమాణం.

క్రమ సంఖ్య: 444 ధారావాహిక సంఖ్య: 7140

★ సాయి పరశురాములు కాదు అపర పరశురాములు కాదు
సాయి ఆధ్యాత్మిక అంపశయ్యపై పరుండి
సాయికి స్వచ్ఛంద ఆధ్యాత్మికమరణం ఎపుడురాదు
సాయి మనందరిని ఆధ్యాత్మిక అధిపతులుగా చేసేవరకు మరణించరు
సాయి ఇచ్ఛానుసారంగా మనకు అత్యుత్తమ ఆధ్యాత్మికం అబ్బటం
అబ్బురం అది జరుగును అందుకే
సాయికి స్వచ్ఛంద మరణం కావాలన్నా ఆయనకు ఆ అదృష్టం లేదు
రాదు రాకూడదన్నదే నా అభీష్టం.

క్రమ సంఖ్య: 445 ధారావాహిక సంఖ్య: 7141

కొందరి జాతకం పాతకంతో ప్రారంభం ఔతుంది
సత్యసాయి వారి జాతకం ప్రణవం ప్రవిత్రతలతో ప్రారంభమై
ప్రశ్నించ వీలులేని ప్రాభవంతో పరుగులుపెడుతున్నది పర్తినాధుని ప్రభవం
అందుకే సాయి జాతకం జాతిస్మరణంగాగాక జాతిస్వ జాతిస్వగానే
సాగుతోంది.

క్రమ సంఖ్య: 446 ధారావాహిక సంఖ్య: 7142

★ సత్యసాయికున్న ఆస్తులు, ఆప్తులు, భక్తులే అవే వారి శక్తులు
సత్యసాయివి దైవశక్తులు, దివ్యశక్తులు, దేదీప్య శక్తులు ఉక్తులు
సత్యసాయివి మమతల శక్తులేగాని మతశక్తులు కావు
సత్యసాయిది సౌమనస్త్వంతోసాగే సాగరతీరంలా అంతులేని
సోదరభావం బాబాది.

క్రమ సంఖ్య: 447 ధారావాహిక సంఖ్య: 7143

సత్యసాయిలా వారెవ్వా, నీరివ్వగలవారెవరున్నారు?
ఉన్నారన్న ఉట్టిది ఉట్టికెగరలేని మనం ఉర్వివిడచి
స్వర్గానికి ఎగిరినట్టు కాదా? అది ఒట్టు బెట్టు కాదు
చెట్టు కాదు కాయలందుకోవటానికి, నీటిబొట్టు దుర్లభమౌతున్న
ఈ రోజుల్లో.



క్రమ సంఖ్య : 448 ధారావాహిక సంఖ్య : 7144

సాయితో నా బంధం అది గాంధర్వబంధం, ఆ సంబంధం
అది గాంధారీ గర్వభంగం కాదు సర్వశృంగభంగం అతకన్నా కాదు
మా బంధం మాన్యబంధం మానవాతీతబంధం, మధురబందం
మాది ఆధ్యాత్మిక ఆప్యాయతల అపురూపబంధం, అది అమర సంబంధం.

క్రమ సంఖ్య : 449 ధారావాహిక సంఖ్య : 7145

నా భాష నే మాటలాడే భాష నా మాతృభాష, నేనేర్చిన భాష
అది భాషలకు ఆ భాషల భావాలకు బాబా ప్రసాదించిన ఆ భాష
సాయి సాహిత్యం సాగించుటకే అలవాటుపడిన భాష, ఆ భాషలకు
భేషజం లేని భాష నా భాష
అది ఆప్యాయతల భాషలోని ఆ అక్షరాలు, పదాలు, వాక్యాలు, వ్యాఖ్యానాలు
లేని మరో వ్యాసంగములేని
స్వచ్ఛ, స్వేచ్ఛా విహంగం నా భాష, ఈ భాషకు గోషా లేదు, గోషలేని
భాష నా భాష
ఇది అన్యోన్య అనూహ్య అన్యతంకాని భాష, అమృత భాష సాయి
సాహిత్యానికే పరిమితం అయిన పవిత్ర భాష.

క్రమ సంఖ్య : 450 ధారావాహిక సంఖ్య : 7146

★ సాయి వచనాలు వచించటాలు, ప్రవచనాలు నాకు కవచం
సాయి వాక్రుచ్చిన వేళ వేళతప్పకుండా తప్పక సాగించే పవితదినాల
ప్రవచనం
సాయి ఉద్గోచించే, ఉద్బోధించే ప్రతి వచనం అపతిహతంగా
అనుపమమానంగా
సాయి ఉపమానాలు ఉపమేయాలు అమేయాలై మేరుపర్వతాలై
మేలిమినే ఎంచి వచించే సాయికి సాష్టాంగం.

క్రమ సంఖ్య : 451 ధారావాహిక సంఖ్య : 7147

★ తరువుకు కాయ కష్టమా? తల్లికి పిల్లకాయ కష్టమా?
బాబాకు భక్తులు కష్టమా? బాబాకు భజనలు కష్టమా?
సత్యసాయికి విబూది సృష్టికష్టమా? సత్యసాయికి ప్రవచనంకష్టమా?
సాయికి కాషాయం ఇష్టమా? కష్టమా? సాయికి దర్శనందుర్లభమా?
కష్టమా?

క్రమ సంఖ్య: 452 ధారావాహిక సంఖ్య: 7148

★ సాయి సాహిత్య సిరి సిరిసిరి మువ్వగా, సరిసరి సంగీతంగా
సరిగమపదని సరిసరి సరసంగా, నవరసంగాగాని నీరసంగాగాక
సాయి సాహిత్యం గిరిగా, గురిగా, హరిగా, విరిగా విరబూయించి
సాయి సాహిత్యం మూడు పూవులు, ఆరు కాయలుగా కాపించే తోటమాలిని నేను.

క్రమ సంఖ్య: 453 ధారావాహిక సంఖ్య: 7149

రామ కాని రమ కాదు నా ధ్యేయం, రామరామ ఇది నిజం
రమ ముఖ్యమేగాని ఆమెస్థానం ద్వితీయంగాని అద్వితీయం కాదు నా భావనలో, బాధ్యతలో
రమ రామలతో పాటు నేడు అనగ అయిదారేండ్ల నుండి నేను
సాయిరామ సంస్థానంలో చేరిన నాకు సత్యసాయియే ముఖ్యం, సఖ్యం, ప్రాముఖ్యం ప్రాణం.

క్రమ సంఖ్య: 454 ధారావాహిక సంఖ్య: 7150

★ నేను వృద్ధుణ్ణి కాని, ఆధ్యాత్మికం విరబూసిన యవ్వనుణ్ణి
ఎవ్వరికి ఎందున ఆధ్యాత్మికంలో తీసిపోని యువకుణ్ణి
సాయి సాహిత్యపంట పండిస్తున్న కర్షకుణ్ణి
సాయి సాహిత్య కన్యకు కావలసిన కావలియున్న తగిన వరుణ్ణి
బాబా భాషతో బాణాలు సంధించగల వీరుణ్ణి
దానగుణంలో సాయిలా సాహిత్య దానంలో దానకర్ణుణ్ణి.

క్రమ సంఖ్య: 455 ధారావాహిక సంఖ్య: 7151

సాయిగాలి సాగాలి సవివరంగా సాగే ఆ గాలి ఆగక సాగాలి అది సుగాలి కాని, సుడిగాలి, వడగాలి కాదు
ఆ ఊసులు ఊగాలి ఊరేగాలి, తెగాలి అనుకొనే వారికి
తేరగా రాని ఆ గాలి ఆగాలి అనుకొనే వారి కోర్కెలు విరగాలి
ఆ విరిగాలి, వేడిగాలి కాకుండా చల్లనిగాలిగా, చిరుగాలిగా చిగురించాలి.



క్రమ సంఖ్య : 456 ధారావాహిక సంఖ్య : 7152

కొందరు స్వాములు, బాబాలు నేరుగా నేరములు చేస్తున్నారు
మరికొందరు స్వాములు బాబాలు నేరములు చేయరు, బీరములు పలుకరు, ఉలుకరు
అట్టివారలు గట్టివారలు కాకున్నా నష్టముండదు, ముదనష్టపు స్వాములకన్నా
కాని సత్యసాయి నేరములు చేయరు బీరములుండవు
మౌనంగా, మాననీయంగా, మానవకోటికి కోటివిధాల ఉపయోగపడే
యోగులైనవారిలో సత్యసాయి ప్రథములు, ప్రదమగణాలు, ప్రథమ గుణాలు వారినంటే ఉంటాయి.

క్రమ సంఖ్య: 457 ధారావాహిక సంఖ్య: 7153

సాయి ఆధ్యాత్మికం అదిరింది, కుదిరింది కుదురుగా
ముముక్షువుగా ముదిరింది, బెదిరింది లేదు ఎవరికీ ఎన్నడూ
సాయి కల చెదిరింది కాదు, కలత చెందిందీ కాదు, అది కల్లకాలేదు డొల్ల కాలేదు
కలలోని కావ్యము కాలేదు, కాంచన చేలాంచల చిద్విలాస సద్వినియోగ యోగంగా ప్రయోగంగా ఫలిఢవిల్లింది పర్తిలో.

క్రమ సంఖ్య: 458 ధారావాహిక సంఖ్య: 7154

ఎండవేడి వాడి వేడెక్కేకొలది రోహిణికి చేరువైతున్న తరుణంలో
రొప్పుతూ, రోదిస్తూ రోహిణి గడిచేదెట్లని తిట్లు తిడుతూ
ప్రభుత్వాలు, పంచాయితీలు పంచాయితీ బెట్టినా దాహం తీరనివేళ
మన ప్రజగుండె చెరువై మరణానికి చేరువైతున్న ప్రమాదపరిస్థితిలో సత్యసాయి
జనులకు జలమందించి దీనులకే కాక ధనవంతులకు సైతం
గొంతు తడపడానికి తలపడ్డం, చెరువులు నిండుకొన్నా, నిండు మనసుతో ముందుకు రావటం అందరికి అచ్చెరువు ఆశ్చర్యం కలిగించాయి.

క్రమ సంఖ్య: 459 ధారావాహిక సంఖ్య: 7155

★ ఆధ్యాత్మికం మరణించువేళ ఆ ఆ ఆధ్యాత్మికానికి అమృతం త్రాగించి
ఆధ్యాత్మికాన్ని చిరంజీవి చేయించిన సత్యసాయి అభినందనీయులు
ఆధ్యాత్మికం మనుగడ గడబిడ కాబోతున్న తరుణంలో దానికి
తోరణం కట్టి
ఆధ్యాత్మికం అంతం కాకుండా అనంతంగా సాగాలని కల్యాణం,
గావించిన ఆధ్యాత్మిక కాపరి పర్తిసాయి.

క్రమ సంఖ్య: 460 ధారావాహిక సంఖ్య: 7156

మస్తకానికి, పుస్తకానికి మధ్యదూరం మూడు జానలు అవి జారుడు
మెట్లు కాదు, జాతకపు కథలు కావు
జానెడు పొట్టకోసం పొట్టకూటికి వెట్టిచాకిరి చేయను
మస్తక పుస్తక కాలకేళిలో సమస్త సాయిసాహిత్యం సంక్షిప్తంచేసి
సంక్లిష్టంగానున్న ఈ సాహిత్యసమస్యకు ఓ జవాబు, ఈ జాబుతో
తొలిజాము ప్రొద్దువేళ పరిష్కరించేశాను.

క్రమ సంఖ్య: 461 ధారావాహిక సంఖ్య: 7157

సిరికించెప్పడు శంకుచక్రగదాయుగమున చేదోయి సందింపరు
అన్నారు గజేంద్రమోక్షంలో పోతన, ఆలానే భక్తుల పిలుపు పిలవంగానే
సాయిన్నీ సాయముచేయ చేయినందించుటకు వెనుకాడరు
వెనుకటి శ్రీహరిలా నేటి సాయిహరిన్ని మరిన్ని విధాల ముందు
కురుకుతారు గాని.

క్రమ సంఖ్య: 462 ధారావాహిక సంఖ్య: 7158

★ కొందరికి ఆహారం ముఖ్యం, మరికొందరికి ఆహార్యం ముఖ్యం
ఇంకొందరికి పూలహారం ముఖ్యం, పూజలు ముఖ్యం
కాని సాయికి సాయములే ముఖ్యం అదే ఆయనకు ప్రాముఖ్యం
శ్రీవారికి ఉదయసంధ్యలు భజనలు ముఖ్యం, మమతలు ముఖ్యం,
మహిమలు ముఖ్యం, ఆయనది సర్వేశ్వర సఖ్యం.



క్రమ సంఖ్య: 463 ధారావాహిక సంఖ్య: 7159

★ ఆధ్యాత్మికానికి ఆయువు ఇంతని ఉండదు, ఎంతన్నది ఎవరికి తెలుసు?
ఆసాములకైతే నూరని, ఫలానా ఊరని ఊరించవచ్చు
ఆధ్యాత్మికంకు టంకాలు, ఆటంకాలు అవరోధాలు లేవు
ఆధ్యాత్మికం మనలో మనతో కలిసి మెలిసి మనవలసిన ఓ క్రియ
ఆ ప్రక్రియకు ప్రాణముండదు, ప్రాముఖ్యమే దానికి ప్రాణం
ఆయా కాలాల్లో ఆయావ్యక్తుల వ్యవస్థలపై అది ఆధారపడి ఉండేదే
ఆధ్యాత్మికం
ఆధ్యాత్మికానికి ఆయస్సు, యశస్సు, వయస్సు వైభవంగా ఆధ్యాత్మికం
వైదికంగా
ఆ ఆధ్యాత్మికాధిపతి సత్యసాయి సమకూర్చటం సముచితం మరియు
సమున్నతాశయం.

క్రమ సంఖ్య: 464 ధారావాహిక సంఖ్య: 7160

అత్తరువుకు ఉత్తరువులీయవలెనా? సువాసనలు అందించవలెనని?
అది వద్దన్నా ముద్దన్నా దానికి సువాసనలు విరజిమ్మటమే అది అసలే
అత్తరువు కదా! దాని అసలు సహజ గుణం సువాసనలు
విడుదల చేయటమే
అట్టి అత్తరవుకు తత్తరపాటులేల? ఉత్తరువులేల? సువాసనల విషయంలో
అదేరీతి సత్యసాయిని సాయములు చేయమని అర్థించవలెనా?
అని అడుగక్కరలేదు సూర్యుని వెలుగు, చంద్రుని వెన్నెల కురిపించమని
అడుగవలెనా?
అది సాయిని మహిమలు, మమతలు ప్రదర్శించ ప్రాధేయపడవలెనా?
విధిగా విధేయతతో
అక్కరలేదే! అది సహజగుణం సహజ కవచకుండలాల కర్ణుని
దానంచేయ అడుగవలెనా?
అయ్యో! అందుకే అత్తరవుకు వాసనలీయమని ఉత్తరువులు, సాయిని
సాయములు చేయమని అర్థింపులు అవసరం లేదు అంటున్నా!

క్రమ సంఖ్య: 465 ధారావాహిక సంఖ్య: 7161

అలలు లేని అంబోధి, కలలు లేని, రాని రాత్రి ఉండునా?
ఉన్నవన్న అది యదార్థం కాదు కదా!
అలానే సాయి సాయములు చేయుట ఆపివేసెనన్నది కూడ
అంతటి పోలిక సాయి విషయంలో తప్పుకాదనుకుంటా.

క్రమ సంఖ్య: 466 ధారావాహిక సంఖ్య: 7162

★ ఆధ్యాత్మికానికి అత్యవసరం ఉండదు అది నిత్యావసరం,
నిరుపమ అవసరం
ఆధ్యాత్మికం ఆటలు కాదు, మాటలు కాదు, అది ఆత్మపర అవసరం
ఆధ్యాత్మికం అపురూపమైనది వ్యక్తిగతమైనది కాని
వ్యవస్థాపకమైనది కాదు
ఆధ్యాత్మికంకు అంతస్తులుండవు, ఆస్తులుండవు, పస్తులుండవు పర్తి
ప్రభువుకు ప్రియమైనది ఆధ్యాత్మిక భావనే అదే నాకు బాబాదీవనం.

క్రమ సంఖ్య: 467 ధారావాహిక సంఖ్య: 7163

కుప్పించి, రప్పించి, మెప్పించి, ఒప్పించి, తెప్పించి కాదన్నవేళ తప్పించి
కొండొకచో చొప్పించి, రొప్పించి, ఆపై అక్షరాలను అక్షరాల శిల్పించి
ఒక అత్యాధునిక సాక్షతాసాక్షములు అక్కరలేని శిల్పానికి ప్రాణప్రతిష్ట
ప్రతిష్టాకరంగా
శ్రీకరంగాగాని భీకరంగాగాక ఓంకార ఆకారంగా అక్షయంగా
అక్షరాలను అద్ది
ఆధ్యాత్మికమే అందుకు తార్కాణం చేసి చేశాను అక్షరబొమ్మను
సాయి అమ్మను
అది సాదృశ్యం లేని అమ్మ ఆకారమైతే అక్షరం అక్షయమై ఆకాశమై
అఖండమై వెలుగుతుంది.

క్రమ సంఖ్య: 468 ధారావాహిక సంఖ్య: 7164

★ దైవికమైనది దివ్యమైనది వసుదైకమైనది పర్తి
ఈ వసుంధరలో విశిష్టమైనది పవిత్రమైనది పర్తి
దైవం మానుషరూపేణా సాయిరూపంలో వెలసిన వెలలేని తావు పర్తి
ప్రగాఢవిశ్వాసంతో ఆధ్యాత్మికంను అలరింపచేస్తున్న విభుని గ్రామం పర్తి.



క్రమ సంఖ్య: 469 ధారావాహిక సంఖ్య: 7165

★ ఆరాధనకు విలువైనది, నెలవైనది, కొలువైనది, కోవెలైనది నాకు పుట్టపర్తి
ఆధ్యాత్మిక ఆలవాలమైనది, అపురూప స్వరూప సర్వసర్వేశ్వరనిలయమైనది
పుట్టపర్తి
ఆదర్శాలకు ఆనందాలకు ఆప్యాయతలకు ఆణిముత్య ప్రదేశం పుట్టపర్తి
ఆశ్చర్యం పాక్ పశ్చిమాలను ఏకం చేసిన ఏకైక తావైన ప్రశాంతినిలయం
పుట్టపర్తి.

క్రమ సంఖ్య: 470 ధారావాహిక సంఖ్య: 7166

కన్ను తెరిస్తే జననం, కన్ను మూస్తే మరణం
కన్ను మూసినవేళ కాటికి పంపంటం ప్రథమ క్రియ
దహనం ద్వితీయ క్రియ దశాహం తృతీయ క్రియ ఆపై మరచిపోవటం
ఆఖరి క్రియ ఇట్టి జీవితాలు మనవి సాధారణంగా
కానీ చనిపోయినా బ్రతికే ఉంటారు అట్టివారు, వారు చేసిన మంచి
కార్యాలే వారిని జీవులుగా చేస్తాయి అట్టివారిలో ప్రథములు సాయి.

క్రమ సంఖ్య: 471 ధారావాహిక సంఖ్య: 7167

వనరుహలోచన వనరైన ఆ సులోచనుడు సాయిలోచనడు
మందికి కాన్పించనివి తన అంతచ్ఛక్షువులతో వీక్షించి
భక్తులు భక్షింపబడకుండా రక్షించే రక్షకుడు భగవాన్ సత్యసాయి
నేరములు, బీరములు, ఆయవారములు ఏ వారమున చేయని
చేయి సాయి చేయి.

క్రమ సంఖ్య: 472 ధారావాహిక సంఖ్య: 7168

సాదాసీదా మనిషి కాడు సాయిని సోదా చేయటానికి
చేదా! ఆ హోదా! ఎవరికైనా అది బీదాబిక్కిలకు ఆయన చేస్తున్న సేవలు
ఆదాయంలేని వారికి అది ఆదాగా ఆదరణగా ఆయన సాగిస్తున్నది,
చేస్తున్నది, కాదా! అది మరియాద!
మీదా! మాదా! అది అందరిది గదా! అందుకే ఆయన పాదాలకు
నా పదాల ద్వారా అభినందిస్తున్నా!

క్రమ సంఖ్య: 473 ధారావాహిక సంఖ్య: 7169

★ భార్యాకార్యక్రమంతో సంతుకు శ్రీకారమైతే
బాబా కార్యక్రమం సంతసానికి శ్రీకారం
బాబా భజనల కార్యక్రమం ఆ నామస్మరణ జన్మరాహిత్యంకు పునాది
బాబా సేవాశుశ్రుషల నేపథ్యం అది అనవద్యం పద్య గద్య రచనలకన్నా అధికం.

క్రమ సంఖ్య: 474 ధారావాహిక సంఖ్య: 7170

★ సరిగమపదని సప్తస్వరసర్వేశ్వరుడు సాయి
సరివారికి సప్తవిధాల సాయములు చేస్తున్న సర్వేశ్వరుడు సాయి
సరియైన సమయంలో విద్య, వైద్యం, జలం, గృహం, వస్త్రం, అన్నం, ఆధ్యాత్మికం అందిస్తున్న అధినాయకుడు సాయి
సరియన్నా, కాదన్నా అందరికి అందుబాటుననుంటున్న మానవాకార మాధవుడు భగవాన్ సత్యసాయి.

క్రమ సంఖ్య: 475 ధారావాహిక సంఖ్య: 7171

★ ముముక్షువులకు ముముక్షము మోదుటే సమోదు చేస్తారు బాబా
ముముక్షం ముమ్మరంగా ముమ్మాటికి ముప్పొద్దుల ముప్పిరిగొనేలా చేయటం ముదావహం
ముముక్షానికి ముద్దుముద్దుగా ముద్దరవేసి మద్దెలమ్రోత మ్రోగిస్తున్న సాయి
ముముక్షమే తన తపనల గవాక్షంగా అందరి సమక్షంలో ప్రకటించిన ముముక్షువు సత్యసాయి.

క్రమ సంఖ్య: 476 ధారావాహిక సంఖ్య: 7172

గంగాయమునలలోని జలాలు ఒక్కటే, కాని రంగు, రుచి పవిత్రలు వేరువేరు
మనుజులలో రుధిరమొక్కటే అధరముల మధురిమ ఒక్కటే
కాని ఆ రక్తంలోని నాణ్యత మహిమలు, మమతలు, ప్రేమలు అవి వేరు వేరు
సాయిరక్తము, మనరక్తం వర్ణమునకు ఒక్కటే కావచ్చు
కాని ఆయనరక్తం రిక్తంకాదు, సాయములలో సంయుక్తంగా చరిస్తుంది, సంచరిస్తుంది
మనరక్తం మునిరక్తం కాదు, ఆయనది ఆమనిరక్తం ఆధ్యాత్మికపాళ్ళగల రక్తం.



క్రమ సంఖ్య: 477 ధారావాహిక సంఖ్య: 7173

సాయి పిలుపు నాకు తొలగించుకోలేని పలుపు ఆ వలపు నలుపు కాదు తెలుపు
తెలుపు తాను అది ఆధ్యాత్మిక పలుపని సలుపుట అది ఎరుగదని ఎరిగినవాణ్ణి
అని మనసు విరిగినవాణ్ణి అనుకోవద్దు అవి ఎవరైనా చెప్పినా వినుకోవద్దు
సాయి పిలుపే నాకు వలపు ఆ వలపే నను బంధించే పలుపు కావాలని నా పిలుపు.

క్రమ సంఖ్య: 478 ధారావాహిక సంఖ్య: 7174

★ మానవత్వం మంటకలిసినవేళ మంచి మంచుగా మారి చల్లదనాన్ని కలిగిస్తుంది
మా, మన నాన్న, నా నాన్న, నన్నాదుకొంటున్న నా అన్న సాయిఅన్న
మానవాతీత అతీత శక్తుల అధినేత సాయినేత సాయముల నేత కోత లేకుండా
మాతాసుతులకు పితలకు తాతలకు జామాతలకు భూమాతలకు భూజాతలకు సత్యసాయి ఆదరణలే అత్యంత కీలకం.

క్రమ సంఖ్య: 479 ధారావాహిక సంఖ్య: 7175

సత్యహరిశ్చంద్రుడు సత్యంకోసం తను తనభార్యాబిడ్డలను ఆహుతి చేసుకొన వెరువలేదు
సత్యసాయిబాబా సత్యాన్వేషణలో సాహిత్యాన్వేషణలో సర్వం త్యాగం చేస్తున్న సాధకుడు
సత్యహరిశ్చంద్రుని కీర్తి చంద్రికలు నేటికి తరుగక, ఒరుగక ఒరులెవరికి తలవంచని ఇంద్రికలుగా
ఇంద్రియాలను జయించి జయభేరి మ్రోగించినవాడు
సత్యసాయిన్ని సత్యాన్వేషణలో పరిస్థితులకు అనుగుణంగా అది సాధిస్తున్న సాధకుడు శోధకుడు భగవాన్ సత్యసాయి.

క్రమ సంఖ్య: 480 ధారావాహిక సంఖ్య: 7176

★ఆధ్యాత్మికానికి అనాదినుండి పునాది ఋషులే
ఆదినుండి వ్యవసాయానికి పునాది భూమి, నీరు, విత్తనం
ఆర్యులు కార్యశూరులు కార్యోన్ముఖులు, కార్య సఫలీకృతులు
ఆదాయవ్యయాలకు ఆవశ్యం అవసరం సాయిలా సాయములు చేస్తే
ఖర్చు లెక్కల ఖాతా ఖతం చేయవచ్చు.

క్రమ సంఖ్య: 481 ధారావాహిక సంఖ్య: 7177

★ఆర్యావర్తం ఆర్యులది ఆర్యసూర్యులది ఆర్యమౌర్యులది
ఆర్యా అది ఆర్యవీర్యంతో విర్రవీగుట కాదు, వెర్రి బాగులాటకాదు
ఆర్య సంప్రదాయం కార్యసాధనే సత్యసాయిలా సతతం
ఆర్యులు విధివశాన ఒకింత వారి కార్యాలు సడలినా, వెడలినా అది
ఎన్నటికి వృథా కాదు.

క్రమ సంఖ్య: 482 ధారావాహిక సంఖ్య: 7178

పూలదండకు దారం ఆధారం, ఆ దారంకు పూలు దూరమైతే
ఔతాయి చిద్రం
బాబాపై ప్రేమకు భక్తే ఆధారం అది భుక్తిగామారితే పెరుగుతుంది దూరం
సత్యసాయి ప్రేమకు పాత్రుడవు కావాలంటే నీకు నచ్చినవిధంగా
ఆయనకు చేయి సేవ
అపుడు ఆయన ప్రేమ కాదు దూరం కాదది మోయలేని దూలం ఆపై
అది ఔతుంది సాయి దుకూలం.

క్రమ సంఖ్య: 483 ధారావాహిక సంఖ్య: 7179

★ప్రాచీన ఋషులు, ప్రాచీన సంప్రదాయాలు, ప్రాచీన కట్టడాలు
పాచిబట్టి ఒట్టి పోయాయనే భావనలలోనున్న ఈ తరుణంలో
ప్రాచీన ఋషిపుంగవుడు సత్యసాయి ప్రాచీనాలకు ప్రాముఖ్యం
ముఖ్యంగా కలిగిస్తూ
పాతచింతకాయ పచ్చడి అనే వారికి కనువిప్పు కలిగించి
ప్రాచీనాలకే అధిక వైభోగం, సంభోగం, సంయోగం చేకూరుస్తూ
ప్రాచీన కళాఖండంగా ప్రాచ్యదేశాధినేత భగవాన్ సాయి వెన్నె తరుగని
ఖ్యాతితో వన్నెకెక్కుతున్నారు.



క్రమ సంఖ్య: 484 ధారావాహిక సంఖ్య: 7180

★ కళ్లు లేని గ్రుడ్డివాళ్లకు రాత్రి పగలు ఒక్కటే
కళ్లున్నవాళ్లకే రాత్రని, పగలని వ్యత్యాసం
కుళ్లున్న వాళ్లకి మంచిచెడులు ఒకే రీతి అదే వారినీతి
కాళ్లులేని వారికి సాయి సాయములే కీళ్లు, కాళ్లు, కళ్లు అవే పరవళ్లు.

క్రమ సంఖ్య: 485 ధారావాహిక సంఖ్య: 7181

★ సాయికి మమకారం నాపై ఎంతోకలదని కలకాలం అది అలా సాగాలని
సాయికి అందుకే నాపై సర్వాధికారాలు వారికి ధారాదత్తం చేస్తున్నా
సాయి నను ఉరకమన్నా, పాతాళానికైనా ఉరుకుతా ఉడతాభక్తిగా
సాయి నా ప్రాణం శరీరం మాత్రం నాది అవి రెండూ కలిస్తేనే నేనైనా
ఓ మనిషిని.

క్రమ సంఖ్య: 486 ధారావాహిక సంఖ్య: 7182

★ సాయి గుడి, బడి, ఒడిలో నా శిరమిడి ఆపై పాదముల తలబడి
సాయి ఆ వరమిడి ఆ ఒరవడిగా ఆ ఆరడితో ఉరవడిగా కరమిడి
సాయి నను తిలకించుటకు బిడియపడను ఎన్నడు అది ఉన్నతంగా
భావిస్తాను బాబా
సాయిరాముడు సాకేతరాముడు ఒక్కరే అన్న భావం నాలో పాతుకు
పోయింది పారిపోదు అది ఎవరు తరిమినా, తురిమినా ఉరిమినా!

క్రమ సంఖ్య: 487 ధారావాహిక సంఖ్య: 7183

రక్తపు కూడు, రిక్తపు అన్నమే ఔతుంది సంయుక్త సంక్షేమంగా మారితే
సాయి సేవాకార్యకర్తగా జీవితం సాగించాలని సాగుతున్న జీవితంకు
చరమగీతం పాడి
పాడియైన పావన దీవనల సాయి సాహిత్యం సాగిస్తూ సాగగలనని
సాయి పాదాల సాక్షిగా అందుకు సాయియే సాక్షీభూతంగా, భూత,
భవిష్యత్ వర్తమానాల్లోను నడుస్తానని నుడువగోరుతున్నా!

క్రమ సంఖ్య: 488 ధారావాహిక సంఖ్య: 7184

ప్రతి ప్రతిష్టంభనను అష్టదిగ్బంధనం చేసి
ఆది బంధనంబు అష్టావధానంలో అధిగమించి
సాయి సాగించే సాయములన్న సాధ్యా సాధ్యాలను లెక్కించక
సత్యసాయి సత్యమైన సాయములు చేసి ప్రతిష్టంభనలకు ప్రతిగా
ప్రతి పనిని ప్రతిష్టించి ప్రతిష్ట పెంచుకొంటున్నారు.

క్రమ సంఖ్య: 489 ధారావాహిక సంఖ్య: 7185

ఓ మార్జాలం, ఓ మూషికం, పారితోషికంగా పంచటం ఆపై
అవిపెంచటం కన్నా
ఓ ప్రణవంగా పర్తికెరటం ఎగసి ఎగసి నింగికి, నేలకు వారధిగా
ఆధ్యాత్మికనీరధి కావాలని
సాయిసారథి పార్థసారథిగా భారతసంగ్రామాన్ని గ్రామగ్రామాన్ని
సాగిస్తూ సాగిస్తూ ప్రణవసంప్రదాయాన్ని ఆధ్యాత్మిక ఆదాయంగా
అభివర్ణించటం అభినందనీయం.

క్రమ సంఖ్య: 490 ధారావాహిక సంఖ్య: 7186

★ శ్రమధారకన్నా ఆశ్రమధారమిన్న, మాటధారకన్నా మమతధారమిన్న,
మమతధారకన్నా మహిమధారమిన్న
ఆధ్యాత్మికధారకన్నా అమృతధారమిన్న, అమృతధారకన్న అమితధార
మరి లేదన్నా!
పర్తిధారకన్న ప్రవర్తనాధారమిన్న ఆ ఆధార ధార అన్నింటికన్న మిన్న
సాయి సాగించే సాయముల ధార వర్షధారకన్నమిన్న, వర్షాధార
ధారకన్న సాయి అనుగ్రహధార మిన్న తక్కిన ధారలన్నీ సున్న.

క్రమ సంఖ్య: 491 ధారావాహిక సంఖ్య: 7187

★ బుద్ధి బద్ధకించగ అదే బుద్ధిగడ్డితిన్నది ఆపైనే ఆ బుద్ధి శుద్ధియైనది
బుద్ధి బాబాను చూడాలని బద్ధకాన్ని బయటకుపంపి బయలుదేరింది
బుద్ధిని బద్ధవిరోధిగా ఎంచి బుద్ధికి బుద్ధివచ్చే విధం విచారించి
బుద్ధి బాబాను బద్ధకించగుండా చూడంగా చూడాల్సింది బుద్ధే.



క్రమ సంఖ్య: 492 ధారావాహిక సంఖ్య: 7188

ఖచ్చితంగా కుచ్చితం అనుకోకుంటే నిశ్చితార్థం బాబాతో నేడే ఈ ఏడే
ఈడేరిన నడయాడిన నవదంపతుల సంపదలు సందియంలేని విధంగా
వివిధ విధ విధానాలతో విర్రవీగక కుర్రకారులా కాలుదువ్వక రాళ్లు రువ్వక
ఆధ్యాత్మికవే ఆలంబనగా విలంబనగా వీచే వీచికలే గాని అవి
మరీచికలుగావు వారు యాచకులు కారంటున్నా!

క్రమ సంఖ్య: 493 ధారావాహిక సంఖ్య: 7189

★ అది ఆది నుండి గ్రామగ్రామం సంగ్రామం సాగిస్తున్నారు సత్యసాయి
అది ఆర్యావర్తాన ఆధ్యాత్మిక సంగ్రామంగా సంచలనం సృష్టిస్తోంది
అది నేడు అవనియంతా అల్లుకొని అందరిచేత వల్లె
అనిపించుకొంటోంది
అది అదిగో ఇదిగోగా గాక అది దిద్దిన ఆధ్యాత్మిక వ్యవస్థకు శ్రీకారం
చుట్టిన సాయి ధన్యులు.

క్రమ సంఖ్య: 494 ధారావాహిక సంఖ్య: 7190

అంగట్లో అన్నీ ఉంటాయి కాని మన ముంగిట్లోకి వచ్చినవే మనవి
అన్నదే నా మనవి
పుట్టపర్తిలో సాయి కొలువై ఉంటారు కాని ఆ కోవెలతో నీకు
సంబంధం లేకున్నా
నీవు సాయికి ఎట్లు చేరువౌదువు ఇట్లు అన్నానని ఆగ్రహించకు
ఆయన అనుగ్రహం ఆశిస్తే
సమగ్ర ప్రణాళికతో పర్తికి వెడలి వారి సేవాకార్యక్రమంలో విరివిగా
పాల్గొన్నగాని ఆయనకు అనుంగువు కావు ఆ అడంగుకు చేరవు.

క్రమ సంఖ్య: 495 ధారావాహిక సంఖ్య: 7191

తోడికోడళ్లు, తోడి అల్లుళ్లు తాడుతో తాడోపేడో తేల్చేసుకొంటా
తొడిమకు కాడలా, కాడకు తొడిమలా, ఆ కాడ తొడిమలకు పూవునై
ఆ పూవుకు కాయనై కాయా! పండా! అన్న వారికి పండునై
పర్తి ప్రభువుకు తొడిమలాటి తోడునై తొండనై తొండమాన్ చక్రవర్తినై
తోడుంటాను.

క్రమ సంఖ్య: 496          ధారావాహిక సంఖ్య: 7192

★ వైవిధ్యంగా, వైరుధ్యం, వైమనస్కం, వైశాల్యం
వైకల్యం, వైశాఖం, వైరివర్గం, వైశ్యవర్గం
వైకుంఠం అకుంఠితంగా, వైశంపాయనుడు, వైతరణిని
వైఖానసం, వైష్ణవం, వైనతేయపక్షి పక్షిపాతం లేకుండా పర్తికి
ప్రత్యక్షంగాను, పరోక్షంగాను కలబోసి అందరివైద్యం నైవేద్యంగా.

క్రమ సంఖ్య: 497          ధారావాహిక సంఖ్య: 7193

★ పూజారి చేజారితే చేజారిపోయినటులే దేవళంలోని దైవవిగ్రహాలు
పూజారి దేవునివిగ్రహాల హృదయపూర్వకంగా అర్చనాది కార్యక్రమాలు చేయువేళ
పూజారి మన:పూర్వకంగా నేనొక రాతికి అభిషేకం చేస్తున్నాననో పూలు అలంకరిస్తున్నాననో గాక
పూజారి ఆ రాతిలోనే దేవుని తిలకించి పులకించి సాక్షాత్కారంగా ఆ పురస్కారాన్ని ఎంచగవలె కానపుడు
పూజారికి నిజమైన భక్తి లేనటులే ఆపై తన సర్వదురితాలు తొలగించుకోలేడు
పూజారి ప్రేమ పూజారిగాగాక ప్రేమ అభిమానాల ఆరాధనాభావంతో పూజించాలి అలానే సత్యసాయిని
పూజారి భక్తులు ఎవరైనా భక్తితో ఆయనను మానవునిగాగాక మాధవునిగా మనసున భావిస్తే బాబాగారున్నూ
పూజారి భక్తుల పూజ్యభావంతో పలకరించినా సత్యసాయి నిత్యసాయియై దీవించి వరాలిస్తారు.

క్రమ సంఖ్య: 498          ధారావాహిక సంఖ్య: 7194

అధ్యయనాలు ఆ అధ్యాయాలు అంతగ ఏమీ చేయకనే
అభ్యుదయంగా అభ్యాసంగా అసభ్యం లేకుండా
సాయినిగూర్చి ఆయన స్థాయిని గురించి తెలియకనే
సాయిని సాహిత్యంతో సత్కరించి ఆ సత్క్రియను సాగిస్తున్నా!



క్రమ సంఖ్య: 499          ధారావాహిక సంఖ్య: 7195

★ అక్షరమే నా ఆయుధం, అక్షరమే నా ఆయువు
అక్షరమే నాకు ఆధ్యాత్మికం, అక్షరమే నాకు ఆత్మీయత
అక్షరమే నాకు భక్తి ముక్తి, అక్షరమే నాకు శక్తి, రక్తి
అక్షరమే నాకు ఆలి సుతులు, అక్షరమే నాకు సత్యసాయి ఇవే నాకు శాయంగల విన్నపములు సాయిశా!
అక్షరాలు అక్షయమై ఆక్షేపణలను ఆవలకు నెట్టి పట్టు సాధిస్తుంది అక్షరం
అక్షరాలు అక్షరాల అనంతమై నాకు నవ వసంతమై
అక్షరాలు నాకు జవరాలు ప్రియురాలు అమర అ ఆలు
అక్షరాలే ఆశీర్వాదాలు అభివందనాలై నన్నలరారిస్తుంటాయి బాబా!

క్రమ సంఖ్య: 500          ధారావాహిక సంఖ్య: 7196

సరస్వతి దేవతల్లో నాకు అభిమాన దేవత
సర్వస్వం నా సర్వస్వం ఆమెకే అంకితం ఇంత వరకు
ఇంతి సరస్వతితో పాటు అయిదారేడుల నుండి
రాముడు, సాయిరాముడు దేవుళ్లలో నా అభిమాన దేవుళ్లయ్యారు
అయోధ్యా రాముని గూర్చి “రామరసామృతం” ఏకభాగం ఏకలవ్యంగా రచింపచేశారు అయోధ్యారాముడు
సాయిరాముని గూర్చి పదమూడవ భాగం తొంబది శాతం పూర్తి అవగాహనతో పూర్తియైనది
మరి పదైదుదినాల్లో అది పూర్తి గావించి క్రొత్త వత్సరం చిత్రభాను సంవత్సరం
పద్నాలుగో భాగంకు ఆరంభంకాబోతోంది అది శుభారంభంగా
సాయి సభాసంప్రదాయ ప్రకారంగా అనతికాలంలో అదిన్నీ పూర్తి కావించ
సాయి, సరస్వతుల సహకారంతో సత్యమైన ఆ పుస్తక ఆకారం పూర్తి కావించి
వారి వారి సహకారం దీవనలు నాకు రెట్టింపుగా రెండింతలై త్వరగా
ఆ ఆశయం సిద్ధి పొందగలదని ప్రసిద్ధి పొందగలదని ఆశిస్తున్నా.

క్రమ సంఖ్య: 501 ధారావాహిక సంఖ్య: 7197

అగ్నిహోత్రం అది ఆహుతికి ఆత్మాహుతికి
అన్నింటికి అక్కరకు వస్తుంది కాల్చి మసి చేయటానికి
అదే అగ్ని దీపారాధనకు వెలుగును వెలలేని వెలదిగా పనికొస్తుంది వెలుగుతుంది
అలానే సత్యసాయిని సాయములకు ఉపయోగించుకోవచ్చు సాయం పట్టేయటానికి ఉపయోగించవచ్చు.

క్రమ సంఖ్య: 502 ధారావాహిక సంఖ్య: 7198

భగవాన్ సత్యసాయి జగత్‌రక్షకుడే కాని, కాదు జగత్ భక్షకుడు శిక్షకుడు
సాయి సాగిస్తున్న సర్వ రక్షక కార్యాలు ఆయన ఈ జగత్ కార్యాలయం నుండి సాగిస్తున్నాడు
సాయి జగత్ రక్షకభటుడు తన జగత్‌భక్తులకు శక్తిని, ముక్తిని ప్రసాదించే పరమేశ్వరుడు
సాయి జగన్నాధుడు కాని జగత్ వ్యాపారికాడు ఆయన వ్యాపారం అపారంగా సాగించేది ఆత్మీయత ప్రేమవ్యాపారమే.

క్రమ సంఖ్య: 503 ధారావాహిక సంఖ్య: 7199

★ ఆగ్రహం అనుగ్రహంలలో ఆగ్రహం మంచిది
ఆగ్రహ ప్రదర్శనతో ఉన్న కోపం మటుమాయమౌతుంది
అది ఎటు ఎప్పుడు పోతుందో తెలీదు కాని లోన మిగలదు
అనుగ్రహం అది చాపక్రింద నీరులా ఎప్పుడు వస్తుందో ఎప్పుడు వస్తుంటుందో పరుంటుందో తెలీదు
అందుకే సాయిని నను కోపగించుకోమని కోరుకొంటాను
అది సాయి కావచ్చు ఆయన స్థాయిలాటి వారు కోపడ్డా గొప్పే అదో వార్తే
అందుకు ఎందరో పనికి మాలినవారు అనుగ్రహం కన్నా
అదే సాయి ఆగ్రహమే నాలాటివానికి మిన్న విన్నదగినదదే నాకు.



క్రమ సంఖ్య: 504 ధారావాహిక సంఖ్య: 7200

★ సాయి నాకు రంజని హృదయరంజని, ప్రేమరంజని, ప్రియరంజని, భక్తిరంజని
సాయికి నేను సేవకుడను, సాయి నాకు నావికుడు, నాయకుడు, వినాయకుడు, వివిధ రకాల నాయకుడు
సాయిని చూడని దినం నాకు అర్ధదినం, పావుదినం కాదు పావనదినం పరిమళ దినం
సాయిని తలవని క్షణం తక్షణం తరలిపోయే క్షణం క్షణక్షణం తరింపులేని క్షణం.

క్రమ సంఖ్య: 505 ధారావాహిక సంఖ్య: 7201

★ సాయిది పుట్టపర్తి పురి ఆ తదుపరి నా పురి అది మహాపురి సింహపురి ద్వారపు దాన్యపుపురి
సాయిపురికి నాపురికి దూరం అది బహుదూరం అదే విడ్డూరం సాయిది వడ్డాణపుపురి
సాయిది స్నేహపురి, ప్రేమపురి, అభిమానపురి అభిమత మతరహితపురి
సాయిపురి పురివిప్పి ఆధ్యాత్మికనాట్యం చేసే మయూరపురి నా పురి పురిగొలిపే అధ్యయనపురి అభ్యుదయపురి అద్వితీయపురి.

క్రమ సంఖ్య: 506 ధారావాహిక సంఖ్య: 7202

★ సంతోషం సగం బలమంటారు, కాని నా సంతోషం అది సాయిని దర్శించిన సంతోషం
సంతోషం నా సంతోషం సగం సంతోషం కాదు అది పరిపూర్ణ సంతోషం
సంతోషం సంతోషం అది సగం సంతోషమా! పూర్తి సంతోషమా! అన్నది కాదు ప్రశ్న
సంతోషం కన్నా ఆత్మపరిపూర్తి సంతృప్తిలో సాయికి అందిస్తున్న సంతోషం నాకు సంతోషం.

క్రమ సంఖ్య: 507 ధారావాహిక సంఖ్య: 7203

విధివశాన నిధి వశమైతే ఏమానిధి? ఎక్కడిదీనిధి?
అది అనంతపుర పర్తిపురపు ఆధ్యాత్మికనిధి అదే నాకు పెన్నిది
ఆ పెన్నిదే నాకు సన్నిధి సాయిసన్నిధి సందేహ రహితనిధి
సౌందర్యలహరి ఆ శ్రీహరి నాకు మురహరి మరోహరి ఏలనాకు?

క్రమ సంఖ్య: 508 ధారావాహిక సంఖ్య: 7204

★ ఇంటికి కావలసినది నది నీరు, కంటికి కావలసినది కన్నీరు
ఒంటికి కావలసినది సాయిని తిలకించే పోరు
మింటికి కావలసినది మేఘాల జోరు
చంటివానికి కావలసినది కాదు బేజారు
అంటి అంటనట్టుండే వారికి కావలసినది బజారు
ఒంటివానికి కావలసినది జంట కాదు, సత్యసాయి ఆశీర్వాదపు ఆధ్యాత్మికపు జలతారు.

క్రమ సంఖ్య: 509 ధారావాహిక సంఖ్య: 7205

★ అయోధ్యారాముడు శివధనుర్భంగంగావించటం వాస్తవం
అద్వితీయ సాయిరాముడు నాస్తిక ధనుర్భంగం గావిస్తుండటం యథార్థం
అయోధ్యారాముడు పితృవాక్య పరిపాలకుడు
అభ్యుదయ సాయిరాముడు సత్యవాక్య పరిపాలకుడు

క్రమ సంఖ్య: 510 ధారావాహిక సంఖ్య: 7206

చీమ నడక వేగం, దోమ ఎగిరిన వేగం, విహంగ వేగం, ఎక్కువ మక్కువ
మనిషి నడక వేగం, అశ్వం పరుగువేగం, విశ్వం నడకవేగం అధికం
వాయువేగం శబ్ధవేగం మనోవేగములకన్న సాయి మమతలు, మహిమలు వేగం మిన్న
మరి సాయి సాయముల వేగంపై అన్నిటినీ మించిన ప్రచండ వేగం పవిత్ర వేగం, ప్రయోజిక వేగం.



క్రమ సంఖ్య: 511 ధారావాహిక సంఖ్య: 7207

పాత పల్లవులకు కొత్త పల్లవులు, పిల్లలు ఆ పిల్లలకు తల్లులు పాత పల్లవులే
అయినా ఆ తల్లులు తల్లడిల్లేలాగాక ఆ తల్లుల తనయులుగానే తరించాలని
ఆ తరువుల కాయలే పిల్లకాయలై పల్లవులను పల్లవింపచేస్తూ
సాయి సాహిత్యాన్ని సాగిస్తూ తరించబడుతున్నాయి అందరిచే వరింపబడుతున్నాయి ముఖ్యంగా సత్యసాయితో సహా సాగింపచేస్తున్నాయి

క్రమ సంఖ్య: 512 ధారావాహిక సంఖ్య: 7208

★ హెచ్చరికను హెచ్చవేస్తే వచ్చేది హెచ్చరిక హెచ్చరి హెచ్చరిక
హెచ్చరికను భాగిస్తే మచ్చిక వచ్చి చిచ్చును రేపక రేపుమాపు అనక ఆనక వరకు వాయిదా వేస్తుంది
హెచ్చరికను హెచ్చవేయక భాగించక యధాతథంగా ఉంచితే వచ్చేది సాయి ఉపదేశం
హెచ్చరిక చేయక చేయి సాయము అదే అసలు సాయము అదే సత్యసాయి సాయము.

క్రమ సంఖ్య: 513 ధారావాహిక సంఖ్య: 7209

★ రక్ష నాకు రక్ష సత్యసాయి రక్ష అదే ఆయన నాకిడుతున్న బిక్ష
సాయియే నాకు శ్రీరామరక్ష అది స్వయం సంభవ బిక్ష
ఆయన విధించేది నాకదే ఆంక్ష అదే ఆయన ఆకాంక్ష
సాయి చూపే ప్రతి కార్యం నాకు ఔతుంది పరీక్ష

క్రమ సంఖ్య: 514 ధారావాహిక సంఖ్య: 7210

పాణీగ్రహణము వాణీగ్రహణము జరిగి ఏబదేడులు కావస్తున్నది
పాణీగ్రహణంతో సంతానం, వాణీగ్రహణంతో సాహిత్యం ఆరంభమాయెను
సాయిగ్రహణం జరిగి అర్థపుష్కరం ఆయెను, అయినా ఆయనను నా నాయనగానే ఎంచుకొన్నా
సాయి తన సాహిత్యాన్ని సాగించనన్నెన్నుకొని, నాచే విచక్షణగా లిఖింపచేయిస్తున్నారు.

క్రమ సంఖ్య: 515 ధారావాహిక సంఖ్య: 7211

★ అంత్యక్రియలు అవి అంత్యపుక్రియలుగాగాక
అత్యంత గోప్యపు క్రియలుగాగాక అవి నిత్య అనునిత్య క్రియలుగా సాగాలని
అత్యుత్తమ సత్కక్రియలుగా సత్యసాయి సహకరిస్తే అంత్యక్రియలను సైతం అంతం చేయగల
అత్యంత భక్తిని సాయిపై కనబరిస్తే అదిన్ని సాధ్యమేయని సాయి నిరూపించారు గతంలో.

క్రమ సంఖ్య: 516 ధారావాహిక సంఖ్య: 7212

గత ఏబదేడుల నుండి స్వాతంత్ర్యానంతరం
దారిద్ర్యరేఖ నుండి దిగువననున్న వారిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏకమై
కనీసం సగానికైనా తగ్గించలేకపోవటం దురదృష్టకరం
కాని భగవాన్ సత్యసాయి ఆధ్యాత్మిక దారిద్ర్యరేఖ నుండి దిగువుననున్న వారిని
ఎగువకు రప్పించారు తొంబదిశాతంపైగా అది ఎంతో ఎన్నదగిన శాతం
ఆ శాతం ఆసాంతం శాంతంతో ప్రేమతో ఆప్యాయతలలో మహిమలతో మమతలతో సాయి సాధించారు.

క్రమ సంఖ్య: 517 ధారావాహిక సంఖ్య: 7213

★ పర్తినాధునిపై పదకవితల పదాలు జలపాతమై, పదపాతమై
పదనిసలకు అశనిపాతంగాగాక అసలు పాతమై ఆశా నిరాశాపాతమై
పదములు పాతక్రొత్తల మేలు కలయికల నిజపాతమై
పదరసములు, పరమపద పదపాతమై పదసంపదలకు నిలయమై సాగుతోంది నా సాయి సాహిత్యం.

క్రమ సంఖ్య: 518 ధారావాహిక సంఖ్య: 7214

భగవాన్ సత్యసాయి కృష్ణా-గోదావరినదుల మధ్యభాగ వారసుడే కాదు
కావేరి, తుంగభద్రలకు భద్రమైనవాడు బద్దమైనవాడు
వారు గంగా, యమున, సరస్వతుల్లా శుద్ధమైనవారు నియమ బద్ధమైనవారు
నదీ నదములు ప్రవహింపచేసేది నీరు కాని సాయి ప్రవహింపచేసేది ఆధ్యాత్మిక నీరము.



క్రమ సంఖ్య: 519 ధారావాహిక సంఖ్య: 7215

నీతి, నాతి, రీతి, తప్పితే రాతిలాటి ఖ్యాతియైనా భీతి గొలుపుతాయి
చేతికి ఎముకలేని నాతికైనా నైతిక విలువలులోపిస్తే ఖ్యాతి అపఖ్యాతి పాల్గావలసినదే
కోతికైనా నీతినీతే, నాతికైనా నీతినీతే, చాతి విరుచుకు తిరిగే రీతియైనా గోతిలో పడవలసినదే
అతి సర్వత్రా వర్జయేత్‌కు ఆలంబనగా సత్యసాయి రీతి ఖ్యాతి నాతి బీరకాయలోని నీతి కాదు.

క్రమ సంఖ్య: 520 ధారావాహిక సంఖ్య: 7216

★ రణము, ఋణము, అరణము, సంహరణము అవి అత్యంత హేయములు
రణరంగము, ఋణరంగము, అరణము అందుకోవటాలు సంహరణలు సాగించటాలు
రణధీరత్వం ఋణసంహరణత్వము ఉత్తమములే
రణస్థలి, ఋణస్థలిలో దెయ్యాలుంటాయి, దేవతలుండేది పర్తి ప్రదేశం ఒక్కటే.

క్రమ సంఖ్య: 521 ధారావాహిక సంఖ్య: 7217

★ కోణము ఏకకోణము, ద్వికోణము, త్రికోణము
కోణములు చాతుర్ కోణములు, పంచకోణములు షట్ కోణములు
కోణములు సప్తకోణములు, అష్టకోణములు, నవకోణములు
కోణములు కోటియైనా నాణెములు నాటివైనా పర్తిపురీశునికి శతకోటి పవిత్రకోణములు.

క్రమ సంఖ్య: 522 ధారావాహిక సంఖ్య: 7218

★ పర్తి పయనమునకు ప్రమత్తత ఫరవాలేదు గాని అప్రమత్తత అవసరం లేదు
పర్తినాధునికి పూలపూజలక్కరలేదు, హృదయకుసుమ పూజలేగాని
పర్తికి పరపతి, తిరుపతికి మించి కలదు కొన్ని వర్గములవారికి
పర్తిపురము నేడు తిరములపురమునకు సమానమై తులతూగుచున్నది.

క్రమ సంఖ్య: 523 ధారావాహిక సంఖ్య: 7219

★ సత్యానికి సత్యం, ముత్యానికి ముత్యం ముముక్షత్వానికి ముముక్షత్వం
సత్యసాయి సత్యమైన స్థాయికి ముత్యాల ముముక్షత్వంలో
సమానత్వం సాధిస్తూ
సత్యంగా సత్యమై నిత్యమై నిఖిలమై నిమిత్తమాత్రంగాగాక
సత్యమైన సత్యం, ధర్మం, ప్రేమల ప్రేరణలో పర్తిని ప్రపంచపటంలో పొందు
పరచగలిగారు సాయి.

క్రమ సంఖ్య: 524 ధారావాహిక సంఖ్య: 7220

★ సాయి దేవళంలోని దేవర కాడు సాయి సామాన్యులపాలిట స్వామి
సాయి దేశనాయకుడు కాడు ఆధ్యాత్మిక ఆదేశాల అధినాయకుడు
సాయి మతోన్మాది కాడు మమతల, మహిమల ఉత్తమ ఉన్మాది
సాయి ఏమైనా సాధించలేని సాధనలవాడుకాడు, సాయి చేయలేనిది
లేదని నిరూపించినవాడు.

క్రమ సంఖ్య: 525 ధారావాహిక సంఖ్య: 7221

★ సాయి నరుడుకాడు వానరుడుకాడు వార్తాహరుడుకాడు
సాయి వార్తల మనోహరుడు, మానవుడుకాడు, మాధవుడు
సాయి వానరుడుకాడు వామనుడు కాని కాదు వామనావతారుడు
వాస్తవాకారుడు
సాయి వైదికనేత ఆధ్యాత్మిక అధినేత అవధూత ఆయన అపురూప
అవసరాలకు ఆదుకొనే నేత.

క్రమ సంఖ్య: 526 ధారావాహిక సంఖ్య: 7222

★ సాయి ఆధ్యాత్మికానికి అధిపతేగాని అధోగతి, అధమగతి
కలిగిస్తున్నవాడు కాడు.
సాయి ఆధ్యాత్మికాన్ని ఆరాధించేలా ఆరా తీసేవానిగ చేస్తున్నవాడు
సాయి ఆధ్యాత్మికాన్ని అభిమానించే వారే గాని అవమానించేవారు కాదు
సాయి ఆధ్యాత్మికాన్ని అపురూపంగా ఎంచి పెంచిపోషిస్తున్న
మహారాజపోషకుడు సత్యసాయి.



క్రమ సంఖ్య: 527 ధారావాహిక సంఖ్య: 7223

★ సాయి కరుణకు రుణపడి యుంటి ఆ రుణం అక్షరాల అక్షరాలద్వారా
తీరాలని తాపత్రయపడుతున్నా
సాయి కరుణ అక్షరమనే కాసుకుగాక ఏ ఊసుకు కూడ అది తీరని
రుణమని తెలిసినది
సాయి సాయము నియమబద్ధం అది నియమించిన
వినయంతోకాని తీరదని
సాయికి ప్రేమను నే తిరిగి పంచినగాని ఆ రుణం తీరదని తేలిపోయింది
సాయికరుణ కిరణజన్యసంయోగ కరుణకాదు అది కరుణామయుని
స్వయంభవకరుణ
సాయి సాధించినది కరుణ, ప్రేమ, మమత, మహిమ, మతరాహిత్యం,
స్వచ్ఛసాహిత్యం అనునిత్యం.

క్రమ సంఖ్య: 528 ధారావాహిక సంఖ్య: 7224

సాయి ఆశ్రమంకు వెళ్లవలెనంటే రహదారులు ఇరుకైనా, చురుకైన
సాయి గుండె విశాలం
ఇరుకు దారులు, ఇరుకు మనసులకన్నా విశ్వనేత విశాల మనసున్న
మనసాయిపై మనసాయె నాకు
అందుకే సాయి ఆశ్రమంకన్నా ఆయన ఆశ్రయం అత్యంత సువిశాల
సు ఆశ్రయం
అదే మనసు ముఖ్యంగాని బాబా ముఖ్యంగాని బాట ముఖ్యం కాదు,
బాసట ముఖ్యం.

క్రమ సంఖ్య: 529 ధారావాహిక సంఖ్య: 7225

★ గ్రామాలు, సంగ్రామాలు లేక సంగీత సంగతులుగా సాగాలని
గ్రామాభ్యుదయమే తన అభ్యుదయముగా భావించే బాబా
గ్రామస్వరాజ్యం గ్రామసురాజ్యం నెలకొనాలని ఆ నెల వేతనకు విలువని
వలువని వచిస్తారు సాయి
గ్రామ గ్రామం ఏ సంగ్రామాలు లేకుండా అది మతసంగ్రామం కావచ్చు
మితసంగ్రామం కావచ్చు అవేవి లేకుండాలని సాయి అభిప్రాయం.

క్రమ సంఖ్య: 530 ధారావాహిక సంఖ్య: 7226

★ సాయి మహాత్ముడా? మహితాత్ముడా? మమతల ఆత్ముడా?
సాయి మహిమల మానవమాత్రుడా? మానవాకార మాధవుడా?
మతాతీత మానవుడా?
సాయి శ్రేష్టుడా? శిష్టుడా? వశిష్టుడా? శివనిష్టుడా? విష్ణు అంశగల
అంశమువాడా?
సాయి రాముడు శ్రీరాముడా? బలరాముడా? పరశురాముడా?
పరశీలించి నిర్ణయించండి ప్రజలారా?

క్రమ సంఖ్య: 531 ధారావాహిక సంఖ్య: 7227

★ ఆధ్యాత్మిక దారిద్ర్యం కాదు దారుఢ్యం
బాబా భజనల దారుఢ్యం బహుబలాఢ్యం
సాయికి లేనిది మతమౌఢ్యం
సాయిది సుజలాం, సుఫలాం శుక్లపక్షపాఢ్యం.

క్రమ సంఖ్య: 532 ధారావాహిక సంఖ్య: 7228

★ సాయిది కాదు ఒక దేశం ఒక ప్రదేశం ఒక సందేశం ఒక ఆదేశం
సాయిది బహుదేశాల ప్రదేశాల సందేశాల ఆదేశం
సాయిది ఆధ్యాత్మిక ఆదేశం ప్రేమ, మమతల సందేశం
సాయికి లేదు ఓ ప్రత్యేక ప్రదేశం దేశం అయినా ఆయనిది కాదు విదేశం.

క్రమ సంఖ్య: 533 ధారావాహిక సంఖ్య: 7229

★ ఆది అంతం సొంతం చేసుకొన్నవాడు సత్యసాయి
ఆద్యంతాల హృద్యంగమంగా సాగుతన్నవాడు సత్యసాయి
ఆదిమధ్యాంతముల నితాంతములకు నిలయం సాయినిలయం
కాదది వలయం విలయం
ఆ ఆర్యుడు ఆర్య సర్వకార్యములు చేయ సంకల్పించారు అది శుభోదయం,
నవోదయం.



క్రమ సంఖ్య: 534 ధారావాహిక సంఖ్య: 7230

అతివవో! అక్షర అధిష్టాన దేవతవో! అతులిత అవధూతవో!
నను కాపాడే కాంతవో! కారుణ్యదేవతవో! కారణాంతరాల అవనికి
అరుదెంచిన దేవదూతవో
అక్షర రూపానికి ప్రతిగా అవతరించిన సరస్వతివో!
నాకు నిద్రాభంగం కాకుండా నను సేదదీర్చ శీతలీకరణ యంత్రాన్ని
ఆర్ప అరుదెంచిన అతివ వరవీణా పాణివో!
లేక నడుస్తున్న సాయి సుధా మాధురికి సుధను అందించ ఆయత్తమై
ఆప్యాయతతో తలప్రక్క వచ్చిన తరుణివో
తరించానమ్మా నినుగాంచి తరుణి కరుణించి మరల మరల మరలి
తరలి రావమ్మా మాయమ్మా మార్గదర్శకురాలివి కావమ్మా
అంగనగా అభ్యంగనగా ఆప్యాయతే ఆత్మీయతే అల్లుకోగా మెల్లమెల్లగా
అడుగులో అడుగేసుకొంటూనే పండుకొన్నవేళ నా శిరము వెనుక
చేరగ అది పరికించి పలకరించిన వేళ ఆమె అదృశ్యమాయెను.

క్రమ సంఖ్య: 535 ధారావాహిక సంఖ్య: 7231

★ వాస్తవాలు వాస్తవంగా ఉండాలి కాని అవాస్తవంగా ఉన్న ముప్పు తప్పదు
వాస్తవం వాస్తవాధీనరేఖ దాటకూడదు అవాస్తవానికి అల్లంత
దూరాన ఉండాలి
వాస్తవంగా చూస్తే సత్యసాయి వాస్తవాన్ని వాస్తవంగా మన్నిస్తూ
మన్నికైన ఎన్నికైన వానిగా ఉంటున్నారు
వాస్తవంగా వాస్తు ఆధ్యాత్మికవాస్తును వస్తుపరంగాగాక వాస్తవపరంగా
తిలకిస్తారు సాయి.

క్రమ సంఖ్య: 536 ధారావాహిక సంఖ్య: 7232

సాయిది నాది అవినాభావ సంబంధం
అవి "నా" సాయి "భావ" సంబంధం అది అద్భుత సంబంధం
అవి కావు అవిభాజ్య సంబంధం, అవివేకసంబంధం
అవినాభావ అత్యుత్తమ సాయిభావనల ఏకసంబంధం
ఏకోన్ముఖసంబంధం.

క్రమ సంఖ్య: 537 ధారావాహిక సంఖ్య: 7233

సాయి సాగించేది సత్యాన్వేషణ సత్యమైన, నిత్యమైన ఆయన ఆ అన్వేషణలో
ఆయన నేనెవరిని? నిద్రనుండి ఉదయం లేవంగానే నేనెవరిని అన్న ప్రశ్నతో రోజు మొదలౌతుంది
ఆ నేనును నేనుగా గాక నేనును నేనెవరిని అన్న ప్రశ్నగానే గాని దానికి జవాబుకారాదు ఏదిన ఆరంభం ప్రారంభం
ఆ సంరంభ ప్రారంభంలో నేను నేనుతోగాక సాయితో సాయి సాగించే సత్యాన్వేషణ పలించగలగాలని
సత్యం ఇదియని ఇంతవరకు ఎవరూ వేలెత్తి చూపలేక పోయారు
ఎవరైనా చూపితమన్న అది ఉత్తుత్తి కథేగాని నిజమైన కథకాదు అది ఎంతో వ్యథతో కూడుకొన్న సత్యాన్వేషణేగాని
ఆ ఆ అన్వేషణ సాయితో ఆరంభమై ముగింపు కూడ ముముక్షత్వంగా
సాయితోనే ముగింపు పలకటం ముదావహంగా భావిస్తా బాబా!

క్రమ సంఖ్య: 538 ధారావాహిక సంఖ్య: 7234

రాజులు వస్తున్నారు, పోతున్నారు, రోజులు వస్తున్నాయి, పోతున్నాయి పస్తులున్నది లేదు
రామునిలాటి రాజు, సాయిరామునిలాటి స్వామి ఎక్కడున్నారు? ఎందుకుంటారు? ఉన్నారన్న ఊహాగానమే అది
సాయిబాబా బొమ్మకాదు, రెమ్మకాదు సాయిమా అమ్మ అందరిని ఆధ్యాత్మికాన్ని ఆదుకొంటున్న అమ్మ
సాయిమాకు అమ్మ ఈశ్వరమ్మ ఆ ఈశ్వరమ్మకు ఈశ్వరుడే ఉదయించి ఉర్వికి గర్వకారణంగా
ఉదయించిన ఈశ్వరుడు ఉగాదినుండి ఉగాదివరకు యుగాదిగా ఎదిగి వచ్చిన ఈశ్వరుడు సాయి
ఈ దినం ఆ ఈశ్వరునిగన్న అమ్మ అమ్మలగన్న అమ్మ ఈశ్వరమ్మ దినం ఆ కార్యక్రమంలో పాల్గొనటం నా అదృష్టంగా భావిస్తాను బాబా!



క్రమ సంఖ్య: 539 ధారావాహిక సంఖ్య: 7235

సత్యసాయి దర్శనం ప్రదర్శనంగాగాక
పరమదర్శనంగా ప్రజ్ఞాదర్శనంగా ప్రవీణదర్శనంగా
ప్రణవదర్శనంగా ప్రమాణదర్శనంగా ప్రణవ, ప్రణయ, పరిణయ దర్శనంగా
ప్రక్షాళనాదర్శనంగా పవిత్రదర్శనంగా ప్రాప్తకాలదర్శనంగా ఎంచి ఎంచక్కా ఆయన దర్శనం చేసుకోమంటున్నా!

క్రమ సంఖ్య: 540 ధారావాహిక సంఖ్య: 7236

★ శశాంకుడు, ప్రియాంకుడు, ప్రేమాంకుడు
మమతాంకుడు, మహిమాంకుడు, మతాతీతాంకుడు
అనురాగాంకుడు, అతీతశక్తుల అద్వితీయాంకుడు
ఆదర్శాంకుడు, అన్ని అంశముల అగ్రగణాంకుడు సత్యసాయి సాయములాంకుడు.

క్రమ సంఖ్య: 541 ధారావాహిక సంఖ్య: 7237

★ ప్రాత:కాలం పాతకాలం కాదు పాతకకాలమూ కాదు అది పవిత్రకాలం
ప్రాత:కాలం ఈ రోజుకు క్రొత్త ఆదికాలం అనాది నుండి ఋషులకిదే పునాది
ప్రాత:కాలం నాకున్నూ సాయి సాహిత్యానికిన్ని సాన్నిహిత్యం సంతోషమది
ప్రాత:కాలం ప్రాప్తకాలంగా, ప్రాప్తికాలంగా సాయి సర్వసాహిత్యానికి ఆలంబన ఈ ప్రతిప్రాత:కాలం.

క్రమ సంఖ్య: 542 ధారావాహిక సంఖ్య: 7238

నే లిఖించిన సూక్తులు పద్దెనిమిది వందలపై చిలుకు
అందలి ప్రతి సూక్తి రెండు లేక మూడు పంక్తులతో ఉంటవి
అందలి ప్రత్యేకత ప్రతి పంక్తి ప్రథమ అక్షరం అంత్య అక్షరం ఒకటిగా అంత్య అక్షరం వేరొకటిగా ఉంటాయి ప్రతి పంక్తిలోను సమాన సంఖ్య అక్షరాలే ఉంటాయి
అవి సూక్తులనటం కంటే సాయి సంగతులను సూక్ష్మీకరించటం అన్నా సరియని నా భావన ఏ ఒక్క సూక్తిని పఠించినా సాయి పటిమ అందు ద్యోతకమౌతుంటుంది
అది ద్యోతకమనే కన్న అద్దంలోని సాయి ప్రతిబింబమునకు ప్రతిగా యుంటుంది.

క్రమ సంఖ్య: 543 ధారావాహిక సంఖ్య: 7239

★ సత్యసాయిది సంచలనాల సముంచిత సంగతుల సంద్రం
సత్యసాయి సత్యవ్రతం అనవరతం సాగించే సత్యవ్రతుడు
సత్యసాయి సత్యం, ప్రేమ, వితరణలు విరివిగా సాగుచేసే నిత్య కృషీవలుడు
సత్యసాయి ఆధ్యాత్మికానికి అంటుకట్టి మరెన్నో అంటులు మరిన్ని మొక్కలు
మొక్కవోని ధైర్యంతో నాటి పెంచుతున్న ఆధ్యాత్మికమాలి.

క్రమ సంఖ్య: 544 ధారావాహిక సంఖ్య: 7240

★ విలక్షణానికి విచక్షణతోడైతే విజయం అట్టివారిదే
విచక్షణానికి వివేకం ఆధ్యాత్మిక ఆప్యాయత జతకలిస్తే
వివేకం అవివేకంతో మిళితంచేయక అవివేకం ఆవలికి నెట్టితే
విజేత కావటం గొప్పవిషయం కాదు, అందుకు ఉదాహరణ మచ్చుతునక
మచ్చ మచ్చరంలేని ఎరుగని సత్యసాయి.

క్రమ సంఖ్య: 545 ధారావాహిక సంఖ్య: 7241

సాయి భక్తులకు దర్శనమిచ్చేవేళ గత అరువదేడుల నుండి
అదే పలకరింపు అదే దరహాసం అదే ఆప్యాయత అదే ఆధ్యాత్మికత
ఇసుమంత కూడ లేదు మార్పు, ఏ చేర్పు, కూర్పు, తీర్పు అది అచ్చం
ఆలానే సాగుతోంది
సాయిలోను లేదు భక్తుల్లోను లేదు మమకారం, ప్రేమ అవి అలానే
సాగుతున్నాయ్ సతతం.

క్రమ సంఖ్య: 546 ధారావాహిక సంఖ్య: 7242

సత్యసాయిని అభిశంసించటం కాదు నా కలం చేసేది
అది సతతం అభినందించటమే చేస్తుంది దానికి రాదు లేదు తెలీదు
మరో ప్రక్రియ
కావాలన్న కార్చదు సిరా కాదన్న వారిని చూస్తే కారుస్తుంది కన్నీరు
తనకు తెలిసినది ఆరాధనే కాని అవరోధనలు అది లిఖించదు
విరోధాలు లేవు వివిధ విధ వివరణలు సవరణలతో సాగుటే తెలుసు
నా కలానికి
నా కలంకు సాయి తెలిసినది సాయిలా ప్రేమ మమత మహిమ
మహికి మహత్కార్యాలులా అవే లిఖిస్తుంది.



క్రమ సంఖ్య: 547 ధారావాహిక సంఖ్య: 7243

★ సూత్రం మంగళసూత్రం మగువలకు మణిదీపం, అది ఆరనిదీపం
కోరని దీపం
సూత్రం దివ్యమంగళసూత్రం సాయిసూత్రం
సూత్రం సూక్ష్మంకాదు, మోక్షం లేదు సూత్రీకరించిన సూత్రమే
సాయిసూత్రం
సూత్రం కాదది విచిత్రం మహిమలసూత్రం మమతలసూత్రం
సాయి సూత్రం.

క్రమ సంఖ్య: 548 ధారావాహిక సంఖ్య: 7244

★ తోడులేనిదే ఆడదానికి పిల్లకాయలు ఉండరు
తొడిమలేనిదే చెట్టుకాయలు కాయదు
తోడు లేకుండా రాచపీనుగు పోదంటారు
తోడు ఏ తోడు అక్కరలేకుండానే సత్యసాయి అన్ని సాగిస్తున్నారు
అనవరతం.

క్రమ సంఖ్య: 549 ధారావాహిక సంఖ్య: 7245

పర్తి ప్రభుకు జావళి ప్రజావళికి ఆధ్యాత్మిక ఆర్థిక సౌహార్థిక సేవలందించుటే
ఆయన చేస్తున్న ఎనలేని ఎన్నడు ఎక్కడ వినని కనని
విద్యా వైద్య జల గృహ, వస్త్ర దానాలు
విస్తృతంగా, వినయంగా వివేకం ఒనరించే సాయి ధన్యులు వదాన్యులు.

క్రమ సంఖ్య: 550 ధారావాహిక సంఖ్య: 7246

★ సత్యసాయిది దివ్యదృష్టియా! దివ్యమైన దృష్టియా!
సత్యసాయివి దివ్య ఆలోచనలా! దైవ ఆలోచనలా!
సత్యసాయివి దివ్య కార్యక్రమములా! దేదీప్యకార్యక్రమములా!
సత్యసాయిది దివ్యశ్రేష్టమా! దయామయా! శ్రేష్టమా!

క్రమ సంఖ్య: 551 ధారావాహిక సంఖ్య: 7247

తోలు కనులు కలవు మనందరికి పశుపక్ష్యాదులకు సైతం
కాని కావలసినవి ఈ చక్షువులుకావు జ్ఞాన చక్షువులని
జ్ఞానిగనిన్యైన సత్యసాయి జ్ఞానముతో చెప్పె నేడు
కనులున్నందుకు, కాళ్లున్నందుకు చెవులున్నందుకు చేతులున్నందుకు
చేతనైన సాయమును లేనివారికి చేయు సంకల్పమే
ఆ అవయవములు దేవుడు మనకిచ్చినందుకు సద్వినియోగం చేయమని
చెప్పారు సాయి.

క్రమ సంఖ్య: 552 ధారావాహిక సంఖ్య: 7248

సీతారాములకు కవలలు కలిగిరి ఒక్కపరి
సాయిరామునకు కలరు కోటి కవలలు వారు భక్తులు
సీతారామునికి సీత్కార సత్కారాలు లేవు
సాయిరామునికి సత్కారాలు సత్‌కార్యాలే పిల్లలు
సీతారామునికి బాణం ఆయుధం ఆయువు
సాయిరామునికి మమత, ప్రేమలు, ఆయుధం ఆదరణే ఆయువు.

క్రమ సంఖ్య: 553 ధారావాహిక సంఖ్య: 724

★ సర్వవరుణుడు, స్వరవరుణుడు సరస్వతీ వరుణుడు సత్యసాయి
సర్వం సహో సాయిసాహిత్యాన్ని సర్వవరుణంగా సాగిస్తున్న నేను
సర్వవేళలా సాయి సాయి సాయినామమునే సాయిరామగా మా
ఆరామమంతా
సర్వత్రా సర్వం మారుమ్రోగుతూంటుంది సతతం సంతసంగా.

క్రమ సంఖ్య: 554 ధారావాహిక సంఖ్య: 7250

★ వర్ధమాన మనదేశానికి ప్రవర్ధమాన పర్తిప్రభువే దిక్కు
వనరైన సత్యసాయిని వేడుకొన్న ఆయన ఆశీస్సులు మనకుదక్కు
వత్సలుడు భక్తవత్సలుడు భగవాన్ సత్యసాయి చేస్తున్నాడు
ఆధ్యాత్మిక సత్యానికి
వరదుడు వేదాంతవైదిక వారధిగా సారథిగా సాగిస్తున్న సాయికే మ్రొక్కు.



క్రమ సంఖ్య: 555 ధారావాహిక సంఖ్య: 7251

★ సాయికి లేదు తామసం, రాజసం, ఉన్నది సాత్వికమే
సాయికి సత్వ రజ స్తమోగుణాలు సత్వసమీపం రజస్తమోగుణాలు దూరం
సాయి సత్యం సత్వరం అందిపుచ్చుకొన్న అఖండుడు
సాయి రజసమోలు రజను చేసి గాలిలో ధూళిలో కలిపిన మొనగాడు
సాయి రజస్థమోల తోరణం చేసి ఓడించిన ధీరుడు
సాయి సత్యంను గుత్తకు తీసుకొన్న గుణ నాయకుడు.

క్రమ సంఖ్య: 556 ధారావాహిక సంఖ్య: 7252

★ అర్థరాత్రిని సైతం వ్యర్థరాత్రి కానీయక కార్యార్థిగా
అది సమర్థరాత్రిగా సందర్భానుసారం సామి సాహిత్య ధనుర్బాణాలు
సంధిస్తూ
అనుకొన్న లక్ష్యాన్ని చేయుటకు సాయికి చేరువౌవుటకు ఎన్నుకొన్న
ఈ క్రియకు
అన్ని వేళలు నావేగా ఎంచుకొని పంచుకొంటాను పర్తిప్రభునాదాన్ని
ఈ విధంగా.

క్రమ సంఖ్య: 557 ధారావాహిక సంఖ్య: 7253

"శ్రీ సాయి సుధామాధురి" ద్వాదశ భాగం దిగ్విజయంగా పూర్తియై
త్రయోదశభాగం త్రివిధ తులసీదళ విధం ఆరంభం నుండి ఆద్యంతం
అత్యంత ఉత్సాహపూరితంగా శుభప్రదంగా శుభతరుణంగా
ఈ పదమూడవ భాగం ఈ పదమూడవ తారీఖు కొత్త సంవత్సరంలో
పూర్తిచేసి పద్నాలుగవ భాగాన్ని ప్రారంభించగోరుతున్నా!

క్రమ సంఖ్య: 558 ధారావాహిక సంఖ్య: 7254

ఏమని వ్రాయను, ఏదని వ్రాయను "సాయి సుధామాధురి" పదమూడవ
భాగం చరమగీతంగా
చరితార్థగీతంగా చరిత్రకెక్కిన గీతంగా లిఖించి నే పొందగోరుతున్నా
తన్మయం
అది ఇది గీతంగాగాక సాయిగీతగా భక్తులకు సాయి భగవద్గీతగా
గీతదాటని గీతగా సంగీత గీతగా సాహిత్య గీతగా గతంకు వర్తమానానికి
స్వాగత గీతంగా ముగిస్తున్నా.